అనుదినం... జనస్వరం
www.navatelangana.com
నవతెలంగాణ
మంగళవారం 24-09-2024
సమగ్ర తెలుగు దినపత్రిక
సంపుటి : 10 సంచిక : 266 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 16 పేజీలు వెల : 6.50

మార్పు కోసం కృషి చేస్తా

ప్రజాస్వామ్యాన్ని పరిరక్షిస్తా ...
పునరుజ్జీవన ఉద్యమాన్ని ప్రారంభిస్తా

శ్రీలంక 9వ అధ్యక్షునిగా ప్రమాణ స్వీకారం చేసిన దిసనాయకె

దేశ ప్రజలనుద్దేశించి ప్రసంగం

మోడీ, జిన్‌పింగ్ సహా పలువురి అభినందనలు



కొలంబో : శ్రీలంక తొమ్మిదవ కార్యనిర్వాహక అధ్యక్షునిగా మార్క్సిస్ట్ నేత అనుర కుమార దిసనాయకె సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు. కొలంబోలో జరిగిన ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని టెలివిజన్‌లో ప్రత్యక్ష ప్రసారం చేశారు. అనూహ్యమైన రీతిలో మార్పునకు నాంది పలుకుతూ ప్రజలిచ్చిన తీర్పుతో ఈ చారిత్రక ఘట్టం ఆవిష్కృతమైంది. అధ్యక్ష భవన సెక్రటేరియట్‌లో దిసనాయకెతో ప్రధాన న్యాయమూర్తి జయంత జయసూర్య ప్రమాణం చేయించారు. తన దేశం కోసం పునరుజ్జీవన ఉద్యమాన్ని ప్రారంభించనున్నట్లు దిసనాయకె ప్రకటిం చారు. దేశంలో మార్పు కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రమాణ స్వీకారం అనంతరం దేశ ప్రజలనుద్దేశించి ఆయన ప్రసంగించారు. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించేందుకు కృషి చేస్తానని ఆయన ప్రజలకు హామీ ఇచ్చారు. రాజకీయ నేతల వ్యవహార శైలి పట్ల ప్రజలకు అపోహలు వున్నందున వారి గౌరవాన్ని పునరుద్ధరించే దిశగా చర్యలు తీసుకుంటానని తెలిపారు. మన రాజకీయాలు మరింత పరిశుద్ధంగా వుండాల్సిన అవసరం వుందన్నారు. భిన్నమైన రాజకీయ సంస్కృతిని ప్రజలు కోరుకుంటు న్నారని అన్నారు. ఆ మేరకు మార్పు తీసుకు రావడానికి తాను కట్టుబడి వున్నానని చెప్పారు. ప్రజల విశ్వాసానికి తాను కృషి చేస్తా నన్నారు. తన ముందున్న సంక్లిష్టమైన...15లో

దిసనాయకె కంగ్రాట్స్
సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో

వివరాలు 15లో





వెల్ఫేర్ బోర్డు స్కీంలను ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇవ్వొద్దు
భవన నిర్మాణ కార్మికుల సెస్‌ను వారికే ఖర్చు చేయాలి

మా బతుకుల్ని ఆగం చేయొద్దు

కాంగ్రెస్ సర్కార్ మాట తప్పితే తగిన మూల్యం చెల్లించక తప్పదు : భవన నిర్మాణ కార్మిక సంఘాల జేఏసీ హెచ్చరిక

లేబర్ కమిషనరేట్ ముందు భారీ ధర్నా

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

భవన నిర్మాణ కార్మికులకు సంబంధించిన వెల్ఫేర్ బోర్డు స్కీంలను ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇవ్వొద్దని తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) ప్రభుత్వాన్ని హెచ్చరించింది. జేఏసీ ఆధ్వర్యంలో వివిధ సంఘాలు సోమవారం హైదరాబాద్‌లోని లేబర్ కమిషనర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టాయి. ప్ల కార్డులు, జెండాలు పట్టుకుని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా కార్యకర్తలు నినాదాలు చేశారు. బిల్డింగ్, అండ్ అదర్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ (సీఐటీయూ) గౌరవాధ్యక్షులు వంగూరి రాములు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్, ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.సూర్యం, బీఆర్‌టీయూ రాష్ట్ర అధ్యక్షులు రాంబాబు యాదవ్, వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికుల దశాబ్దాల పోరాటాల ఫలితంగా సాధించుకున్న వెల్ఫేర్ బోర్డును నిర్వీర్యం చేసేందుకు కేంద్రం కుట్ర పన్నుతోందని విమర్శించారు. దానికి రాష్ట్ర సర్కార్ వత్తాసు పలుకుతోందన్నారు. బోర్డు స్కీంలను ఇన్సూరెన్స్ కంపెనీలకు దోచి పెట్టేందుకు ఆగస్టు 21న రాష్ట్ర ప్రభుత్వం టెండర్లు పిలిచిందని ఆరోపించారు. అడ్వైజరీ కమిటీ లేకుండానే ...6లో

లేబర్‌కోడ్‌లు రద్దు చేసేదాకా పోరాటం

మోడీ సర్కారు వెనక్కి తగ్గాల్సిందే

రాష్ట్ర సర్కారు అసెంబ్లీలో తీర్మానం చేయాలి

బ్లాక్‌డే నిరసన కార్యక్రమంలో కేంద్ర కార్మిక సంఘాల నేతలు



వివరాలు 7లో

బ్లాక్ డే.. విజయవంతం

లేబర్ కోడ్లను రద్దుచేయాలంటూ..

రాష్ట్రవ్యాప్తంగా కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిరసనలు

లేబర్ కోడ్ ప్రతుల దహనం

నవతెలంగాణ-విలేకరులు

కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత కార్మిక సంఘాలైన సీఐటీయూ, ఏఐటీయూసీ, ఐఎఫ్‌టీయూ, ఐఎన్‌టీయూసీ తదితర సంఘాల పిలుపు మేరకు సోమవారం రాష్ట్రవ్యాప్తంగా బ్లాక్ డేను నిర్వహించారు. ఖమ్మం జిల్లాలో కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఖమ్మంలోని అంబేద్కర్ సెంటర్‌లో బ్లాక్ డే నిర్వహిం చారు. ముందు గా పట్టణంలో ర్యాలీ నిర్వహిం చారు. ఈ సందర్భంగా నాయకులు ...6లో



సంక్షేమ పథకాలన్నింటికీ ఒకే కార్డు

ఇక నుంచి ఫ్యామిలీ డిజిటల్ కార్డులు

ప్రతీ నియోజకవర్గంలో పైలెట్ ప్రాజెక్టు

ఇతర రాష్ట్రాల్లోని విధానాలపై అధ్యయనం చేయండి : సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు

వివరాలు 15లో

శాసన సంస్థల సహకారమే కీలకం

సమిష్టి కృషితో స్వావలంబన సాధ్యం

సీపీఏ ఇండియా రీజియన్ ప్లీనరీ సెషన్‌లో లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

శాసన సంస్థల సహకారం, మద్దతు లేకుండా స్వావలంబన, అభివృద్ధి చెందిన భారతదేశాన్ని నిర్మించడం సాధ్యం కాదని లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా అన్నారు. సోమవారం నాడిక్కడ పార్ల మెంట్‌లో పదో కామన్వెల్త్ పార్లమెంటరీ అసోసియేషన్ (సీపీఏ) ఇండియా రీజియన్ ప్లీనరీ సెషన్ జరిగింది. దీనికి కామన్వెల్త్ పార్లమెంటరీ అసోసియేషన్ ఇండియా రీజియన్ చైర్మెన్, లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా అధ్యక్షత వహించారు. ఈ ప్లీనరీ సెషన్ థీమ్‌లో "సుస్థిరమైన,



సమగ్ర అభివృద్ధిలో శాసనసభల పాత్ర" పై ప్రతినిధులు మాట్లాడారు. ఈ సందర్భంగా ఓం బిర్లా మాట్లాడుతూ శాసనసభ తన విధులను సజావుగా నిర్వర్తించడంతో సుస్థిరమైన, సమ్మిళిత అభివృద్ధిని సాధించగలదని, ఇది అందరికీ సమాన అవకాశాలు కల్పిస్తుం దని అన్నారు. అదే విధంగా సమాజం లోని అన్ని వర్గాల వారికి సమాన అవకాశాలు, సమాజంలోని బలహీన, అణగారిన వర్గాలకు సమాన ప్రవేశం ఉంటుందని తెలిపారు. ఏడు దశాబ్దాల ప్రయాణంలో దేశ ప్రజల ...15లో



బాలల అశ్లీల చిత్రాలు

చూడటం నేరమే

డౌన్‌లోడ్ చేసి నిల్వ చేయడం కూడా...

పోక్సో చట్టంపై సుప్రీంకోర్టు కీలక తీర్పు

'చైల్డ్ పోర్నోగ్రఫీ' పదాన్ని వాడవద్దని కోర్టులకు ఆదేశం

ఆర్డినెన్స్ తీసుకురావాలని పార్లమెంటుకు సూచన

వివరాలు 15లో

పెండింగ్ బిల్లులు ఇవ్వాలి

తెలంగాణ రాష్ట్ర సర్పంచుల సంఘాల జేఏసీ డిమాండ్

అమరవీరుల అమర జ్యోతి వద్ద నిరసన ప్రదర్శన

నవతెలంగాణ-హిమాయత్ నగర్

గ్రామాల్లో అభివృద్ధి పనులు చేసిన సర్పంచుల పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని రాష్ట్ర సర్పంచుల సంఘం జేఏసీ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. జేఏసీ ఆధ్వర్యంలో సోమవారం తెలంగాణ అమరవీరుల అమర జ్యోతి వద్ద నిరసన ప్రదర్శన చేపట్టింది. దాంతో సంఘం నాయకులు, పోలీసుల మధ్య తీవ్ర వాగ్వాదం చోటు చేసుకోవడంతో పోలీసులు పలువురి నాయకులను అరెస్టు చేసి పలు పోలీస్ స్టేషన్లకు తరలించారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎస్.యాదయ్య మాట్లాడుతూ.. కొత్త ప్రభుత్వం ఏర్పడి 10 నెలలు గడుస్తున్నా,



సర్పంచుల పదవీకాలం గడిచి 8 నెలలు అవుతున్నా ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేదన్నారు. 2019 నుంచి 2024 వరకు అత్యధిక అభివృద్ధి పనులు చేసిన రాష్ట్రంలోని గ్రామాలు.. దేశంలోనే ...15లో

యువతలో ట్రేడింగ్ వ్యసనం

మార్కెట్లలో అధిక ఆశతో భారీ నష్టం


ప్రమాదకరంగా ఎఫ్అండ్ ఓ జూదం

మూడేండ్లలో రూ.1.8 లక్షల కోట్లు ఆవిరి

ఒక్కోక్కరికి సగటున రూ.1.60 లక్షల దెబ్బ

7.2 శాతం మందికే లాభాలు

సెబీ రిపోర్ట్‌లో వెల్లడి



ముంబయి : స్టాక్ మార్కెట్లలో అధిక ఆశలతో ట్రేడింగ్ చేస్తున్న ఇన్వెస్టర్లు భారీ నష్టాలను మూటగట్టుకుంటున్నారు. ముఖ్యంగా అధిక రిస్కు కలిగిన ఫ్యూచర్ అండ్ ఆప్షన్స్ (ఎఫ్అండ్ఓ) ట్రేడింగ్ అత్యంత ప్రమాదకరంగా మారింది. ఈ విభాగంలో కేవలం మూడేళ్లలోనే పెట్టుబడులు పెట్టిన వారిలో 1.13 కోట్ల మంది మొత్తంగా రూ.1.81 లక్షల కోట్లు పోగొట్టు కున్నారు. 2021-22 నుంచి 2023-24 మధ్య మూడేండ్ల కాలంలో సగటున ఇన్వెస్టర్ రూ.1.60 లక్షలు పోగొట్టు కున్నారని సెబీ సోమవారం ఓ రిపోర్ట్‌లో వెల్లడించింది. టాప్ 15 బోకర్ల సమాచారం ఆధారంగా సెబీ ఈ రిపోర్ట్‌ను ...6లో

నిరుద్యోగానికి కారణం మోడీనే

శ్రీనగర్‌లో ప్రధానిపై రాహుల్ విమర్శలు



శ్రీనగర్ : ప్రధాని మోడీ సుదీర్ఘ ప్రసంగాలు చేస్తారు. తన భావాల గురించి మాట్లాడుతారు. కానీ చేతల గురించి పల్లెత్తు మాట అనరని రాహుల్ గాంధీ అన్నారు. ఉపన్యాసాలు కాదు. ముందు నిరుద్యోగాన్ని తొలగించండి, ద్రవ్యోల్బణాన్ని తగ్గించండి, యువతకు దార్శనికత చూపండి. జమ్మూ కాశ్మీర్‌కు రాష్ట్ర హోదా ఇవ్వండి అని ప్రధాని మోడీ ప్రస్తావించరని విమర్శించారు. 24 గంటలూ ...6లో

పిడుగుపాటుకు 8 మంది మృతి

మృతుల్లో నలుగురు చిన్నారులు

నవతెలంగాణ-చర్ల

సరిహద్దు ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం రాజ్నందగావ్ జిల్లా సోమ్ని పోలీసు స్టేషన్ పరిధిలోని జోరట్ రాయ్ గ్రామంలో ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. అదే సమయంలో ఓ ఇంటిపై పిడుగుపాటు పడటంతో 8 మంది అక్కడికక్కడే మృతి చెందారు. మృతుల్లో నలుగురు చిన్నారులు ఉన్నారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు.

అభివృద్ధిలో భాగస్వాములు కండి

గ్లోబల్ టెక్ సీఈఓల సదస్సులో ప్రధాని మోడీ



న్యూయార్క్ : భారతదేశ అభివృద్ధి పయనంలో భాగస్వాములు కావాలని గ్లోబల్ టెక్ సీఈఓలకు ప్రధాని నరేంద్ర మోడీ పిలుపునిచ్చారు. గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్, అడోబ్ సీఈఓ శంతను నారాయణ్, ఐబీఎం సీఈఓ అరవింద్ కృష్ణతో సహ పలువురు సీఈఓలతో మోడీ భేటీ అయ్యారు. ప్రపంచంలోనే మూడవ ...6లో

మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిన వివాదాస్పద జీఎస్టీ పన్ను వ్యవస్థ ఇప్పటికీ ఒక అంతుచిక్కని, అర్థం కాని అంశంగానే ఉన్నది. ముఖ్యంగా, ఆహార పదార్థాలపై విధించే పన్ను విషయంలో రెస్టారెంట్లు, హోటళ్ల యజమానులు ఇప్పటికీ గందరగోళానికి గురవుతున్నారు. ఏ పదార్థానికి ఎంత పన్ను విధించాలి? ఇంతకు తమది రెస్టారెంట్ కిందకు వస్తుందా, లేదా? అన్నదాని మీద కూడా కొంత మందికి స్పష్టత లేదు. ఆహార పదార్థం ఒకటే అయినా.. అది తయారైన విధానం, దాని భౌతిక స్థితి, అమ్మే ప్రదేశాన్నిబట్టి వాటిపై విధించే జీఎస్టీ పన్ను స్లాబ్‌లు మారుతున్నాయి.

తిండి ఒక్కటే పన్నులు వేర్వేరు

జీఎస్టీ దోపిడీకి పరాకాష్ట


పదార్థం తయారీ విధానాన్ని బట్టి మారుతున్న జీఎస్టీ పన్ను స్లాబ్‌లు



న్యూఢిల్లీ : వినియోగదారులపై జీఎస్టీ బాదుడు మరింతగా పెరుగుతుంది. పెరుగు, యోగర్ట్.. చపాతీ, పరాఠా.. ఇలా పదార్థాలు ఒకదానితో ఒకటి పోలి ఉన్నా, వాటిపై విధించే పన్ను రేట్లు మాత్రం మారుతున్నాయి. ఇక రెస్టారెంట్లు, హోటళ్లు, ఐస్‌క్రీం పార్లర్‌లు.. ఇలా ప్రదేశాన్ని బట్టి కూడా ఆహార పదార్థంపై విధించే జీఎస్టీ పన్ను రేట్లలో తేడా కనిపిస్తున్నది. పదార్థం ఒకటే అయినా.. విడిగా అమ్మే ఫుడ్, ప్యాకేజ్డ్ ఫుడ్‌ను బట్టి కూడా ఈ తేడాలు ఉంటున్నాయి. దీంతో ఈ పన్ను రేట్లు హోటళ్లు, రెస్టారెంట్ల యజమానులను గందరగో ళానికి గురి చేస్తున్నాయి. అవగాహనా రాహిత్యం కారణంగా తక్కువ పన్ను రేట్లతో అమ్ముతున్న కొందరు యజమానులకు జీఎస్టీ అధికారులు ట్యాక్స్ డిమాండ్‌లు, నోటీసులు కూడా జారీ చేసిన సందర్భాలు దేశంలో ఉన్నాయి.

కేంద్ర ఆర్థిక మంత్రికి మొర

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్.. సంబంధిత వాటాదారులతో తమిళనాడులో ఇటీవల ఒక సమావేశాన్ని ఏర్పా టు చేశారు. ఈ సమా వేశంలో పాల్గొన్న హోటళ్లు, రెస్టారెంట్ల యజమానులు జీఎస్టీ పన్ను రేట్లలో గందర గోళంపై తమ ఆవేద నను వెళ్లగక్కారు. "మాకు బన్ను మాత్రమే ఇవ్వండి. ఆ తర్వాత దానికి క్రీమ్‌ను, జామ్‌ను మేమే చేర్చు కుంటాం" అని తమ వద్దకు వచ్చే కస్టమర్లు కొందరు అంటున్నారని ఈ సమావేశంలో ఒక వాటా దారుడు అనటంతో కేంద్ర ...7లో



రెస్టారెంట్లలో ఐదు శాతం.. హోటళ్లలో 18 శాతం


జీఎస్టీ రేట్లకు సంబంధించి ఆహార పదార్థాలను ఎక్కడ, ఎలా విక్రయిస్తారన్నది ప్రధానాంశం. ఏదైనా ఆహార పదార్థం లేదా పానియాన్ని సాధారణ రెస్టారెంట్‌లో అమ్మితే దానిపై ఐదు శాతం జీఎస్టీ పడుతుంది. అదే పదార్థాన్ని.. ఒక రాత్రికి రూమ్ రేట్‌ను రూ.7500 కంటే ఎక్కువగా ఛార్జ్ చేసే హోటళ్లలో విక్రయిస్తే మాత్రం దానిపై 18 శాతం జీఎస్టీ రేటు ఉంటుంది. రూమ్ రేటు రూ.7500 కంటే తక్కువగా ఉంటే మాత్రం రెస్టారెంట్లలో విధించినట్టే సదరు పదార్థంపై ఐదు శాతం జీఎస్టీ వర్తిస్తుంది. అలాగే, ఒక రెస్టారెంట్‌లో పరాటా మీద ఐదు శాతం జీఎస్టీ ఉంటే, ఇన్-రెస్టారెంట్ స్టోర్ నుంచి తీసుకొచ్చే ప్రీ-ప్యాకేజ్డ్ ప్యాకెట్ పరాటా మీద 18 శాతం జీఎస్టీ చెల్లించాల్సి ఉంటుంది.

నవతెలంగాణ ఎడిటోరియల్ బోర్డు సభ్యులు

బసవపున్నయ్యకు పితృవియోగం

తీవ్ర అనారోగ్యంతో కన్నుమూసిన లక్ష్మయ్య

- నేడు బీబీనగర్ ఎయిమ్స్‌కు భౌతికకాయం అప్పగింత
- సబ్ కమిటీ కన్వీనర్ చెరుపల్లి, సీజీఎం ప్రభాకర్, ఎడిటర్ సుధాభాస్కర్ సంతాపం


(ఫైల్)

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

నవతెలంగాణ ఎడిటోరియల్ బోర్డు సభ్యులు, ఆ పత్రిక స్పెషల్ కరస్పాండెంట్, టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొడిగె బసవపున్నయ్యకు పితృవియోగం కలిగింది. ఆయన తండ్రి లక్ష్మయ్య (78) సోమవారం రాత్రి అనారోగ్యంతో కన్నుమూశారు. ఈనెల 19న రాత్రి 11.30 గంటలకు ఆయన గుండెపోటుకు గురయ్యారు. ఈ క్రమంలో తొలుత భువనగిరి ఏరియా ఆస్పత్రిలో ప్రాథమిక చికిత్స అనంతరం లక్ష్మయ్యను సికింద్రాబాద్ యశోద ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ పరిస్థితి విషమించటంతో సోమవారం రాత్రి 9.30 గంటలకు ఆయన తుది శ్వాస విడిచారు. లక్ష్మయ్య 1946లో ఉమ్మడి నల్గొండ జిల్లా రామన్నపేట మండలం శోభనాద్రిపురంలో జన్మించారు. ప్రాథమిక విద్యాభ్యాసం శోభనాద్రిపురం, హై స్కూల్ విద్య రామన్నపేట, ఉన్నత విద్య నల్గొండలో పూర్తి చేసిన ఆయన హైదరాబాద్‌లో న్యాయశాస్త్రం చదివారు. లక్ష్మయ్యకు ఇద్దరు కుమారులు సుందరయ్య బసవపున్నయ్య, ఒక కుమార్తె ఉదయం ఉన్నారు. ఆయన భార్య గత డిసెంబరులో అనారోగ్యంతో మరణించారు.

లక్ష్మయ్య విద్యార్థి దశ నుంచే కమ్యూనిస్టు ఉద్యమంలో పని చేశారు. ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐలో వివిధ స్థాయిల్లో సేవలందించారు. సీపీఐ (ఎం) రామన్నపేట డివిజన్ కమిటీ సభ్యులుగా పనిచేశారు. వృత్తిరీత్యా న్యాయవాది అయిన లక్ష్మయ్య ఐలు రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా పనిచేశారు. నల్లగొండ, రామన్నపేట, చౌటుప్పల్, భువనగిరి కోర్టుల్లో ప్రాక్టీస్ చేస్తూ పేదలకు ఉచిత సేవలందించారు. రామన్నపేట ప్రాంతంలో పార్టీ విస్తరణకు విశేష కృషి చేశారు. ఉమ్మడి రాష్ట్రంలోనే తొలిసారిగా ఆయన అక్కడ పార్టీ రాజకీయ శిక్షణా తరగతులు నిర్వహించారు. దీనికి పుచ్చలపల్లి సుందరయ్య ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరయ్యారు.

లక్ష్మయ్య భౌతికకాయాన్ని కుటుంబ సభ్యులు ఆయన స్వగ్రామమైన శోభనాద్రిపురానికి తరలించారు. అక్కడి నుంచి మంగళవారం మధ్యాహ్నం 12 గంటల తర్వాత రామన్నపేటకు తరలిస్తారు. అనంతరం వైద్య విద్యార్థుల పరిశోధనల నిమిత్తం ఆయన భౌతికకాయాన్ని కుటుంబ సభ్యులు బీబీనగర్ ఎయిమ్స్‌కు అప్పగించనున్నారు.

లక్ష్మయ్య మరణం పట్ల నవతెలంగాణ సబ్ కమిటీ కన్వీనర్, మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు, సీజీఎం పి.ప్రభాకర్, ఎడిటర్ ఆర్.సుధాభాస్కర్ తీవ్ర సంతాపాన్ని ప్రకటించారు. బసవపున్నయ్యకు, ఇతర కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

అస్తవ్యస్తంగా ప్రజారోగ్యం

- బీఆర్ఎస్ సీనియర్ నేత తాటికొండ రాజయ్య

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ప్రజారోగ్యం అస్తవ్యస్తంగా, అగమ్యగోచరంగా తయారైందని మాజీ ఉప ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత తాటికొండ రాజయ్య ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేసీఆర్ హయాంలో వైద్యరంగంలో తెలంగాణ నెంబర్‌వన్‌గా నిలిచిందని చెప్పారు. ప్రస్తుతం రాష్ట్రంలో మాతా శిశు మరణాలు పెరిగాయనీ, విష జ్వరాలు విజృంభిస్తున్నాయని తెలిపారు. వాటిపై అధ్యయనం కోసం బీఆర్ఎస్ తరపున ముగ్గురు సభ్యులతో ఒక అధ్యయన కమిటీని వేశారని వివరించారు. ఈ కమిటీ గాంధీ ఆస్పత్రికి వెళితే పోలీసులు అడ్డుకున్నారని విమర్శించారు. అక్కడికి తాము వెళితే తప్పేంటని ప్రశ్నించారు. రాష్ట్రంలో వైద్య అత్యయిక పరిస్థితిని ప్రకటించాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

బీఈడీ నిరుద్యోగుల సమస్యను పరిష్కరించాలి

- బీసీ సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ నీల వెంకటేశ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో బీఈడీ నిరుద్యోగుల సమస్యను ప్రభుత్వం పరిష్కరించాలని బీసీ సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ నీల వెంకటేశ్ డిమాండ్ చేశారు. సోమవారం హైదరాబాద్‌లోని సోమాజీగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్కూల్ అసిస్టెంట్ పోస్టులను బీఈడీ పూర్తి చేసిన వారితోనే వందశాతం నేరుగా భర్తీ చేయాలని కోరారు. ఎస్జీటీ ఉపాధ్యాయులకు స్కూల్ అసిస్టెంట్ పోస్టుల్లో ఇస్తున్న 70 శాతం పదోన్నతుల కోటాను తొలగించాలని డిమాండ్ చేశారు. సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం డీఎడ్ పోస్టులను ఎస్జీటీలకు కేటాయించినపుడు, స్కూల్ అసిస్టెంట్ పోస్టులను బీఎడ్ వారితోనే భర్తీ చేయాలని కోరారు. స్కూల్ అసిస్టెంట్ పోస్టుల్లో 70 శాతం పదోన్నతుల ద్వారా భర్తీ చేసి, ఎస్జీటీ పోస్టుల్లో బీఎడ్ వారికి అవకాశం కల్పించకపోవడం వల్ల తీవ్రంగా నష్టపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. పదోన్నతుల కోటాను సవరించాలనీ, 20 శాతానికి తగ్గించాలని డిమాండ్ చేశారు. పదోన్నతులకు టెట్ అర్హతను తప్పనిసరి చేయాలని కోరారు. పాఠశాల విద్యాశాఖను ప్రైమరీ ఎడ్యుకేషన్, సెకండరీ ఎడ్యుకేషన్‌గా విడగొట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీఎడ్ అభ్యర్థులు అశోక్, మధునాయక్, శ్రీనివాస్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



వైద్యవ్యవస్థను గాడిన పెడుతున్నాం

- మంత్రి దామోదర రాజనర్సింహ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

పదేండ్లపాటు బీఆర్ఎస్ వైద్య వ్యవస్థను పట్టించుకోకపోవడంతో పేదలకు ప్రభుత్వ వైద్యం అందుబాటులో లేకుండా పోయిందని వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ విమర్శించారు. ఈ మేరకు సోమవారం మంత్రి ట్వీట్ చేశారు. అలాంటి పరిస్థితి నుంచి వ్యవస్థను గాడిలో పెడుతున్నట్టు తెలిపారు. బీఆర్ఎస్ పాలనలో కోఠి మెటర్నిటీ ఆస్పత్రిలో, నీలోఫర్‌లో బాలింతల మరణాలు, డీపీఎల్ పద్ధతిలో చేసిన కుటుంబ నియంత్రణ ఆపరేషన్ల కారణంగా మరణాలు, డెంగ్యూ మరణాలను మంత్రి గుర్తుచేశారు. తాము అధికారంలోకి వచ్చాక నెలవారీగా మెటర్నల్, పీడియాట్రిక్ మరణాలు తగ్గాయని చెప్పారు. బీఆర్ఎస్ నిజనిర్ధారణ కమిటీ ఈ నిజాలను ప్రజలకు చెప్పాలని మంత్రి సూచించారు.

ప్రభుత్వాలకు చిత్తశుద్ధి ఉంటే బీసీ రిజర్వేషన్లు 42 శాతానికి పెంపు సాధ్యమే

- బీసీ కమిషన్ మాజీ చైర్మెన్ జస్టిస్ వి ఈశ్వరయ్య


నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

బీఆర్ఎస్ పార్టీ బీసీ ముఖ్యనాయకులు జాతీయ బీసీ కమిషన్ మాజీ చైర్మెన్ జస్టిస్ వి ఈశ్వరయ్యతో సోమవారం హైదరాబాద్‌లో సమావేశమయ్యారు. అధికార కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీ మేరకు.. స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కల్పన, సమగ్ర కులగణన, న్యాయపరమైన సాధ్యాసాధ్యాలను కూలంకుషంగా చర్చించారు. బీసీ రిజర్వేషన్ల పెంపుదల ముమ్మాటికీ సాధ్యమేననీ, ప్రభుత్వ చిత్తశుద్ధిపై ఆధారపడి ఉన్నదని జస్టిస్ ఈశ్వరయ్య సోదాహరణంగా వివరించారు. ప్రభుత్వాలకు నిజాయితీ ఉంటే సాధ్యమవుతుందని తెలిపారు. ఎన్నికలకు మ్యానిఫెస్టోలో భాగంగా కాంగ్రెస్ పార్టీ సమగ్ర కుల గణన చేసి, బీసీలకు స్థానిక సంస్థల్లో 42 రిజర్వేషన్ల కల్పించేందుకు బీఆర్ఎస్ పార్టీ రాజీలేకుండా పోరాడుతున్నదనీ, ఆ దిశలో ప్రజలను చైతన్య వంతులను చేస్తున్నదని బీఆర్ఎస్ నేతలు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో శాసన మండలి ప్రధాన ప్రతిపక్ష నాయకుడు, మాజీ స్పీకర్ సిరికొండ మధుసూధనాచారి, మాజీ మంత్రి వి శ్రీనివాస్ గౌడ్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ శంబీపూర్ రాజు, ఎమ్మెల్సీ ఎల్ రమణ, మాజీ ఎమ్మెల్సీలు కర్నె ప్రభాకర్, వి గంగాధర్ గౌడ్, సీనియర్ నాయకుడు చెరుకు సుధాకర్, మాజీ చైర్మెన్లు పల్లె రవి కుమార్ గౌడ్, ఆంజనేయ గౌడ్, చిరుమల్ల రాకేశ్, జి నాగేందర్ గౌడ్, దూదిమెట్ల బాలరాజు యాదవ్, మాజీ శాసన సభ్యులు బూడిద బిక్షమయ్య గౌడ్, నోముల భగత్, బీసీ కమిషన్ మాజీ సభ్యులు కిశోర్ గౌడ్, ఉపేంద్ర చారి, శుభప్రద్ పటేల్, మాజీ కార్పొరేటర్ అలకుంట శ్రీహరి, ఎంపీటీసీల ఫోరమ్ అధ్యక్షుడు గడీల కుమార్ గౌడ్, కార్యదర్శి మన్నె రాజు ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

రేపటినుంచి ప్రయివేటు డిగ్రీ కాలేజీల్లో స్పాట్ అడ్మిషన్లు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో బీఏ, బీఎస్సీ, బీకాం, బీకాం ఒకేషనల్, బీకాం ఆనర్స్, బీఎస్‌డబ్ల్యూ, బీబీఏ, బీసీఏ, బీబీఎం, బీసీఏ కోర్సుల్లో ప్రథమ సంవత్సరంలో ప్రవేశాల కోసం 2024-25 విద్యాసంవత్సరంలో డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ (దోస్త్)కు సంబంధించి ప్రయివేటు డిగ్రీ కాలేజీల్లో స్పాట్ అడ్మిషన్ల ప్రక్రియ బుధవారం నుంచి ప్రారంభం కానుంది. ఈ మేరకు దోస్త్ కన్వీనర్, ఉన్నత విద్యామండలి చైర్మెన్ ఆర్ లింబాద్రి, కళాశాల విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రయివేటు డిగ్రీ కాలేజీల్లో అన్ని కోర్సులకు, ఎయిడెడ్ కాలేజీల్లో సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులకు స్పాట్ అడ్మిషన్ల ప్రక్రియను ఈనెల 27 వరకు నిర్వహిస్తామని తెలిపారు. విద్యార్థులు పూర్తి వివరాలకు https://dost.cgg.gov.in వెబ్‌సైట్‌ను సంప్రదించాలని సూచించారు.



'మీతో ఒక్క ఫొటో దిగుతా ప్లీజ్' అంటూ సినీ నటి నమ్రత శిరోద్కర్ మంత్రి సీతక్కను ఆప్యాయంగా అడగటంతో కాదనలేకపోయారు. 'నేను మీకు తెలుసా?నా పేరేంటి? ' అని సీతక్క ప్రశ్నించగా..'మిమ్మల్ని మొదటి నుంచీ ఫాలో అవుతున్నా. మీపేరు దనసరి అనసూయ. అంతా సీతక్క అంటారు. మీరంటే అభిమానం. ఎమ్మెల్యే, మంత్రి అయినప్పటికీ మీరు సాధారణంగా ఉండటం నాకెంతో నచ్చింది' అంటూ నవ్వుతూ నమ్రత ఫొటో దిగేశారు.

జేపీసీకి భారీ సంఖ్యలో సూచనలు

వక్ఫ్ బోర్డు బిల్లుపై అనుకూల, ప్రతికూల వాదనలు

- 26 నుంచి ప్రధాన నగరాలలో సభ్యుల పర్యటనలు



న్యూఢిల్లీ : వక్ఫ్ బోర్డు (సవరణ) బిల్లు పరిశీలనకు కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన జాయింట్ పార్లమెంటరీ కమిటీ (జేపీపీ)కి దేశంలోని వివిధ ప్రాంతాల నుండి ఈ-మెయిల్స్ రూపంలో 1.2 కోట్ల స్పందనలు అనుకూలంగాను, ప్రతికూలంగానూ వచ్చాయని తెలిసింది. ముసాయిదా బిల్లుపై అనుకూలంగా, వ్యతిరేకంగా అభిప్రాయాలు సేకరించేందుకు ప్రత్యర్థి గ్రూపులు పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించాయి. బీజేపీ ఎంపీ జగదాంబికా పాల్ నేతృత్వంలోని జేపీసీ ఇప్పటికే అనేక సార్లు సమావేశమై తనకు అందిన సూచనలు, సలహాలను సమీక్షించింది. ఈ కమిటీలో పార్లమెంట్ ఉభయ సభలకు చెందిన ఎంపీలు సభ్యులుగా ఉన్నారు. వక్ఫ్ బోర్డు బిల్లుతో సంబంధమున్న సమాజంలో వివిధ వర్గాల నుండి జేపీసీ ఈ-మెయిల్స్, లేఖల ద్వారా సూచనలు కోరింది.

గురువారం జరిగిన జేపీసీ సమావేశంలో అధికార, ప్రతిపక్ష పార్టీలకు చెందిన సభ్యుల మధ్య తీవ్ర వాదోపవాదాలు సాగాయి. ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు బిల్లును వ్యతిరేకిస్తూ వాదనలు వినిపించింది. అయితే పసమంద సమాజ్‌కు చెందిన కొందరు వ్యక్తులు బిల్లును సమర్ధించడం ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. తమ అభిప్రాయానికి మద్దతుగా జేపీసీకి వివిధ పత్రాలు జత చేస్తూ 75 వేల సూచనలు అందాయని విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. వీటన్నింటినీ పరిశీలించేందుకు లోక్‌సభ సచివాలయం నుండి 15 మంది అదనపు సిబ్బందిని రప్పిస్తున్నారు. వీరు ఈ-మెయిల్ స్పందనలు పరిశీలిస్తారు. అనుకూల, వ్యతిరేక అభిప్రాయాలుగా వాటిని విభజిస్తారు. జత పరచిన పత్రాలను కూడా వాటితో చేరుస్తారు. ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు, నిపుణులు, భాగస్వాములు, సంస్థల నుండి జేపీసీ గత నెలలోనే లిఖితపూర్వక సూచనలు కోరింది.

ప్రభుత్వాధికారులు, న్యాయ నిపుణులు, వక్ఫ్ బోర్డు సభ్యులు, కమ్యూనిటీ ప్రతినిధుల అభిప్రాయాలు తెలుసుకునేందుకు ఈ నెల 26 నుండి ముంబయి, అహ్మదాబాద్, హైదరాబాద్, చెన్నయ్, బెంగళూరు నగరాలలో పర్యటించాలని జేపీసీ నిర్ణయించినట్లు తెలిసింది.

ఢిల్లీ సీఎం అతిశి బాధ్యతల స్వీకరణ

కేజ్రీవాల్ సీటును ఖాళీగానే ఉంచి పక్కనే మరో కుర్చీలో ఆశీనం

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

ఢిల్లీ ముఖ్యమంత్రిగా అతిశి మార్లెనా పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ మేరకు సోమవారం నాడిక్కడ ఆమె ముఖ్యమంత్రి కార్యాలయం (సీఎంవో)లో సంతకం చేసి బాధ్యతలు స్వీకరించారు. పార్టీ చీఫ్ కేజ్రీవాల్ కూర్చునే సీటును ఖాళీగానే ఉంచి, ఆ పక్కనే వేరే కుర్చీలో కూర్చుని విధులు నిర్వహించారు. ఢిల్లీ ముఖ్యమంత్రిగా తాను బాధ్యతలు చేపట్టానని, 14 ఏండ్ల పాటు రాముడు అరణ్యవాసం చేసిన సమయంలో అయోధ్య పాలన సాగించినప్పుడు భరతుడి మనోగతం ఎలా ఉందో తాను కూడా అలాంటి ఫీలింగ్‌తోనే ఉన్నట్టు చెప్పారు. రాముడి పాదుకలు సింహాసనంపై ఉంచి భరతుడు ఎలా పాలన చేశారో, అదే విధంగా రాబోయే నాలుగు నెలలు తాను ఢిల్లీ ప్రభుత్వ పాలన సాగిస్తానని తెలిపారు.

'కేజ్రీవాల్ తన రాజీనామాతో రాజకీయాల్లో హుందాగా ఎలా వ్యవహరించాలనే దానికి ఉదాహరణగా నిలిచారు. ఆయన ఇమేజ్‌ను దెబ్బతీయడానికి బీజేపీ చేయని ప్రయత్నం అంటూ లేదు. ఆయనపై తప్పుడు కేసులు బనాయించి ఆరు నెలల పాటు జైలులో ఉంచింది. ఫిబ్రవరి ఎన్నికల్లో తిరిగి కేజ్రీవాల్‌ను ప్రజలు గెలిపించుకుంటారని నమ్ముతున్నాను. అప్పటివరకూ ఆయన సీటు ఖాళీగానే ఉంటుంది" అని అతిశి చెప్పారు. గత మంగళవారం



కేజ్రీవాల్ రాజీనామా చేయడంతో శనివారం నాడు ఢిల్లీ కొత్త సీఎంగా అతిశి ప్రమాణ స్వీకారం చేశారు.

మోడల్ స్కూల్ టీచర్లకు పరస్పర బదిలీలకు అవకాశమివ్వాలి

- విద్యాశాఖ ముఖ్యకార్యదర్శికి ఎమ్మెల్సీ నర్సిరెడ్డి, టీఎస్ఎంఎస్‌టీఎఫ్ వినతి



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో మోడల్ స్కూళ్లలో ఉన్న వివిధ రకాల సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ స్టేట్ మోడల్ స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ (టీఎస్ఎంఎస్‌టీఎఫ్) ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ మేరకు విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశాన్ని సోమవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డితోపాటు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బి కొండయ్య నేతృత్వంలో కలిసి వినతిపత్రం సమర్పించారు. మోడల్ స్కూల్ టీచర్లకు పరస్పర బదిలీలకు అవకాశం కల్పించాలని కోరారు. సీనియార్టీ ఆధారంగా పీజీటీలను ప్రిన్సిపాళ్లుగా, పీజీటీలకు స్లైడింగ్ నిర్వహించాలని సూచించారు. టీజీటీలకు పీజీటీలుగా పదోన్నతి ఇవ్వాలని తెలిపారు. బదిలీలు, పదోన్నతుల వల్ల ఖాళీ అయిన పోస్టులను కొత్త నోటిఫికేషన్ ద్వారా భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. 010 పద్దు కింద వేతనాలను చెల్లించాలని కోరారు. ఆరోగ్య కార్డులు లేదా మెడికల్ రీయింబర్స్‌మెంట్ సౌకర్యాన్ని కల్పించాలని సూచించారు. కారుణ్య నియామకాలను చేపట్టాలని పేర్కొన్నారు. స్పౌజ్ పాయింట్లను సరైన పద్ధతిలో వినియోగించనందున వాటిని సరిచేసి ఉపాధ్యాయులను సర్దుబాటు చేయాలని తెలిపారు. సెకండ్ ఫేస్ టీచర్లకు నోషనల్ సర్వీసును కల్పిస్తూ వేతన వ్యత్యాసాన్ని తగ్గించాలని కోరారు. విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి సానుకూలంగా స్పందించారని వివరించారు. ఈ కార్యక్రమంలో టీఎస్ఎంఎస్‌టీఎఫ్ ఉపాధ్యక్షులు క్రాంతికుమార్, కోశాధికారి రాధాకృష్ణ, కార్యదర్శులు సురేష్, నాగరాజు, శ్రీనివాస్, రాష్ట్ర కమిటీ సభ్యులు వెంకటేశ్వర్లు, నీలాద్రి తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ హాస్టళ్లలో మీ పిల్లలను చదివిస్తారా?

ప్రతిపక్షంలో ఉన్నప్పుడు హాస్టళ్లలో బస చేసింది యాదికుందా!

- మెస్‌చార్జీలు పెంచకుంటే పేద పిల్లలకు పౌష్టికాహారమెలా?:సీఎం, మంత్రులను ప్రశ్నించిన కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్కైలాబ్‌బాబు
- సంక్షేమ భవన్ వద్ద మహాధర్నా



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

సంక్షేమ హాస్టళ్లలో తమ పిల్లలను చదివించే ధైర్యం సీఎంకు, మంత్రులకు ఉందా? అని కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.స్కైలాబ్‌బాబు ప్రశ్నించారు. ప్రతిపక్ష నేతగా హాస్టళ్లలో బస చేసింది సీఎంకు గుర్తుకు లేదా? అని నిలదీశారు. హాస్టల్లో మూడు నుంచి ఏడో తరగతి విద్యార్థికి రూ.950, ఎనిమిదో తరగతి నుంచి పదో తరగతి చదివే పిల్లలకు రూ.1100 ఎలా సరిపోతాయని ప్రశ్నించారు. సర్కారిచ్చే నెల మెస్‌చార్జి టిఫిన్ ఖర్చులకు కూడా సరిపోవనీ, మూడు పూటలా భోజనం ఎలా సాధ్యమవుతుందని నిలదీశారు. మెస్‌చార్జీలు పెంచకుండా పేద పిల్లలకు పౌష్టికాహారం అందించడం ఎలా? అరకొర తిండితో చదువుకోవడం ఎట్లా? అని నిగ్గదీశారు. సోమవారం హైదరాబాద్‌లోని సంక్షేమ భవన్ వద్ద కేవీపీఎస్ ఆధ్వర్యంలో మహాధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మెస్‌చార్జీల పెంపునకు సీఎం రేవంత్ రెడ్డి వెంటనే నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని 810 హాస్టళ్లల్లో 64,834 మంది విద్యార్థులు అరకొర సౌకర్యాల మధ్య జీవిస్తున్నారని తెలిపారు. 173 హాస్టల్లో ప్రయివేటు అద్దె భవనాల్లో విద్యార్థులు అనేక అసౌకర్యాలతో ఇరుకు గదుల్లో ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అద్దె భవనాలకు కిరాయిలు చెల్లించకపోవడంతో రూ.12 కోట్లు బకాయిలు పేరుకుపోయాయని తెలిపారు. యజమానుల ఒత్తిడి రోజురోజుకి పెరుగుతోందని చెప్పారు. కాస్మోటిక్ చార్జీలు బాలికలకు రూ.75, బాలురకు రూ.62తో కనీసం సబ్బులు కొనేందుకు సరిపోవడం లేదని తెలిపారు. ఇక సర్ఫ్, నూనెలు, బొట్టు బిళ్లలు, షాంపూలు ఇట్లాంటి అవసరాలకు ఎలా సరిపోతాయని ప్రశ్నించారు. ఆరు నెలలుగా మెస్‌చార్జీలు పెండింగ్‌లో ఉన్నాయని చెప్పారు. కళాశాల స్థాయి విద్యార్థుల మెస్ బిల్లులు 8 నెలలుగా పెండింగ్ లో ఉన్నాయని తెలిపారు. సంక్షేమ హాస్టల్ విద్యార్థుల మెస్‌చార్జీ రూ. 2,500కు పెంచాలని కోరారు. డీఏహెచ్ విద్యార్థులకు 2021సం లో జీవో నెం 9 ద్వారా 6 నెలల పాటు రూ. 500 చొప్పున ఇచ్చి ఇప్పుడు నిలిపేయడం సరిగాదన్నారు. పాకెట్ మనీని రూ.2000లకు పెంచాలని డిమాండ్ చేశారు. కాస్మోటిక్ చార్జీలు బాలికలకు రూ.500లు, బాలురకు రూ.300 పెంచాలని కోరారు. హాస్టళ్లకు సొంత భవనాలు నిర్మించాలని డిమాండ్ చేశారు. పెచ్చులూడుతున్న భవనాలకు తక్షణమే మరమ్మత్తులు చేయించాలని సూచించారు. విద్యార్థులకు 3 నెలలకు ఒకసారి వైద్య పరీక్షలు చేయించాలనీ, హాస్టల్ విద్యార్థులకు ప్రత్యేక ఇన్‌చార్జిగా ప్రభుత్వ డాక్టర్‌ను నియమించాలని విన్నవించారు. సరిపడా మందులను అందుబాటులో ఉంచాలన్నారు. మెనూ టెండర్లను పిలవాలని కోరారు. దుస్తువులు, దుప్పట్ల కోసం టెండర్లు పిలిచి దీపావళి లోపు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. బాత్‌రూమ్, మరుగుదొడ్లు, మినరల్‌వాటర్, గ్రంథాలయంలో పుస్తకాల వంటి కనీస సౌకర్యాలను కల్పించాలనీ, హాస్టళ్ల వద్ద రాత్రి సమయాల్లో సెక్యూరిటీగార్డులను నియమించాలని విజ్ఞప్తి చేశారు. ఖాళీగా ఉన్న వార్డెన్ సహాయ సంక్షేమ అధికారి పోస్టులను భర్తీ చేయాలనీ, వార్డెన్ హాస్టల్‌కు సమీపంలో ఉండేలా చర్యలు చేపట్టాలని కోరారు. హాస్టళ్లో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల పెండింగ్ వేతనాలను తక్షణమే విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం. ప్రకాష్ కరత్, దుర్గం దినకర్, రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం. దశరథ్, బి సుబ్బారావు పి.పరశు రాములు, ఎం. మాణిక్యం రాజు, అంతటి కాశన్న, ఓరుగంటి సాంబయ్య, పి అశోక్, కె అశోక్, బి బాలకిషన్, లక్ష్మీదేవి, చెన్నయ్య, శ్రావణ్, శివ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

నేడు ఉద్యోగ జేఏసీ విస్తృతస్థాయి సమావేశం

ఎమ్మెల్సీ కోదండరామ్‌కు సన్మానం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఉద్యోగుల పెండింగ్ సమస్య ల పరిష్కారం కోసం తెలంగాణ ఉద్యోగుల జేఏసీ విస్తృత స్థాయి సమావేశాన్ని మంగళవారం ఉదయం పది గంటలకు హైదరా బాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించనుంది. భవిష్యత్ కార్యాచరణను ప్రకటిస్తారు. మధ్యాహ్నం రెండు గంటలకు ఎమ్మెల్సీ కోదండరామ్‌ను సన్మానిస్తారు. సోమవారం హైదరాబాద్‌లోని టీఎన్జీవో భవన్‌లో ఉద్యోగ జేఏసీ చైర్మెన్ మారం జగదీశ్వర్, సెక్రెటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో పదేండ్ల తర్వాత ప్రజాస్వామ్య వాతావరణంలో, ఉద్యోగులు, గెజిటెడ్ అధికారులు, ఉపాధ్యాయులు, కార్మికులు, పెన్షనర్ల అన్ని సంఘాలూ కలిసి జేఏసీని ఏర్పాటు చేశాయని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వంతో జేఏసీ సత్సంబంధాలను నెలకొల్పడానికి, ప్రభుత్వం నిర్వహించే సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి, ఉద్యోగులకు రావాల్సిన హక్కులను సాధించడానికి కృషి చేస్తుందన్నారు. రాష్ట్రంలో వరదల వల్ల కలిగిన నష్టాన్ని పరిష్కరించడం లో భాగంగా, సామాజిక బాధ్యతగా ఉద్యోగులు, పెన్షనర్లు ఒక రోజు మూల వేతనాన్ని విరాళంగా ఇచ్చినట్టు ప్రకటించారు.

కాంగ్రెస్ ఎన్నికల మ్యానిఫెస్టోలో ఉద్యోగుల సమస్యలపై చేసిన వాగ్దానాలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. జిల్లాల్లోనూ జేఏసీలను ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగ జేఏసీ నాయకులు చావ రవి, పింగిలి శ్రీపాల్‌రెడ్డి, ముజీబ్ హుస్సేనీ, ఎ సత్యనారాయణ, జ్ఞానేశ్వర్, కస్తూరి వెంకటేశ్వర్లు, మణిపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



గురుకుల సమస్యలపై 28న చలో హైదరాబాద్

టీఎస్ యూటీఎఫ్, గురుకుల సంఘాల జేఏసీ పోస్టరావిష్కరణ



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

'గురుకులాల్లో అనేక సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయి. వీటిని పరిష్కరించాలని ప్రభుత్వాన్ని ఎన్ని సార్లు కోరినా.. సర్కారు మీనమేషాలు లెక్కిస్తోంది. దీంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. దీంతో నాణ్యతతో కూడిన విద్యాబోధన అందించటం, అందుకోవటం కష్టంగా మారిందని టీఎస్‌యూటీఎఫ్, గురుకుల సంఘాల జేఏసీ నేతలు కె జంగయ్య, మామిడి నారాయణ, డాక్టర్ ఎ మధుసూదన్, టీఎస్‌యూటీఎఫ్-టీటీడబ్ల్యూఆర్ఈఐఎస్ వింగ్ అధ్యక్షులు బి సురేందర్, టీఎంఆర్ఈఐఎస్ ప్రధాన కార్యదర్శి ఎం మహేష్, ఎస్‌డబ్ల్యూటిగారియా కార్యదర్శి ఎస్ గణేష్ ఆందోళన వ్యక్తం చేశారు. తమ సమస్యలు పరిష్కరించకపోతే ఈ నెల 28న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని ప్రకటించారు. సోమవారం హైదరాబాద్‌లోని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యాలయంలో విలేకర్ల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మహాధర్నా కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను అవిష్కరించారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కె.జంగయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో 1022 గురుకులాల్లో దాదాపు ఆరు లక్షల మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారని చెప్పారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు మౌలిక వసతుల లేమితో సతమతమవుతున్నారనీ, 25 సమస్యలతో చార్టర్ ఆఫ్ డిమాండ్స్ రూపొందించి పలుమార్లు ప్రభుత్వానికి విన్నవించినా సమస్యలు పరిష్కారం కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే టీఎస్ యూటీఎఫ్, గురుకుల సంఘాల జేఏసీ ఉమ్మడిగా ఈ నెల 12న ప్రభుత్వానికి దశలవారీ పోరాట కార్యక్రమానికి నోటీసు ఇచ్చి, ఇప్పటికే రెండు దశల పోరాటాన్ని నిర్వహించామని తెలిపారు. ప్రభుత్వం నుంచి ఎటువంటి స్పందన లేకపోవటం విచారకరమని వాపోయారు. ప్రభుత్వం ఇటీవల గురుకులాల్లో అమలు చేస్తున్న నూతన పని వేళల వలన విద్యార్థులు మానసికంగా, శారీరకంగా ఇబ్బంది పడుతున్నారనీ, కార్పొరేట్ పాఠశాలల్లో ఉండే పని వేళలను ఏమాత్రం సౌకర్యాలు లేని గురుకులాల్లో ప్రవేశ పెట్టడం అత్యంత దారుణమని చెప్పారు. ఇది ఇలాగే కొనసాగితే సమీప భవిష్యత్తులో అవన్నీ నిర్వీర్యమయ్యే అవకాశం ఉందని తెలిపారు. 70 శాతం గురుకులాలు అద్దె భవనాల్లోనే కొనసాగుతున్నాయని చెప్పారు. మౌలిక వసతుల లేమివలన పాఠశాలలు నిర్వహించటం ఉపాధ్యాయులకు పెను సవాలుగా పరిణమించిందన్నారు. తప్పనిసరి పరిస్థితుల్లో సర్దుబాటుతో ఉపాధ్యాయులు పనిచేస్తున్నారని వివరించారు. 28లోపే తాము లేవనెత్తిన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేదంటే..శనివారం హైదరాబాద్‌లో మహాధర్నా నిర్వహించక తప్పదని హెచ్చరించారు. మామిడి నారాయణ, మధుసూదన్ మాట్లాడుతూ గురుకులాలను కామన్ డైరెక్టరేట్ పరిధిలోకి తీసుకు రావాలని కోరారు. ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా స్టేట్ అండ్ సబార్డినేట్ సర్వీసు రూల్స్ 1996ని గురుకులాలకు వర్తింపజేయాలనీ, అదేవిధంగా అన్ని గురుకులాల్లో క్యాడర్ విభజనను సమాన నిష్పత్తిలో పంచాలని సూచించారు. 010 పద్దు ద్వారా వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. డాక్టర్ బి.సురేందర్, ఎం.మహేష్ మాట్లాడుతూ..గురుకులాల్లో ఉపాధ్యాయులు బోధనేతర పనులు చేయటం వల్ల విద్యార్థులకు అభ్యసనం, బోధనలో ఆటంకం ఏర్పడుతున్నదని చెప్పారు. అన్ని గురుకుల పాఠశాలల్లో డిప్యూటీ వార్డెన్లను నియమించాలనీ, అదనపు పనికి అదనపు వేతనాన్ని మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తక్షణమే ఉపాధ్యాయ సంఘాలతో సమావేశం ఏర్పాటు చేసి సమస్యలు పరిష్కరించాలని కోరారు. లేనియెడల 28న ఇందిరాపార్క్ వద్ద చేపట్టబోయే మహా ధర్నా ద్వారా తమ బలమేంటో నిరూపిస్తామని హెచ్చరించారు. సమావేశంలో టిగారియ నాయకులు గణేష్, స్పెషల్ టీచర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వేదాంత చారి, బి.లింగస్వామి, ఎం.సుధాకర్ పాల్గొన్నారు.

ప్రతి గింజనూ కొంటాం

సన్న, దొడ్డు వడ్లకు వేర్వేరుగా కేంద్రాలు

- ఖరీఫ్‌లో 60 లక్షలా 39 వేల ఎకరాల్లో సాగు
- 146 లక్షలా 28 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి అంచనా
- డిఫాల్టర్ మిల్లర్లకు ధాన్యం ఇచ్చేది లేదు
- ఖరీఫ్ నుంచే సన్నాలకు రూ.500 బోనస్ : మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



నవతెలంగాణ బ్యూరో -హైదరాబాద్

రాష్ట్రంలో పండించిన ప్రతి గింజను కొంటామని రాష్ట్ర పౌర సరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి స్పష్టం చేశారు. ఇందుకోసం 7,139 ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు చేశామనీ, సన్న, దొడ్డు వడ్లకు వేర్వేరు కేంద్రాలుంటాయని స్పష్టం చేశారు. ఖరీఫ్ లో 60 లక్షల 39 వేల ఎకరాల్లో సాగైందనీ, 146 లక్షల 28 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి అంచనా ఉందని చెప్పారు. డిఫాల్టర్ మిల్లర్లకు ధాన్యం ఇచ్చేది లేదని స్పష్టం చేశారు. ఖరీఫ్ నుంచే సన్నాలకు రూ.500 బోనస్ ఉంటుందన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా 4,496, ఐకేపీ కేంద్రాల ద్వారా 2102, ఇతరుల ద్వారా 541 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్టు ఆయన తెలిపారు. సోమవారం హైదరాబద్‌లో ఆయన 2023-2024 ఖరీఫ్ పంట కొనుగోలుపై జాయింట్ కలెక్టర్లు, జిల్లా పౌర సరఫరాల అధికారులు, జిల్లా స్థాయి పౌర సరఫరాల శాఖ మేనేజర్లతో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ అంచనా ప్రకారం 91 లక్షల 38 వేల మెట్రిక్ టన్నుల దిగుబడి ఉండే అవకాశముందన్నారు. ప్రజల సొమ్ముతో అప్పు చేసి కొనుగోలు చేస్తున్న ధాన్యం అంశంలో అవకతవకలకు తావియ్యొద్దని అధికారులకు సూచించారు. సరిహద్దు రాష్ట్రాల నుంచి ధాన్యం దిగుమతి జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వం ఆశించిన మేరకు సన్నాల దిగుబడి వచ్చిందని తెలిపారు.

అక్టోబరు మొదటి వారంలో మొదలయ్యే ధాన్యం కొనుగోళ్లు జనవరి మాసాంతానికి కోన సాగుతాయని తెలిపారు. అందుకు సంబంధించిన షెడ్యూల్‌ను జిల్లాలవారీగా విడుదల చేశారు. 40 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం నిలువ ఉంచేందుకు వీలుగా గోడౌన్‌లను సిద్ధం చేశామన్నారు. ఖరీఫ్‌లో సేకరించిన సన్నాల ద్వారా జనవరి నుంచి రాష్ట్ర వ్యాప్తంగా అన్ని చౌక ధరల దుకాణాలలో సన్న బియ్యం అందించనున్నట్టు ప్రకటించారు. ప్రతి క్షణం అప్రమత్తంగా ఉండి ధాన్యం కొనుగోలు లక్ష్యాలను పూర్తి చేయాలని ఆదేశించారు. దీంతో సుమారు మూడు కోట్ల మందికి లబ్ధి చేకూరునున్నట్టు తెలిపారు.

సీఎం సహాయ నిధికి భారీ విరాళాలు

- రూ.50 లక్షల చెక్కును అందజేసిన మహేశ్‌బాబు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

వరద బాధితుల సహాయం కోసం ముఖ్యమంత్రి సహాయ నిధికి దాతలు విరివిగా విరాళాలు అందిస్తున్నారు. సోమవారం కోరమండల్ ఇంటర్‌నేషనల్ లిమిటెడ్ ఎమ్ డీ శంకర సుబ్రమణియన్, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ కె సత్యనారాయణ రూ.50లక్షల చెక్కును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అందజేశారు. సినీ నటుడు ఘట్టమనేని మహేశ్‌బాబు దంపతులు రూ. 50లక్షల చెక్కును, ఏఎంబీ తరపున మరో రూ.10లక్షల చెక్కును సీఎం రేవంత్ రెడ్డికి అందజేశారు.



అధునాతన సాంకేతికతతో రాష్ట్ర రహదారులు

- రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి
- ప్రపంచ బ్యాంకు ప్రతినిధులతో భేటీ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ప్రపంచవ్యాప్తంగా అనుసరిస్తున్న అధునాతన సాంకేతికతతో రాష్ట్రంలోని రహదారులను నిర్మిస్తామని రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. సోమవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో ప్రపంచబ్యాంకు ప్రతినిధులతో రాష్ట్రంలోని రహదారుల అభివృద్ధిపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్మార్ట్‌రోడ్ టెక్నాలజీ, ఇంటిలిజెన్స్ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్, ఫ్యూచరిస్టిక్ ఆటోమేటెడ్ కన్‌స్ట్రక్షన్, ఐసీటీ వంటి అధునాతన పద్ధతులను రోడ్ల నిర్మాణంలో వినియోగించి రహదారి మరణాలను తగ్గిస్తామన్నారు. అత్యంత ప్రమాదకరంగా ఉన్న హైవేలపై ట్రామాకేర్ సెంటర్లను ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. ఇప్పటికే హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై ట్రామాకేర్ సెంటర్ నిర్మాణంలో ఉందని వారికి వివరించారు. ప్రపంచబ్యాంకు సహకారంతో దేశవ్యాప్తంగా నిర్మిస్తున్న రోడ్లు, వాటి తీరు తెన్నులు బ్యాంకు రవాణా రంగ ప్రధాన అధికారి రీనూ అనుజా పీపీటీ రూపంలో మంత్రికి ఈ సందర్భంగా వివరించారు.

తమిళనాడు, రాజస్థాన్, కర్ణాటక, పశ్చిమ బెంగాల్ వంటి రాష్ట్రాల్లో ఇన్ఫర్మేషన్ అండ్ కమ్యూనికేషన్ టెక్నాలజీ సాంకేతికతను ఉపయోగించి రోడ్డు ప్రమాదాలు ఎలా నివారించారు? ఎంత శాతం మరణాల రేటు తగ్గిందన్న విషయాలను గణాంకాలతో వివరించారు. ఇంటిలిజెంట్ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ ఆధారిత విధానాన్ని అనుసరించడం వల్ల ప్రమాదాలకు చెక్ పెట్టొచ్చని తెలిపారు. తెలంగాణ విజన్‌కు అనుగుణంగా అర్బన్ ఏరియాలను రూర్బన్‌కు విస్తరించడం, మెగా క్లస్టర్ల అభివృద్ధి, గ్రామీణ ప్రాంతాలను నగరాలతో అనుసంధానించడం, విమెన్ స్కిల్లింగ్ హబ్స్ ఏర్పాటు వంటి నూతన విధానాల ద్వారా రాష్ట్ర ప్రగతిని వేగవంతం చేయవచ్చని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఇన్నోవేటివ్ ఫైనాన్స్ మోడల్ ద్వారా ఆర్థిక సహకారం అందించేం దుకు అనువైన ప్రాజెక్టుల గురించి ఆమె మంత్రికి వివరించారు. సమావేశంలో ఆర్అండ్‌బీ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్‌రాజ్, ప్రత్యేక కార్యదర్శి దాసరి హరిచందన, ఈఎన్సీ మధుసూధన్‌రెడ్డి పాల్గొన్నారు.

రాడార్ స్టేషన్ నిర్మాణంపై పునరాలోచించాలి

- భావితరాల కోసం అడవులను కాపాడాలి : డీవైఎఫ్ఐ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

వికారాబాద్ జిల్లా పూడూరు సమీపంలోని దామగుండం అటవీ ప్రాంతంలో రాడార్ స్టేషన్ నిర్మాణంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పునరాలోచించాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డీవైఎఫ్ఐ) రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కోట రమేష్, ఆనగంటి వెంకటేష్ సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. సుమారు మూడు వేల ఎకరాల్లో రాడార్ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం అనుమతి ఇవ్వడంతో లక్షల సంఖ్యలో చెట్లు, వన్యప్రాణులకు నష్టం వాటిల్లుతుందని తెలిపారు. అడవి ధ్వంసమై పర్యావరణానికి ప్రమాదం వాటిల్లుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. రాడార్ స్టేషన్ ఏర్పాటుతో మూసీ నది మనుగడకు జీవ వైవిధ్యానికి, పర్యావరణానికి ప్రమాదమని పేర్కొన్నారు. భావి తరాల కోసం అడవిని కాపాడాలని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. పర్యావరణానికి నష్టం లేని ప్రాంతంలో నిర్మించాలని డిమాండ్ చేశారు.

సంపాదకీయం

శ్రీలంకలో అరుణోదయం!



శ్రీలంకలో అనూహ్యంగా ఒక ప్రత్యామ్నాయ శక్తిగా ముందుకు వచ్చి అధ్యక్ష ఎన్నికలలో విజయం సాధించిన వామపక్ష అభ్యర్థి అనుర కుమార దిశనాయకేకు ప్రపంచ వామపక్ష శక్తులతో పాటు "నవతెలంగాణ" కూడా అభినందనలు తెలుపుతున్నది. కమ్యూనిస్టులు, వామపక్ష శక్తుల పని అయిపోయింది, వారు కోలుకునే, అధికారానికి వచ్చే అవకాశం లేదంటూ నిరాశలో ఉన్న వారిని ఒక్కసారిగా శ్రీలంకలో అరుణోదయం మేల్కొలి పిందనటం నిస్సందేహం. సోవియట్ యూనియన్, తూర్పు ఐరోపా సోషలిస్టు సమాజాల పతనం తరువాత కమ్యూనిజంపై తామే అంతిమ విజయం సాధించామని వ్యతిరేకులు ప్రకటించుకొని సంబరాలు చేసుకున్నారు. అయితే అది పెద్ద ఎదురుదెబ్బ తప్ప మరొకటి కాదని తరువాత జరుగుతున్న పరిణామాలు స్పష్టం చేస్తున్నాయి. అందరికీ అవకాశం ఇచ్చిన జనం తగిన సమయం వచ్చినపుడు వామపక్ష శక్తులకు మాత్రం ఎందుకు ఇవ్వరు! అనుభవం నేర్పిన పాఠాలతో అందలమెక్కిస్తారని లాటిన్ అమెరికాలో వెల్లడైంది. దక్షిణాఫ్రికా అధికార కూటమిలో కమ్యూనిస్టులు, నేపాల్లో తిరుగులేనిశక్తిగా వామపక్షాల ఉన్నాయి. ఇప్పుడు లంకవంతు. వామపక్ష శక్తులకు ఈ వార్త ఆనందం, ఉత్తేజం కలిగిస్తే, కమ్యూనిస్టుల పని అయిపోయిందని పడకకుర్చీ కబుర్లు చెప్పేవారికి కచ్చితంగా ఆశ్చర్యం, కమ్యూనిస్టు వ్యతిరేకులకు ఆందోళన కలిగిస్తుంది. మార్క్సిజం -లెనినిజం ఒక శాస్త్రీయ సిద్ధాంతం. దాన్ని అందరికీ ఒకే యూనిఫారం మాదిరి భావించిన వారికి కొన్ని ఎదురుదెబ్బలు తగిలాయి. యూనిఫాం అంటే ఏకరూపం ఉండాలి తప్ప అందరికీ ఒకే కొలత ఉండాలని అర్థం కాదు. అలాగే మార్క్సిస్టు శాస్త్రీయ సిద్ధాంతాన్ని కమ్యూనిస్టు పార్టీలు తమ దేశాలు, పరిస్థితులకు అన్వయించుకోవాల్సి ఉంది. ఆ అవగాహనపై వచ్చిన తేడాలే పలు కమ్యూనిస్టు, వామపక్ష పార్టీల ఏర్పాటుకు దారితీశాయి. అలాంటిదే శ్రీలంకలో జనతా విముక్తి పెరుమన(సంఘటన). దానితో పాటు మరో 27 వామపక్ష పార్టీలు, సంస్థలు, ప్రజాసంఘాలు కలసి నేషనల్ పీపుల్స్ ఫ్రంట్ (ఎన్‌పిపి) పేరుతో ఒక కూటమిగా పోటీ చేశాయి.


తాజా ఎన్నికల్లో ఎన్‌పిపి అభ్యర్థి తొలిరౌండ్‌లో 42.3శాతం ఓట్లతో ప్రథమ స్థానంలో, ప్రస్తుత ప్రతిపక్ష పార్టీ ఎస్ఎల్‌పి అభ్యర్థి సాజిత్ ప్రేమదాస 32.76శాతం,ప్రస్తుత అధ్యక్షుడు రానిల్ విక్రమ సింఘే 17.27శాతం ఓట్లతో మూడవ స్థానంలో ఉన్నారు. మిగిలిన ఓట్లను 35 మంది ఇతర అభ్యర్థులు తెచ్చుకున్నారు. నిబంధన ప్రకారం 50శాతం పైగా ఓట్లు తెచ్చుకున్నవారినే విజేతగా ప్రకటిస్తారు. దానికి గాను తొలి రెండు స్థానాలలో ఉన్నవారికి పోటీ నుంచి తొలగించిన 36 మందికి పడిన ఓట్లలో రెండవ ఓటును వారికి కలుపుతారు. ఆ ప్రకారం వామపక్ష నేతకు 55.89 శాతం రావటంతో ఎన్నికైనట్లు ప్రకటించారు. శ్రీలంక నూతన రాజ్యాంగం ప్రకారం1982 తరువాత జరిగిన ఎన్నికలలో అందరూ మొదటి రౌండులోనే 50శాతానికి పైగా సంపాదించుకొని గెలిచారు. తొలిసారిగా ఈసారి రెండవ ప్రాధాన్యత ఓటును పరిగణనలోకి తీసుకొని విజేతను నిర్ణయించారు.

2019 ఎన్నికల్లో తొలిసారిగా ఎన్‌పిపి అభ్యర్థిగా పోటీచేసిన దిశన్నాయకే కేవలం 3.16శాతం ఓట్లు మాత్రమే తెచ్చుకున్నారు. తరువాత జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో 225 స్థానాలకు మూడంటే మూడు సీట్లు మాత్రమే వచ్చాయి. అలాంటిది ఇప్పుడు అధికారానికి రావటం చిన్న విషయమేమీ కాదు. గడచిన ఎనిమిది దశాబ్దాలుగా వివిధ పార్టీలను చూసిన జనం వాటి మీద విశ్వాసం కోల్పోయి వామపక్ష అభ్యర్థికి ఓట్లు వేశారు. గతంలో తుపాకి చేతపట్టి విప్లవాన్ని తీసుకువచ్చేం దుకు రెండుసార్లు జనతా విముక్తి పెరుమున విఫలయత్నం చేసింది. ఇప్పుడు బ్యాలట్‌ద్వారా అధికారాన్ని పొందింది. తాజా విజయం దాని చరిత్రలో ఒక ప్రధాన మలుపు. పార్లమెంటులో కూడా ఆధిక్యతను సంపాదించాల్సి ఉంది.లాటిన్ అమెరికాలో అధికారానికి వచ్చిన వామపక్షాలు అధ్యక్ష పదవులు పొందుతున్నప్పటికీ పార్లమెంట్‌లో మెజారిటీ తెచ్చుకోలేని కారణంగా అనేక ఇబ్బందులను ఎదుర్కొంటు న్నాయి. అంతకు ముందున్న వ్యవస్థ పునాదుల మీదనే అవి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నాయి. అయితే వాటికి ఉన్న పరిమితుల కారణంగా కొన్నిచోట్ల ఎన్నికల్లో ఎదురుదెబ్బలు కూడా తగిలాయి.

వాటి నుంచి లంక వామపక్ష ఎన్‌పిపి తగిన పాఠాలు తీసుకోవాలి. 2022లో అధికారానికి వచ్చిన ప్రభుత్వం ఐఎంఎఫ్, ఇతర అంతర్జాతీయ సంస్థల షరతులన్నింటికీ తలవూపి రుణాలు తీసుకుంది. దాని వలన పౌర సంక్షేమానికి నిధులకోత ఒకటైతే భారాలు మరొకటి. వాటికి వ్యతిరేకంగా ప్రజలిచ్చిన ఈ తీర్పును వామపక్షశక్తులు ఎలా ప్రజల కోసం వినియోగిస్తాయన్నది పెద్ద సవాలు.

> 2019 ఎన్నికల్లో తొలిసారిగా ఎన్‌పిపి అభ్యర్థిగా పోటీచేసిన దిశన్నాయకే కేవలం 3.16శాతం ఓట్లు మాత్రమే తెచ్చుకున్నారు. తరువాత జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో 225 స్థానాలకు మూడంటే మూడు సీట్లు మాత్రమే వచ్చాయి. అలాంటిది ఇప్పుడు అధికారానికి రావటం చిన్న విషయమేమీ కాదు. గడచిన ఎనిమిది దశాబ్దాలుగా వివిధ పార్టీలను చూసిన జనం వాటి మీద విశ్వాసం కోల్పోయి వామపక్ష అభ్యర్థికి ఓట్లు వేశారు.

గణపతి బప్పా..ఏందయా?



గణపతిబప్పా వచ్చాడు పోయాడు, అందరికీ సందడి, సందడి కొందరికేమో వ్యాపారం, ఇంకొందరికి రాజకీయం. ఏమైతేనేం అందరి కోర్కెలూ తీర్చిపోయాడని చాలామంది అనుకుంటున్నారు. ఆ కోర్కెలు ఏమిటన్నవి ఎవరికివాళ్ళకు తెలుసు, ప్రత్యేకంగా చెప్పుకునే పనిలేదు. అందుకే గణపతి బప్పా నువ్వు గ్రేటయా అని చెప్పాలనిపిస్తోంది. సర్వమతాల మధ్య సఖ్యత కోసం లోకమాన్యుడు మొదలు పెట్టిన ఈ గణపతి ఉత్సవాలు బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా ప్రారంభించారు. తరువాత అవి వివిధ రకాలుగా మారిపోయి ప్రస్తుత రూపాన్ని సంతరించుకున్నాయి అని కొందరంటే ఈ విధంగా అఘోరించాయి అని ఇంకొందరనొచ్చు. పదాలు వేరే కాని అర్థం ఒకటేనని గమనించాలి మనం.

అసలు జమిలి ఎన్నికలు, జమిలి ఎన్నికలు అని చెబుతున్నారు కాని ప్రజలే జమిలిగా చేసే ఉత్సవాలు ఈ గణేష్ పండుగ ప్రత్యేకత అని చెప్పొచ్చు. రాజకీయాల్లోలా కాకుండా జమిలిగా చేసే ఈ ఉత్సవాల్లో ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొంటారు. ఒక తలపై రూమి టోపి, ఒక తలపై గాంధి టోపి, క్యాభాయ్ అని అంటాడొకడు, ఏమోయని అంటాడొకడు అని సినారె ఎప్పుడో రాశారు. మతాలు, భాషలు వేరైనా మనమంతా భాయీ భాయీ అన్నాడు. ఈ భాయీల మధ్య చిచ్చు పెట్టేవారు కొందరైతే అన్న రామారావులాంటి వాళ్లు ఇంకా కొంతమంది అభ్యుదయవాదులు వారి మధ్య స్నేహాన్ని పెంచారు. విమోచన దినమా, స్వాతంత్ర్యదినమా అని పోట్లాడుకునే సమయం లోనే ఈ వినాయకచవితి వస్తుంటుంది. వినాయక నిమజ్జనానికి ఎవరికిష్టమైన పేరు వాళ్లు పెట్టలేదని ఒక్కోసారి ఆనందపడు తుంటారు కొందరు. లేదంటే పాపాలను విమోచనచేస్తాడని కొందరు, లేదూ పాపాత్ముల నుండి స్వేచ్ఛ తెస్తాడని కొందరు ఇలా ఎవరికి అవసరమైనది వాళ్లు చెప్పొచ్చు. అసలు నల్లగొండ నుండి బయలుదేరిన అరుణవీరుల వల్ల తెలంగాణ విముక్తి పొందిందని, అదే పోరాట స్ఫూర్తిని కలిగించిన అంశమని ఒక్కరంటే ఒక్కరు చెప్పరు. జంటనగరాల్లో ప్రజలు సఖ్యతగా ఉన్నారంటే సెక్యులర్ శక్తులన్నింటి పాత్ర ఉందని గమనించాలి.

ఇక పంచ భూతాల గురించీ తెలుసుకోవాలి మనం. అంటే ఐదు భూతాలు అని అనుకునేరు, గాలి, నీరు, భూమి, ఆకాశం, అగ్ని ఇవన్నమాట లెక్క ప్రకారం. ఎవరి లెక్క అంటే దానికి పెద్దస్టోరీ ఉంది. అందుకే ఆ ఐదు భూతాలు ఏమిటి అనేవరకే మన పని. విషయానికొస్తే ఈ పంచ భూతాలను కొన్ని భూతాలు గణపతి బప్పా పేరు పెట్టుకొని కాలుష్యం చేస్తున్నారు. పేల్చే టపాకాయలు గాలిలోనికి కాలుష్యాన్ని వెదజల్లడమే కాదు గాలి ద్వారా పోయి చెవులను పాడు చేస్తున్నాయి. డీజే శబ్దాల గురించి చెప్పే పనే లేదు. ఈ శబ్ద కాలుష్యం చెవులనే కాదు మెదడును కూడా చెడగొడుతుందని శాస్త్రవేత్తలు, వైద్యులు చెబుతూనే ఉన్నారు. ఎవరు వింటారు వాళ్ల మాటలు చెప్పండి?

నీరు రకరకాల రూపాల్లో దర్శనమిస్తుంది ఈ వినాయక నిమజ్జనాల సందర్భంగా. ప్లాస్టర్ ఆఫ్ పారిస్, ఇతర రసాయనాలు, రంగులు కలిపి తయారు చేసిన బొమ్మలు నీటిని ప్రమాదంలో పడేస్తున్నాయి. దీనివల్ల నీటిలో కాలుష్యం పెరిగి అది భూమిలోకి ఇంకిపోవడమే కాకుండా గాలిలో కూడా మార్పులు తెస్తుంది. ఎండలో వచ్చిన మినరల్ వాటర్ బాటిళ్లు, కూల్ డ్రింకు సీసాలు నీటినే కాదు గాలిని, భూమిని, ఆకాశాన్ని చివరికి మనుషుల ఆరోగ్యాల్ని పాడు చేస్తున్నాయి. ఇక యువతకు మందుబాటిళ్లు ఇస్తున్నారు కదా, వాటిలోనూ నీళ్లే కదా, ఇంకో రూపంలో.

ఇక చెత్తను ఎక్కడికో తీసుకుపోయి పాడేసే బదులు, కాల్చేస్తే సులభం కదా ఆపని చేస్తున్నారు కొందరు. ఆ విధంగా అగ్నిని వాడి చేస్తున్న కాలుష్యం ఆకాశానికి చేరి అక్కడ ఓజోన్ పొరను దెబ్బ తీస్తుంది. ఊరకే ఎండలు, కుండపోత వర్షాలు, క్లౌడ్ బరస్టింగులు, వరదలు ఇలాంటి వాటి వెనుక మానవుడు చేస్తున్న కాలుష్యం మనం చూడొచ్చు. సంబురాలు చేసుకునే ప్రతి విషయాన్నీ చేసుకోవాల్సిందే తప్పు లేదు. ఆ సంబురాల్లో జనం కావాలి, జనం రావాలంటే మొదట వారు ఆరోగ్యంగా ఉండాలి. భక్తి పారవశ్యంలో పంచభూతాల మీద భక్తిని కూడా చాటాలి. పొద్దున లేచినప్పటినుండీ పంచభూతాలకు పూజించేవాళ్లు ఇంత ముఖ్య మైన విషయాన్ని ఎలా మరచిపోయారో అర్థం కాదు. నిజంగా తన చుట్టూ ఇంతగా నష్టం జరుగుతున్నట్టు నాయకులందరికీ తెలుసు కాని వినాయకుడికి తెలియదు. తెలిసే అవకాశమూ లేదు. పర్యావరణ ప్రేమికులకు తెలిసినా వాళ్ల మాట వింటున్నట్టు నటిస్తారే కాని ఎవ్వరూ వినరు. అందుకే గణపతి బప్పా ఇది ఏందయా అని అడగాలనుంది.

- జంధ్యాల రఘుబాబు
9849753298


ఐఎంఎఫ్, ప్రపంచ బ్యాంకు షరతులు: మోడీ, పాకిస్తాన్ జీహుజూర్!

సత్య

ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న తమను ఆదుకోవాలని అడిగిన పాకిస్తాన్‌కు ఐఎంఎఫ్ పెట్టిన షరతేమిటో తెలుసా? వర్తమాన తరుణం నుంచి 37 నెలల రుణ వాయిదాల కాలంలో 2026 జూన్ నాటికి క్రమంగా వ్యవసాయ పంటలకు కనీస మద్దతు ధరల ఎత్తివేతను అమలు జరపాలంది. అక్కడి ఐదు రాష్ట్ర ప్రభుత్వాలు దీన్ని పాటించాలని చెప్పింది. ఇలాంటి షరతులనే మనకూ ప్రపంచబ్యాంకు, ఐఎంఎఫ్ పెట్టాయి. రైతాంగానికి భయపడి కాంగ్రెస్ పాలకులు వాటిని అమలు జరిపేందుకు సాహసించలేదు. తాయత్తు కట్టుకొని జై భజరంగభళీ అంటూ నరేంద్రమోడీ మూడు సాగు చట్టాల రూపంలో వాటిని రుద్దేందుకు చూశారు. ఫలితాన్ని, పర్యవసానాలను అనుభవిం చటం చూస్తున్నాము. దివాలా స్థితిలో ఉన్న పాకిస్తాన్ను ఆదుకొనేందుకు అమెరికా పైరవీతో ఐఎంఎఫ్ 700 కోట్ల డాలర్ల సాయం అందించేందుకు అంగీకరించింది. దానికి గాను ఒక షరతు పెట్టింది. తమ అప్పు తీరాలంటే రైతులతో సహా ఎవరికీ రాయితీలు, సబ్సిడీలు ఇవ్వకుండా "పొదుపు" చేయాలంది. దానికి గాను ప్రభుత్వ ఖర్చు తగ్గించాలన్నది. కావాలంటే ప్రభుత్వం తన అవసరాలకు మార్కెట్ ధరలకు కొనుగోలు చేసి అదే ధరలకు విక్రయించాలి తప్ప సబ్సిడీలు కుదరవంది. ఐఎంఎఫ్ షరతు అమల్లోకి వస్తే కనీస మద్దతు ధరలూ ఉండవు, ప్రభుత్వం కొనుగోలు చేయాల్సిన బాధ్యతా ఉండదు. పొదుపు పాటింపులో భాగంగా ఎరువులు, విద్యుత్ తదితర రాయితీలు రద్దు చేయాల్సి ఉంటుంది. ఇప్పటికే పాక్ పంజాబ్ రాష్ట్ర ప్రభుత్వం గోధుమల సేకరణ నిలిపివేయటంతో బహిరంగ మార్కెట్‌లో 40శాతం ధరలు పడిపోయాయి. తరువాత వంతు చెరకు, పత్తి ధర ప్రకటన విధాన రద్దు అంటున్నారు. వినియోగదారులకు ఇస్తున్న గ్యాస్ సబ్సిడీ తదితరాలకు దశలవారీ కోత పెడతారు. ఇది పాకిస్తాన్‌కే తప్ప సురక్షితమైన హస్తాలు ఉన్న నరేంద్రమోడీ ఉన్నంత వరకు భారత్‌కు వర్తించదు అని ఎవరైనా అనుకుంటే చేసేదేమీ లేదు.గతంలో 1990దశకంలో తప్ప తరువాత కాలంలో మనదేశం ఐఎంఎఫ్ నుంచి అప్పులు తీసుకోలేదు. ప్రపంచ బ్యాంకు నుంచి వివిధ పథకాలకు ప్రాజెక్టు రుణాలు తీసుకుంటున్నాం. కుడికన్ను ఎడమ కన్ను తేడా తప్ప రెండు సంస్థల నుంచి తీసుకొనే రుణాలకు షరతులు షరా మామూలే.మన దేశంలో ఎరువుల ధరల నియంత్రణ విధానాన్ని ఎత్తివేసి పరిమితంగా కొన్నింటికి సబ్సిడీ విధానం అమలు చేస్తున్నారు. ఎగుమతులకు సబ్సిడీలు ఇవ్వకూడదు దిగుమతుల మీద పన్ను విధించకూడదన్న షరతులు కూడా ఐఎంఎఫ్ విధించింది. మన దేశం కూడా చేస్తున్నది అదే. చిత్రం ఏమిటంటే మన పాలకులు పాకిస్తాన్‌తో కొట్లాడినట్లు జనం ముందు ఫోజు పెడతారు. ఇద్దరిని ప్రపంచబ్యాంకు, ఐఎంఎఫ్ పిలిపించినపుడు వాటి ముందు చెప్పినట్లే చేస్తాం జీ హుజూర్ అంటూ చేతులు కట్టుకొని నిలబడటం తప్ప వ్యతిరేకించే ధైర్యం లేదు.

అన్ని అవకాశాలూ మూసుకుపోయిన తరువాతనే ఏ దేశమైనా ఐఎంఎఫ్ వద్దకు అప్పుకోసం వెళుతుంది.ఒకసారి తీసుకుంటే దాని రుణ ఊబిలో చిక్కుకున్నట్లే. పాత అప్పులు తీసుకొనేందుకు కొత్త రుణాలు తీసుకోవాల్సిందే.రుణాలు తీసుకున్న దేశాల మీద సర్‌ఛార్జీలు విధించి జలగలా పీల్చుతుంది. ఈ విధానం మీద తీవ్ర విమర్శలు తలెత్తటంతో సర్‌ఛార్జీల రూపంలో వచ్చిన రాబడిని రాయితీలతో కూడిన రుణాలు ఇవ్వటానికి వినియోగిస్తామని చెబుతోంది. ఇది మోసం తప్ప మరొకటి కాదు. తీసుకున్న రుణాల మీద వడ్డీ, సేవారుసుముల మీద అదనపు వసూలునే సర్‌ఛార్జి అంటారు. జనం భాషలో చక్రవడ్డీ. రుణాలు ఎక్కువగా తీసుకోకుండా దేశాలను నిరోధించేందుకే వాటికే విధిస్తున్నామని వితండవాదం చేస్తోంది. ఇబ్బందుల్లో ఉన్న దేశాలను ఉద్ధరించటానికే తాము రుణాలు ఇస్తున్నామని ఐఎంఎఫ్ చెబుతుంది. అదే నిజమైతే ఇప్పటికి 24సార్లు రుణం తీసుకున్న పాకిస్తాన్ పరిస్థితి ఇప్పుడేమిటి ? దాన్ని ఉద్ధరించిందీ లేదు, మరోసారి అప్పుకు రాకుండా చూసిందీ లేదు. ఐఎంఎఫ్‌కు చక్రవడ్డీలు చెల్లిస్తున్న ఐదు దేశాల్లో అదొకటిగా మారింది. పాకిస్తాన్ జీడిపిలో 70శాతం మేరకు అప్పులున్నాయి. ప్రభుత్వ ఆదాయంలో 50 నుంచి 60శాతం అసలు, వడ్డీల చెల్లింపులకే పోతోంది. మన ప్రభుత్వ రుణ భారం కూడా వందశాతానికి చేరనుందని ఐఎంఎఫ్ హెచ్చరించిన సంగతి తెలిసిందే. రానున్న ఐదేండ్లలో 22 దేశాల నుంచి ఐఎంఎఫ్ అదనపుబాదుడు 980 కోట్ల డాలర్లు ఉంటుందని, వాటిలో 2024 నుంచి 2033 వరకు ఉక్రెయిన్ 290 కోట్ల డాలర్ల మేర చెల్లించనుందని తేలింది.ధనిక దేశాల మీద ఆధారపడకుండా స్వంతంగా నిధులు సమకూర్చు కోవాలంటే అదనపు వసూలు తప్పదని సమర్ధకులు చెబుతున్నారు. అంటే దివాలా స్థితిలో ఉన్నవాటి దగ్గర వసూలు చేసి ఆ మొత్తాన్నే తిరిగి వడ్డీలకు ఇస్తారన్నమాట, ఈ విధంగా కూడా ధనికదేశాలకు ఐఎంఎఫ్ మేలు చేస్తున్నది.

ఇబ్బందుల్లో ఉన్న 22 దేశాల నుంచి అదనపు బాదుడు ద్వారా ఐఎంఎఫ్‌కు వస్తున్న ఆదాయం ఎక్కువగా ఉంది. అలాంటి దేశాలను రక్షించాలన్న లక్ష్యంతో ఏర్పాటు చేసిన ఈ నిధి చివరికి చక్రవడ్డీ వ్యాపారిలా మారి పీక్కుతింటోంది. 2020లో అదనపు చెల్లింపు దేశాల సంఖ్య పది కాగా కరోనా దెబ్బతో కుదేలై ఐఎంఎఫ్ దగ్గరకు అప్పుకోసం వెళ్లిన మరోపన్నెండు దేశాలు వాటి సరసన చేరాయి. ఈ సంస్థ వడ్డీ రేటు ఒకటి నుంచి ఐదుశాతానికి పెరగ్గా, సర్‌ఛార్జి చెల్లించే దేశాలకు అది 7.8శాతంగా ఉంటోంది. అందువలన ఈ దేశాలు అప్పుల ఊబినుంచి బయటపడే అవకాశమే లేదని అనేక మంది ఆర్థికవేత్తలు చెబుతున్నారు. ఈ అప్పు, వడ్డీ చెల్లించటానికి ఆ దేశాల పాలకులు జనాన్ని పీక్కు తింటారు. ఈ క్రమంలో మానవహక్కుల ఉల్లంఘనలకు పాల్పడుతున్నట్లు అంతర్జాతీయ మానవహక్కుల పరిశీలన సంస్థ(హ్యూమన్ రైట్స్ వాచ్) ఏడాది క్రితం " బుల్లెట్ గాయంపై బాండేజ్ " పేరుతో 131పేజీల నివేదికలో వెల్లడించింది. ఐఎంఎఫ్ షరతులు అనేక సంక్లిష్ట పరిస్థితులను సృష్టించటమేగాక అసమానతలను కూడా పెంచుతున్నాయని చెప్పింది.



2020 మార్చి నెల నుంచి 2023 మార్చి నెల వరకు 110 కోట్ల జనాభా ఉన్న 38దేశాలకు ఇచ్చిన రుణాలను ఆ నివేదికలో విశ్లేషించారు. పొదుపు షరతులే అత్యధికంగా ఉన్నాయి. ప్రభుత్వ ఖర్చు తగ్గింపు, రాబడి పెరిగే కొద్దీ మధ్యతరగతి, ధనికులు చెల్లించాల్సిన పన్ను రేటు తగ్గింపు, తక్కువ ఆదాయం వచ్చేవారి మీద పన్ను పెంపు విధానాలను అది రుద్దుతున్నది. ఈ విధానాలకు వ్యతిరేకంగా అనేక దేశాల్లో జనం ఆందోళనలకు దిగుతున్నారు. ఈ షరతుల వలన ఆయా దేశాల రుణ దామాషాలు తగ్గటం లేదని స్వయంగా ఆ సంస్థ నివేదికలోనే పేర్కొన్నారు. దాని 39 ప్రాజెక్టులను సమీక్షించగా 32లో ఏదో ఒక ఆదేశం లేదా షరతు మానవహక్కులను ఉల్లంఘించేదిగా ఉందని తేలింది. ఇరవై రెండింటిలో ప్రభుత్వ వేతన బిల్లు తగ్గించేందుకు వేతన స్తంభన, వేతన పరిమితి లేదా తగ్గింపు షరతులు ఉన్నాయి.ఇరవై మూడు ఉదంతాలల్లో వ్యాట్ పెంచాలనే ఆదేశాలున్నాయి. ఇరవై ప్రాజెక్టుల్లో ఇంధనం, విద్యుత్ సబ్సిడీల తగ్గింపు, సామాజిక భద్రతా పథకాల ఖర్చు తగ్గింపు వంటివి ఉన్నాయి. మన దేశంలో నరేంద్రమోడీ సర్కార్ పెట్రోలు, డీజిలు మీద పెద్ద మొత్తంలో సెస్‌ల పేరుతో వసూలు చేస్తున్న సంగతి తెలిసిందే.

విద్య, ఆరోగ్యం, సామాజిక భద్రత వంటి అంశాలపై ఖర్చు తగ్గించటం, ప్రభుత్వాలు ఆ రంగాల నుంచి వైదొలగటం లేదా నామమాత్రంగా ఉండాలన్నది ఐఎంఎఫ్, ప్రపంచబ్యాంకు చెప్పే సలహాలు లేదా ఆ ముసుగులో ఆదేశాలు ఉంటాయి. ఈ రెండు సంస్థలను బ్రెటన్ ఉడ్ కవలలు అంటారు. ఎందుకంటే ఒకే దగ్గర అవి రూపుదిద్దుకున్నాయి.నాణానికి బొమ్మ బొరుసు వంటివి. రెండూ వేర్వేరుగా ఉన్నప్పటికీ సమన్వయంతో పనిచేస్తాయి. దేశాల మీద ఆదేశాలను రుద్దుతాయి. వాటి దగ్గరకు వెళ్లక ముందు మన దేశంలో రోడ్లకు టోల్‌టాక్సు, సెస్‌లు, వినియోగదారుల రుసుముల వంటి భారాలు లేవు. పెట్రోలు, డీజిలు మీద భారీగా ఒకవైపు పన్నులు సెస్‌ల వడ్డింపు, వాహనాలకు జీవితకాల పన్ను, మరోవైపు అవి రోడ్ల మీద తిరిగితే టోల్‌టాక్సు. దీన్నే గోడదెబ్బ-చెంపదెబ్బ అంటారు.

ఐఎంఎఫ్ విధానాలను అమలు జరిపిన జోర్డాన్ పరిస్థితిని మానవహక్కుల సంస్థ విశ్లేషించింది.2011 నుంచి 2017 మధ్య అక్కడ వృద్ధాప్య పెన్షన్ల వంటి సామాజిక భద్రతా బడ్జెట్‌ను గణనీయంగా తగ్గించారు. ఇంధనం, రొట్టెల మీద ఉన్న సబ్సిడీలను(మనదేశంలో పెట్రోలు,డీజిలు, గ్యాస్ మాదిరి) ఎత్తేశారు.తద్వారా ఆరు సంవత్సరాల్లో 110 కోట్ల డాలర్లను పొదుపు చేశారు.కోటీ పది లక్షల మంది జనాభాకు గాను కేవలం లక్షా ఇరవై వేల మందికి 2019లో ప్రపంచ బ్యాంకు సహకారంతో ఐఎంఎఫ్ పథకాల్లో నగదు బదిలీ విధానాన్ని ప్రవేశపెట్టారు.తమకూ వర్తింపచేయాలని కోరిన వారిని వేధించారు, అణచివేశారు. 2018 నుంచి 2022 కాలంలో దారిద్ర్యరేఖకు దిగువన ఉన్నవారు 15 నుంచి 24శాతానికి పెరిగారు. దరఖాస్తు చేసుకున్న అత్యధికులకు తిరస్కరించారు. కేంద్రం అనుమతి ఇవ్వని కారణంగా మన రెండు తెలుగు రాష్ట్రాల్లో గత పదేండ్లుగా కొత్తగా తెల్లరేషన్ కార్డుల జారీ నిలిపివేసిన సంగతి తెలిసిందే.ఇదీ మానవహక్కుల ఉల్లంఘన కిందకే వస్తుంది.

> 2020 మార్చి నెల నుంచి 2023 మార్చి నెల వరకు 110 కోట్ల జనాభా ఉన్న 38దేశాలకు ఇచ్చిన రుణాలను ఆ నివేదికలో విశ్లేషించారు. పొదుపు షరతులే అత్యధికంగా ఉన్నాయి. ప్రభుత్వ ఖర్చు తగ్గింపు, రాబడి పెరిగే కొద్దీ మధ్యతరగతి, ధనికులు చెల్లించాల్సిన పన్ను రేటు తగ్గింపు, తక్కువ ఆదాయం వచ్చేవారి మీద పన్ను పెంపు విధానాలను అది రుద్దుతున్నది. ఈ విధానాలకు వ్యతిరేకంగా అనేక దేశాల్లో జనం ఆందోళనలకు దిగుతున్నారు.ఈ షరతుల వలన ఆయా దేశాల రుణ దామాషాలు తగ్గటం లేదని స్వయంగా ఆ సంస్థ నివేదికలోనే పేర్కొన్నారు. దాని 39 ప్రాజెక్టులను సమీక్షించగా 32లో ఏదో ఒక ఆదేశం లేదా షరతు మానవహక్కులను ఉల్లంఘించేదిగా ఉందని తేలింది.

> ఇంధనం, రొట్టెల మీద ఉన్న సబ్సిడీలను(మనదేశంలో పెట్రోలు,డీజిలు, గ్యాస్ మాదిరి) ఎత్తేశారు.తద్వారా ఆరు సంవత్సరాల్లో 110 కోట్ల డాలర్లను పొదుపు చేశారు.కోటీ పది లక్షల మంది జనాభాకు గాను కేవలం లక్షా ఇరవై వేల మందికి 2019లో ప్రపంచ బ్యాంకు సహకారంతో ఐఎంఎఫ్ పథకాల్లో నగదు బదిలీ విధానాన్ని ప్రవేశపెట్టారు.తమకూ వర్తింపచేయాలని కోరిన వారిని వేధించారు, అణచివేశారు. 2018 నుంచి 2022 కాలంలో దారిద్ర్యరేఖకు దిగువన ఉన్నవారు 15 నుంచి 24శాతానికి పెరిగారు. దరఖాస్తు చేసుకున్న అత్యధికులకు తిరస్కరించారు. కేంద్రం అనుమతి ఇవ్వని కారణంగా మన రెండు తెలుగు రాష్ట్రాల్లో గత పదేండ్లుగా కొత్తగా తెల్లరేషన్ కార్డుల జారీ నిలిపివేసిన సంగతి తెలిసిందే.ఇదీ మానవహక్కుల ఉల్లంఘన కిందకే వస్తుంది.

అంతర్జాతీయ కమ్యూనిస్టు ఏచూరి!



ఆర్.అరుణ్‌కుమార్

కామ్రేడ్ సీతారాం ఏచూరీ మరణం అనేక మందిని కలచివేసింది. అనేక దేశాల కమ్యూనిస్ట్ పార్టీలు ఆయన మరణానికి సంతాపం వ్యక్తం చేస్తూ సందేశాలు పంపించాయి. ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమానికి ఆయన మరణం తీరని లోటని కొనియాడాయి. కామ్రేడ్ సీతారాం మార్క్సిస్ట్ మేధావి, సిద్ధాంతకర్త అని వారు గుర్తుచేసు కున్నాయి.సీతారాం గారితో అనేక సంవత్సరాలుగా పరిచయం ఉన్నప్పటికీ, పార్టీ అంతర్జాతీయ విభాగంలో పనిచేయడం మొదలు పెట్టిన తరువాత, ఆయన్ని దగ్గరిగా చూసే అవకాశం దొరికింది. అనేక విషయాలు నేర్చుకునేందుకు అది ఉపయోగ పడింది. అంతర్జాతీయ విభాగంలో చేరిన వెంటనే ఆయన ఏ విషయాలు అధ్యయనం చేయాలో మొదట చెప్పారు. పార్టీ పద్నాలుగో మహాసభలో ఆమోదించిన సైద్ధాంతిక అంశాలపై తీర్మానం అధ్యయనం చేయమని చెప్పారు. ఆ తీర్మానంలో అంతర్జాతీయ పరిణామాలను సరైన దృక్పథంతో అధ్యయనం చేయకపోతే జరిగే నష్టం స్పష్టంగా చెప్పబడింది. సోషలిస్ట్ దేశాలలో పరిణామాలను సరిగ్గా గమనించకుండా ఉండటం వలన, వారు చెప్పిన విషయాలను విమర్శనాత్మక దృక్పథంతో విశ్లేశించకపోవడం వలన కలిగే నష్టం ఆ తీర్మానం మనకి తెలియచేసింది. అందుకోసమే పార్టీకి అంతర్జాతీయ పరిణామాలను విశ్లేషించే విభాగం అవసరం అని ఆయన నా పని ప్రాధాన్యతను వివరించారు. అంతర్జాతీయ విషయాలకు సంబంధించిన అనేక సంస్థలు తీసుకువచ్చే అధ్యయనాలు, తీర్మానాలను చదివి వాటి సారాంశం రాసి చూపెట్టమని, దాని ఆధారంగా చేసిన తప్పులను, అధ్యయనం చేయవలసిన పద్ధతిని చెప్పేవారు. వాక్యాలు చదివి వాటిని అర్థం చేసుకోవడం అంటే, వాటిలోని అంతర్లీనంగా ఉన్న విషయాలు నిగూఢ అర్థాలను పట్టుకోవాలని, మార్క్సిస్టు దృక్పథంతో విశ్లేషించాలని నేర్పించారు. 2008లో అరబ్ లీగ్, పాలస్తీనా విముక్తి పై తమ వైఖరిని వివరిస్తూ ఒక ప్రకటన చేసింది. దాన్ని ఏ రకంగా అర్థం చేసుకోవాలి, వివిధ అరబ్ దేశాలు వ్యవహరిస్తున్న తీరు అయన ప్రాక్టికల్‌గా విశ్లేషించి చూపించారు. అమెరికాతో మిత్రులుగా ఉన్న దేశాలు సైతం పాలస్తీనా విషయంలో దానికి వ్యతిరేక వైఖరి ఎందుకు తీసుకుంటున్నారు, వాళ్ల ప్రయోజనాలు, సామ్రాజ్యవాద పాత్ర ఎలా అర్థం చేసుకోవాలో అయన చాల స్పష్టంగా వివరించారు.

2009లో ఢిల్లీలో అంతర్జాతీయ కమ్యూనిస్టు, వర్కర్స్ పార్టీల సమావేశాన్ని సీపీఐ(ఎం), సీపీఐలతో కలిసి నిర్వహిం చాము. దాదాపు 50 దేశాల నుంచి 63 పార్టీలు ఈ సమావేశంలో పాల్గొన్నాయి. సమావేశం ముగింపులో అన్ని పార్టీల తరుపున ఉమ్మడి తీర్మానం ప్రతిపాదించడం ఆనవాయితీ. అయితే కమ్యూనిస్ట్ పార్టీల మధ్యనున్న సైద్ధాంతిక తేడాలు, వర్తమాన పరిస్థితిని విశ్లేషించ డంలో ఉన్న తేడాల వలన అనేక సందర్భాలలో ఉమ్మడి తీర్మానం వెలువడదు. దాని స్థానంలో ఈ సమావేశం నిర్వహించిన పార్టీల పేరుతోనే ప్రకటన వచ్చేది. మన దేశంలో జరిగే సమావేశం నుంచి ఉమ్మడి తీర్మానం రావాలని కామ్రేడ్ సీతారాం గారు సమావేశం జరిగిన మూడు రోజులు నిద్రాహారాలు మాని కృషి చేశారు. హాజరైన పార్టీలతో విడివిడిగా, ఉమ్మడిగా, ప్రతి విషయం మీద, పేరా, పేరా, ప్రతివాక్యం కులంకుషంగా చర్చించి, ఎక్కడ మార్క్సిస్టు దృక్పథం వీడకుండా ఉమ్మడి తీర్మానం ఏకగ్రీవంగా ఆమోదించేటట్లు చూడగలిగారు. ఆ చర్చలను దగ్గరుండి చూసే అవకాశం కలిగింది. అది ఒక ప్రాక్టికల్ రాజకీయ పాఠశాల. ప్రపంచ పరిస్థితులను ఎట్లా విశ్లేషించాలి, ఇతరులను ఎలా కలుపుకుని వెళ్లాలి, ఏ విషయం మీద పట్టుపట్టాలి, వేటిమీద రాజీ పడవచ్చు, మన పార్టీ అవగాహనకు కట్టుబడి వీటిని ఎలా సాధించవచ్చు అయన నేర్పించిన జీవిత పాఠాలు

ఈ సమావేశాల నిర్వహణలో కొన్ని పార్టీలు వర్కింగ్ గ్రూప్‌గా వ్యవహరిస్తాయి. కొత్తగా రావడం వలన ఒకే దేశంలోని ఒక పార్టీకి బదులు నేను వేరొక పార్టీకి వర్కింగ్ గ్రూప్ సమావేశం గురించి సమాచారం ఇచ్చాను. తరువాత తప్పు తెలుసుకున్నాను. అంతరాజ్తీయ సమావేశం, పార్టీల మధ్య సహజంగానే ఉండే విభేదాలు, ఈ నేపథ్యంలో వాస్తవంగా నేను చేసినది పెద్ద తప్పు. భయంగానే సీతారాం గారికి చెప్పాను అయన తిట్లకు సిద్ధపడి. అందుకు పూర్తి విరుద్ధంగా, అయన నవ్వుతూ, చిన్నవాడివి నువ్వు జాగ్రత్తగా ఉండాలి, కంగారుపడకు అనిచెప్పారు. వర్కింగ్ గ్రూప్‌లో అన్ని పార్టీలు పాల్గొనే అవకాశం ఉంది కాబట్టి వారు పాల్గొనడం వలన నష్టం లేదు. అయితే అసలు పార్టీ ఏదైతే ఆగ్రూప్‌లో ఉందో వారిని కూడా పిలువు అని చెప్పారు. తప్పు చేసినవారిని తిట్టడంకంటే దానిని ఎలా సరిదిద్దాలి ?అనే ఆయన ఆలోచన నన్ను చాలా ప్రభావితం చేసింది. అంతర్జాతీయ మీటింగులకు వెళ్లినప్పుడు ఎలా వ్యహరించాలి, ఎటువంటి విషయాల మీద చర్చలు జరపాలి? అక్కడ తెలుసుకోవాల్సిన విషయాలు ఏమిటి? వంటి అనేక అంశాలు అయన చెప్పేవారు. ఈ దేశంలో వారి సంస్కృతిని గౌరవించాల్సిన విధానం, అక్కడ ప్రజలను గమనించే పద్ధతి, వంటి విషయాలు నేను సమావేశాలకు వెళ్లే ప్రతిసారి చెప్పేవారు. ముఖ్యంగా సోషలిస్ట్ దేశాల ప్రతినిధులతో వ్యహరించాల్సిన పద్ధతుల గురించి ప్రత్యేకించి జాగ్రత్తలు చెప్పేవారు. మనలో ఎటువంటి అహంకారం లేకుండా, వారికీ సోషలిజం నిర్మించాల్సిన పద్ధతులను నేర్పించేటట్లు కాకుండా ఎలా వారితో చర్చలు జరపాలి అని అయన సోషలిస్ట్ దేశాలలో పర్యటించే ప్రతి ప్రతినిధి బృందానికి చేప్పవారు. సోషలిస్ట్ దేశాలలో వస్తున్న మార్పులను ఎలా అధ్యయనం చేయాలి? అక్కడ పార్టీ వ్యవహరిస్తున్న తీరును ప్రపంచ పరిణామాల నేపథ్యంలో ఎలా చూడాలి? అనే అంశాన్ని 20వ మహాసభ సిద్ధాంత విషయాల మీద ఆమోదించిన తీర్మానం సందర్భంగా ఆయనతో పనిచేయడం ద్వారా నేర్పించారు. దౌత్యవేత్తలతో ఎలా వ్యహరిం చాలి, ప్రభుత్వ విధానాలను ఎలా అర్థం చేసుకోవాలి, విదేశాంగ విధానంలో మార్పులు ఎలా చూడాలి, ఇటువంటి అనేక అంశాలు అయన నేర్పించారు. కామ్రేడ్ సీతారాం గారికి మార్క్సిస్టు సిద్ధాంతంతం మీద ఎంతపట్టుందో, సినిమాలు, పాటలు, (కర్నాటక, హిందుస్తానీ సంగీతం, హిందీ, ఇంగ్లీష్ పాటలు), సైన్స్‌లో వస్తున్న నూతన మార్పులు, క్రీడలు వంటి అనేక అంశాలమీద కూడా అంటే పట్టు ఉండేది. అధ్యయనానికి సమయం తగ్గుతూ పోతోందని బాధపడేవారు. అధ్యయనం ఎప్పుడు నిర్లక్ష్యం చేయవద్దని చెప్పేవారు. ఆయనకు మనం అర్పించే నివాళి ఆధ్యయనం కొనసాగించడం, సమాజాన్ని మార్క్సిస్టు దృక్పథంతో విశ్లేషించడం, సోషలిస్ట్ సమాజ స్థాపనకు నిరంతరం కృషి చేయడం మాత్రమే.



> అధ్యయనానికి సమయం తగ్గుతూ పోతోందని బాధపడేవారు. అధ్యయనం ఎప్పుడు నిర్లక్ష్యం చేయవద్దని చెప్పేవారు. ఆయనకు మనం అర్పించే నివాళి ఆధ్యయనం కొనసాగించడం, సమాజాన్ని మార్క్సిస్టు దృక్పథంతో విశ్లేషించడం, సోషలిస్ట్ సమాజ స్థాపనకు నిరంతరం కృషి చేయడం మాత్రమే.

జైనూర్ బాధితురాలికి మంత్రి సీతక్క పరామర్శ

- ఘటనపై సీఎంకు వివరాలు అందించిన సీతక్క

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

హైదరాబాద్‌లోని గాంధీ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న జైనూర్ ఘటన బాధితురాలిని రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ(సీతక్క) సోమవారం పరామర్శించారు. ప్లాస్టిక్ సర్జరీ చేసిన తర్వాత ఆమె ఆరోగ్య స్థితిపై డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. ఆదిలాబాద్ రెండు రోజుల పర్యటనలో జైనూరు ఆదివాసీ సంఘాలతో జరిగిన చర్చల సారాంశాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి వివరించారు. ఆగస్టు 31న జైనూరు మండలం దేవుగూడ శివారులో ఆదివాసీ మహిళపై లైంగిక దాడి ఘటన వివరాలను అందజేశారు. గిరిజన శాఖ నుంచి వాళ్ళ కుటుంబానికి ఆర్థిక సాయం అందించామనీ, వైద్యపరంగా అన్ని రకాలుగా సహకారం అందిస్తున్నామని తెలిపారు. ఆదివాసీ సంఘాలతో చర్చలు పూర్తయ్యాయని చెప్పారు. ముస్లిం పెద్దలతో మంగళవారం చర్చలు జరుపుతామన్నారు. మంత్రి వెంట ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు, స్థానిక నాయకులు సత్తు మల్లేష్ ఉన్నారు.

జీతాలు ఆలస్యం చేయొద్దు

- అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ డిమాండ్

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లకు జీతాలు ఆలస్యంగా ఇవ్వొద్దని తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ) ప్రభుత్వాన్ని కోరింది. ఈ మేరకు యూనియన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కే సునీత, పీ జయలక్ష్మి, కోశాధికారి పీ మంగ సోమవారంనాడొక పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఆగస్టు నెల జీతాలను కొన్ని జిల్లాల్లో సెప్టెంబర్ 19న చెల్లించారనీ, ఆదిలాబాద్, రంగారెడ్డి, సిద్ధిపేట సహా మరికొన్ని జిల్లాల్లో నేటికీ జీతాలు ఇవ్వలేదని తెలిపారు. కొందరికి ఒకసారి,మరికొందరికి ఇంకోసారి జీతాలు ఇవ్వడం సరికాదన్నారు. ఇచ్చే అరకొర జీతమే ఆలస్యంగా ఇస్తూ,దానిలోనూ భేదాలు చూపడం సరికాదని వారు ప్రభుత్వానికి విన్నవించారు. ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా చూడాలని కోరారు.

यूनियन बैंक ऑफ इंडिया | యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

అస్సెట్ రికవరీ బ్రాంచ్ (79170), విజయవాడ, 4వ అంతస్తు, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, ఆర్ ఆర్ అప్పారావు వీధి, విజయవాడ, ఎపి - 520001.
E-mail: arb.vijayawada@unionbankofindia.bank

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తుల కొరకు)

(RULE 8(1) of Security Interest (Enforcement) Rules 2002)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (రెండవ) చట్టం, 2002 (2002 యొక్క యాక్ట్ నెం.54) ప్రకారము **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**, అస్సెట్ రికవరీ బ్రాంచ్ (79170), విజయవాడ, 4వ అంతస్తు, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, ఆర్.ఆర్.అప్పారావు వీధి, విజయవాడ, ఎపి - 520001 యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి సెక్షన్ 13 (12)కు అనుబంధమైన రూల్ 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో **1 (ఎ) మెస్సర్స్ ఎస్.ఆర్.కె. ఎడ్యుకేషనల్ సొసైటీ**, డి.నెం. 24/184, చాకిరేవుపాలెం, రామానాయుడుపేట, మచిలీపట్నం, ఎపి- 521001. **(బి) మెస్సర్స్ ఎస్.ఆర్.కె. ఎడ్యుకేషనల్ సొసైటీ**, దివిసీమ పాలిటెక్నిక్, డి.నెం. 181-1, ఆర్‌సి పురం, అవనిగడ్డ, ఎపి - 521121. **తనఖాదారులు : 2 (ఎ) మెస్సర్స్ ఎస్.ఆర్.కె. ఎడ్యుకేషనల్ సొసైటీ**, డి.నెం. 24/184, చాకిరేవుపాలెం, రామానాయుడు పేట, మచిలీపట్నం, ఎపి - 521001. **(బి) శ్రీ తీగల పైడి ప్రకాష్**, తండ్రి : లేటు టి. మధుసూధనరావు, ఫ్లాట్ నెం. 101, అన్నపూర్ణ టవర్స్, ఆశ్రమం రోడ్డు, పటమటలంక, వెంకటేశ్వరపురం, విజయవాడ, ఎపి - 520010. **(సి) శ్రీ తీగల పైడి ప్రకాష్**, తండ్రి : లేటు టి. మధుసూధనరావు, ఫ్లాట్ నెం. 402, ఎలైట్ హైట్స్, ఆంధ్రా లయోలా కాలేజీ వెనుక, విజయవాడ - 520008. **హామీదారులు : 3. (ఎ) శ్రీ తీగల పైడి ప్రకాష్**, తండ్రి : లేటు టి. మధుసూధనరావు, ఫ్లాట్ నెం. 101, అన్నపూర్ణ టవర్స్, ఆశ్రమం రోడ్డు, పటమటలంక, వెంకటేశ్వరపురం, విజయవాడ, ఎపి - 520010. **(బి) శ్రీమతి తీగల నవీదేవి**, భర్త : లేటు టి. మధుసూధనరావు, హెచ్.నెం. 24/185, చాకిరేవుపాలెం, రామానాయుడు పేట, సురేఖ అపార్ట్‌మెంట్స్ ఎదురుగా, మచిలీపట్నం, కృష్ణా, ఎపి - 521001. **(సి) శ్రీ అడపాల ఉదయ భాస్కరరావు**, తండ్రి : ఎ. సుబ్బారావు, డి.నెం. 21/489-1, లక్ష్మణరావుపురం, ఆశీర్వాదపురం రోడ్డు, చిలకలపూడి, మచిలీపట్నం, కృష్ణా, ఎపి - 521002. **(డి) శ్రీ అడపాల ఉదయ భాస్కరరావు**, తండ్రి : ఎ. సుబ్బారావు, డి.నెం. 4/298/6, రాజుపేట, మచిలీపట్నం - 521001. **(ఇ) శ్రీమతి నూకల ఉమాబాల**, భర్త : ఎన్. వెంకటరమణ, హెచ్.నెం. 14/156ఇ, నారాయణపురం, మచిలీపట్నం, కృష్ణా, ఎపి - 521001. **(ఎఫ్) శ్రీమతి నూకల ఉమాబాల**, భర్త : ఎన్. వెంకటరమణ, 24/185, చాకిరేవుపాలెం, రామానాయుడుపేట, మచిలీపట్నం - 521001. **(జి) శ్రీ వంగివురవు లక్ష్మీ బాల సుబ్రహ్మణ్యం**, తండ్రి : శ్రీ వి. లక్ష్మీ పావరాజు, డి.నెం. 1-380, పాత ఎల్.ఐ.సి. అవనిగడ్డ, కృష్ణా, ఎపి - 521121. **(హెచ్) శ్రీమతి తీగల వాత్సల్య ప్రకాష్**, తండ్రి : శ్రీ తీగల పైడి ప్రకాష్, హెచ్.నెం. 24/184, చిలురే వారి వీధి, సురేఖ అపార్ట్‌మెంట్స్ ఎదురు, రామానాయుడుపేట, మచిలీపట్నం, కృష్ణా, ఎపి - 521001. **(ఐ) శ్రీ తీగల జగన్నాథరావు**, తండ్రి : శ్రీ టి. మధుసూధనరావు, ఫ్లాట్ నెం. 202, రీజెన్సీ స్క్వేర్ అపార్ట్‌మెంట్స్, వివేకానంద నగర్, వీధి నెం. 8, హబ్సిగూడ, హైదరాబాద్, తెలంగాణ - 500007. వార్లు చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ. 3,56,09,438.96/- (అక్షరాలా మూడు కోట్ల యాభై ఆరు లక్షల తొమ్మిది వేల నాలుగు వందల ముప్పై ఎనిమిది రూపాయల తొంభై ఆరు పైసలు మాత్రమే)** నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించవలసినదిగా **తేదీ. 29-04-2024** న డిమాండ్ నోటీసు జారీ చేయబడింది.

ఋణగ్రహీత బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు రూల్స్ నందలి రూలు 8 ప్రకారము **తేదీ. 20-09-2024** న దిగువ పేర్కొన్న ఆస్తిని స్వాధీనము చేసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయునది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారికి చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ. 3,56,09,438.96/-** (అక్షరాలా మూడు కోట్ల యాభై ఆరు లక్షల తొమ్మిది వేల నాలుగు వందల ముప్పై ఎనిమిది రూపాయల తొంభై ఆరు పైసలు మాత్రమే)మరియు వడ్డీ మరియు ఇతర ఖర్చులతో ఛార్జీకి లోబడి వుండునని ఇందు మూలముగా ప్రత్యేకించి ఋణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

తనఖా పెట్టిన సదరు ఆస్తుల విమోచనకు ఋణగ్రహీతలు వారికి నిర్దేశించిన కాల వ్యవధి సదరు చట్టములోని సెక్షన్ 13కు అనుబంధమైన సబ్ సెక్షన్ (8) ప్రకారం కలిగియుండురనీ తెలియజేయడమైనది.

స్థిరాస్తి వివరములు

ఆస్తి నెం. 1 : మెస్సర్స్ ఎస్.ఆర్.కె. ఎడ్యుకేషనల్ సొసైటీ, ప్రాతినిధ్యం వహిస్తున్న సెక్రటరీ శ్రీ టి. పైడి ప్రకాష్, తండ్రి : లేటు. టి. మధుసూధనరావు గారి పేరిట ఎ.పి. కృష్ణా జిల్లా, అవనిగడ్డ (మం), రామచంద్రాపురం గ్రామ పంచాయితీ, మోదుముడి గ్రామం, కోడూరు రోడ్డు, దివిసీమ పాలిటెక్నిక్ కాలేజీ బిల్డింగ్స్, డి.నెం. 3-337, ఆర్.ఎస్.నెం. 166/9, 166/10 వద్ద ఎకరా 3.00 సెంట్లు లేదా 14520 చ॥గ॥ల విస్తీర్ణంలోని భూమి మరియు బిల్డింగ్ (ఆర్‌సిసి కాలేజీ బిల్డింగ్ (4 బ్లాక్స్) & సెమీ ఫినిష్ జి.ఐ. షీట్ రూఫ్ ఆడిటోరియం షెడ్). **హద్దులు: షెడ్యూల్ -ఎ :** (రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 934/2005, తేది : 23-06-2005, విస్తీర్ణం - ఎకరా 1.25 సెంట్లు) **తూర్పు :** బి. రాంబాబు గారి ఆస్తి, **పడమర :** శనకా బాపయ్య & విక్రేతకు చెందిన ఆస్తి, **ఉత్తరం :** కె. గోపాల కృష్ణయ్య గారి ఆస్తి, **దక్షిణం :** డ్రైనేజీ కెనాల్.

షెడ్యూల్ -బి (రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 26/2007, తేది : 08-01-2007, **విస్తీర్ణం : ఎకరా 0.60 సెంట్లు) తూర్పు :** పంచాయితీ రోడ్డు, **పడమర :** బి. రాంబాబు గారి ఆస్తి, **ఉత్తరం :** విక్రేతకు చెందిన ఆస్తి, **దక్షిణం :** డ్రెయిన్ & 40 అ॥ వెడల్పు ఆర్ & బి రోడ్డు.

షెడ్యూల్ -సి (రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 3275/2007, తేది : 26-12-2007, **ఐటమ్ 1 - విస్తీర్ణం ఎకరా 0.59 సెంట్లు) తూర్పు :** టి. పైడి ప్రకాష్ గారి ఆస్తి, **పడమర :** టి. పైడి ప్రకాష్ గారి ఆస్తి, **ఉత్తరం :** ఐటమ్ నెం. 2, **దక్షిణం :** డ్రైనేజీ కెనాల్.

షెడ్యూల్ -డి (రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 3275/2007, తేది : 26-12-2007, **ఐటమ్ నెం. 2 : విస్తీర్ణం : ఎకరా 0.56 సెంట్లు) తూర్పు :** పంటబోదె, **పడమర :** టి. పైడి ప్రకాష్ గారి ఆస్తి, **ఉత్తరం :** కె. గోపాలకృష్ణయ్య గారి ఆస్తి, **దక్షిణం :** టి.పైడి ప్రకాష్ గారి ఆస్తి.

ఆస్తి నెం.-2 : శ్రీ టి. పైడి ప్రకాష్, తండ్రి : లేటు. టి. మధుసూధనరావు గారి పేరిట ఎ.పి., కృష్ణా జిల్లా, మచిలీపట్నం (మం), పోతిపల్లి (గ్రా), సమీప డి.నెం. 3-31/1, ఆర్.ఎస్.నెం. 30/2 వద్ద ఎకరా 1.52 సెంట్లు లేదా 7356.80 చ॥గ॥ల విస్తీర్ణంలోని ఖాళీ నివాస భూమి. (పార్టీషన్ డీడ్ నెం. 6975/2012, తేది : 25-08-2012) **హద్దులు : తూర్పు :** పిప్పాల నాంచారయ్య గారి ఆస్తి, **పడమర :** షెడ్యూల్ సి ఆస్తి (తీగల మెహెర్ వెంకటకృష్ణ) **ఉత్తరం :** ఎస్. రామస్వామి గారి ఆస్తి, **దక్షిణం :** రోడ్డు.

ఆస్తి నెం. -3 : మెస్సర్స్ ఎస్.ఆర్.కె. ఎడ్యుకేషనల్ సొసైటీ, ప్రాతినిధ్యం వహిస్తున్న సెక్రటరీ శ్రీ టి. పైడి ప్రకాష్, తండ్రి : లేటు. టి. మధుసూధనరావు గారి పేరిట ఎ.పి. కృష్ణా జిల్లా, అవనిగడ్డ మండలం, రామచంద్రాపురం గ్రామ పంచాయితీ, మోదుముడి గ్రామం, కోడూరు రోడ్డు, అవనిగడ్డ, దివిసీమ పాలిటెక్నిక్ కాలేజీ, హాస్టల్ బిల్డింగ్స్, డి.నెం. 1-185, ఆర్.ఎస్.నెం. 143/3, 143/4, 143/6, 143/7 వద్ద ఎకరా 1.97 సెంట్లు లేదా 9534.80 చ॥గ॥లు (ఎకరా 0.21 సెంట్లు + ఎకరా 1.54 సెంట్లు + 0.22 సెంట్లు = ఎకరా 1.97 సెంట్లు) విస్తీర్ణంలోని భూమి & సెమీ ఫినిష్డ్ మూడు అంతస్తులు జి+2 ఆర్‌సిసి హాస్టల్ బిల్డింగ్స్. **హద్దులు :**

షెడ్యూల్ -ఇ (రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 1118/2007, తేది : 20-06-2007, **విస్తీర్ణం : ఎకరా 0.88 సెంట్లలోని ఎకరా 0.22 సెంట్లు) తూర్పు :** ఆర్ & బి రోడ్డు, **పడమర :** యం. కృష్ణారావు గారి ఆస్తి, **ఉత్తరం :** కె. కోటేశ్వరరావు గారి ఆస్తి, **దక్షిణం :** విక్రేతకు చెందిన ఆస్తి.

షెడ్యూల్ -ఎఫ్ (రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 840/2004, తేది : 03-08-2004, **విస్తీర్ణం : ఎకరా 0.88 సెంట్లలోని ఎకరా 0.21 సెంట్లు) తూర్పు :** రోడ్డు, **పడమర :** బి. ధనలక్ష్మి గారి ఆస్తి, **ఉత్తరం :** కె. భద్రయ్య గారి ఆస్తి, **దక్షిణం :** కె. సుబ్రహ్మణ్యం గారి ఆస్తి.

షెడ్యూల్ -జి (రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 841/2004, తేది : 03-08-2004, - **ఐటమ్ 1 : విస్తీర్ణం : ఆర్.ఎస్.నెం. 143/4 వద్ద ఎకరా 0.21 సెంట్లు, ఆర్.ఎస్.నెం. 143/7 వద్ద ఎకరా 0.64 సెంట్లు) తూర్పు :** రోడ్డు, **పడమర :** బి. ధనలక్ష్మి గారి ఆస్తి, **ఉత్తరం :** కె. కోటేశ్వరమ్మ గారి ఆస్తి, **దక్షిణం :** కె. సంపూర్ణమ్మ & ఐటమ్ నెం. 2కి చెందిన ఆస్తి.

షెడ్యూల్ -హెచ్ (రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 841/2004, తేది : 03-08-2004, - **ఐటమ్ 2 - విస్తీర్ణం : ఆర్.ఎస్.నెం. 143/7 వద్ద ఎకరా 0.69 సెంట్లు) తూర్పు :** రోడ్డు, **పడమర :** యం. శివ పార్వతి & బి. ధనలక్ష్మి గార్ల ఆస్తి, **ఉత్తరం :** కె. సుబ్రహ్మణ్యం గారి ఆస్తి, **దక్షిణం :** యం. శివ పార్వతి గారి ఆస్తి.

తనఖాపెట్టబడినవి : సొసైటీకి చెందిన ల్యాబ్ ఎక్విప్‌మెంట్, ఫర్నిచర్ మరియు ఇతర చరాస్తులు మరియు తనఖాపెట్టబడిన రాబడులు కూడా.

తేది : 20-09-2024
స్థలం : విజయవాడ

అధీకృత అధికారి,
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచి

NCL | BUILD SMART. LIVE HAPPY | NCL GROUP

NCL BUILDTEK LTD

(Formerly NCL Alltek & Seccolor Ltd)

10-3-162, 5th Floor, NCL Pearl, S.D. Road, East Maredpally, Secunderabad - 26.
Ph: 040-6831 3333, www.ncbuildtek.com.CIN-U72200TG1986PLC006601

ఫారం డిపిటి-1

సర్క్యులర్ లేదా డిపాజిట్లు ఆహ్వానించు ప్రకటన రూపంలో సర్క్యులర్

(కంపెనీస్ (అక్సెప్టెన్స్ ఆఫ్ డిపాజిట్స్) రూల్స్, 2014 యొక్క సెక్షన్ 73 (2)(ఎ) మరియు సెక్షన్ 76 మరియు రూల్ 4(1) మరియు 4(2) అనుసరించి)

సాధారణ ప్రజలు & కంపెనీ యొక్క వాటాదారుల నుండి డిపాజిట్లు ఆమోదించబడును.
స్కీమ్:
ఫిక్స్‌డ్ డిపాజిట్‌ను దిగువ రెండు స్కీములు క్రింద స్వీకరించబడును:
స్కీము 1: (నాన్-క్యుములేటివ్)- త్రైమాసిక స్కీము.
ఈ స్కీము క్రింద ఒక/రెండు/మూడు సం॥ల కాలవ్యవధి కొరకు డిపాజిట్లు స్వీకరించబడుతాయి.
వడ్డీని త్రైమాసికంగా చెల్లించబడును. డిపాజిట్ల కొరకు వడ్డీ రేటు-దిగువ వర్తించు రేట్ల ప్రకారం ఉంటుంది.
స్కీము 2: (క్యుములేటివ్)
ఈ స్కీము క్రింద ఒక/రెండు/మూడు సం॥ల కాలవ్యవధి కొరకు డిపాజిట్లు స్వీకరించబడుతాయి.
వడ్డీని త్రైమాసికానికి కలుపబడుతాయి.

స్కీమ్- 1		
నాన్-క్యుములేటివ్*		
కాలవ్యవధి	కనీస మొత్తం	వడ్డీ రేటు
1వ సంవత్సరం	25,000/-	10.00%
2వ సంవత్సరం	25,000/-	10.50%
3వ సంవత్సరం	25,000/-	11.00%

స్కీమ్-2				
క్యుములేటివ్**				
కాలవ్యవధి	కనీస మొత్తం	మెచ్యూరిటీ మొత్తం	వడ్డీ రేటు	దిగుబడి
1వ సంవత్సరం	25,000/-	27,592/-	10.00%	10.38%
2వ సంవత్సరం	25,000/-	30,758/-	10.50%	11.52%
3వ సంవత్సరం	25,000/-	34,620/-	11.00%	12.83%

* సరళ వడ్డీ త్రైమాసికానికి చెల్లించబడును
*** చక్ర వడ్డీ త్రైమాసికానికి కలుపబడును-10.00%/ 10.50%/ 11.00%
. 21 సెప్టెంబర్, 2024 నుండి సవరించిన వడ్డీ రేట్లు

1) తాజా డిపాజిట్ల కొరకు అదనపు మొత్తాలు రూ. 5,000/-ల గుణాంకాలలో వుంటాయి.
2) కేంద్ర ప్రభుత్వంచే అనుమతించిన రేట్లులో వచ్చు ఏదేని మార్పుల ఆధారంగా దృష్టిలో ఉంచుకుని కంపెనీ యొక్క ఏదేని వ్యత్యాసానికి సవరించు వడ్డీ రేటుకు లోబడి ఉంటుంది. అయితే, కంపెనీస్ (అక్సెప్టెన్స్ ఆఫ్ డిపాజిట్స్) రూల్స్, 2014లోని రూల్ 3(7) యొక్క నియమాలను అనుసరించి, ఈ సర్క్యులర్/ అడ్వర్‌టైజ్‌మెంట్‌ను అనుసరించి కంపెనీచే ఇదివరకే ఆమోదించబడిన డిపాజిట్లకు సంబంధించి, డిపాజిట్లకు దురభిప్రాయం లేదా ప్రయోజనంలేని వాటికి సదరు రివిజన్స్‌ను అనుమతి వుండవు. మెచ్యూరిటీకి ముందుగా డిపాజిట్లకు ప్రీ-పే హక్కును కంపెనీ కలిగియుంటుంది.
3) డిపాజిట్‌దారుల నుండి డిమాండ్‌పై ఏదేని ప్రీపెమెంట్‌కు, వర్తించనట్లుగా పై స్కీమ్స్ ప్రకారం వడ్డీ చెల్లించరదును.
4) ఆదాయ పన్ను రూల్స్ ప్రకారం టిడిఎస్ తగ్గించబడును.

సమయానుసారంగా సవరించినట్లుగా కంపెనీస్ (అక్సెప్టెన్స్ ఆఫ్ డిపాజిట్స్) రూల్స్, 2014లోని సెక్షన్ 73(2) (ఎ) మరియు సెక్షన్ 76 మరియు రూల్ 4(1) మరియు 4(2)ను అనుసరించి వివరాలు దిగువ విధంగా వున్నాయి:

సాధారణ సమాచారం

a	కంపెనీ పేరు, చిరునామా, వెబ్‌సైట్ మరియు ఇతర సంప్రదించు వివరాలు	**ఎన్‌సిఎల్ బిల్డ్‌టెక్ లిమిటెడ్** (గతంలో ఎన్‌సిఎల్ ఆల్‌టెక్ & సెక్కలర్ లిమిటెడ్, 5వ అంతస్తు, ఎన్‌సిఎల్ పెర్ల్, ఎస్.డి.రోడ్, రైల్ నిలయం దగ్గర, సికింద్రాబాద్-500026. Ph.: 040-6831 3333, www.nclbuildtek.com
b	కంపెనీ యొక్క ఇన్‌కార్పొరేషన్ తేది	11-07-1986
c	కంపెనీచే చేపట్టిన వ్యాపారం మరియు ఏదేని బ్రాంచీలు లేదా యూనిట్స్ యొక్క వివరాలతో దీని సబ్సిడరీలు:	

i. **వ్యాపారం:** స్ప్రే ప్లాస్టర్లు, పెయింట్స్ మరియు ప్రీ-పెయింటెడ్ స్టీల్ ప్రొఫైల్స్, స్టీల్& యుపివిసి డోర్స్ మరియు విండోస్ మరియు గ్లాజింగ్స్ మరియు ఏఏసి బ్లాకుల తయారీ.

ii. **యూనిట్స్:**
1) సింహపురి, మట్టపల్లి (గ్రా), మట్టంపల్లి మండలం, నల్లగొండ జిల్లా, తెలంగాణ-508204
2) రత్నాపురి, తుర్కలఖానాపూర్ (గ్రా), హత్నూర మండలం, సంగారెడ్డి జిల్లా, తెలంగాణ-502296.
3) సర్వే నెం:271, ప్లాట్ నెం: 34/ఎ, ఫేజ్-3, జీడిమెట్ల, హైదరాబాద్, తెలంగాణ-500055.
4) సర్వే నెం: 300, కావులూరు గ్రామం, కొండపల్లి, జి.కొండూర్ మండలం, కృష్ణా జిల్లా, ఆం.ప్ర-524137
5) సర్వే నెం: 151/4, తుక్కివాకం గ్రామం, తిరుపతి, రేణిగుంట మండలం, చిత్తూరు జిల్లా., ఆంధ్రప్రదేశ్-517520.
6) సర్వే నెం.81, 82, 83, ఇనామ్ మరసిండియం గ్రామం, చెన్నసండియం తరఫ్, హొసూర్, క్రిష్ణగిరి, తమిళనాడు-535103.
7) ఎఫ్ 141-142, ఆర్‌ఐఐసిఓ ఇండస్ట్రియల్ ఏరియా, చొప్పంకి, భివాడి, అల్వార్ జిల్లా, రాజస్తాన్-301019.
8) డి-76, 77, సెక్టార్-ఎ2, ట్రానికాసిటీ, లోని, ఘాజియాబాద్, ఉత్తర ప్రదేశ్-201102.
9) ప్లాట్ నెం.13, గేట్ నెం.1251/1252, సనస్‌వాడి గ్రామం, పూణె, మహారాష్ట్ర-412216.
10) సర్వే నెం.1141/1, యెటుకూరు రోడ్, కమ్మ శేషయ్య గౌడ్, గుంటూరు. ఆం.ప్ర-522003.
11) టిఎఫ్ నెం.348/3ఏ, సంగావరం గార్డెన్స్, రేస్‌కోర్స్ రోడ్, ఖాజమలై, తిరుచిరాపల్లి-520023
12) సర్వే నెం.26 & 27/1, గుండ్లపోచంపల్లి, మేడ్చల్, తెలంగాణ-501 401.
13) సర్వే నెం.15, 16, 49, 50 &51, పిడతాపోలూరు పోస్టు, అముదలపాడు గ్రాం, ముతుకూర్ మం, ఎస్‌ఆర్‌ఎస్‌పి నెల్లూరు జిల్లా, ఆం.ప్ర-524346.
14) ప్లాట్ నెం.20/1570, 72/1572, 71/1571, ఖాతా నెం.668/160, మౌజా-భగాదన్‌పూర్, ఖుర్దా జిల్లా, భువనేశ్వర్, ఒడిషా-751019
15) ప్లాట్ నెం.4, సర్వే నెం. 20, కెఐఎడిబి ఇండస్ట్రియల్ ఏరియా, శిర్వాడ్, కర్వార్, ఉత్తర కన్నడ జిల్లా., కర్ణాటక-581301.
16) ఐపి ముచ్చర్ల, సర్వే నెం.98& 242, హత్నూర మండలం, ఎండి 6003, ముచ్చర్ల, సంగారెడ్డి, తెలంగాణ-502296.
17) ఖాస్రా నెం.151, బెట్వా గ్రామం, సరోజినీ నగర్ వార్డు, బెట్వా, లక్నో-226008, ఉత్తరప్రదేశ్.

iii. **బ్రాంచీలు:** కంపెనీ దీని మార్కెటింగ్ ఆఫీసులు అనగా: హైదరాబాద్, బెంగళూరు, చెన్నై, కొచ్చిన్, పూణె, ఢిల్లీ, కోయంబత్తూర్, చండీగఢ్, విజయవాడ మరియు విశాఖపట్నం వద్ద కలిగియుంది.

d	కంపెనీ యొక్క మేనేజ్‌మెంట్ సంక్షిప్త వివరణ:	కంపెనీ, బోర్డు ఆఫ్ డైరెక్టర్ల పర్యవేక్షణ మరియు నియంత్రణలో మేనేజింగ్ డైరెక్టర్‌చే నిర్వహించబడుచున్నది.
e	డైరెక్టర్ల పేర్లు, చిరునామాలు, డిఐఎన్ మరియు వృత్తులు	అనుబంధం ఏ
f	రిస్క్ ఫ్యాక్టర్స్ యొక్క మేనేజ్‌మెంట్ యొక్క పర్సెప్షన్	

పోటీ, కొత్త ఉత్పత్తులను కనుగొనుట, ప్రభుత్వ పాలసీలలో మార్పు, ఆర్థికంగా సాధారణ స్థితి మొ॥వాటిలో ఉత్పన్నమగు వ్యాపార సంస్థ యొక్క అన్ని వాణిజ్య రిస్క్‌ల ప్రాతిపదికన కంపెనీ వుంది. అయితే, లాభాలు, డివిడెండ్ చెల్లింపులు మరియు వడ్డీని సమయంలోగా చెల్లింపులు మరియు డిపాజిటర్స్‌కు అసలును తిరిగి చెల్లించుట యొక్క నియమాలలో కంపెనీ యొక్క ట్రాక్ రికార్డు దృష్ట్యా, డిపాజిటర్స్ యొక్క రిస్క్ కొద్దిగా వుందని భావిస్తుంది.

g	తిరిగి చెల్లింపుల్లో డిఫాల్ట్ కాలవ్యవధి మరియు ప్రస్తుత స్థితి, అమౌంట్ ఇన్‌వాల్వ్‌డ్ తోపాటు డిఫాల్ట్ యొక్క వివరాలు:	
(i)	చట్టబద్ధ బకాయిలు	డిఫాల్ట్ లేదు
(ii)	డిబెంచర్స్ మరియు దానిపై వడ్డీ	వర్తించబడదు
(iii)	ఏదేని బ్యాంకు లేదా ఆర్థిక సంస్థ నుండి రుణం మరియు దానిపై వడ్డీ	డిఫాల్ట్ లేదు
2.	**డిపాజిట్ స్కీము యొక్క వివరాలు**	
a	బోర్డు తీర్మానం చేసినతేది:	21/09/2024
b	అట్టి డిపాజిట్ల యొక్క ఆహ్వానంను అధికారం కల్పించు సర్వసభ్య సమావేశంలో తీర్మానం చేసిన తేది:	28/09/2019
c	డిపాజిట్ల రకం, అనగా., సెక్యూర్డ్ లేదా అన్‌సెక్యూర్డ్:	అన్‌సెక్యూర్డ్
d	డిపాజిట్ వివరాలు	(రూ.లక్షల్లో)
(i)	ప్రజల నుండి సేకరించిన డిపాజిట్లు	4189.10
(ii)	వాటాదారుల నుండి సేకరించిన డిపాజిట్లు	1675.64
	సేకరించగల మొత్తం డిపాజిట్లు	**5864.74**
(iii)	31.03.2024 నాటికి వాస్తవంగా నిర్వహించబడిన డిపాజిట్లు	**1760.35**
(iv)	21.09.2024 నాటికి నిర్వహించిన డిపాజిట్లు	**1637.47**
(v)	రాబోవు 12 నెలల్లోగా ఉత్పన్నమగు ప్రతిపాదిత డిపాజిట్ మొత్తం	**4217.78**
(vi)	రాబోవు 12 నెలల్లోగా (21.09.2016నాటికి) తిరిగి చెల్లించబడు డిపాజిట్ మొత్తం	**643.95**
e	డిపాజిట్ల ఉత్పన్నమగు నియమాలు: కాలవ్యవధి, వడ్డీ రేటు, చెల్లింపు మరియు తిరిగి చెల్లింపు విధానం	కనీసం: 6 నెలలు, గరిష్టం: 36 నెలలు, వడ్డీ 8.00%, 12.50%, వడ్డీ విధానం: చెక్/ డిమాండ్ డ్రాఫ్ట్ లేదా ఎలక్ట్రానిక్ ట్రాన్స్‌ఫర్
f	స్కీము తెరుచు తేది మరియు ఏదైతే వాలిడ్ సర్క్యులర్ లేదా ప్రకటన కొరకు కాలవ్యవధిని పేర్కొంటూ ప్రతిపాదిత సమయ షెడ్యూలు	సర్క్యులర్ జారీ తేదిన స్కీమ్ తెరువబడును. సర్క్యులర్ 30 సెప్టెంబర్, 2025 వరకు లేదా తదుపరి సర్వసభ్య సమావేశం తేది వరకు చెల్లుబాటగును ఏది ముందైతే అది
g	డిపాజిట్స్ సేకరణ యొక్క కారణాలు లేదా అంశాలు:	వర్కింగ్ క్యాపిటల్ ఆగ్మెంటేషన్‌కు మరియు కంపెనీ విస్తరణ అవసరాలకు
h	క్రెడిట్ రేటింగ్ పొందినది; క్రెడిట్ రేటింగ్ ఏజెన్సీల పేరు, పొందిన రేటింగ్, పొందిన రేటింగ్ విధానం, పొందిన రేటింగ్ తేది:	ఇండియా రేటింగ్ అండ్ రీసర్చ్ ప్రైవేట్ లిమిటెడ్ (ఇఎన్‌డి-ఆర్ఏ) రేటింగ్: రిపోర్టులో జూలై, 2024లో ఐఎన్‌డి-బిబిబి+" కేటాయించబడినది.
i	డిపాజిట్ భీమా విధానం, భీమాకంపెనీ పేరు, కవరుచేయు భీమా యొక్క నియమాలు, కవరేజ్ కాలవ్యవధి, కవరేజ్ విధానం, డిఫాల్ట్ మొ॥వంటి విషయంలో	కంపెనీల చట్టం, 2013 యొక్క సెక్షన్ 76 ప్రకారం వదిలి వేయబడినది.
j	ఏదేని సదరు డిపాజిట్లు పొందుట కొరకు విధించు చార్జ్ యొక్క సంక్షిప్త వివరాలు:	వర్తించబడవు.
k	అట్టి డిపాజిట్లలో ఏదేని ఆర్థికవేత్త లేదా డైరెక్టర్ల, ప్రమోటర్స్ లేదా కీలక వ్యక్తుల యొక్క ఇతర విషయాలలో ఆసక్తి మరియు అట్టి ఆసక్తి ప్రభావం ఇతర వ్యక్తుల ఆసక్తికి భిన్నంగా ఉంటుంది:	డైరెక్టర్లు, ప్రమోటర్స్ లేదా కీలక వ్యక్తుల నుండి సమయానుసారంగా డిపాజిట్లు స్వీకరించబడినవి. డిపాజిట్ల నియమాలు ఇతర డిపాజిటర్లు/ ఇతర వ్యక్తుల నుండి భిన్నంగా లేవు.
3.	**ఏదేని బకాయి ఉన్న డిపాజిట్ల వివరాలు** (రూ.లక్షల్లో)	
a	21.09.2024 నాటికి బాకీపడిన మొత్తం	**1637.47**
b	ఆమోదిత తేది	వివిధ తేదీలు
c	స్వీకరించిన పూర్తి మొత్తం	**1637.47**
d	బాకీపడిన డిపాజిట్ల వడ్డీ రేటు	8.00% - 12.50%
e	21.09.2024 నాటికి డిపాజిట్ల పూర్తి సంఖ్య	317
f	డిపాజిట్ల సంఖ్య, డిఫాల్ట్‌లోని మొత్తం మరియు కాలవ్యవధితోపాటు డిపాజిట్స్‌ను తిరిగి చెల్లించుటలో మరియు దానిపై వడ్డీని చెల్లించుటలో డిఫాల్ట్ ఏదేని ఉన్నచో	డిఫాల్ట్ లేదు
g	డిపాజిటర్లచే ఏదేని ఎగవేత, డిపాజిట్లపై చెల్లించిన వడ్డీ.	లేదు
4.	**కంపెనీ యొక్క ఆర్థిక స్థితి**	
a	సర్క్యులర్ లేదా ప్రకటన జారీచేసిన తేదికి వెంటనే వచ్చు మూడు ఆర్థిక సం॥ల కొరకు, పన్ను కొరకు చెల్లింపులుచేయుటకు ముందు & తరువాత, కంపెనీ లాభం	అనుబంధం బి (1)
b	సదరు మూడు ఆర్థిక సం॥లకు సంబంధించి కంపెనీచే ప్రకటించబడిన డివిడెండ్స్, గత మూడు సం॥ల కొరకు వడ్డీ కవరేజ్ నిష్పత్తి (పన్ను తరువాత నగదు లాభం ప్లస్ చెల్లించిన వడ్డీ లేదా చెల్లించిన వడ్డీ)	అనుబంధం బి (2)
c	సర్క్యులర్ లేదా ప్రకటన జారీ తేదికి వెంటనే వచ్చు మూడు ఆడిటెడ్ బ్యాలెన్స్ షీట్లలో కంపెనీ యొక్క ఆర్థిక స్థితి యొక్క సారాంశం.	అనుబంధం బి (3)
d	సర్క్యులర్ లేదా ప్రకటన జారీ తేదికి వెంటనే వచ్చు మూడు సంవత్సరాల కొరకు ఆడిట్‌చేసిన నగదు ప్రవాహ నివేదిక	అనుబంధం బి (4)
e	కంపెనీ యొక్క గత మూడు సంవత్సరాలలో కాలంలో మరియు లాభాలపై వారి ప్రభావం & రిజర్వుల అకౌంటింగ్ పాలసీలలో ఏదేని మార్పు	వర్తించదు
5.	**బోర్డు ఆఫ్ డైరెక్టర్లు దిగువ వాటిని ప్రకటించారు:**	
a	చట్టం యొక్క ప్రారంభానికి ముందుగా లేదా తరువాత స్వీకరించిన డిపాజిట్ల తిరిగిచెల్లింపులు మరియు దానిపై వడ్డీని చెల్లింపులో కంపెనీ డిఫాల్ట్ చెందలేదు.	
b	కంపెనీ యొక్క వ్యవహారాలు & అవకాశాలకు సంబంధించి బోర్డు ఆఫ్ డైరెక్టర్లు సంతృప్తిగా ఉన్నారు మరియు కంపెనీ యొక్క అంచనా భవిష్యత్తు ఆర్థిక పరిస్థితికి సంబంధించి ఎంపిక, కంపెనీ ఏదేని బకాయిలను ఉన్నట్లయితే వాటిని చెల్లించుటకు కంపెనీ సామర్థ్యం వుంది మరియు ఈ సర్క్యులర్ లేదా ప్రకటన జారీ తేది నుండి ఒక సంవత్సరంలోపు కంపెనీ ఇన్సాల్వెంట్‌గా మారదు.	
c	చట్టం మరియు అందులో పేర్కొన్న రూల్స్‌ను అనుసరించి కంపెనీ కంప్లైడ్/ రెగ్యులరైజ్ అయివున్నది	
d	చట్టంలోని కంప్లియన్స్ మరియు రూల్స్‌ను కలిగిలేదు అంటే డిపాజిట్లకు రిపేమెంట్‌కు కేంద్ర ప్రభుత్వం హామీగా వుంది	
e	చట్టం యొక్క ప్రారంభానికి ముందుగా కంపెనీచే ఆమోదించిన డిపాజిట్లు తిరిగిచెల్లించబడినవి	
f	క్రెడిట్ రేటింగ్‌కు ఏదేని వ్యత్యాసం విషయంలో డిపాజిటర్లకు ఏలాంటి పేనాల్టీ లేకుండా డిపాజిట్ల ఉపసంహరణకు ఒక అవకాశం ఇవ్వబడును	
g	సర్క్యులర్ లేదా ప్రకటన రూపంలోని సర్క్యులర్‌లో సూచించిన దానికోసం మాత్రమే డిపాజిట్లు వుపయోగించబడును	
h	కంపెనీచే ఆమోదించిన డిపాజిట్లు (సెక్యూర్డ్‌డిపాజిట్లు కాకుండా, సరాసరి మొత్తాలను 30గా సూచించబడును) అనునవి కంపెనీ యొక్క ఇతర అన్‌సెక్యూర్డ్ లయబిలిటీస్‌తో అన్‌సెక్యూర్డ్ & ర్యాంక్ పరిపస్సు విధానం ద్వారా వుండును.	

అనుబంధం-ఏ

క్ర.సం.	డిఐఎన్	పేరు	చిరునామా	వృత్తి
1	00004969	కమలేష్ సురేష్ గాంధీ	6, పామ్ గ్రోవ్, పుష్పాక్ పార్క్, ఔద్, పూణె-410017, మహారాష్ట్ర ఇండియా	కార్పొరేట్ డైరెక్టర్
2	03035545	నిరంజన్ రెడ్డి దేవిరెడ్డి	ప్లాట్ నెం. 1338, రోడ్ నెం.67, గ్రీన్‌కో పవర్ సిస్టమ్స్ దగ్గర, జూబ్లీహిల్స్, హైదరాబాద్-500033, టిజి, ఇండియా	బిజినెస్ ఎగ్జిక్యూటివ్
3	00480361	కలిదిండి వెంకట విష్ణు రాజు	ఫ్లాట్ నెం.10, రోడ్ నెం.9, జూబ్లీహిల్స్, హైదరాబాద్, తెలంగాణ-500033	ఇండస్ట్రియలిస్ట్
4	00720811	కలిదిండి రవి	విల్లా నెం.8, ఆదిత్యరాయల్ పామ్, కుతుబ్‌షాహి టోంబ్ రోడ్, షేక్‌పేట్, గోల్కొండ, హైదరాబాద్-500008, టిజి	బిజినెస్ ఎగ్జిక్యూటివ్
5	02706060	గౌతం కలిదిండి	ప్లాట్ నం.140, ఎన్‌సిఎల్ ఎంక్లేవ్, బాలాజీ హాస్పిటల్ దగ్గర, పెట్‌బషీరాబాద్, కుత్బుల్లాపూర్, రంగారెడ్డి-500056, తెలంగాణ, ఇండియా	బిజినెస్ ఎగ్జిక్యూటివ్
6	07573350	సత్య సుబ్రం కావుల	34-93/ఎఫ్-1, కెఎస్‌ఆర్ రెసిడెన్సీ, వివేకానందపురం,భవన్స్‌స్కూల్ వెనుక, సైనిక్‌పురి,తిరుమలగిరి,హైదరాబాద్-500094, టిజి,ఇండియా	బిజినెస్ ఎగ్జిక్యూటివ్
7	07573352	వెంకట జగన్నాథరాజు వత్సవాయి	ఫ్లాట్ నెం.105, ఇ-బ్లాక్, ఎన్‌సిఎల్ ఎటిబి గోదావరి హోమ్స్, షేర్‌వుడ్ స్కూల్‌రోడ్, పెట్‌బషీరాబాగ్, కుత్బుల్లాపూర్, రంగారెడ్డి-500055, టి.జి, ఇండియా.	బిజినెస్ ఎగ్జిక్యూటివ్
8	03496114	కలిదిండి పూజా	ఫ్లాట్ నెం.140, ఎన్‌సిఎల్ ఎంక్లేవ్, బాలాజీ హాస్పిటల్ దగ్గర, పెట్‌బషీరాబాద్, కుత్బుల్లాపూర్, రంగారెడ్డి-500056, టిజి, ఇండియా	బిజినెస్ ఎగ్జిక్యూటివ్
9	08408400	సుబ్బరాజు భూపతిరాజు	ఇ.నెం.8-3-169/3, ఫ్లాట్ నెం.3, సిద్ధార్థనగర్, వెంగల్‌రావు నగర్, అమీర్‌పేట్, సంజీవ్‌రెడ్డినగర్, హైదరాబాద్-500038	బిజినెస్ ఎగ్జిక్యూటివ్

అనుబంధం బి(1)

ముగిసిన సంవత్సరం	పన్నుకు ముందు లాభం (రూ.లక్షల్లో)	పన్ను తర్వాత లాభం (రూ.లక్షల్లో)	ఈక్విటీ వాటాలపై డివిడెండ్
31.03.2022	975.54	695.98	25%
31.03.2023	1,822.99	1,344.80	30%
31.03.2024	2,310.15	1,592.56	30%

అనుబంధం బి(2)

వివరాలు	2023-24	2022-23	2021-22
వాటా ఒక్కింటికి డివిడెండ్ (రూ.)	3.00 (30%)	3.00 (30%)	2.50 (25%)
పన్నుకు ముందు లాభం (పిబిటి) (రూ.లక్షల్లో)	2,310.15	1,822.93	975.54
వడ్డీ (రూ.లక్షల్లో)	1,536.63	1,662.16	1,079.38
వడ్డీ కవరేజ్ రేషియో	2.50	2.10	2.25

అనుబంధం-బి (3)

కంపెనీ యొక్క ఆర్థిక స్థితి సారాంశం అనునది సర్క్యులర్ లేదా ప్రకటన జారీ తేది ముందుగా వెంటనే మూడు ఆడిట్‌చేసిన బ్యాలెన్స్ షీట్ ప్రకారం వుంటుంది

a) బ్యాలెన్స్ షీట్ — రూ.లక్షల్లో

వివరాలు	31.03.2024	31.03.2023	31.03.2022	వివరాలు	31.03.2024	31.03.2023	31.03.2022
అప్పులు				ఆస్తులు			
వాటా మూలధనం	1,156.97	1,156.97	1,156.97	స్థిరాస్తులు	17,080.93	16,777.03	16,805.32
రిజర్వులు & మిగులు	15,599.41	14,138.97	13,079.86	ప్రస్తుత ఆస్తులు	18,965.66	17,302.56	15,986.18
డిఫర్డ్ టాక్స్	1,348.76	1,457.45	1,257.70	రుణాలు& అడ్వాన్సులు	1,910.39	2,231.40	3,948.18
హామీచూపిన రుణాలు	9,567.02	9,716.05	10,049.97	పెట్టుబడులు	1,600.70	1,600.70	2,025.70
హామీచూపని రుణాలు	2,026.66	2,603.07	2,801.00				
ప్రస్తుత అప్పులు	8,713.57	7,905.73	9,473.85				
ప్రొవిజన్స్	1,145.29	933.45	946.03				
మొత్తం	39,557.68	37,911.69	38,765.38	మొత్తం	39,557.68	37,911.69	38,765.38

b) దిగువ వాటిలో కంటింజెంట్ లయబిలిటీస్ పొందుపర్చలేదు. (రూ.లక్షల్లో)

వివరాలు	31.03.2024	31.03.2023	31.03.2022
అప్పీల్ ప్రకారం సేల్స్ టాక్స్ డిమాండ్	62.70	58.82	204.10
గ్యారంటీలు/ ఇచ్చిన కౌంటర్ గ్యారంటీలు	637.14	1,071.43	879.91

ముందుగా మూడేండ్లకు క్యాష్‌ఫ్లో స్టేట్‌మెంట్ :

అనుబంధం-బి(4)
రూ.లక్షల్లో

వివరాలు	31.03.2024 నాటికి	31.03.2023 నాటికి	31.03.2022 నాటికి
A. ఆపరేటింగ్ కార్యకలాపాల ద్వారా క్యాష్ ఫ్లో			
పన్నుకు ముందు లాభం	2,351.55	1,884.40	989.36
వీటి సర్దుబాటు			
ఆస్తి వివరణ, ప్లాంట్ & ఇక్విప్‌మెంట్	1,124.83	1,074.45	1,060.58
ఇంటాజిబుల్ ఆస్తుల రుణ విమోచన	6.32	33.57	27.11
వడ్డీ ఆదాయం మరియు నేషనల్ ఆదాయం	(110.29)	(183.83)	(55.01)
ఆర్థిక ఖర్చులు	1,536.63	1,662.16	1,079.37
ఆస్తి, ప్లాంట్ మరియు ఇక్విప్‌మెంట్ అమ్మకంపై నష్టం.	-	-	-
ఆర్థిక ఆస్తుల డీరికగ్నైజేషన్	2.09	59.81	99.99
మినహాయింపుగల ఐటంల సర్దుబాటు	(6.75)	(0.19)	(822.24)
వర్కింగ్ క్యాపిటల్‌కు ముందుగా ఆపరేటింగ్ లాభం	4,904.38	4,530.37	2,379.16
వర్కింగ్ క్యాపిటల్‌లో మార్పులు			
ఆపరేటింగ్‌లో (పెరుగుదల)/ తరుగుదల కొరకు సర్దుబాట్లు			
ఆస్తులు:			
ఇన్వెంటరీలు	(255.77)	(108.48)	(1,893.53)
ట్రేడ్ రిసీవబుల్	(48.52)	(8.02)	(634.18)
ప్రస్తుత ఆర్థిక ఆస్తులు	(1,113.36)	(263.16)	37.92
ప్రస్తుతేతర ఆర్థిక ఆస్తులు	80.31	(28.02)	(18.95)
ఇతర ప్రస్తుత ఆస్తులు	564.12	1,663.01	(1,483.70)
ఆపరేటింగ్‌లో (పెరుగుదల)/ తరుగుదల కొరకు సర్దుబాట్లు			
అప్పులు:			
ట్రేడ్ పేయబుల్స్	(210.60)	(541.96)	231.31
ఇతర ఆర్థిక అప్పులు	528.26	(712.67)	2,186.49
ఇతర ప్రస్తుత ఆర్థిక లయబిలిటీస్ మరియు ప్రొవిజన్స్	678.20	(316.08)	288.57
ఆపరేషన్ల నుండి క్యాష్ (యూజ్డ్)/ జనరేటెడ్	5,127.02	4,214.99	1,093.09
చెల్లించిన ఆదాయ పన్నులు	(1,114.15)	(272.66)	(82.88)
ఆపరేషన్ల నుండి నికర క్యాష్ (యూజ్డ్)/ జనరేటెడ్ ఆక్టివిటీస్- (ఏ)	4,012.87	3,942.33	1,010.21
B. ఇన్వెస్టింగ్ కార్యకలాపాల ద్వారా క్యాష్ ఫ్లో			
ఇంటాజిబుల్ ఆస్తులతోసహా ఆస్తి, ప్లాంట్ & ఇక్విప్‌మెంట్ కొనుగోలు, వర్క్-ఇన్-ప్రోగ్రెస్ క్యాపిటల్ మరియు క్యాపిటల్ అడ్వాన్సులు	(1,672.62)	(1,147.54)	(771.98)
ఆస్తి, ప్లాంట్ మరియు ఈక్విప్‌మెంట్ అమ్మకం నుండి ప్రొసీడ్స్	40.62	3.31	829.00
ఫిక్స్‌డ్ డిపాజిట్లపై స్వీకరించిన వడ్డీ	110.23	175.96	68.32
జాయింట్ వెంచర్స్‌లో ఇన్వెస్ట్‌మెంట్	-	425.00	(825.00)
ఇన్వెస్టింగ్ కార్యకలాపాల్లో ఉపయోగించిన నికర నగదు-(బి)	(1,521.77)	(543.27)	(699.66)
C. ఆర్థిక కార్యకలాపాల ద్వారా క్యాష్ ఫ్లో			
దీర్ఘకాలిక రుణాలు నుండి ప్రొసీడ్స్	-	1,327.57	1,667.32
దీర్ఘకాలిక రుణాలు నుండి తిరిగిచెల్లింపు	(131.70)		
స్వల్పకాలిక రుణాల (రిపేమెంట్)/నుండి ప్రొసీడ్స్	(2,101.67)	(1,902.61)	(2,801.23)
(నికర)	1,367.59	43.20	2,020.48
చెల్లించిన డివిడెండ్ మరియు డివిడెండ్ డిస్ట్రిబ్యూషన్	(173.55)	(347.09)	(289.24)
ఆర్థిక ఖర్చులు	(1,536.63)	(1,672.16)	(1,090.12)
ఆర్థిక కార్యకలాపల నుండి నికర నగదు(ఉపయోగించింది)- (సి)	(2,575.96)	(2,551.09)	(492.79)
నగదు మరియు నగదు తత్సమాల్లో నికర (తరుగుదు)/ పెరుగుదల (ఏ+బి+సి)	(84.86)	847.95	(182.24)
సంవత్సరపు ప్రారంభంలో నగదు మరియు నగదు తత్సమాలు (రిఫర్ నోట్ 13 & 14)	1,262.78	414.83	597.08
సంవత్సరపు ముగింపులో నగదు మరియు నగదు తత్సమాలు (రిఫర్ నోట్ 13 & 14)	1,177.92	1,262.78	414.84
నగదు మరియు నగదు తత్సమాల కంపొనెంట్స్:			
చేతిలో ఉన్న నగదు	4.01	3.42	6.04
బ్యాంకులో బ్యాలెన్సులు			-
కరెంటు ఖాతాల్లో	263.46	260.80	6.43
డివిడెండ్ ఖాతాల్లో	83.74	77.85	66.63
డిపాజిట్ ఖాతాల్లో	826.71	920.71	335.74
మొత్తం నగదు మరియు నగదు తత్సమాలు	1,177.92	1,262.78	414.84

ప్రదేశం: హైదరాబాద్
తేది: 21-09-2024

బోర్డు ఉత్తర్వుల మేరకు
ఎన్‌సిఎల్ బిల్డ్‌టెక్ లిమిటెడ్ తరపున
బిహెచ్ సుబ్బ రాజు
మేనేజింగ్ డైరెక్టర్

తెలంగాణ అడ్మినిస్ట్రేటివ్ సర్వీస్‌ను ఏర్పాటు చేయాలి

- ప్రభుత్వానికి తెలంగాణ గ్రూప్-1 అధికారుల సంఘం విజ్ఞప్తి



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కేరళ అడ్మినిస్ట్రేటివ్ సర్వీస్ తరహాలో తెలంగాణ అడ్మినిస్ట్రేటివ్ సర్వీస్ (టాస్)ను ఏర్పాటు చేయాలని తెలంగాణ గ్రూప్-1 అధికారుల సంఘం ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేసింది. సోమవారం హైదరాబాద్‌లో ఆ సంఘం సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం తెలంగాణ గ్రూప్-1 అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు మామిండ్ల చంద్రశేఖర్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి హనుమంతు నాయక్ ఒక ప్రకటన విడుదల చేశారు. కొన్ని కార్పొరేషన్లకు ఎండీలుగా గ్రూప్-1 అధికారులను నియమించినందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. 2015లో తెలంగాణ అడ్మినిస్ట్రేటివ్ సర్వీస్ ఏర్పాటుపై అధ్యయనానికి ఆరుగురు ఐఏఎస్ అధికారులతో ప్రభుత్వం కమిటీ వేసిందని గుర్తు చేశారు. ఇప్పటికీ ఆ కమిటీ ప్రభుత్వానికి తుది నివేదికను సమర్పించలేదని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఐఏఎస్ అధికారుల కొరత దృష్ట్యా ప్రతిభావంతులైన గ్రూప్-1 అధికారులను కార్పొరేషన్ ఎండీలుగా, స్థానిక సంస్థల్లో అనుభవం ఉన్న గ్రూప్-1 అధికారులను స్థానిక సంస్థల ఆదనపు కలెక్టర్లుగా నియమించాలని కోరారు. తాము అతి త్వరలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి, సీఎస్ శాంతికుమారిని కలిసి తమ సమస్యలను విన్నవిస్తామని వివరించారు. ఈ సమావేశంలో వివిధ శాఖల గ్రూప్-1 అధికారులు వేణుమాధవ్ రెడ్డి, సయ్యద్ యాసీన్ ఖురేషి, అలోక్ కుమార్, అంజన్ రావు అజయ్, భవాని, శశి శ్రీ, పద్మజారాణి, పద్మావతి, వినయ్, సోమశేఖర్, నూతనకంటి వెంకట్, శరత్ చంద్ర, శ్రీరామ్, వినోద్ రెడ్డి, షబానా, మైత్రి ప్రియ తదితరులు పాల్గొన్నారు.

అవార్డులకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

సమాజంలోని వివిధ రంగాల్లో ప్రతిభ కనబర్చిన వారి నుంచి అవార్డుల కోసం ధరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు అఖిల భారత తెలుగు సాంస్కృతిక సమాఖ్య జాతీయ కార్యదర్శి డా.గణగళ్ళ విజయ్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. సంస్థ 24వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఇస్తున్న అవార్డులకు రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన వారు అర్హులని పేర్కొన్నారు. విద్య, వైద్యం, సమాజ సేవ, విధి నిర్వహణ, సాహిత్యం, నృత్యం, ఆధ్యాత్మికం, చిత్రలేఖనం, జనరల్ నాలెడ్జ్, క్రీడలు, శాస్త్రీయ సంగీతం (నాదస్వరం,డోలు,శాక్సోఫోన్), ఉపాధికల్పన, తదితర రంగాల్లో అవార్డులను అందజేయనున్నట్టు తెలిపారు. ఆసక్తి గలవారు అక్టోబర్ 2లోగా వాట్సాప్ నెంబర్ 9391379903 నెంబర్‌కు తమ వివరాలను ఆధారాలతో పంపించాల్సిందిగా కోరారు.

మా బతుకుల్ని ఆగం చేయొద్దు

(మొదటిపేజీ తరువాయి)

ఎలా టెండర్లు పిలుస్తారని ప్రశ్నించారు. వెంటనే వాటిని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. వెల్ఫేర్ బోర్డులో రూ.5,065 కోట్ల నిధులున్నాయనీ, కేరళ, పంజాబ్, హర్యానా తదితర రాష్ట్రాల మాదిరిగా కార్మికుల సంక్షేమ కోసం కొత్త పథకాలు ప్రవేశ పెట్టాలని సూచించారు. రాష్ట్రంలో 25 లక్షల మంది ఈ రంగంలో పని చేస్తున్నా, కేవలం 14.5 లక్షల మందికి మాత్రమే బోర్డులో రెన్యూవల్ చేసుకున్న వర్కర్లుగా చూపారని ఆరోపించారు. లేబర్ అధికారులు అనుసరిస్తున్న పక్షపాతం, అవినీతి వల్ల 10లక్షల మందికిపైగా కార్మికులకు గుర్తింపు దక్కలేదని ఆరోపించారు. ప్రమాదంలో మరణించిన వారికి రూ.10 లక్షలు, సాధారణ మరణాలకు రూ.5లక్షల పరిహారం చెల్లించాలనీ, కొత్త సంక్షేమ పథకాలను అమలు చేయాలనీ, బోర్డు నిధులను దారి మళ్లించకుండా కార్మికులకే ఖర్చు చేయాలని డిమాండ్ చేశారు. గత సర్కార్ అడ్వైజరీ బోర్డు లేకుండానే నిధులను ఇతర పథకాలకు ఖర్చు చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. రూ.1,005 కోట్లు సివిల్ సప్లై శాఖకు, రూ.500 కోట్లు బీసీ సబ్ ప్లాన్‌కు, సీఎస్సీ వైద్య పరీక్షల పేరుతో రూ.300 కోట్లు, ఐటీఐకి రూ.325 కోట్లు, అయూష్మాన్ భారత్‌కు రూ.92 కోట్లు మొత్తం రూ.2 వేల కోట్లను దారి మళ్లించిందని విమర్శించారు. కార్మికుల హక్కులను కాపాడుతానని మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన రేవంత్‌రెడ్డి గత సర్కార్ బాటలోనే నడుస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెల్ఫేర్ బోర్డు స్కీంలను ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇచ్చేందుకు చేస్తున్న ప్రయత్నాలను వెంటనే విరమించుకోవాలనీ, కార్మిక సంఘాల ప్రతినిధుల భాగస్వామ్యంతో వెల్ఫేర్ బోర్డు అడ్వైజరీ కమిటీ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికుల జోలికొస్తే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిల్డింగ్, అండ్ అదర్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ (సీఐటీయూ) రాష్ట్ర అధ్యక్షులు ఎస్.రామ్మోహన్, ప్రధాన కార్యదర్శి ఆర్.కోటంరాజు, ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనురాధ, ప్రగతిశీల భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు హన్మేష్, సాంబశివరావు, ఐఎఫ్‌టీయూ రాష్ట్ర కార్యదర్శి జనార్ధన్, భవన నిర్మాణ ప్రగతిశీల కార్మిక సంఘం కార్యదర్శి నాగన్న, బీఆర్‌ఎస్‌కేఎస్ రాష్ట్ర అధ్యక్షులు కామెళ్ల ఐలన్న, స్ఫూర్తి భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు చంద్రమౌళి, ప్రధాన కార్యదర్శి కుమార్, బీఆర్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నారాయణ, సంఘం రాష్ట్ర కార్యదర్శి పాలడుగు రమేశ్, సెంట్రింగ్ యూనియన్ అధ్యక్షులు పి.కృష్ణ, ప్రధాన కార్యదర్శి చాంద్‌పాషా, టీవీఎస్‌ఆర్‌కేటీయూ ఇ.చిన్నారావు, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) వర్కింగ్ ప్రెసిడెంట్ ముదాం శ్రీనివాస్, ఎల్క సోమయ్య, ఉపాధ్యక్షులు శ్రీనివాసులు, సోములు, ఉప్పలయ్య, జంగయ్య, కార్యదర్శులు సిహెచ్.లక్ష్మినారాయణ, ఎ.రాజు, శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.

నకిలీ మద్యం పట్టివేత



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఢిల్లీ, హర్యానా, గోవా నుంచి మద్యాన్ని తెప్పించామనీ, మార్కెట్ ధరల కంటే తక్కువకు అమ్ముతున్నామని మోసం చేస్తున్న ముఠా గుట్టును సికింద్రాబాద్ ఎక్సైజ్ పోలీసులు రట్టు చేశారు. మినిస్టర్ రోడ్‌లో 30 బాటిళ్లను ఆటోలో తరలిస్తుండగా పక్కా సమాచారం మేరకు అబ్కారీ శాఖ అధికారులు వలపన్ని పట్టుకున్నారు. వివరాలను అబ్కారి శాఖ ఏఈఎస్ శ్రీనివాసరావు మీడియాకు తెలిపారు "ఈ ముఠా బార్లలో ఖాళీ సీసాలను, సీసాల మూతలను జమ చేసి బాటిళ్లల్లో నకిలీ మద్యం నింపి అమ్మకాలకు సిద్ధం చేస్తారు. అనంతరం పలువురి వద్ద అర్డర్లను తీసుకుని వాటిని సరఫరా చేస్తారు". అని తెలిపారు. ఒడిశాకు చెందిన ప్రమోద్ మల్లిక్, జగన్నాథ్ సాహులతో పాటు కలకందా అనిల్ కుమార్, ఆకుల విజయ్‌ను అరెస్టు చేసి వారి వద్ద నుంచి 189 ఖాళీ మద్యం బాటిళ్లు, సీసాలకు బిగించే 100 మూతలు స్వాధీనం చేసుకున్నట్టు వివరించారు.

కళాశాల భవనంపై నుంచి పడి విద్యార్థి మృతి

నవతెలంగాణ- ఖమ్మం

ఖమ్మం నగరంలోని ఓ ప్రయివేటు కళాశాలకు చెందిన విద్యార్థి ప్రమాదవశాత్తు కళాశాల భవనంపై నుంచి పడి మృతిచెందాడు. సూర్యాపేట జిల్లా చివ్వెంల మండలం గుంపుల తిరుమలగిరి గ్రామానికి చెందిన మట్టిపల్లి లోకేష్ (16) ఖమ్మంలోని ఓ ప్రయివేటు కళాశాలలో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం బైపీసీ చదువుతున్నాడు. ఆదివారం రాత్రి నిద్రలేచి వెళ్తుండగా ప్రమాదవశాత్తు కళాశాల భవనం మూడు అంతస్తు నుంచి కింద పడ్డాడు. పరిస్థితి విషమంగా ఉండటంతో వెంటనే కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు ఆ విద్యార్థిని ఖమ్మంలోని ప్రయివేటు ఆస్పత్రికి తరలించి తల్లిదండ్రులకు సమాచారం అందించారు. విద్యార్థి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి సోమవారం మృతిచెందాడు. లోకేష్ మృతికి కళాశాల యాజమాన్యమే కారణమని ఆరోపిస్తూ కళాశాల ఎదుట లోకేష్ బంధువులు ఆందోళన నిర్వహించారు.

బ్లాక్ డే.. విజయవంతం

(మొదటిపేజీ తరువాయి)



మాట్లాడుతూ.. తొమ్మిదేండ్ల మోడీ పాలనలో స్వదేశీ, విదేశీ పారిశ్రామికవేత్తల ఆర్థిక ప్రయోజనాల కోసం 29 కార్మిక చట్టాలను రద్దు చేసి 4 లేబర్ కోడ్లను తెచ్చారని తెలిపారు. 8 గంటల పని దినాన్ని 12 గంటలకు పొడిగించేందుకు, పని భారం పెంచేందుకు శ్రీకారం చుట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మధిరలో ఆర్టీసీ కార్మికులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో ఎల్‌ఈవో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి లేబర్‌కోడ్ ప్రతులు దహనం చేశారు. ఇల్లందు పట్టణంలో కార్మిక శాఖ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య మాట్లాడుతూ.. లేబర్ కోడ్‌ల అమలుకు పూనుకోవడం సిగ్గుచేటన్నారు. ఎస్‌డబ్ల్యూఎఫ్, సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘం (సీఐటీయూ) ఆధ్వర్యంలో లేబర్ కోడ్ ప్రతులను దహనం చేశారు. బూర్గంపాడులో ఐటీసీ గేట్ ఎదుట కార్మికులు ధర్నాచేసి, నాలుగు లేబర్ కోడ్‌ల ప్రతులను దహనం చేశారు. ములకలపల్లిలో సీఐయూటీ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు.

సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని కేవల్ కిషన్ భవన్ నుంచి కలెక్టరేట్ వరకు కార్మికులు ప్రదర్శన నిర్వహించారు. అనంతరం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బి.మల్లేష్ మాట్లాడుతూ.. కార్మిక వర్గం తమ హక్కుల కోసం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను మోడీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు తాకట్టు పెట్టి కార్మికులకు నష్టం చేసిందన్నారు. సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలోని అంబేద్కర్ సెంటర్‌లో కార్మికులు ప్లే కార్డులతో నిరసన చేపట్టారు. మెదక్ పట్టణంలోని మార్కెట్ యార్డ్ వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో రాస్తారోకో నిర్వహించారు. జోగులంబ గద్వాల జిల్లా కేంద్రంలోని వైఎస్‌ఆర్ చౌరస్తాలో నల్లబ్యాడ్జీల ధరించిన కార్మికులు నిరసన తెలిపారు. వనపర్తి జిల్లా వనపర్తి పట్టణంలో ఆర్టీసీ డిపో పెట్రోల్ బంకు ముందు నిరసన కార్యక్రమం చేపట్టారు. అమరచింత మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన తెలిపారు. పానగల్ మండలం బుసిరెడ్డిపల్లి గ్రామంలో బస్టాండ్ ముందు నాలుగు లేబర్ కోడ్ల పత్రాలను దగ్ధం చేశారు. నారాయణపేట జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో నిరసన చేశారు. నల్లగొండ జిల్లా కేంద్రంలోని సుభాష్ విగ్రహం దగ్గర నల్ల జెండాలతో నిరసన వ్యక్తం చేసి లేబర్ కోడ్ ప్రతులను దహనం చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి మాట్లాడుతూ.. దేశంలో బీజేపీ ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ సంస్థలకు కట్టబెడుతూ దేశ సార్వభౌమత్వాన్ని దెబ్బతీస్తున్నదని విమర్శించారు. వెంటనే పునరాలోచించి కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. మిర్యాలగూడలో సీఐటీయూ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద లేబర్‌కోడ్ ప్రతులను దహనం చేశారు.



తిప్పర్తి మండల కేంద్రంలోని మార్కెట్ యార్డ్ ముందు కార్మిక వ్యతిరేక చట్టాల నాలుగు లేబర్ కోడ్ల ప్రతులను దహనం చేశారు. యాదాద్రిభువనగిరి జిల్లా ఆలేరుపట్టణ కేంద్రంలో ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో లేబర్‌కోడ్‌ల ప్రతులను దహనం చేశారు. యాద్రాద్రి పట్టణంలోని ఆర్టీసీ డిపోలో సీఐటీయూ ఆర్టీసీ కార్మికులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు.

కరీంనగర్ జిల్లా కేంద్రంలోని గీత భవన్ చౌరస్తాలో కార్మిక సంఘాలు, పెన్షనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్లకార్డ్స్‌తో నిరసన కార్యక్రమం చేపట్టారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో నిరసన తెలిపారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలో కలెక్టరేట్ ఎదుట నిరసన తెలిపారు. గోదావరిఖనిలో ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో ఎన్టీపీసీ లేబర్ గేట్ ఎదుట నిరసన తెలిపారు. ఆర్జీ-1 పరిధిలోని జీడీకే 2వ గనిపై కార్మిక సంఘాల ఆధ్వర్యంలో కార్మిక వ్యతిరేక చట్టాల ప్రతులను దహనం చేశారు. ఎన్టీపీసీ ప్లాంట్ గేట్ 2 వద్ద కాంట్రాక్ట్ కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలపై ప్లేకార్డులతో నిరసన తెలిపారు. రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం నార్సింగ్ మున్సిపాలిటీలోని సబ్ రిజిస్టార్ కార్యాలయం ప్రధాన చౌరస్తాలో నిరసన చేపట్టారు.

జిల్లా కార్మిక ఉద్యమ నేత బొట్ల శ్రీనివాస్ మృతి



- పలు రాజకీయ పార్టీ నాయకుల సంతాపం
- అశేష జనవాహిని మధ్యన శ్రీనివాస్ అంతిమయాత్ర : హాజరైన సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు నాగయ్య, సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్

నవతెలంగాణ-జనగామ

జనగామ జిల్లా సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు, కార్మిక ఉద్యమ నేత, మున్సిపల్ సీపీఐ(ఎం) మాజీ ఫ్లోర్ లీడర్ కామ్రేడ్ బొట్ల శ్రీనివాస్ సోమవారం తెల్లవారుజామున అనారోగ్యంతో మృతిచెందారు. సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు జి. నాగయ్య, సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్, సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండీ అబ్బాస్, రాష్ట్ర కమిటీ సభ్యులు ఎస్‌వీ.రమ, సీపీఐ(ఎం) సిద్దిపేట, జనగామ జిల్లా కార్యదర్శులు ఆముదాల మల్లారెడ్డి, మోకు కనకారెడ్డి.. ఆయన భౌతికకాయంపై ఎర్రజెండా కప్పి నివాళి అర్పించారు. అలాగే, సీపీఐ జిల్లా కార్యదర్శి సిహెచ్.రాజారెడ్డి, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి తిప్పారపు లక్ష్మణ్, ప్రముఖ విద్యావేత్త కేఎం.జాన్, ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ డాక్టర్ రాజమౌళి, డాక్టర్ కృష్ణ, బీఆర్‌ఎస్ నాయకులు ఊడుగుల కిష్టయ్య, తదితరులు ఆయన మృతదేహంపై పూలమాలలు వేసి నివాళు లర్పించి సంతాపం తెలిపారు. ప్రజా, కార్మిక నాయకుడైన శ్రీనివాస్‌ను కడసారి చూసి ఆయన అంతిమయాత్రలో పాల్గొనేందుకు పార్టీలకతీతంగా పట్టణ ప్రజలు, ప్రజా సంఘాల నాయకులు, స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని నివాళులర్పించారు. అనంతరం జనగామ పట్టణం ధర్మకంచలోని కామ్రేడ్ శ్రీనివాస్ ఇంటి నుంచి ఎర్రజెండాల మధ్య పాటలు పాడుతూ ప్రారంభమైన ఆయన అంతిమయాత్ర సుమారు 6 గంటల పాటు కొనసాగింది. ఈ సందర్భంగా నిర్వహించిన సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సభలో జి.నాగయ్య పాలడుగు భాస్కర్ మాట్లాడారు.

బొట్ల శ్రీనివాస్.. ఎస్ఎఫ్ఐ విద్యార్థి ఉద్యమ దశ నుంచి ఉద్యమ ప్రస్థానం ప్రారంభమై డీవైఎఫ్ఐ జనగామ డివిజన్ అధ్యక్షునిగా, సీపీఐ(ఎం) ఉమ్మడి వరంగల్ జిల్లా కమిటీ సభ్యునిగా, జనగామ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యునిగా, సీఐటీయూ జనగామ జిల్లా కార్యదర్శిగా, అధ్యక్షునిగా, మున్సిపల్ సీపీఐ(ఎం) ఫ్లోర్ లీడర్‌గా జనగామ ప్రజలకు, ప్రజా ఉద్యమాలకు ఎనలేని సేవలందించారన్నారు. నీతి, నిజాయితీగా, నిబద్ధతతో ఉద్యమానికి అంకితమై పనిచేసిన గొప్ప కార్మిక నాయకుడు శ్రీనివాస్ అని కొనియాడారు. అనేక రాజకీయ ఒడిదుడుకులు వచ్చినా పార్టీ నిబద్ధతకు కట్టుబడి, నిలబడి ఎర్రజెండాను కడవరకు మోసిన ప్రజా నాయకుడని తెలిపారు. జనగామ జిల్లాలో జరిగిన ఏసీరెడ్డి నగర్ గుడిసెవాసుల పోరాటంతో పాటు అనేక భూ పోరాటాల్లో ముఖ్యమైన పాత్ర పోషించి ప్రజల్లో తనదైన ముద్ర వేసుకున్న గొప్ప వ్యక్తి అని అన్నారు. సాగు, తాగునీరు, విద్య, వైద్యం, జనగామ పట్టణాభివృద్ధి కోసం జరిగిన ఉద్యమాల్లో ముఖ్యమైన పాత్ర పోషించారని గుర్తుచేశారు. మున్సిపల్ కార్మికులకు పీఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత కల్పించడంలో కార్మికులకు అండగా నిలబడ్డారని కొనియాడారు. కామ్రేడ్ శ్రీనివాస్ మృతి పార్టీకి తీరని లోటని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు ఎంవీ రమణ, జె.వెంకటేష్, నాయకులు ఎస్.వాసుదేవ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్.రాజు, ఈ.అహల్య, ఆర్.సోమయ్య, ఎస్.రమేష్, సాంబరాజు యాదగిరి, బి.శేఖర్, బి.గోపి, జె.ప్రకాష్, ఎస్.విజేందర్, పి.ఉపేందర్, షబానా, వెంకటేష్, యాకయ్య సోమన్న, రమేష్, నరేందర్, అఝారోద్దీన్, ప్రజా సంఘాల నాయకులు, పార్టీ అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అభివృద్ధిలో భాగస్వాములు కండి

(మొదటిపేజీ తరువాయి)

అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఆవిర్భవించేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తోందని దీన్ని అవకాశంగా తీసుకుని ఈ పయనంలో చేతులు కలపాల్సిందిగా పలు అమెరికా బహుళ జాతి కంపెనీల సీఈఓలను కోరారు. ఆదివారం వారితో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ, తమ మూడవ పదవీ కాలంలో దేశాన్ని మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. దేశ ఆర్థిక, సాంకేతిక వృద్ధికి గల అవకాశాలను అందిపుచ్చుకుంటూ, భారత్‌లో సహ అభివృద్ధికి, సహ రూపకల్పనకు, సహ ఉత్పత్తికి చర్యలు తీసుకోవడం ద్వారా ప్రపంచానికి అవసరమైన వినూత్న ఆవిష్కరణలకు, సహకారానికి కంపెనీలు చర్యలు తీసుకోవాలని పిలుపునిచ్చారు. మేథో సంపత్తి హక్కుల పరిరక్షణకు, సాంకేతికరంగంలో వినూత్న చర్యలను ఆవిష్కరించేందుకు భారత్ కట్టుబడి వుందన్నారు. దేశంలో చోటు చేసుకుంటున్న ఆర్థిక పరివర్తనను ముఖ్యంగా ఎలక్ట్రానిక్స్, ఐటి రంగంలో, సెమీ కండక్టర్ల రంగంలో జరుగుతున్న పురోగతిని మోడీ ప్రముఖంగా వివరించారు. సెమీ కండక్టర్ తయారీలో అంతర్జాతీయ కేంద్రంగా భారత్‌ను తీర్చిదిద్దాలని తమ ప్రభుత్వం దృఢంగా భావిస్తోందన్నారు. న్యూయార్క్ ప్యాలెస్ హోటల్‌లో ఆదివారం జరిగిన ఈ సమావేశంలో 15 ప్రధాన కంపెనీల సీఈఓలు పాల్గొన్నారు. ఎఐ, క్వాంటమ్ కంప్యూటింగ్, సెమీకండక్టర్లు వంటి అత్యంత అధునాతన సాంకేతికతలపై ఈ కంపెనీలు పనిచేస్తున్నాయి.

పెట్టుబడులు పెడతాం

అంతర్జాతీయ సాంకేతిక ప్రధాన కేంద్రంగా భారత్ వృద్ధి చెందుతున్న తీరును సీఈఓలు ప్రశంసించారు. అద్భుతమైన మార్కెట్ అవకాశాలు, వినూత్నమైన విధానాలు ఇందుకు దోహదపడుతున్నాయన్నారు. భారత్‌లో పెట్టుబడులు పెట్టడానికి, సహకరించడానికి వారు ఆసక్తి కనబరిచారు. దేశంలో కొత్త సాంకేతికతలు అభివృద్ధిపరచడానికి అవకాశం కల్పించే స్టార్టప్‌ల్లో పెట్టుబడులకు అంగీకరించారు.

నిరుద్యోగానికి కారణం మోడీనే

(మొదటిపేజీ తరువాయి)

తన మనసులోని మాటను చెబుతూనే ఉంటారు. కానీ ఈ రోజుల్లో ఎవరూ మన్‌కీబాత్ వినడానికి ఇష్టపడటంలేదని వివరించారు. లోక్‌సభలో ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ శ్రీనగర్‌లో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రధాని మోడీని, బీజేపీని తీవ్రంగా టార్గెట్ చేశారు. జమ్మూ కాశ్మీర్‌ను కేంద్ర పాలిత ప్రాంతంగా మార్చడం ద్వారా ఇక్కడి ప్రజల ప్రజా స్వామ్య హక్కులను బీజేపీ హరించిందని అన్నారు. లోక్‌సభ ఎన్నికలకు ముందు నరేంద్ర మోడీకి '56 అంగుళాల ఛాతీ' ఉందని చెప్పడాన్ని మీరు తప్పక చూసి ఉంటారని రాహుల్ గాంధీ అన్నారు. అయితే ఈ రోజుల్లో వాటిని చూశారా? ఇప్పుడు మూడ్ మారింది. ఇండియా బ్లాక్ , కాంగ్రెస్ పార్టీలు నరేంద్ర మోడీ సైకాలజీని మార్చాయని చెప్పారు. ప్రధాని మోడీ సుదీర్ఘ ప్రసంగాలు చేస్తారని, ఆయన తన భావాల గురించి మాట్లాడుతారని, కానీ పని గురించి మాట్లాడరని ఆయన తెలిపారు. చదువుకున్న వారికి ఉద్యోగాలు రాక.. దేశవ్యాప్తంగా నిరుద్యోగం పెరిగిపోతోందని అన్నారు. ఇది మోడీ బహుమతి. నేను మీ సమస్యలను పార్లమెంటులో లేవనెత్తుతానని భరోసా ఇచ్చారు.ర్యాలీలో రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. లక్ష ప్రభుత్వ ఉద్యోగాలు కల్పిస్తామని మా మ్యాని ఫెస్టోలో చెప్పామన్నారు. గవర్న మెంట్ ఆఫ్ ఇండియా బ్లాక్ ప్రతి నెలా నిరుద్యోగ భృతి రూ.3500 ఇస్తుంది. మహిళలకు ప్రతినెలా రూ.3 వేలు, స్వయం సహాయక సంఘాల్లో చేరిన మహిళలకు రూ.5 లక్షలు రుణం అందజే స్తామన్నారు. ప్రతి తహసీల్‌లో మొబైల్ క్లినిక్‌లు, ప్రతి జిల్లాలో సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రులు ప్రారంభిం చేందుకు కృషి చేస్తామని తెలిపారు.

యువతలో ట్రేడింగ్ వ్యసనం

(మొదటిపేజీ తరువాయి)

తయారు చేసింది. ఇది మొత్తం రిటైలర్లలో దాదాపు 90 శాతం. ఆ వివరాలు.. "వ్యక్తిగత కేటగిరీ ఇన్వెస్టర్లలో మూడేండ్ల కాలంలో సగటున ఒక్కో మదుపరి రూ.1.60 లక్షల నష్టాన్ని చవిచూశారు. లాభాలు ఆర్జించిన వారి సగటు విలువ రూ.3లక్షలుగా నమోదయ్యింది. గడిచిన మూడేండ్లలో 93 శాతం రిటైల్ ట్రేడర్లు (కోటి పైగా మంది) సగటున రూ.2 లక్షల నష్టాన్ని చవి చూశారు. అత్యధికంగా నష్టాలు చవి చూసిన 3.5 శాతానికి సమానమైన 4 లక్షల మంది సగటున రూ.28 లక్షలు పోగొట్టుకోవడం గమనార్హం.

గత మూడు సంవత్సరాలలో కేవలం 7.2 శాతం వ్యక్తిగత ఎఫ్అండ్ఓ ట్రేడర్స్ మాత్రమే లాభాలు ఆర్జించారు. ఈ నివేదికను జనవరి 2023లోని సెబీ రిపోర్ట్‌నకు కొనసాగింపుగా ప్రకటించింది. 2021-22లో 89శాతం వ్యక్తిగత ఈక్విటీ ఎఫ్అండ్ఓ ఇన్వెస్టర్లు నష్టాలను చవి చూశారు. ఆప్షన్స్ ట్రేడింగ్‌లో రోజులో 1 శాతం రాబడిని పొందడం సులభమని ఫిన్‌ఫ్లుయెన్సర్‌లు పేర్కొన్నప్పటికీ, సెబీ అధ్యయనం ప్రకారం కేవలం 1 శాతం మంది రిటైల్ ఇన్వెస్టర్లు మాత్రమే ఒక్క లక్ష రూపాయల పైనా లాభాలను ఆర్జించగలుగుతున్నారు.

వ్యసనంలో 75 శాతం మంది..

వరుసగా రెండేండ్లలో డెరివేటివ్ ట్రేడింగ్‌లో నష్టపోయినప్పటికీ 75 శాతం మంది ఇంకా ట్రేడింగ్ చేయడానికి ఆసక్తి చూపుతున్నారు. మార్కెట్ల పట్ల అధిక అవగాహన, సోషల్ మీడియా వేదికల్లో ఆర్థిక ప్రభావితులు (ఇన్‌ఫ్లుయెన్సర్లు) తప్పుగా అమ్మడం వంటి వాటి మధ్య ఎఫ్అండ్ఓ మార్కెట్‌లో విలువలు విపరీతంగా పెరుగుదలను చూశాయి. దలాల్ స్ట్రీట్‌లోని రిటైల్ వ్యాపారుల సంఖ్య రెండేండ్లలో దాదాపు రెండింతలు పెరిగింది. 2021-22లో 51 లక్షల రిటైల్ ఇన్వెస్టర్లకు పెరగ్గా.. 2023-24లో 96 లక్షలకు చేరింది. నిపుణుల ప్యానెల్ సిఫారసుల ఆధారంగా.. సెబీ గత నెలలో రిటైల్ వ్యాపారులను ఎఫ్అండ్ఓ వ్యసనం నుంచి రక్షించడానికి ఏడు దశల విధానంతో ఒక సంప్రదింపుల పత్రాన్ని విడుదల చేసింది. దీనిని వారెన్ బఫెట్ "ఆర్థిక విధ్వంసక ఆయుధాలు"గా అభివర్ణించారు.

కోటీశ్వర్లకు సగటున రూ.17.2 లక్షల దెబ్బ

మూడేండ్లలో మొత్తం ఎఫ్అండ్ఓ ట్రేడర్లలో 99.4 శాతం మంది ఇన్వెస్టర్లు రూ.1 లక్షలోపు టర్నోవర్ కలిగిన వారే. వీళ్లు రూ.1,003 కోట్ల నష్టాలు చవి చూశారు. రూ.1 కోటి పైగా టర్నోవర్ కలిగిన వారు మొత్తంగా రూ.1,41,641 కోట్లు నష్టపోయారు. 2021-22లో ఎఫ్అండ్ఓ ట్రేడర్లు 42.2 లక్షల మంది ఉండగా.. 2023-24 నాటికి ఈ సంఖ్య 85.7 లక్షలకు చేరింది. సగటు లావా దేవీల సంఖ్య కూడా 27 శాతం పెరిగి ఏడాదికి 870కి చేరాయి. కాగా.. సగటు ట్రేడింగ్ విలువ 9 శాతం తగ్గి రూ.13,055 నుంచి రూ.11,824కు తగ్గింది. 2023-24లో 1.6 లక్షల మంది ట్రేడర్లు రూ.10 కోట్ల పైన ఎఫ్అండ్ఓల్లో ట్రేడింగ్ చేశారు. ఇందులో 93.1 శాతం మంది నష్టాలను మూటగట్టుకున్నారు. సగటు నష్టం రూ.17.2 లక్షలుగా ఉంది." అని సెబీ రిపోర్ట్ తెలిపింది.

43 శాతానికి పెరిగిన యువత

2022-23లో ట్రేడర్లలో 30 ఏండ్ల లోపు వారు 31శాతంగా ఉండగా.. 2023-24లో 43 శాతానికి పెరిగారు. కాగా.. 2023-24లో 93 శాతం మంది యువ ట్రేడర్లు నష్టాలను చవి చూశారు. 60 ఏళ్లు దాటిని వారిలో 79 శాతం మంది నష్టాల పాలయ్యారు. రూ.5 లక్షల లోపు ఆదాయం కలిగిన వారిలో 92.2 శాతం మంది చెడు అనుభవాన్ని ఎదుర్కొన్నారు. ఎఫ్అండ్ఓలో పురుష ట్రేడర్లు 91.9 శాతం మంది నష్టాలను చవి చూడగా.. మహిళల్లో 86.3 శాతం మంది నష్టాలను ఎదుర్కోవడం విశేషం. 2023-24లో మహిళ ట్రేడర్లు సగటున రూ.75,973 నష్టపోగా.. పురుష ట్రేడర్లు సగటున రూ.88,804 కోల్పోయారు. ఎఫ్అండ్ఓ ట్రేడింగ్ చాలా సున్నితమైందని.. దీని పట్ల రిటైల్ ఇన్వెస్టర్లు చాలా అప్రమత్తంగా ఉండాలిని పదే పదే నిపుణులు సూచిస్తున్నారు.

హై రిటర్న్స్.. రిస్క్ ఫ్రీ

- తక్కువ సమయంలో అధిక లాభాలంటూ గాలం
- రూ.61,66,807.40 ప్రాఫిట్ అంటూ మోసం
- ఇన్వెస్ట్‌మెంట్ పేరుతో రూ.28.50లక్షలు స్వాహా

నవతెలంగాణ-సిటీబ్యూరో

తక్కువ సమయంలో హై రిటర్న్స్ వస్తాయని ఓ వ్యాపారిని నమ్మించిన సైబర్ నేరస్తులు లక్షలు దండుకున్నారు. హైదరాబాద్ నగరానికి చెందిన ఓ వ్యాపారిని టార్గెట్ చేసి 'వీఐపీ 101 ఏబీఎంఎల్ స్టాక్ స్ట్రాటజీ గ్రూప్' పేరుతో వాట్సాప్‌లో పోస్టులు పెట్టారు. ఆ తర్వాత ఏబీఎంఎల్ స్టాక్స్ అండ్ సెక్యురిటీస్ ప్రతినిధినంటూ ఫోన్ చేశారు. తమ సంస్థ స్టాక్స్ అండ్ ఐపీఓలపై పెట్టుబడుల కోసం సలహాలు, సూచనలు అందిస్తుందని నమ్మించారు. తాము చెప్పిన విధంగా నిన్వెస్ట్‌మెంట్ (ట్రేడింగ్) చేయాలని, రిస్క్ ఫ్రీ అన్నారు. తక్కువ సమయంలో హై రిటర్న్స్ వస్తాయని కొన్ని లింక్స్ పంపించారు. బ్యాంక్ అకౌంట్స్, ఇతర వివరాలను సేకరించారు. అంతేకాకుండా 'ఆదిత్యా బిర్లా మనీ లిమిటెడ్'(ఏబీఎంఎల్) పేరుతో ఉన్న బ్యాంక్ ఎకౌంట్స్‌కు ఫండ్స్ పంపించాలని చెప్పారు. ముందుగా చిన్నచిన్న ఇన్వెస్ట్‌మెంట్స్ చేయించిన సైబర్ నేరస్తులు ఆ తర్వాత అధిక మొత్తంలో పెట్టుబడులు పెట్టించారు. మొత్తం రూ.28,50,894లను ఇన్వెస్ట్‌మెంట్ చేయించిన సైబర్ నేరస్తులు మీ ఎకౌంట్‌లో రూ.61,66,807.40 ప్రాఫిట్ వచ్చిందని ఫేక్ ఎకౌంట్‌ను చూపించారు. ఆ డబ్బుల్లో కొంత స్టాక్స్‌పై, మరికొంత ఐపీఓలతోపాటు బాధితుని భార్య పేరుపై ఇన్వెస్ట్‌మెంట్ చేశామని చెప్పారు. ఆ డబ్బులను తిరిగి ఇవ్వాలని బాధితుడు కోరడంతో మరికొంత డబ్బులు ఇన్వెస్ట్ చేయాలని ఒత్తిడి చేశారు. అవసరమైన నిధులు ఇన్వెస్ట్‌మెంట్ చేయకుంటే ఇబ్బందులు తప్పవని, ఎకౌంట్ ఫ్రీజ్ అవుతుందన్నారు. లీగల్ సమస్యలు వస్తాయని బాధితునితోపాటు అతని భార్యను కూడా బెదిరించారు. అనుమానం వచ్చిన బాధితుడు సీసీఎస్‌లో ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదును స్వీకరించిన పోలీ సులు అన్ని కోణాల్లో దర్యాప్తు చేపట్టారు. ఆన్‌లైన్‌లో గుర్తు తెలియని వ్యక్తులకు ఆర్థిక లావాదేవీల వివరాలు చెప్పవద్దని పోలీసులు సూచించారు. ఇన్వెస్ట్‌మెంట్, ట్రేడింగ్‌లో అధిక లాభాలొస్తాయని ఎవరైనా చెప్పితే నమ్మి మోసపోద్దని తెలిపారు. సైబర్ నేరాలకు గురైతే వెంటనే 1930 ఆన్‌లైన్‌లో ఫిర్యాదు చేయాలన్నారు.

బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య మ్యాచ్ ఫిక్సింగ్

- కాంగ్రెస్ అధిష్టానం, కేటీఆర్, హరీశ్‌లకు మధ్యవర్తిగా పొంగులేటి : బీజేపీ ఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు మ్యాచ్ ఫిక్సింగ్ రాజకీయాలు చేస్తున్నాయని బీజేపీ ఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి ఆరోపించారు. సోమవారం హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వ తప్పిదాలు, అవినీతిపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ ఆధారాలతో చూపుతున్నానని చెప్పారు. బీజేపీనేతలు స్పందించడం లేదని తన పేరు తీసుకుని కేటీఆర్ మాట్లాడటాన్ని తప్పుబట్టారు. ఢిల్లీ నుంచి ఫోన్లు రావడంతోనే కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ నేతలు ఏం మాట్లాడటం లేదని ఆరోపించారు. కేసీఆర్ కాంగ్రెస్ అధిష్టానాన్ని నమ్ముకున్నారనీ, ఫలితంగా ఆయన కుటుంబాన్ని ఢిల్లీ కాంగ్రెస్ కాపాడుతున్నదని విమర్శించారు. ఢిల్లీకి వెళ్లి కేసీ వేణుగోపాల్‌తో కేటీఆర్, హరీశ్‌రావు ఏం ఒప్పందం చేసుకున్నారో చెప్పాలని ప్రశ్నించారు. కాంగ్రెస్‌తో కలుస్తామంటే సీఎం రేవంత్‌రెడ్డి ఒప్పుకోకపోతే మంత్రి పొంగులేటి మధ్యవర్తిత్వంలో కేసీ వేణుగోపాల్‌ను కలిసింది వాస్తవం కాదా? అని నిలదీశారు. రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్షం పేరుకే ఉన్నదని విమర్శించారు. రాష్ట్ర సర్కారు వైఫల్యాలను వదిలేసి కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండిపై కేటీఆర్ విమర్శలు చేయడాన్ని తప్పుబట్టారు. బీఆర్ఎస్ పదేండ్ల అవినీతిపై సీబీఐ, ఈడీ విచారణలు చేయకపోవడానికి కాంగ్రెస్‌నే కారణమని ఆరోపించారు. సీబీఐ విచారణకు రాష్ట్ర సర్కారు లేఖ రాస్తే 24 గంటల్లో బృందాలను ఇక్కడకు దించుతామని సవాల్ విసిరారు. సివిల్‌సప్లయ్ శాఖపై విచారణకు కేంద్ర విజిలెన్స్ కమిటీ రాబోతున్నదని చెప్పారు. వేలకోట్ల రూపాయల కాంట్రాక్టును సీఎం తన బంధులకు ఎలా ధారాదత్తం చేశారని ప్రశ్నించారు. కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ విషయంలో కూడా టెండర్లు ఫ్లోట్ కాకముందే టెండర్ పొంగులేటి కంపెనీ రాఘవ కన్ స్ట్రక్షన్‌కు ఇవ్వబోతున్నట్టు, వారి ఆస్థాన గుత్తేదారు మెఘాకు ఇవ్వబోతున్నట్టు ముందుగానే చెప్పాననీ, ఇప్పుడు అదే జరిగిందని చెప్పారు. మంత్రిగా ఉన్న పొంగులేటి తన కుటుంబ సభ్యునికి కాంట్రాక్టు ఇవ్వడం అధికార దుర్వినియోగం కాదా? అని ప్రశ్నించారు. ఆయనకు మంత్రిగా కొనసాగే హక్కులేదన్నారు. తాను చెప్పినవన్నీ అవాస్తవాలని నిరూపిస్తే రాజకీయాల నుంచి తప్పుకుంటాననీ, లేకపోతే కేటీఆర్, పొంగులేటి తప్పుకుంటారా? అని సవాల్ విసిరారు. ఎఫ్ఆర్‌బీఎం పరిధి దాటి అప్పులు తేవడం వల్ల రాష్ట్రం దివాళా దిశగా వెళ్తున్నదన్నారు.

పాడి రైతుల పాల బకాయిలు విడుదల

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

విజయ డెయిరీకి చెందిన పాడి రైతుల పాల బిల్లుల బకాయిలను రాష్ట్ర ప్రభుత్వం సోమవారం విడుదల చేసింది. ఈ మేరకు విడుదలైన రూ.50కోట్లను రైతులకు తక్షణమే చెల్లిస్తామని విజయ డెయిరీ మేనేజింగ్ డైరెక్టర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటికే జరిగిన జాప్యం వల్ల రైతులు ఇబ్బంది పడ్డారనీ, దీన్ని సంస్థ అర్థం చేసుకున్నదని పేర్కొన్నారు. పాడి రైతులు మరింత ఆర్థికంగా అభివృద్ధి చెందటానికి వీలుగా ప్రస్తుత మార్కెట్ ధరకంటే ఎక్కువ పాలను కొనగోలు చేస్తున్నామని తెలిపారు. మిగిలిన బకాయిలను కూడా త్వరలో చెల్లిస్తామని హామీ ఇచ్చారు.

మాదాపూర్‌లో అక్రమ కట్టడాల కూల్చివేత

- పార్కు స్థలాన్ని కబ్జా చేసి నిర్మాణాలు
- కొరడా ఝూళిపించిన హైడ్రా



నవతెలంగాణ-మియాపూర్

ఆక్రమణలకు గురైన చెరువులు, నాలాలను పరిరక్షించడమే ధ్యేయంగా ఏర్పాటైన హైడ్రాకు ప్రభుత్వం ఇటీవలే కేబినెట్ భేటీలో చట్టబద్ధత కల్పించడంతో మరింత దూకుడుగా ముందుకెళ్తోంది. ఎలాంటి రాజకీయ ఒత్తిడులకు ఆస్కారం లేకుండా కమిషనర్ రంగనాథ్ డైరెక్షన్‌లో సంస్థ సైలెంట్‌గా తన పని తాను చేసుకుపోతోంది. ఈ క్రమంలోనే సోమవారం ఉదయం రంగారెడ్డి జిల్లా మాదాపూర్ ప్రాంతంలోని అక్రమ కట్టడాలను అధికారులు కూల్చివేశారు. పార్కు స్థలాన్ని కబ్జా చేసి నిర్మాణాలు చేపట్టిన వారిపై కొరడా ఝూళిపించారు. ముందుగా కావూరి హిల్స్ నిర్మాణాలను ఒక్కొక్కటిగా తొలగించారు. అయితే, కూల్చివేతలకు ఆక్రమణదారులు అడ్డుకునే అవకాశం ఉండటంతో శాంతిభద్రతలకు విఘాతం కలుగకుండా భారీగా పోలీసులను మోహరించారు.

అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. కావూరి హిల్స్ కాలనీ అసోసియేషన్.. కాలనీలోని పార్క్ స్థలంలో ఓ స్పోర్ట్ అకాడమీకి షెడ్లు వేసి లీజుకు ఇచ్చింది. అయితే వాటి ద్వారా వచ్చిన డబ్బును వారు కాలనీ అభివృద్ధికి వినియోగిస్తున్నారు. పార్క్‌లో షెడ్లు వేయడంపై అక్కడున్న స్థానికులు కొందరు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. వెంటనే వాటిని తొలగించాలని జీహెచ్ఎంసీకి ఫిర్యాదు చేసినా వారు పట్టించుకోలేదు. ఇటీవలే స్థానికులు ఈ విషయాన్ని హైడ్రా దృష్టికి తీసుకెళ్లారు. సోమవారం అధికారులు రంగంలోకి దిగి అక్రమంగా నిర్మించిన షెడ్లను కూల్చివేశారు. కావూరి హిల్స్ పార్క్ పేరిట నేమ్ బోర్డును ఏర్పాటు చేశారు. ప్రభుత్వ స్థలాలను ఎవరు అక్రమించినా ఉపేక్షించేది లేదని అధికారులు హెచ్చరించారు. కాగా, పార్క్ స్థలాన్ని తాము 25 ఏండ్లకు గాను లీజుకు తీసుకున్నామని స్పోర్ట్స్ అకాడమీ నిర్వాహకులు తెలిపారు. గడువు ముగియక ముందే అన్యాయంగా తమ నిర్మాణాలను తొలగించారని ఆరోపించారు. ఇది ఇలా ఉండగా ఇన్నేండ్లు పార్కు స్థలాన్ని అబ్జర్వ్ చేసి ప్రయివేట్ వ్యక్తులకు లీజ్‌కివ్వడం ఏంటనీ పలువురు ప్రశ్నిస్తున్నారు. పార్కుల్లో కేవలం చెట్లను పెంచి మంచి వాతావరణాన్ని అందించాలి కానీ ఇలాంటి వ్యాపారాలు నిర్వహించడం సరికాదని పలు ప్రజాసంఘాల నాయకులు పేర్కొన్నారు.

'డబుల్' ఇండ్లను కేటాయించాలి

- లబ్ధిదారుల ఆందోళన



నవతెలంగాణ-సూర్యాపేట

గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో తమకు డ్రా ద్వారా కేటాయించిన డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను తక్షణమే పంపిణీ చేయాలని డిమాండ్ చేస్తూ లబ్ధిదారులు సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ వద్ద తమ కుటుంబ సభ్యులతో కలిసి ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులు మాట్లాడుతూ.. గతేడాది అక్టోబర్ 2న నాటి మంత్రి కేటీఆర్.. ఎన్నికల హడావుడిలో డబుల్ ఇండ్లకు డ్రా నిర్వహించారని, అప్పుడు ఆయన చేతుల మీదుగా లబ్ధిదారులకు ఇండ్ల పట్టాలు ఇచ్చి చేతులు దులుపుకున్నారని వాపోయారు. మొత్తం 804 మంది లబ్ధిదారులు ఉన్నారని.. వీరిలో 50 మంది వికలాంగులున్నారని తెలిపారు. కానీ ప్రస్తుత అధికారులు తమకు ఇండ్లు పంపిణీ చేయకుండా ఇబ్బందులు పెడుతున్నారని వాపోయారు. పేదలమైన తమను ఇబ్బందులకు గురి చేయడం మానుకొని వెంటనే ఇండ్లను కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల లబ్ధిదారుల సంఘం అధ్యక్షులు షేక్ నయూం, కమిటీ సభ్యులు ఎండీ రఫీ, ఉపేందర్, దుబ్బా సైదులు, గుండా వెంకన్న, మెగావత్ రవి, నసిర్ బాబా, హసీనా, ఆశ, బిక్షమ్మ, పావని, శారదా, నిలమ్మ, హుస్సేన్ బీ, పర్వీన్, లబ్ధిదారులు పాల్గొన్నారు.

తిండి ఒక్కటే .. పన్నులు వేర్వేరు

(మొదటిపేజీ తరువాయి)

మంత్రితో సహా సమావేశానికి వచ్చిన అందరూ ఒక్కసారిగా నవ్వారు. అయితే, ఇది ఆ సమయానికి నవ్వును తెప్పించినా.. ఇది చాలా సీరియస్ అంశమనీ, పన్ను స్లాబ్‌లలో తేడాలు ఇటు వినియోగదారులు, అటు యజమానులకు గందరగోళానికి గురి చేయటమే గాక, వారి నుంచి ముక్కుపిండి మరీ డబ్బులు పన్నుల రూపంలో వసూలవుతున్నాయని కొందరు నిపుణులు చెప్తున్నారు. ఫుడ్ ఐటెమ్స్ మీద జీఎస్టీ రేట్లు అర్థం కావాలంటే యూనివర్సిటీలలో బోధించిన మార్కెటింగ్, పబ్లిక్ పాలసీ నుంచి ఫిజిక్స్, కెమిస్ట్రీ, ఆర్థికశాస్త్రం వరకు వివిధ కోర్సుల అవసరం వస్తున్నదని కొందరు విశ్లేషకులు చెప్తున్నారు.

చపాతీ, పరాఠా, నీటిపై ఇలా..

ఇక చపాతీలు, పరాఠాల తయారీ విధానాన్ని అనుసరించి కూడా వాటిపై జీఎస్టీ రేట్లు భిన్నంగా ఉన్నాయి. ఒక చపాతీ ప్యాకెట్‌పై ఐదు శాతం జీఎస్టీ ఉంటే, ప్యాకెట్ పరాఠాపై అది 18 శాతంగా ఉండటం గమనార్హం. ఇక వస్తువు భౌతిక స్థితిని బట్టి కూడా పన్ను రేట్లు మారుతున్నాయి. ప్యాకేజ్డ్‌కానీ నీటిపై జీఎస్టీ సున్నాగా ఉన్నది. అయితే, 20 లీటర్ల కంటే తక్కువ సైజ్‌లో బాటిళ్లలో అమ్మితే, దానిపై 18 శాతం జీఎస్టీ అమలవుతుంది. 20 లీటర్లు లేదా, అంతకంటే ఎక్కువ సైజులో ఉంటే 12 శాతం జీఎస్టీ ఉంటుంది. ఇక నీటిని అమ్మే ముందు కూల్ చేస్తే అది మంచుగా పరిగణించబడి పన్ను అనేది ఐదు శాతంగా ఉంటుంది. అదే నీటిని వేడి చేస్తే ఆవిరిగా మారి ఆ పదార్థంపై 12 శాతం ట్యాక్స్ విధించబడుతుంది.

యోగర్ట్‌ను పెరుగు అనుకొని.. రూ.2.82 కోట్ల జీఎస్టీ ఎగవేత

అయితే, ఎవరు, దేనిని వినియోగిస్తున్నారన్నదానిపై ఆధారపడి జీఎస్టీ రేట్లు ఉన్నాయని ట్యాక్స్ నిపుణులు చెప్తున్నారు. ఎక్కువ మంది వినియోగించే పదార్థంపై తక్కువ రేట్లు, సంపన్నులు వినియోగించేదానిపై ఎక్కువ రేట్లు ఉంటాయని ఒక జీఎస్టీ అధికారి అంటున్నారు. సామాన్య ప్రజలు వాడే పెరుగు, సంపన్నులు వాడే యోగర్ట్ మీద విధించే భిన్నమైన ట్యాక్స్‌ను సదరు అధికారి ఉదహరిస్తున్నారు. సాధారణంగా పాపడ్‌ను సామాన్య ప్రజలందరూ తింటారనీ, దీనిపై సున్నా ట్యాక్స్ ఉంటుందనీ, అయితే ఇవే పదార్థాలను ప్యాక్ చేసి అమ్మితే తీసుకునేవారి సంపన్నులే ఎక్కువగా ఉంటారనీ, అందుకే దానిపై ట్యాక్స్ 18 శాతంగా ఉంటుందని చెప్పారు. ఈ స్పష్టత కొరవడటంతో కొన్ని రెస్టారెంట్లు భారీ మూల్యాన్నే చెల్లించుకోవాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. యోగర్ట్‌ను పెరుగుగా భావించి, దానిపై తక్కువ జీఎస్టీ రేటును చార్జ్ చేసిన రాజస్థాన్ శికార్‌లోని ఒక రెస్టారెంట్.. 2017 నుంచి 2022 మధ్య రూ.2.82 కోట్ల మేర జీఎస్టీని ఎగ్గొట్టినట్టు అధికారులు గతేడాది గుర్తించారు.

జీఎస్టీ కౌన్సిల్ 45వ సమావేశం తర్వాత 2021లో ఐస్‌క్రీం పార్లర్లు రెస్టారెంట్ల కిందకు రావని నిర్ణయించింది. దీంతో పార్లర్లలో అమ్మే ఐస్‌క్రీమ్‌లపై 18 శాతం, రెస్టారెంట్లలో డెజర్ట్‌గా విక్రయించే అదే ఐటెమ్‌లపై ఐదు శాతం పన్నును నిర్ణయించారు. అయితే, ఇది కూడా గందరగోళానికి, పలు సమాధానాలు లేని ప్రశ్నలకు దారి తీసింది. ఒకవేళ ఐస్‌క్రీం పార్లర్ ఫుడ్‌కోర్ట్‌లో ఉంటే ఎలా? పార్లర్ స్వంతంగా ఐస్‌క్రీమ్‌లను తయారు చేసి అమ్మితే ఎలా? రెస్టారెంట్లలో థర్డ్ పార్టీ ఆహారాన్ని తయారు చేస్తే ఎలా? అన్నదానిపై ఇప్పటికే గందరగోళమే కొనసాగుతున్నది. ఇక ముంబయి, అహ్మదాబాద్‌లలో ఉన్న పలు బేకరీలు తమను తాము రెస్టారెంట్లుగా భావించి ఐదు శాతం జీఎస్టీని చెల్లిస్తూ వచ్చాయి. అయితే, ఆ బేకరీలు రెస్టారెంట్ల కిందకు రావని జీఎస్టీ అధికారులు ఆ బేకరీలకు నోటీసులు అందజేయటం గమనార్హం. ఈ బేకరీలు 18 శాతం జీఎస్టీని చెల్లించాల్సి ఉంటుందని డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ గూడ్స్ అండ్ సర్వీస్ ట్యాక్స్ ఇంటెలిజెన్స్ (డీజీజీఐ) భావించింది.జీఎస్టీ పన్ను రేట్ల విషయంలో కేంద్రం ఒక సరళీకరణ విధానాన్ని తీసుకురావాలని వాటాదారులు కోరుతున్నారు. ప్రస్తుత విధానంతో ఇటు తాము, అటు వినియోగదారులూ గందరగోళానికి గురికావాల్సిన పరిస్థితులు దేశంలో ఏర్పడ్డాయని వారు అంటున్నారు.

పదివేల మందికి నైపుణ్య శిక్షణ

డిగ్రీతోపాటు బీఎఫ్ఎస్ఐ మినీ డిగ్రీ

- 20 ఇంజినీరింగ్, 18 డిగ్రీ కాలేజీల ఎంపిక
- ప్రస్తుత విద్యాసంవత్సరం నుంచే అమలు
- ఉచితంగా ఖరీదైన కోర్సు, ఉద్యోగ కల్పనే లక్ష్యం
- రేపు ప్రారంభించనున్న సీఎం రేవంత్‌రెడ్డి



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

వేలాది మంది యువతకు నైపుణ్యాల శిక్షణను అందించేందుకు ఇటీవలే యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీని నెలకొల్పిన రాష్ట్ర ప్రభుత్వం ఇప్పుడు మరో అడుగు ముందుకేసింది. రాష్ట్రంలో ఇంజినీరింగ్, డిగ్రీ కోర్సులు చదువుతున్న విద్యార్థులకు బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సర్వీసెస్, ఇన్సూరెన్స్ (బీఎఫ్ఎస్ఐ) రంగంలో ఉద్యోగాలు కల్పించటమే లక్ష్యంగా వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. బీఎఫ్ఎస్ఐ రంగంలోని ఐటీ అనుబంధ రంగాల్లో నిపుణులకు ప్రపంచ వ్యాప్తంగా భారీ డిమాండ్ ఉన్నది. కొన్నేండ్లుగా హెచ్ఎస్‌బీసీ, జేపీ మోర్గాన్, స్టేట్ స్ట్రీట్, మాస్ మ్యూచువల్, లండన్ స్టాక్ ఎక్స్ఛేంజీ వంటి బీఎఫ్ఎస్ఐ గ్లోబల్ కెపాసిటీ సెంటర్లు దేశంలో దాదాపు ఐదు లక్షల ఉద్యోగాలు సృష్టించాయి. బీఎస్ఎఫ్ఐ రంగంలో పేరొందిన కంపెనీలన్నీ ఇప్పటికే హైదరాబాద్‌ను కీలకమైన వ్యాపార కేంద్రంగా గుర్తించాయి. అందుకే కొత్తగా ఏర్పడే గ్లోబల్ కెపాబులిటీ సెంటర్లతో రాష్ట్రంలో ఉపాధి అవకాశాలు భారీగా ఉంటాయని రాష్ట్ర ప్రభుత్వం అంచనా వేసింది.

ఈ రంగంలో ఉన్న డిమాండ్‌కు అనుగుణంగా విద్యార్థులకు నైపుణ్య శిక్షణను అందించటం భారీ ఖర్చుతో కూడుకున్న పని. ఇప్పుడు ప్రపంచంలో పేరొందిన కంపెనీలు ఒక్కో విద్యార్థిపై రూ.ఐదు లక్షల నుంచి రూ.ఆరు లక్షలు శిక్షణకు ఖర్చు చేస్తున్నాయి. శిక్షణ పూర్తయిన తర్వాత విద్యార్థులు తమ సంస్థలో పని చేస్తారా, లేదా, ఎక్కువ ప్యాకేజీలకు మరో సంస్థకు వెళతారా, అనేది కూడా గ్లోబల్ కెపాబులిటీ సెంటర్లకు ప్రధాన సవాల్‌గా మారింది.

అందుకే పరిశ్రమల అవసరాలు, ఇప్పుడున్న సవాళ్లను అధిగమించేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రత్యేక చొరవ ప్రదర్శించారు. జనవరిలోనే బీఎఫ్ఎస్ఐ ప్రతినిధులతో సమావేశమయ్యారు. ఈ డిమాండ్‌కు అవసరమైన ఉద్యోగాలను కల్పించే దిశగా యువతకు రెగ్యులర్ డిగ్రీతో పాటుగానే నైపుణ్య డిగ్రీ కోర్సును అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. అందులో భాగంగానే తెలంగాణ ఉన్నత విద్యామండలి (టీజీసీహెచ్ఈ) బ్యాంకింగ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ అండ్ ఇన్సూరెన్స్ కన్సార్టియం (బీఎఫ్ఎస్ఐ)తో ఒప్పందం కుదుర్చుకుంది. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా డిగ్రీ, ఇంజినీరింగ్ విద్యార్థులకు అత్యంత ఖరీదైన ఈ మినీ డిగ్రీ ప్రోగ్రామ్‌ను రూపకల్పన చేసింది. రెగ్యులర్ డిగ్రీ కోర్సుతోపాటుగానే దీన్ని విద్యార్థులకు నేర్పిస్తుంది. రాష్ట్రంలో ఈ ఏడాది ఉన్నత విద్యామండలి ఎంపిక చేసిన 20 డిగ్రీ కాలేజీలు, 18 ఇంజినీరింగ్ కాలేజీల్లో పైలెట్ ప్రాజెక్టుగా ఈ కోర్సును నిర్వహిస్తుంది. ప్రస్తుత విద్యాసంవత్సరం (2024-25) నుంచే ఈ కోర్సును ప్రారంభిస్తోంది. బుధవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ నైపుణ్య శిక్షణ కోర్సును ప్రారంభిస్తారు. ఐదు వేల మంది ఇంజినీరింగ్, ఐదు వేల మంది నాన్ ఇంజినీరింగ్ కలిపి మొత్తం పది వేల మంది విద్యార్థులకు నైపుణ్య శిక్షణ అందిస్తారు. అత్యంత ఖరీదైన కోర్సు కావటంతో రివాల్వింగ్ ఫండ్‌తోపాటు కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) నిధులతో ఈ ప్రోగ్రాంను చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీంతో ప్రభుత్వానికి ఆర్థిక భారం లేకపోవటంతోపాటు విద్యార్థులకు ఖరీదైన ఫీజుల భారం ఉండదు.

ఇప్పటికే వివిధ సంస్థలతో సంప్రదింపులు జరిపిన ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు ఎక్విప్ అనే సంస్థను ఈ ప్రోగ్రాం నిర్వహణకు ఎంపిక చేశారు. అటు బీఎఫ్ఎస్ఐ సంస్థలతో అనుసంధానానికి, మరోవైపు ప్రభుత్వంతో భాగస్వామ్యం పంచుకునేందుకు ఈ సంస్థ ముందుకొచ్చింది. తొలి విడతగా ఈ సంస్థ రూ.2.50 కోట్లను అందించేందుకు సిద్ధపడింది. ప్రతి ఏటా పది వేల మంది విద్యార్థులకు మూడేండ్ల పాటు అవసరమయ్యే రివాల్వింగ్ ఫండ్‌ను ఈ సంస్థ సమీకరిస్తుంది.



డిగ్రీ కాలేజీల్లో బీఎఫ్ఎస్ఐ కోర్సులో భాగంగా స్కిల్ ఎన్‌హాన్స్ మెంట్ కోర్స్(ఎస్ఈసీ), జనరిక్ ఎలెక్టివ్స్(జీఈ) పాఠ్యాంశాలను పరిచయం చేస్తారు. ఇంజినీరింగ్ కాలేజీల్లో దీన్ని మైనర్ డిగ్రీ ప్రోగ్రామ్, యాక్సిలరేటెడ్ కోర్సుగా అందిస్తారు. ఈ కోర్సులకు సంబంధించిన సిలబస్, పాఠ్యాంశాలను బీఎఫ్ఎస్ఐ కన్సార్టియం తయారు చేసింది. ఈ పాఠ్య ప్రణాళికను బోర్డ్ ఆఫ్ స్టడీస్ ఆమోదించింది. డిగ్రీతోపాటు ఈ కోర్సు పూర్తి చేసిన విద్యార్థులకు సర్టిఫికెట్‌తోపాటు, అర్హులైన వారందరికీ ఇంటర్న్‌షిప్‌తోపాటు ఉద్యోగం లభించేలా ఈ ప్రోగ్రాం రూపొందించారు.

కార్మిక హక్కులను హరించేలా కేంద్రం కుట్ర

- లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి : ఎస్‌డబ్ల్యూఎఫ్(సీఐటీయూ) ప్రధాన కార్యదర్శి వీఎస్ రావు, ఐఎన్‌టీయూసీ ప్రధాన కార్యదర్శి రాజిరెడ్డి
- బస్సు భవన్ వద్ద జేఏసీ ఆధ్వర్యంలో కార్మికుల నిరసన



నవతెలంగాణ-ముషీరాబాద్

కేంద్ర ప్రభుత్వం కార్మిక హక్కులను హరించే విధంగా కుట్ర పన్నిందని ఆర్టీసీ కార్మికుల సంఘం ఎస్‌డబ్ల్యూఎఫ్ (సీఐటీయూ) ప్రధాన కార్యదర్శి వీఎస్ రావు, ఐఎన్‌టీయూసీ ప్రధాన కార్యదర్శి రాజిరెడ్డి అన్నారు. సోమవారం ఆల్ ఇండియా కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సోమవారం బ్లాక్ డే కు పిలుపునివ్వగా, హైదరాబాద్ ముషీరాబాద్‌లోని తెలంగాణ ఆర్టీసీ బస్సు భవన్ వద్ద కార్మికులు నిరసన కార్యక్రమం నిర్వహించారు. లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని నల్ల బ్యాడ్జీలతో కార్మికులు ఆందోళన కొనసాగించారు. ఈ సందర్భంగా వీఎస్ రావు మాట్లాడుతూ.. కార్మిక వర్గం అనేక త్యాగాలు, పోరాటాలతో కార్మిక చట్టాలు సాధించుకున్నారని తెలిపారు. పీఎఫ్, ఈఎస్ఐ, వారాంతపు సెలవులు, కనీస వేతన హక్కు, యాజమాన్యంతో బేరసారాలాడే హక్కులను సాధించుకోగలిగామని గుర్తు చేశారు. ఇప్పుడు వీటి స్థానంలో వేతన కోడ్, వర్కింగ్ కండిషన్స్ కోడ్, పారిశ్రామిక సంబంధాల కోడ్, సామాజిక భద్రత కోడ్‌లుగా విభజించి కేంద్ర ప్రభుత్వం కార్మిక హక్కులను హరిస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

చట్టలలో మార్పులు చేయాలంటే పార్లమెంట్‌లో చర్చ జరిగి ఆమోదం పొందాల్సి ఉంటుందని, కోడ్‌ల రూపంలో అయితే ప్రభుత్వం ఎప్పుడు పడితే అప్పుడు మార్పులు చేసుకోవచ్చని ఈ పని చేస్తున్నదన్నారు. కోర్టులు కూడా జోక్యం చేసుకోకుండా ఉండేలా నిబంధనలు పెట్టడం దుర్మార్గమన్నారు. ఈ కోడ్‌లు అమల్లోకి వస్తే యాజమాన్యం దయాదాక్షిన్యాలతో కార్మికులు బతకాల్సిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు. చట్టాలు ఉన్నప్పుడే ఆర్టీసీలో యూనియన్లపై ఆంక్షలు విధించారని, కార్మికుల పక్షాన యాజమాన్యంతో మాట్లాడే పరిస్థితి లేకుండా పోయిందని వాపోయారు. అనంతరం ఐఎన్‌టీయూసీ ప్రధాన కార్యదర్శి రాజిరెడ్డి మాట్లాడుతూ.. లేబర్ కోడ్‌లు అమల్లోకి వస్తే ఆర్టీసీలో ఇప్పుడున్న దుర్భర పరిస్థితులు, బానిసత్వం, అణచివేత శాశ్వతమయ్యే ప్రమాదం పొంచి ఉందన్నారు. కార్మిక చట్టాలు అమల్లో ఉండగానే కార్మికులు నేటికీ బానిసత్వంలోనే మగ్గుతున్నారని, ఇవి కూడా రద్దయితే కార్మికుల జీవితాలు ఏమైపోతాయో అని ఆవేదన వ్యక్తం చేశారు. పోరాటాల ద్వారా సాధించుకున్న హక్కులను హరిస్తున్న కేంద్ర ప్రభుత్వం మెడలు వంచైనా కార్మిక హక్కుల్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఆర్టీసీ కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం ఐక్యంగా పోరాడటానికి సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ కార్మికుల నాయకులు ఎంఎన్ రావు, ముషీరాబాద్ డిపో కార్యదర్శి లింగం, యాదయ్య చారి తదితర నాయకులు పాల్గొన్నారు.

లేబర్‌కోడ్‌లు రద్దు చేసేదాకా పోరాటం

- మోడీ సర్కారు వెనక్కి తగ్గాల్సిందే
- రాష్ట్ర సర్కారు అసెంబ్లీలో తీర్మానం చేయాలి : బ్లాక్‌డే నిరసన కార్యక్రమంలోకేంద్ర కార్మిక సంఘాల నేతలు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

లేబర్ కోడ్‌లను రద్దు చేసే దాకా మోడీ సర్కారుపై తమ పోరాటం కొనసాగుతుందని కేంద్ర, రాష్ట్ర కార్మిక సంఘాల నేతలు నొక్కిచెప్పారు. కేంద్ర ప్రభుత్వం ఈ విషయంలో వెనక్కి తగ్గాలని డిమాండ్ చేశారు. లేబర్ కోడ్‌ల అమలు చేయబోమని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపాలని కోరారు. సోమవారం హైదరాబాద్‌లోని సెంట్రల్ లేబర్ కమిషనర్ ఆఫీస్ ఎదుట కేంద్ర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనక్‌ప్రసాద్, నాగన్న(ఐఎన్‌టీయూసీ), పాలడుగు భాస్కర్, జె.వెంకటేశ్, ఎస్వీ.రమ, పి.జయలక్ష్మి, వెంకటేశ్(సీఐటీయూ), వెంకటేశ్(ఏఐటీయూసీ), రెబ్బారామారావు(హెచ్ఎంఎస్),ఎమ్‌కే.బోస్ (టీఎన్‌టీయూసీ),ఎస్ఎల్.పద్మ(ఐఎఫ్‌టీయూ), శివబాబు(ఐఎఫ్‌టీయూ), మారన్న(బీఆర్‌టీయూ), అరుణక్క(ఐఎఫ్‌టీయూ), నాగేశ్వర్‌రావు(సీజీసీ), వెంకట్రామయ్య(బెఫి), భాను(ఫార్మారంగం), థామస్‌రెడ్డి(ఆర్టీసీ జేఏసీ), తదితర రంగాల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కార్పొరేట్ సంస్థల ఒత్తిడితో కేంద్రంలోని మోడీ సర్కారు కార్మికుల హక్కులను కాలరాస్తున్నదని విమర్శించారు. లేబర్‌కోడ్‌లు కార్మికుల పాలిట ఉరితాళ్లుగా మారాయని ఆందోళన వ్యక్తం చేశారు. కోడ్‌లతో సమ్మె పెట్టుకునే హక్కు, పనిగంటలు, అక్రమ తొలగింపులు, మహిళా కార్మికుల హక్కులు, ఆరోగ్యం, సంక్షేమం, తదితర ప్రాథమిక హక్కులు హరించబడుతాయని వివరించారు. దీని ఫలితంగా లక్షలాది మంది కార్మికులు తమ ఉపాధి కోల్పోయి వారి కుటుంబాలు రోడ్డున పడే ప్రమాదముందని వాపోయారు. నేషనల్ మానిటైజేషన్ పైప్‌లైన్‌తో ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేసి వాటిని కార్పొరేట్లకు కట్టబెట్టే పనిలో మోడీ సర్కారు ఉందని విమర్శించారు.

మన దేశం ఆర్థికంగా నిలదొక్కుకోవడంలోనూ, ప్రపంచ దేశాల ముందు సగర్వంగా తలెత్తుకునేలా చేయడంలో ప్రభుత్వ రంగ సంస్థల పాత్ర మరువలేనిదన్నారు. అలాంటి వాటిని ఎలా నిర్వీర్యం చేస్తారని నిలదీశారు. ప్రభుత్వ బ్యాంకులు, ఎల్ఐసీ లాంటి బీమా సంస్థల వల్ల ప్రజాధనానికి భద్రత లభిస్తున్నదనీ, ఇప్పుడు వాటినీ నిర్వీర్యం చేసే పనికి కేంద్రం పూనుకున్నదని విమర్శించారు. కేంద్రం విధానాలను విడివిడిగా తిప్పికొట్టలేమనీ, దానికి ఐక్యపోరాటాలే సరైన మార్గమని నొక్కి చెప్పారు. కార్మిక ఐక్య పోరాటంలో ప్రజలనూ భాగస్వామ్యం చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. కేంద్రం అనుసరిస్తున్న కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలను తిప్పికొట్టేందుకు ప్రతి ఒక్క కార్మికుడూ తమ పోరాటంలో కలిసి రావాలని కోరారు.

అధికారుల పనితీరుపై మండిపడ్డ పొంగులేటి..!

- పెండింగ్ పనులు పూర్తి చేయాలని ఆదేశం
- ఇల్లందు నియోజకవర్గ సమీక్షా సమావేశంలో మంత్రి
- పట్టణ సమస్యలపై సీపీఐ(ఎం), ప్రజాసంఘాల వినతి



నవతెలంగాణ-ఇల్లందు

అభివృద్ధి పనుల్లో అలసత్వ, ప్రజా ప్రతినిధుల ఆదేశాలు పట్టించుకోకపోవడం, ప్రభుత్వ పథకాల పట్ల నిర్లక్ష్యం తదితర అంశాలపై రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అధికారుల తీరుపై మండిపడినట్టు తెలిసింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు మండలంలోని బొజ్జాయిగూడెం ఎస్ఎస్ ఫంక్షన్ హాల్‌లో సోమవారం ఏర్పాటు చేసిన నియోజకవర్గస్థాయి సమావేశంలో వివిధ శాఖల జిల్లా, నియోజకవర్గ స్థాయి అధికారులతో మంత్రి మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్, ఎమ్మెల్యే కోరం కనకయ్యలతో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి మీడియాను అనుమతించలేదు. అంతర్గత సమావేశం అంటూ తప్పించుకున్నారు. పెండింగ్‌లో ఉన్న పనులను తక్షణమే పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని మంత్రి అధికారులను ఆదేశించారు. మంత్రి పొంగులేటి పర్యటన నేపథ్యంలో పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు. అనంతరం మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు, శంకుస్థాపనలు, ప్రారంభోత్సవ కార్యక్రమాలను మంత్రి, ఎంపీ, ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్మెన్ డీవీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లా కలెక్టర్లు, భద్రాద్రి జిల్లా ఎస్పీ, ఐటీడీఏ పీఓ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ చైర్మెన్, కౌన్సిలర్ మధ్య ప్రోటోకాల్ వివాదం

పట్టణ పరిధిలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పర్యటనలో భాగంగా 24వ వార్డు పరిధి లేక్ పార్క్ సమీపంలో ఏర్పాటు చేసిన శంకుస్థాపన శిలాఫలకంలో ప్రోటోకాల్ రగడ జరిగింది. తన వార్డులో జరిగే మంత్రి అధికారిక కార్యక్రమానికి ఉదయం వరకు ఎటువంటి సమాచారం అందించకపోగా శిలాఫలకంలో సైతం ప్రోటోకాల్ పాటించకుండా చైర్మెన్ డీవీ.. కావాలనే అవమానించారని 24 వార్డు బీఆర్ఎస్ కౌన్సిలర్ తార, చైర్మెన్‌తో వాగ్వాదానికి దిగారు. దాంతో అక్కడ కొద్దిసేపు ఘర్షణ వాతావరణం నెలకొంది. కేవలం గిరిజన మహిళా కౌన్సిలర్‌ను కాబట్టే చైర్మెన్ మానసిక వేదనకు గురిచేస్తున్నారని తెలిపారు.

సీపీఐ(ఎం), ప్రజాసంఘాల ఆధ్వర్యంలో సమస్యలపై వినతులు

పట్టణంలోని సీఎస్పీ బస్తీ పంచాయతీలోని రాజీవ్ నగర్ తండాలోని దేవులపల్లి కాకయ్య నగర్‌లో గుడిసె వాసులకు ఇంటి నంబర్లు ఇవ్వాలని, తాగునీరు, కరెంటు, మౌలిక వసతులు, ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో మంత్రి పొంగులేటికి వినతిపత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి నబి,నాయకులు ధారావత్ రాందాస్ పాల్గొన్నారు.ఆశా వర్కర్లు, వీవోఏలు, అంగన్వాడీలు, మధ్యాహ్న భోజన కార్మికులు, సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులు.. తమని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించా లని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో మంత్రి పొంగులేటికి వినతిపత్రం సమర్పించారు. హాస్టల్ డైలీ వేజ్, ఔట్ సోర్సింగ్ వర్కర్లకు కనీస వేతనాలు రూ. 26,000 ఇవ్వాలని, మౌలిక వసతులు కల్పించాలని, కార్మిక వర్గ సమస్యలు పరిష్కరించాలని కోరారు.

నేవీ రాడార్ స్టేషన్ ఏర్పాటును ఉపసంహరించుకోవాలి

- దామగుండం అడవిని కాపాడాలని దాదాపూర్ యువకుల నిరసన



నవతెలంగాణ-దోమ

వికారాబాద్ జిల్లా పూడూర్ మండలంలోని దామగుండం అడవుల్లో తూర్పు నౌకదళ రాడార్ స్టేషన్ ఏర్పాటును వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ దోమ మండల పరిధిలోని దాదాపూర్ గ్రామ యువకులు సోమవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దేశ భౌగోళిక విస్తీర్ణంలో కనీసం 33 శాతం అటవీ ప్రాంతం ఉండాలని నిర్దేశించినా.. రానురాను అడవులు క్షీణిస్తూ ప్రస్తుతం 24 శాతానికి తగ్గిందని ఆవేదన వ్యక్తం చేశారు. దామగుండం అడవిని నేవీ రాడార్ స్టేషన్‌కి కేటాయిస్తే రాష్ట్ర అటవీ శాతం ఇంకా తగ్గుతుందన్నారు. దామగుండం అడవిలోని 12 లక్షల పైచిలుకు చెట్లను కొత్త ప్రాజెక్టుల పేరుతో నాశనం చేయడానికి పూనుకోవడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. పర్యావరణానికి హాని కలిగించడం వల్ల ఏర్పడిన అనర్థాలు చూస్తూనే ఉన్నామని తెలిపారు. హైదరాబాద్‌కి 80 కిమీ దూరంలో ఉన్న ఈ అడవి ఆక్సిజన్ సిలిండర్‌లా పనిచేస్తుందని, దాన్ని నిర్మూలించడం వల్ల ప్రజలతోపాటు వన్యప్రాణులకూ నష్టం జరుగుతుందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం తన నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని, లేదంటే పెద్దఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దాదాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ కృష్ణ, గురుచరణ్‌గౌడ్, సిద్ధి ఈశ్వర్, బాపురం ఆంజనేయులు, కావాలి వెంకటయ్య, పాలమోని శ్రీనివాస్, డబ్బు చెన్నయ్య, వెంగల్ రావు, బోయిని చెన్నయ్య, మంగలి శివ, అబ్బు, చాకలి నరేష్, బోయిని యశ్వంత్, ఆనంద్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ ప్రవేశాల గడువు 30 వరకు పొడిగింపు

- ఆలస్య రుసుం రూ.500తో చేరేందుకు అవకాశం
- ప్రభుత్వ జూనియర్ కాలేజీలకు మినహాయింపు
- ఇంటర్ బోర్డు కార్యదర్శి శృతి ఓజా

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో 2024-25 విద్యాసంవత్సరానికి సంబంధించిన ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం ప్రవేశాల గడువును ఈనెల 30వ తేదీ వరకు ప్రభుత్వం పొడిగించింది. ఈ మేరకు ఇంటర్ బోర్డు కార్యదర్శి శృతి ఓజా మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలోని ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రయివేటు, మోడల్ స్కూళ్లు, కేజీబీవీలు, గురుకుల జూనియర్ కళాశాలల్లో ప్రవేశాలను పొందాలని విద్యార్థులకు సూచించారు. ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ప్రయివేటు జూనియర్ కాలేజీల్లో చేరేందుకు ఆలస్య రుసుం రూ.500 చెల్లించాలని తెలిపారు. ప్రభుత్వ, ప్రభుత్వరంగ జూనియర్ కాలేజీలకు ఆలస్య రుసుం నుంచి మినహాయింపు ఉందని పేర్కొన్నారు. అనుబంధ గుర్తింపు ఉన్న జూనియర్ కాలేజీల్లోనే చేరాలని విద్యార్థులకు, చేర్పించాలని తల్లిదండ్రులను కోరారు. ఆ కాలేజీల జాబితాను acadtgbie.cgg.gov.in, tgbie.cgg.gov.in వెబ్‌సైట్‌లో పొందుపర్చామని వివరించారు. గుర్తింపు లేని కాలేజీల్లో చేరొద్దని సూచించారు. విద్యార్థులకు ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ఈనెల 30వ తేదీ వరకు ప్రవేశాలను కల్పించాలని కాలేజీల ప్రిన్సిపాళ్లను ఆమె ఆదేశించారు.

317 జీవో బాధిత ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

- విద్యాశాఖ ముఖ్యకార్యదర్శికి తపస్ వినతి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో 317 జీవో బాధిత ఉపాధ్యాయుల సమస్యలను తక్షణమే పరిష్కరించి వారికి న్యాయం చేయాలని తపస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది.ఈ మేరకు విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశాన్ని సోమవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు హన్మంతరావు, ప్రధాన కార్యదర్శి నవాత్ సురేష్ కలిసి వినతిపత్రం సమర్పించారు. డీఎస్సీ నియామకాల కంటే ముందే 317 జీవో బాధితులకు బదిలీలు చేపట్టాలని కోరారు. క్యాబినెట్ సబ్‌కమిటీ దీనిపై ఆలోచన చేస్తున్నదనీ, త్వరలో పరిష్కారం చూపుతామని ఆయన హామీ ఇచ్చారని తెలిపారు.గెజిటెడ్ హెడ్మాస్టర్ పదోన్నతులకు సంబంధించి ఈనెల ఒకటి నుంచి ప్యానల్ ఇయర్‌గా ప్రకటించిన పదోన్నతులను కల్పిస్తామంటూ వివరించారని పేర్కొన్నారు.ప్రతినెలా పదోన్నతులు ఇస్తే బాగుంటుందనీ, గతంలో ఇచ్చారంటూ గుర్తు చేశామని తెలిపారు. ప్రతినెలా కాకుండా ఏడాదికి రెండుసార్లు ఇచ్చేలా ఆలోచన చేస్తామన్నారని వివరించారు. బదిలీ అయి రిలీవ్ కాకుండా ఉన్న ఉపాధ్యాయులను సర్దుబాటు కంటే ముందే రిలీవ్ చేయాలని కోరారు.నూతన విద్యావిధానం-2020ని రాష్ట్రంలో అమలు చేసి ఎన్‌సీఈఆర్టీ పాఠ్యాంశాలను బోధించే విధంగా చూడాలని సూచించారు.

నవతెలంగాణ

లెబనాన్‌పై ఇజ్రాయిల్ రాక్షసత్వం

- 300కి పైగా లక్ష్యాలపై వైమానిక దాడులు
- 274 మంది మృతి, 700మందికి పైగా గాయాలు



బీరుట్ : దక్షిణ లెబనాన్‌పై ఇజ్రాయిల్ దళాలు సోమవారం జరిపిన క్రూరమైన బాంబు దాడుల్లో 274 మంది మరణించారు. వెయ్యి మందికిపైగా గాయపడ్డారు. మరణించినవారిలో 21 మంది పిల్లలు, 31 మంది మహిళలు ఉన్నారు. 300కి పైగా లక్ష్యాలపై ఇజ్రాయిల్ దాడి చేసి, భారీగా ప్రాణ నష్టం, ఆస్తి నష్టం కలిగించినట్లు లెబనాన్ ఆరోగ్య మంత్రి విలేకరులకు తెలిపారు. క్రూరమైన 15 ఏళ్ల అంతర్యుద్ధం ముగిసినప్పటి నుండి లెబనాన్‌లో చోటు చేసుకున్న అత్యంత ఘోరమైన రోజు ఇదే. తర్వాత ఇంత భీకరంగా జరుగుతున్న దాడులివేనని పరిశీలకులు పేర్కొన్నారు. వైమానిక దాడులు ఉధృతం అవుతున్న నేపథ్యంలో వేలాదిమంది లెబనాన్ జాతీయులు దక్షిణ ప్రాంతం నుండి సురక్షిత ప్రాంతాలకు పారిపోతున్నారు. దక్షిణ ఓడరేవు నగరమైన సిడాన్ వెలుపల ప్రధాన హైవే, బీరుట్‌వైపు వెళుతున్న కార్లు, ఇతర వాహనాలతో రద్దీగా మారింది. లెబనాన్‌లో ఆటవికంగా జరుగుతున్న దాడులను, దురాక్రమణలను హమాస్ తీవ్రంగా ఖండించింది. ఇంత విశృంఖలంగా దాడులు జరపడం యుద్ధ నేరం కిందకే వస్తుందని హమాస్ పేర్కొంది. ఇటువంటి క్లిష్ట సమయంలో హిజ్బుల్లాకు, లెబనాన్ సోదరులకు సంఘీభావంగా నిలుస్తామని హామీ ఇచ్చింది. ఈ దాడుల వల్ల తలెత్తే ప్రమాదకరమైన పర్యవసానాలను ఎదుర్కొనడానికి ఇజ్రాయిల్ సిద్ధంగా వుండాలని ఇరాన్ హెచ్చరించింది. ఈమేరకు ఇరాన్ విదేశాంగ శాఖ ప్రతినిధి నాజర్ కనాని ఒక ప్రకటన చేశారు. పాలస్తీనా భూభాగాల్లో ఇజ్రాయిల్ నేరాలు, లెబనాన్‌కు వాటిని విస్తరించడం ఇవన్నీ కూడా ప్రాంతీయ, అంతర్జాతీయ శాంతి భద్రతలకు తీవ్రమైన ముప్పు కలగజేస్తాయనడానికి ఇదొక స్పష్టమైన ఉదాహరణ అని వ్యాఖ్యానించింది. ఇజ్రాయిల్-లెబనాన్ సరిహద్దుల్లో చెలరేగుతున్న ఉద్రిక్తతలతో ప్రాంతీయంగా పరిస్థితులు మరింత దిగజారే ప్రమాదముందని ఐక్యరాజ్య సమితి శాంతి పరిరక్షక బలగాలు హెచ్చరించాయి. ఈ దాడులకు ప్రతిగా తాము కూడా స్పందించామని, రెండు ఇజ్రాయిల్ లక్ష్యాలపై రాకెట్లతో దాడి చేశామని ప్రకటించింది. వైమానిక దాడులు ఉధృతమైన నేపథ్యంలో స్కూళ్లు, యూనివర్శిటీలు మూతపడ్డాయి. నిర్వాసితులకు కేంద్రాలుగా వాటిని మార్చేందుకు చర్యలు తీసుకోవాల్సిందిగా ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.

గెలిపించినందుకు పంట పొలాలను ఎండబెడతారా?

- పాలేరుకు ఎందుకు నీరివ్వటం లేదు? :

సీఎం రేవంత్‌కు మాజీ మంత్రి హరీశ్ సూటి ప్రశ్న

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఖమ్మం జిల్లా ప్రజానీకం కాంగ్రెస్‌కు చెందిన తొమ్మిది మంది ఎమ్మెల్యేలను గెలిపించిన పాపానికి ఆ జిల్లాలోని మూడు లక్షల ఎకరాలను ఎండబెడతారా? అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి రేవంత్ అట్టహాసంగా ప్రారంభించిన సీతారామ ప్రాజెక్టు నుంచి పాలేరుకు ఎందుకు నీరివ్వటం లేదని ఆయన సీఎంను నిలదీశారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ బీఆర్ఎస్ తరపున తాము ఖమ్మం జిల్లాలో పర్యటిస్తామనీ, రైతులకు మనోధైర్యం చెబుతామని తెలిపారు. సోమవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు విలేకర్ల సమావేశం నిర్వహించారు. తమ ప్రభుత్వ వైఫల్యాల నుంచి ప్రజల దృష్టిని మరల్చేందుకే సీఎం రేవంత్ హైడ్రా పేరిట డ్రామాలాడుతున్నారని ఆయన ఈ సందర్భంగా విమర్శించారు. ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులున్నా ఉపయోగం లేకుండా పోయిందని విమర్శించారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు ఘోరంగా విఫలమయ్యాయని వాపోయారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన పది నెలల కాలంలో రాష్ట్రవ్యాప్తంగా రెండు వేల అత్యాచారాలు జరిగాయని ఆవేదన వ్యక్తం చేశారు. నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి ఇంటి మీద దాడిని ఆయన తీవ్రంగా ఖండించారు. ఈ దాడికి రాష్ట్ర ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు.

బిజినెస్

లోక్‌పాల్‌కు సెబీ చీఫ్‌నపై ఫిర్యాదు



న్యూఢిల్లీ : సెబీ ఛైర్‌పర్సన్ మాధబి పూరీ బుచ్ అవినీతిపై లోక్‌పాల్‌కు ఫిర్యాదు అందింది. కాగా.. ఫిర్యాదు చేసిన ఇద్దరు వ్యక్తులకు లోక్‌పాల్ శుక్రవారం పలు సూచనలు చేసింది. మాధబిపై ఆర్థిక అవకతవకలకు సంబంధించి మరింత సమాచారాన్ని కోరింది. ఆమెపై ఉన్న ఆరోపణలను స్పష్టంగా తెలపాలని సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి ఎఎం ఖాన్విల్కర్ నేతృత్వంలోని నలుగురు సభ్యుల లోక్‌పాల్ బెంచ్ ఆదేశించింది. ఫిర్యాదు చేసిన వారిలో తృణమూల్ కాంగ్రెస్ ఎంపి మహువా మొయిత్రా ఒక్కరు. మొయిత్రా ఫిర్యాదు ప్రాథమిక విచారణకు ఆదేశించడానికి లోక్‌పాల్‌ను ఒప్పించలేకపోయిందని బెంచ్ పేర్కొంది.

ఆదిశ్వర్ ఆటో రైడ్ పండగ ఆఫర్లు



హైదరాబాద్ : ఆదీశ్వర్ ఆటో రైడ్ ఇండియా పండగ సీజన్ సందర్భంగా ద్విచక్ర వాహనాలపై ప్రత్యేక ఆఫర్లను అందిస్తున్నట్లు తెలిపింది. క్యూజె మోటర్ రెట్రో మోడల్ ధరల్లో రూ.40,000 వరకు తగ్గింపు ఇస్తున్నట్లు పేర్కొంది. క్యూజె మోటర్ ప్రారంభ ధరను రూ.1.49 లక్షలుగా ప్రకటించింది. మోటో మోని ఎక్స్-కపె 650 మోడళ్ల ప్రారంభ ధరను రూ.5.99 లక్షలుగా నిర్ణయించినట్లు తెలిపింది. ఇటాలియన్ దిగ్గజం మోటో మోరి ప్రారంభ ధరను రూ.5.99 లక్షలుగా పేర్కొంది.

తెలుగు రాష్ట్రాలకు రూ.1 కోటి చొప్పున విరాళం

- అపర్ణ కన్‌స్ట్రక్షన్స్

APARNA
Lead the future

హైదరాబాద్ : విపత్తు నిర్వహణ కోసం తెలుగు రాష్ట్రాలకు అపర్ణ కన్‌స్ట్రక్షన్స్ అండ్ ఎస్టేట్స్ భారీ సాయాన్ని ప్రకటించింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు రూ.1 కోటి చొప్పున ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ.2 కోట్లను అందించింది. ఇటీవల రెండు రాష్ట్రాలను ప్రభావితం చేసిన వినాశకరమైన వరదలకు ప్రతిస్పందనగా ఈ విరాళం అందించబడిందని ఆ సంస్థ ఎండి ఎస్ఎస్ రెడ్డి తెలిపారు.

నథింగ్ ఉత్పత్తులపై 50 శాతం పైగా తగ్గింపు



న్యూఢిల్లీ : లండన్‌కు చెందిన టెక్ బ్రాండ్ నథింగ్ రాబోయే ఫ్లిప్‌కార్ట్ బిగ్ బిలియన్ డేస్‌లో తమ ఉత్పత్తులపై భారీ తగ్గింపును అందిస్తున్నట్లు తెలిపింది. పలు సిఎంఎఫ్ ఉత్పత్తులపై 50 శాతం పైగా డిస్కౌంట్‌ను పొందవచ్చని పేర్కొంది. సెప్టెంబర్ 26 నుంచి ప్రారంభం కానున్న ఈ సేల్‌లో నథింగ్ ఫోన్లు, నెక్ బ్యాండ్, వాచ్, ఇయర్ బడ్స్‌పై, చార్జర్లపై తగ్గింపు ఇస్తున్నట్లు పేర్కొంది.

ఎసిసి ఇండియాకు సిగ్నేచర్ గ్లోబల్ కాంట్రాక్టు

న్యూఢిల్లీ : తమ లగ్జరీ రెసిడెన్షియల్ ప్రాజెక్ట్ 'ట్విన్ టవర్స్ డిఎక్స్‌పి' నిర్మాణం కోసం రూ.320 కోట్ల కాంట్రాక్ట్‌ను ఎసిసి ఇండియాకు అందించినట్లు సిగ్నేచర్ గ్లోబల్ తెలిపింది. ఈ ప్రాజెక్టు 27నెలలలో పూర్తి కావాల్సి ఉంటుంది. హ్యాండ్‌ఓవర్ కోసం అదనంగా 3 నెలల సమయం ఉంటుందని పేర్కొంది. తమ అన్ని టవర్లు, బేస్‌మెంట్లు, ద్వారకా ఎక్స్‌ప్రెస్‌వే వెంట సెక్టార్ 84, గురుగ్రామ్, హర్యానాలో హౌసింగ్ ప్రాజెక్ట్ కోసం పార్ట్ ఎంఇపి పనుల కోసం ఎసిసి ఇండియాను నియమించుకున్నట్లు పేర్కొంది.

ఏచూరి అందరివారు

ఆయన భారతదేశ భావజాలానికి ప్రతీక

- యువతరాలకు మార్గదర్శి
- ఆయన చిరునవ్వును ఎప్పటికీ మరచిపోలేను : సంస్మరణ సభలో తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్



నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

సీతారాం ఏచూరి ఒక్క సీపీఐ(ఎం)కే కాదు, అందరికీ చెందిన వ్యక్తి అని తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ అన్నారు. ఇండియా బ్లాక్ ఏర్పాటుకు సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శి ఏచూరి ప్రధాన కారకుడని కొనియాడారు. సోమవారం చెన్నైలో సీపీఐ(ఎం) తమిళనాడు రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో సీతారాం ఏచూరి సంస్మరణ సభ జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ మాట్లాడుతూ తాను అమెరికాలో ఉన్న సమయంలో ఏచూరి ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు తెలుసుకున్నట్టు తెలిపారు. ఏచూరి భారతదేశ భావజాలానికి ప్రతీక అని, ఆయన మృతి ఆ భావజాలానికి తీరని లోటు అని అన్నారు. డీఎంకే మాజీ అధినేత కరుణానిధికి, తనకు ఏచూరికి ఉన్న సాన్నిహిత్యాన్ని ఆయన గుర్తు చేసుకున్నారు. పొత్తు చర్చలు ప్రారంభమైనప్పుడల్లా, తమిళనాడుకు చెందిన కొందరు నేతలు పరస్పర విరుద్ధ వ్యాఖ్యలు చేసినప్పుడల్లా ఏచూరి చిరునవ్వుతో ముందుకుసాగే వారని స్టాలిన్ అన్నారు. "నేను ఆయన చిరునవ్వును ఎప్పటికీ మరచిపోలేను" అని పేర్కొన్నారు.

జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీ భారతదేశానికి చెందిన అనేక మంది నాయకులను తయారు చేసిందని, వారిలో ఏచూరి అద్భుతమైన వ్యక్తి అని, ఆ సంస్థను వామపక్షాలకు కోటగా మార్చారని ఆయన అన్నారు. ఇండియా బ్లాక్ ఏర్పాటులో ఏచూరి కీలకపాత్ర పోషించారని స్టాలిన్ గుర్తు చేసుకున్నారు. "ఆయనకు కొన్ని పార్టీలతో కొన్ని వైరుధ్యాలు ఉన్నప్పటికీ, బీజేపీని ఓడించే ప్రాముఖ్యతను ఏచూరి గ్రహించారు. కేంద్రంలోని సంకీర్ణ ప్రభుత్వాల్లో ఆయన కీలక పాత్ర పోషించారు" అని స్టాలిన్ అన్నారు.

ఏచూరి గొప్ప రచయిత కూడా అని స్టాలిన్ పేర్కొన్నారు. ఆయన రాసిన పుస్తకం 'మోడీ అరసంగం: వాగుపువాతలిన్ పుతియా అలై (మోడీ ప్రభుత్వం: న్యూ సర్జ్ ఆఫ్ కమ్యూనలిజం)' ప్రధానమంత్రి నరేంద్ర మోడీ హయాంలో వర్గవాదం కొత్త తరంగం ఎలా ఆవిష్కృతమైందో చెబుతుందని, ఏచూరి యువ తరాలకు మార్గదర్శకంగా నిలిచారని, ఆయన సామ్యవాద, సమాన, లౌకిక భారత్ కల నెరవేర్చుకోవడం మన కర్తవ్యమని ఆయన అన్నారు.

సీపీఐ(ఎం)పొలిట్ బ్యూరో సభ్యులు జి. రామకృష్ణన్ మాట్లాడుతూ ఏచూరి మరణం యావత్తు దేశానికే తీరని లోటని, ఆయన బహుముఖ ప్రజ్ఞాశాలి అని అన్నారు. ఆయనకు తమిళనాడుతో ఉన్న అనుబంధాన్ని వివరించారు. ఆయన మద్రాస్‌లో పుట్టిన యోధుడని గుర్తు చేశారు. అంతకు ముందు ఏచూరి చిత్రపటానికి ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్, సీపీఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యులు జి. రామకృష్ణన్, సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి కె. బాలకృష్ణన్, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి ఆర్ ముత్తరసన్, ద్రవిడ కజగం నేత కె. వీరమణి, ఎండీఎంకె ప్రధాన కార్యదర్శి వైకో, టీఎన్‌సీసీ అధ్యక్షుడు కె. సెల్వపెరుంతగై, సీపీఐ(ఎం) సీనియర్ నేత టికె రంగరాజన్ సహా డీఎంకే కూటమి నాయకులు పుష్పాంజలి ఘటిస్తూ నివాళు లర్పించారు.

గ్రామాల్లో తాగునీటి సహాయకులు



- నెలలోపు అందరికీ శిక్షణ పూర్తి
- మోటార్లు పాడైతే అదే రోజు మరమ్మత్తు
- యజ్ఞంలా స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం : అధికారులకు మంత్రి దాక్టర్ సీతక్క దిశా నిర్దేశం

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

మెరుగైన తాగునీటిని ప్రజలకు అందించేందుకు ప్రతి ఊరిలోనూ తాగునీటి సహాయకులను నియమిస్తున్నామనీ, వారు నీటినాణ్యతని ఎప్పటికప్పుడు పర్యవేక్షించి సురక్షిత నీటిని అందించే ప్రయత్నం చేస్తారని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ(సీతక్క) ప్రకటించారు. 15 జిల్లాల్లో 60 ప్రాంతాల్లో వారికి శిక్షణ కార్యక్రమం కొనసాగుతున్నదనీ, నెలలోపు ఈ కార్యక్రమం పూర్తవుతుందని తెలిపారు. బోర్లు పాడైతే అదే రోజు మరమ్మత్తులు జరిగేలా, పైపులు లీకైతే సరిచేసేలా గ్రామాల్లో తాగునీటి సహాయకులు కృషి చేస్తారని తెలిపారు. పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖలో విభాగాల వారీగా పనుల్లో వేగం పెంచాలని ఆదేశించారు. రాబోయే పది రోజుల్లో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాన్ని ఒక యజ్ఞంలా కొనసాగించాలనీ, స్థానిక ప్రజాప్రతినిధులతో పాటు ప్రజలనూ భాగస్వామ్యం చేయాలని పిలుపునిచ్చారు. సోమవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్, సెర్ప్ సీఈఓ దివ్యా దేవ రాజన్, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ అనితా రామచంద్రన్, స్పెషల్ కమిషనర్ షఫిఉల్లాతో కలిసి మంత్రి సీతక్క సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ...బీఆర్ఎస్ హయాంలో పెండింగ్‌లో ఉంచిన బిల్లులను త్వరలో చెల్లిస్తామని చెప్పారు. విభాగాల వారీగా నూతన పనులకు కార్యాచరణ సిద్ధం చేసి పనులు ప్రారంభించాలని ఆదేశించారు. హెచ్ఓడీలతో సమీక్ష అనంతరం డీఆర్ డీఓ, అడిషన్ డీఆర్డీఓ, డీపీఓలతో మంత్రి సీతక్క వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. గ్రామాల్లో స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమానికి కొనసాగింపుగా స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు. జాతీయ స్థాయిలో స్వచ్ఛతా హీ సేవా విభాగంలో రాష్ట్రాన్ని అగ్ర స్థానంలో నిలిపేలా కృషి చేయాలని సూచించారు. అధికారులంతా జవాబుదారీగా వ్యవహరించాలని కోరారు. జిల్లాల్లో ప్రతి రోజు చేపట్టిన కార్యక్రమాల వివరాలను ఆన్ లైన్ లో ఎంట్రీ చేయాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి మంచి సరఫరా విషయంలో నూతన ఒరవడికి తమ ప్రభుత్వం నాంది పలికిందని తెలిపారు.

యూట్యూబ్ న్యూస్ ఛానల్స్‌కు విధివిధానాలు ఉండాలి

- రౌండ్‌టేబుల్‌లో వక్తలు



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

యూట్యూబ్ న్యూస్ చానల్స్ గుర్తింపునకు సంబంధించి విధివిధానాలు ఉండాలని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. తెలంగాణ మీడియా అకాడమీ ఆధ్వర్యంలో సోమవారంనాడిక్కడ ఈ అంశంపై జరిగిన రౌండ్ టేబుల్ సమావేశానికి చైర్మెన్ కే శ్రీనివాసరెడ్డి అధ్యక్షత వహించారు. సియాసత్ మేనేజింగ్ ఎడిటర్, ఎమ్మెల్సీ అమర్‌అలీఖాన్, ఆంధ్రజ్యోతి ఎడిటర్ కే శ్రీనివాస్, ముఖ్యమంత్రి సీపీఆర్వో అయోధ్యరెడ్డి, మీడియా అకాడమీ పూర్వాధ్యక్షులు అల్లం నారాయణ, ప్రముఖ జర్నలిస్టులు దిలీప్ రెడ్డి, కట్టా శేఖర్‌రెడ్డి, పద్మజా షా, ఎమ్‌ఏ మాజీద్, కరుణాకర్ దేశాయ్, జర్నలిస్ట్ సంఘాల నాయకులు విరాహత్ అలీ, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) అధ్యక్షులు సోమయ్య, సమాచార శాఖ జాయింట్ డైరెక్టర్ జగన్, మీడియా అకాడమీ సెక్రటరీ వెంకటేశ్వరరావు, పలు యూట్యూబ్ ఛానల్స్ ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. పత్రికలకు ఆర్ఎన్ఐ రిజిస్ట్రేషన్, టీవీ చానల్స్‌కు మినిస్ట్రీ ఆఫ్ ఇన్ఫర్మేషన్ అండ్ బ్రాడ్‌కాస్టింగ్ గుర్తింపు, కంపెనీ యాక్ట్ కింద నమోదు చేసుకోవడం యూట్యూబ్ న్యూస్‌చానెల్స్‌కి అవసరమని అభిప్రాయపడ్డారు. న్యూస్ వెబ్‌సైట్లకు కూడా అలాంటి నియమనిబంధనలే ఉన్నాయని గుర్తు చేశారు. యూట్యూబ్ ఛానల్స్ గుర్తింపునకు సంబంధించి మరింత లోతైన చర్చ జరగాల్సి ఉందని అభిప్రాయపడ్డారు. భావస్వేచ్ఛకు ఉన్న పరిమితులకు లోబడి, జర్నలిజం వృత్తికి అనుగుణంగా, ఎప్పటికప్పుడు వార్తలు, చర్చా గోష్టులు, ఇంటర్వ్యూలు, ప్రత్యేక కథనాలు ప్రసారం చేస్తున్న యూట్యూబ్ సంస్థలను మాత్రమే మీడియా సంస్థలుగా గుర్తించవచ్చనే అభిప్రాయం వ్యక్తం అయ్యింది. సబ్‌స్క్రయిబర్స్, వ్యూస్‌ని ప్రధాన్యతగా తీసుకోరాదనీ, అవన్నీ అంగట్లో సరుకుల్లాగా విక్రయం జరుగుతుందని పలువురు అభిప్రాయ పడ్డారు. వ్యక్తిగత ఎజెండాలు, ద్వేషాలు, కక్షపూరిత ధోరణులతో సమాజాన్ని తప్పుతోవ పట్టించే వైఖరితో ప్రసారాలు చేస్తున్న వారిని పరిగణలోకి తీసుకోకపోవడం మంచిదనే అభిప్రాయం వ్యక్తం అయ్యింది. ఎలాంటి చట్టబద్ధత లేకుండా యూట్యూబ్ ప్లాట్‌ఫామ్‌లు సృష్టించి, హద్దు అదుపు లేకుండా చెలామణి అవుతున్న వారికి గుర్తింపు ఇవ్వడం ద్వారా మీడియా వ్యవస్థకు మచ్చ కలుగుతుందని, ఇందుకుగాను సంస్థ రిజిస్ట్రేషన్, లేబర్ లైసెన్స్, పోస్టల్ లైసెన్స్, ట్రేడ్ మార్క్ లైసెన్స్, జీఎస్టీ రిజిస్ట్రేషన్, కార్యాలయ నిర్వహణ తీరు, సిబ్బంది తదితర అంశాలను పరిశీలించాలనే అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. యూట్యూబర్స్ చేస్తున్న ప్రసారాలు జర్నలిజం నైతిక ప్రమాణాలకు కట్టుబడి ఉండాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

పాలస్తీనా నేత అబ్బాస్‌తో మోడీ భేటీ

- మానవతా సాయానికి హామీ



న్యూయార్క్ : పాలస్తీనా ప్రజలకు భారత్ మద్దతు, తోడ్పాటు పూర్తి స్థాయిలో వుంటుందని ప్రధాని నరేంద్ర మోడీ పునరుద్ఘాటించారు. న్యూయార్క్‌లో ఆదివారం సాయంత్రం పాలస్తీనా అధ్యక్షుడు మహ్మద్ అబ్బాస్‌తో మోడీ భేటీ అయ్యారు. రాబోయే 12మాసాల కాలంలో ఆక్రమిత పాలస్తీనా భూభాగాల నుండి ఖాళీ చేయాలని ఇజ్రాయిల్‌ను కోరుతూ ఐక్యరాజ్య సమితి ఆమోదించిన తీర్మానంపై ఓటింగ్‌కు భారత్ గైర్హాజరైంది. ఆ తరువాత కొద్ది రోజులకు ఈ సమావేశం చోటు చేసుకుంది. ఐక్యరాజ్య సమితిలో పాలస్తీనాకు భారత్ మద్దతు గురించి మోడీ చర్చించారని సమావేశానంతరం విడుదల చేసిన ఒక ప్రకటనలో ప్రభుత్వం తెలిపింది. ఇజ్రాయిల్ పేరెత్తకుండా గాజాలో నెలకొన్న మానవతా సంక్షోభం పట్ల, మోడీ ఆందోళన వ్యక్తం చేశారు.ఈ క్లిష్ట తరుణంలో పాలస్తీనియన్లకు తమ పూర్తి మద్దతు వుంటుందని, మానవతా సాయం కూడా అందజేస్తామని మోడీ హామీ ఇచ్చారని తెలిపింది. రెండు దేశాల ఏర్పాటు మాత్రమే ఈ సంక్షోభాన్ని పరిష్కరించగలదని మోడీ పేర్కొన్నారు.

నేపాల్, కువైట్ నేతలతో చర్చలు

నేపాల్ ప్రధాని కెపి శర్మ ఓలితో ఆదివారం మోడీ చర్చలు జరిపారు. జల విద్యుత్ సహకారం, ప్రజల మధ్య సంబంధాలు, అనుసంధానతను పెంచుకోవడం వంటి పలు అంశాలపై వారు మాట్లాడుకున్నారు. కువైట్ యువరాజు షేక్‌సబా ఖలీద్ అల్ అహ్మద్‌తో కూడా మోడీ భేటీ అయ్యారు. ఇంధన, ఆహార భద్రతా అవసరాలపై ఇరు దేశాలు పరస్పరం సహకరించు కోవడంపై ఉభయ పక్షాలు సంతృప్తి వ్యక్తం చేశాయి.

బద్లాపూర్ కేసులో నిందితుడి ఎన్‌కౌంటర్



థాణె : మహారాష్ట్ర థాణె జిల్లా బద్లాపూర్‌లో ఇటీవల ఓ పాఠశాలలో ఇద్దరు చిన్నారులపై లైంగిక దాడికి పాల్పడిన స్వీపర్ పోలీసు కాల్పుల్లో చనిపోయాడు. పోలీసుల కథనం ప్రకారం బద్లాపూర్ పాఠశాలలో చోటుచేసుకున్న అత్యాచార ఘటనకు సంబంధించి విచారణ కొనసాగుతోంది. నిందితుడు అక్షయ్ శిందే (23)పై.. అతడి మొదటి భార్య పెట్టిన కేసులో ప్రశ్నించేందుకు పోలీసులు సిద్ధమయ్యారు. ఇందులో భాగంగా తలోజా జైలుకు వెళ్లి, అక్కడి నుంచి నిందితుడిని కారులో తీసుకొని బద్లాపూర్‌కు బయలుదేరారు. ముంబ్రా బైపాస్‌కు చేరుకున్న సమయంలో కారులో ఉన్న పోలీసు అధికారి తుపాకీని లాక్కొన్న అక్షయ్.. వారిపై కాల్పులకు తెగబడ్డాడు. అప్రమత్తమైన మరో పోలీస్ అధికారి నిందితుడిపై కాల్పులు జరిపాడు. ఈ ఘటనలో అక్షయ్‌తోపాటు పోలీసులు గాయపడ్డారు. తీవ్ర గాయాలపాలైన నిందితుడిని ఆసుపత్రికి తరలించగా.. మృతి చెందినట్లు నిర్ధారించారు.

'క్లేడ్ 1' మంకీపాక్స్ తొలి కేసు నమోదు



న్యూఢిల్లీ : ప్రాణాంతక మంకీపాక్స్‌కు సంబంధించి భారత్‌లో మరో కేసు నమోదైంది. 'ఆరోగ్య అత్యయిక స్థితి'కి దారితీసిన 'క్లేడ్ 1బి' రకంగా దీన్ని గుర్తించారు. కేరళకు చెందిన యువకుడిలో గతవారం ఈ వ్యాధి నిర్ధరణ అయినట్లు కేంద్ర ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. కేరళలోని మలప్పురానికి చెందిన 38 ఏళ్ల వ్యక్తి యుఎఇ నుంచి ఇటీవల వచ్చాడు. అతడిలో ఎంపాక్స్ లక్షణాలు కనిపించడంతో వైద్య పరీక్షలు నిర్వహించగా క్లేడ్ 1గా నిర్ధరణ అయ్యింది. ప్రస్తుతం అతడి ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉన్నట్లు ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి.

కోలుకున్న 'క్లేడ్ 2' బాధితుడు..

ఈ నెల 9న దేశంలో తొలి మంకీపాక్స్ కేసు నమోదైంది. విదేశాల నుంచి వచ్చిన ఓ యువకుడి నమూనాలు పరీక్షించగా.. అది పశ్చిమ ఆఫ్రికాలో వ్యాప్తిలో ఉన్న క్లేడ్-2 రకంగా నిర్ధరించారు. దీని తీవ్రత తక్కువగా ఉన్నట్లు వైద్యులు పేర్కొన్నారు. దాదాపు రెండు వారాల పాటు దిల్లీలోని ఎల్ఎన్‌జెపి ఆసుపత్రిలో చికిత్స పొందిన బాధితుడు ఈ నెల 21న డిశ్చార్జి అయినట్లు అధికారులు వెల్లడించారు.

మంకీపాక్స్.. డెన్మార్క్‌లో పరిశోధన కోసం తెప్పించిన కోతుల్లో 1958లో తొలిసారి వెలుగు చూసింది. అనంతరం 1970లో మానవుల్లో గుర్తించారు.

ఫిరాయింపు ఎమ్మెల్యేలు, స్పీకర్‌కు హైకోర్టు నోటీసులు

విచారణ నాలుగు వారాలకు వాయిదా

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలంటూ ప్రజాశాంతి పార్టీ అధ్యక్షులు కేఏ పాల్ వేసిన పిల్‌లో ఫిరాయింపు ఎమ్మెల్యేలు పది మందితోపాటు శాసనసభ స్పీకర్‌కు కూడా హైకోర్టు సోమవారం నోటీసులు జారీ చేసింది. ఫిరాయింపు ఎమ్మెల్యేలు దానం నాగేందర్, బి కృష్ణమోహన్‌రెడ్డి, కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావు, పోచారం శ్రీనివాసరెడ్డి, కాలే యాదయ్య, టి ప్రకాశ్‌గౌడ్, సంజయ్‌కుమార్, మహిపాల్‌రెడ్డి, అరికెపూడి గాంధీలతోపాటు ఇతర ప్రతివాదులైన స్పీకర్‌కు, స్పీకర్ కార్యాలయం, టెన్త్ షెడ్యూల్ ప్రకారం స్పీకర్ అధ్యక్షతన ఉండే ట్రిబ్యునల్, కేంద్ర ఎన్నికల సంఘాలకు నోటీసులు ఇచ్చింది. ఇదే సమయంలో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలు అసెంబ్లీకి హాజరుకాకుండా, జీతభత్యాలు నిలుపుదల చేయాలన్న పాల్ అభ్యర్థనను తిరస్కరించింది. విచారణ నాలుగు వారాలకు వాయిదా వేసింది. పార్టీ ఫిరాయింపుదారులపై అనర్హత వేటు వేయాలంటూ ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ పిటిషన్ దాఖలు చేశారు. ఎమ్మెల్యే దానం నాగేందర్ అయితే కాంగ్రెస్ పార్టీ ఎంపీగా పోటీ చేసి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారన్నారు. బీఆర్ఎస్ నుంచి ఎమ్మెల్యేగా గెలిచిన నాగేందర్ వెంటనే కాంగ్రెస్ పార్టీలో చేరడంతోనే ఆగలేదన్నారు. రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా వ్యవహరించారని తెలిపారు. స్పీకర్ నిర్ణయం తీసుకోకపోవడంతో ఇలాంటి వారంతా అయిదేండ్లు పదవుల్లో కొనసాగే ప్రమాదముందన్నారు.



పాల్ పిల్‌కు గతంలో నెంబర్ కేటాయింపునకు రిజిస్ట్రీ లేవనెత్తిన అభ్యంతరాలను తోసిపుచ్చిన హైకోర్టు విచారణను నాలుగు వారాలకు వాయిదా వేసింది. ఈ మేరకు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధే, జస్టిస్ జె శ్రీనివాస్‌రావు ధర్మాసనం సోమవారం ఆదేశాలు ఇచ్చింది.

మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వలేం

పార్టీ ఇన్ పర్సన్ కేఏ పాల్ వాదిస్తూ, పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై స్పీకర్ నిర్ణయం తీసుకోవడానికి ఒక్కోసారి ఏడాది నుంచి ఐదేండ్ల వరకు పడుతోందనీ, ఈలోగా వాళ్ల పదవీకాలం పూర్తవుతుందని అన్నారు. ప్రతివాదులైన 10 మంది ఎమ్మెల్యేలు అసెంబ్లీకి హాజరుకాకుండా, వాళ్లు చట్టసభలో ఓటు వేయకుండా ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. ఈ మేరకు మధ్యంతర ఉత్తర్వుల జారీకి హైకోర్టు నిరాకరించింది. అలా ఆదేశాలు ఇవ్వలేమని తేల్చిచెప్పింది. స్పీకర్, శాసనసభ కార్యదర్శి, కేంద్ర ఎన్నికల కమిషన్‌తోపాటు 10 మంది ఎమ్మెల్యేలకు నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణ నాలుగు వారాలకు వాయిదా వేసింది.

ఫార్మాసిటీ రైతులకు తాత్కాలిక ఊరట

రంగారెడ్డి జిల్లా యాచారం మండలం మేడిపల్లి గ్రామంలో 'హైదరాబాద్ గ్రీన్ ఫార్మా సిటీ' ఏర్పాటు కోసం భూసేకరణలో నష్టపోయిన రైతులకు తాత్కాలిక ఊరట లభించింది. భూసేకరణలో భాగంగా భూములు కోల్పోయిన రైతులకు రైతు బంధు కల్పించాలంది. రైతులు ప్రభుత్వానికి వారంలోగా వినతి పత్రాలు సమర్పించాలంది. ఆ దరఖాస్తులను పరిశీలించి ఆరు వారాల్లో నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. రైతుబంధుతోపాటు పంట రుణాల మంజూరు విషయాన్ని పరిశీలించాలని కోరింది. ఈ ఉత్తర్వుల అమలుపై ప్రభుత్వంతోపాటు పిటిషనర్లు అఫిడవిట్లను దాఖలు చేయాలని జస్టిస్ లక్ష్మణ్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. విచారణను నెల రోజులకు వాయిదా వేశారు. ఫార్మా సిటీ నిమిత్తం సేకరించిన అవార్డు నోటిఫికేషన్‌ను సింగిల్ జడ్జి రద్దు చేసినందున తమ పేర్లను ధరణిలో నమోదుకు, ఇతర ప్రభుత్వ పథకాల అమలుకు వీలుగా రాష్ట్రానికి ఉత్తర్వులు ఇవ్వాలని రైతులు దాఖలు చేసిన పిటిషన్లను విచారణ తర్వాత పైవిధంగ ఆ ఉత్తర్వులు వెలువడ్డాయి.

దుర్గం చెరువు వద్ద కూల్చివేతలకు బ్రేక్

హైకోర్టు ఉత్తర్వులతో కఠిన చర్యలు తీసుకోమన్న ప్రభుత్వందుర్గం చెరువు పరిధిలో కూల్చివేతలకు బ్రేక్ పడింది. హైదరాబాద్ నగరంలోని దుర్గం చెరువు ఎఫ్‌టీఎల్ నిర్ధారణకు చెందిన పదేండ్లనాటి ప్రాథమిక నోటిఫికేషన్‌పై పిటిషనర్ల అభ్యంతరాలు తిరిగి స్వీకరించాలని చెరువుల రక్షణ కమిటీని హైకోర్టు ఆదేశించింది. పిటిషనర్లు గతంలో అభ్యంతరాలను తెలియజేసిన అభ్యంతరాలను మళ్లీ కమిటీకి అందజేయాలంది. ఆ తర్వాత ఎఫ్‌టీఎల్‌ను కమిటీ నిర్ధారణ చేయాలంది. ఈలోగా కూల్చివేత చర్యలు తీసుకోమన్న ప్రభుత్వ హామీని అమలు చేయాలని ఆదేశించింది. పిటిషనర్లు వచ్చే నెల నాలుగున కమిటీ ఎదుట అన్ని ఆధారాలనూ సమర్పించాలంది.

వాళ్ల అభ్యంతరాలు తెలియజేసిన ఆరు వారాల్లోగా కమిటీ ఎఫ్‌టీఎల్‌కు సంబంధించి నిర్ణయం తీసుకోవాలంది. ఇదంతా అయ్యే వరకు కూల్చివేతలకు సంబంధించి కఠిన చర్యలు తీసుకోబోమన్న ప్రభుత్వ హామీని అమలు చేయాలంది. శేరిలింగంపల్లి మండలం గుట్టలబేగంపేట గ్రామం సర్వే నెంబర్ 47లో దుర్గం చెరువు ఎఫ్‌టీఎల్‌లో నిర్మాణాలను కూల్చివేస్తామన్న నోటీసులను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై విచారణను ముగిస్తున్నట్టు హైకోర్టు చీఫ్ జస్టిస్ ఆలోక్ అరాధే, జస్టిస్ జె శ్రీనివాసరావులతో కూడిన ధర్మాసనం డివిజన్ బెంచ్ సోమవారం ప్రకటించింది. పై ఉత్తర్వులను అమలు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది.

పోక్సో కేసులో నిందితుడికి మూడేండ్ల జైలు శిక్ష



నవతెలంగాణ -నాగోల్

నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన పోక్సో కేసులో నిందితుడికి మూడేండ్ల కఠిన కారాగార శిక్ష, ఐదువేల జరిమానాను విధించారు. నాగోల్ పోలీస్‌స్టేషన్ ఎస్‌హెచ్‌ఓ సుధీర్ కృష్ణ తెలిపిన వివరాల ప్రకారం.. నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని క బాలికను నిత్యం వెంబడించి ప్రేమ పేరుతో వేధించి అసభ్యకరంగా ప్రవర్తించిన సంఘటనలో క్రైమ్ నెంబర్స్ 276 బై 2020 కేసులో మేడ్చల్ జిల్లా ఉప్పల్ మండలం నాగోల్ పాత గ్రామానికి చెందిన మైనం కుమార్ అనే నిందితునిపై పోక్సో కింద కేసు నమోదైంది. ఈ మేరకు రంగారెడ్డి జిల్లా ఎల్బీనగర్ లో గౌరవ ఫాస్ట్ ట్రాక్ ప్రత్యేక న్యాయమూర్తి విచారించి నిందితుడిని దోషిగా నిర్ధారించారు. మూడేండ్ల కఠిన కారాగార శిక్ష, రూ. 5 వేల జరిమానా అందించేలా శిక్ష విధించారు.

అనారోగ్యంతో బాధపడుతూ వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ- నాగోల్

అనారోగ్యంతో బాధపడుతూ ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన సోమవారం నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. నాగోల్ ఎస్‌ఐ శివ నాగ ప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం.. కొమరం భీం జిల్లా ఆసిఫాబాద్ కు చెందిన పాడిశెట్టి శ్రీనివాస్ (49) తన భార్య పిల్లలతో సాయి నగర్ కాలనీ రోడ్ నెంబర్ 4లో గత మూడేండ్లుగా నివసిస్తున్నాడు. గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న శ్రీనివాస్ ఈ నెల 22న సాయంత్రం 7 గంటల ప్రాంతంలో బెడ్ రూమ్ లోకి వెళ్లి తలుపులు వేసుకున్నాడు. భార్య ఎంత తలుపు కొట్టినా తీయలేదు. వెంటనే స్థానికుల సాయంతో తలుపులను పగులు కొట్టి చూడగా చీరతో ఫ్యాన్‌కు ఉరివేసుకొని కనిపించాడు. వెంటనే కామినేని ఆస్పత్రికి తరలించగా అక్కడ డ్యూటీ డాక్టర్ పరీక్షించి అతను మృతి చెందినట్టు తెలిపారు. తన భర్త మరణంపై ఎవరిపైనా అనుమానం లేదని భార్య పోలిశెట్టి సునీత తెలిపింది. మృతురాలి భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

దుర్వాసనతో పొంగిపొర్లుతున్న మురుగునీరు





- పట్టించుకోని అధికారులు
- ఇబ్బందులు పడుతున్న స్థానికులు

నవతెలంగాణ-చంపాపేట్

ఎల్బీనగర్ నియోజకవర్గం చంపాపేట్ డివిజన్ పరిధిలోని దుర్గ భవాని నగర్ కాలనీ వద్ద డ్రయినేజీ పొంగి పొర్లుతుండడంమతో రోడ్డు పొడవునా దుర్వాసనతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. సాగర్ రింగ్ రోడ్డు సైదాబాద్ మండలం వెళ్ళే రోడ్డు రావడంతో కాలనీ నుంచి వచ్చే పాదాచర్లు, వాహన దారులు, బ్యాంకుకు వచ్చే కస్టమర్లు, విద్యార్థులు దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నారు.

15 రోజుల తరబడి డ్రయినేజీ మురికి నీరు పొర్లు తున్నా అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శలు సర్వత్రా వినిపిస్తున్నాయి. డ్రయినేజీ సమస్యపై అనేక సార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకున్న దాఖలాలు లేవని బస్తి వాసులు ఆరోపిస్తున్నారు. వాటర్ వర్కర్స్ పరిధిలోని ఆయా ప్రాంతాలలో నిత్యం డ్రయినేజీ మురుగునీరు రోడ్డుపై పొంగి పొర్లుతూ ప్రవహిస్తున్నది. ప్రతిరోజు ధోబి ఘాట్ చౌరస్తా, సంతోష్ నగర్, ఐఎస్ సదన్, మాదన్న పేట్, సైదాబాద్, మలక్ పేట, కోటి, మహాత్మా గాంధీ బస్ స్టేషన్‌కు ప్రయాణికులు వేల సంఖ్యలో ప్రయాణిస్తుంటారు. ఇకపోతే సమీపంలో ఉన్న పాఠశాలలు దేవాలయాలు, చర్చిలకు వెళ్తుంటారు. దాంతో వారు ఇబ్బందులకు గురవుతున్నారు. ఎప్పుడు చూసినా అధికారులు సిబ్బంది అందుబాటులో ఉండటం లేదని దీంతో ఎవరికి ఫిర్యాదు చేయాలో అయోమయంగా ఉందని ప్రజలు అంటున్నారు. కింది స్థాయి సిబ్బంది తమకు ఏమీ తెలియదని తప్పించుకుంటున్నారని పలువురు స్థానికులు ఆరోపిస్తున్నారు వర్షాలు కురిస్తే వరదనీటితో పొంగిపొర్లి డ్రయినేజీ మ్యాన్ హెూల్ మూతలు సైతం పోతాయని అలాంటి సమయములలో రాకపోకలు సాగించడానికి భయాందోళనలకు గురవుతున్నామని వాహనదారులు వాపోతున్నారు. ప్రమాదాలు జరిగినప్పుడు స్పందించి తూతూమంత్రంగా చర్యలు చేపడుతున్నారని, ప్రాణాలు పోతే తప్ప వాటర్ వర్కర్స్ అధికారులకు పట్టదా అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ప్రస్తుతం ఈ మార్గంలో రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్నాయి. డ్రయినేజీ పొంగి పొర్లుతున్నడంతో పనులు నిలిచిపోయాయి. వెంటనే సమస్యలు పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని స్థానికులు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికైనా వాటర్ వర్కర్స్ అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని పొంగి పొర్లుతున్న డ్రయినేజీ సమస్య పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆయా ప్రాంతాల వాసులు కోరుతున్నారు.

ప్రజావాణికి వెల్లువెత్తిన విజ్ఞప్తులు

- జీహెచ్ఎంసీ పరిధిలో ప్రజావాణిలో 164 అర్జీలు
- సత్వర పరిష్కారం పై దృష్టి సారించాలి : కమిషనర్ ఆమ్రపాలి కాట



నవతెలంగాణ-సిటీబ్యూరో

ప్రజావాణిలో వచ్చిన విజ్ఞప్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించడంపై ఆయా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి కాట అధికారులకు ఆదేశించారు. జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి వివిధ సమస్యల పరిష్కారానికి నగరం నలు మూలల నుండి ప్రజలు వచ్చారు. కమిషనర్ ఆమ్రపాలి కాట విజ్ఞప్తులను స్వీకరించారు. ఆయా అర్జీలను సంబంధిత అధికారులకు అందజేసి వెంటనే చర్యలు తీసుకొని పరిష్కరించాలని సూచించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ జాప్యం లేకుండా ప్రజావాణిలో వచ్చిన విన్నపాలపై దృష్టి సారించి సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని ఆయా విభాగాల అధికారులకు సూచించారు. ఫోన్ ఇన్ ప్రోగ్రాం ద్వారా 7 విన్నపాలు రాగా సంబంధిత అధికారులకు పరిష్కారానికి పంపారు. జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో 72 విన్నపాలు రాగా అందులో టౌన్ ప్లానింగ్ 48, హౌసింగ్ 6, రెవెన్యూ 5, ఎఫ్.ఏ 4, హెల్త్ 3, ఎస్టేట్ 2, ఎల్.డబ్ల్యూ.ఎస్, ఎలక్ట్రికల్, సి.ఈ మెయింటెనెన్స్, వెటర్నరీ విభాగాలకు ఒకటి చొప్పున విన్నపాలు వచ్చాయి. జీహెచ్ఎంసీ పరిధిలోని ఆరు జోన్లలో మొత్తం 92 అర్జీలు వచ్చాయి. అందులో కూకట్ పల్లి జోన్‌లో 54, ఎల్బీనగర్ జోన్‌లో 14, సికింద్రాబాద్ జోన్‌లో 11, శేరిలింగంపల్లి జోన్‌లో 09, చార్మినార్ జోన్‌లో 3, ఖైరతాబాద్ జోన్‌లో ఒక అర్జీలు వచ్చాయని తెలిపారు. అడిషనల్ కమిషనర్లు నళిని పద్మావతి, వేణుగోపాల్ రెడ్డి, సత్యనారాయణ, యాదగిరి రావు, పంకజ, సీసీపీ శ్రీనివాస్, అడిషనల్ సీసీపీ ప్రదీప్ కుమార్, జాయింట్ కమిషనర్ మహేష్ కులకర్ణి, ఆయా విభాగాల అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

అధికారులు అప్రమత్తంగా ఉండాలి

- జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి కాట

నవతెలంగాణ-సిటీబ్యూరో

నగరంలో పలు ప్రాంతాల్లో వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని కమిషనర్ ఆమ్రపాలి కాట అధికారులను ఆదేశించారు. మాన్సూన్ ఎమర్జెన్సీ బృందాలను అప్రమత్తం చేసి వాటర్ లాగింగ్ పాయింట్‌ల వద్ద నిలిచిన నీరును వెంటనే తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నిలిచిన వరద నీరులో మ్యాన్ హెూల్స్ ఓపెన్ చేయకూడదన్నారు. రహదారులపై వెళ్లే పాదాచారాలు, ద్విచక్ర వాహన దారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వర్షాల నేపథ్యంలో నగరవాసులు ఇంటి వద్దనే ఉండాలని, అత్యవసరం ఉంటేనే బయటకు వెళ్లాలని సూచించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఏదైనా అత్యవసరమైన పక్షంలో జీహెచ్ఎంసీ హెల్ప్ లైన్ సంప్రదించాలని కమిషనర్ సూచించారు.

ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలి



- సీపీఐ(ఎం) రంగారెడ్డి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం చంద్రమోహన్

నవతెలంగాణ-నాగోల్

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ఎండగడుతూ ప్రజలకు చేరువ అవ్వాలని సీపీఐ(ఎం) నాయకులు రంగారెడ్డి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం చంద్రమోహన్ సూచించారు. సోమవారం నాగోల్‌లో జరిగిన పార్టీ న్యూ నాగోల్ శాఖ సమావేశానికి పార్టీ సరూర్‌నగర్ సర్కిల్ కార్యదర్శి సిహెచ్ వెంకన్న, భవన నిర్మాణ కార్మిక సంఘం(సీఐటీయూ) రంగారెడ్డి జిల్లా కోశాధికారి జి.చైతన్య, సీఐటీయూ సరూర్‌నగర్ సర్కిల్ కన్వీనర్ ఎం వీరయ్యలు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ న్యూ నాగోల్ శాఖ కార్యదర్శిగా ఎండీ లతీఫ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

అనంతరం సమావేశాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీలు అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై ఎప్పటికప్పుడు ఉద్యమిస్తూ ప్రజల పక్షాన నిలిచి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల విధానాలతో అన్ని వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. వాటిపై దృష్టిని సారించి ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రతి సీపీఐ(ఎం) కార్యకర్త ప్రజలకు చేరువ కావాలన్నారు. ఒక వైపు రైతులు కర్షక కార్మికులు ప్రభుత్వాల నుంచి అందాల్సిన రాయితీలు అందకపోవడంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని , అదే విధంగా నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటడంతో సామాన్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సామాన్య ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై దృష్టిని సారించి వాటి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. లేని పక్షంలో ప్రజాగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. ఈ సమావేశంలో కమిటీ సభ్యులు ఎండీ రహమత్, టీ బాలస్వామి, జె రామస్వామి, ఏ శేఖర్, ఎం మల్లేష్, బి బాలగౌడ్, కె చంద్రయ్య బాలు తదితరులున్నారు.

పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత

- కమిషనర్ ఎస్ రవీందర్ రెడ్డి.



నవతెలంగాణ-పెద్ద అంబర్ పేట్

పెద్ద అంబర్ పేట్ పురపాలక సంఘ పరిధిలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాల విద్యార్థులకు స్వచ్ఛతా హీ సేవ పై అవగాహన కార్యక్రమం, ప్రతిజ్ఞ, మానవ హారం, తడి, పొడి హానికర చెత్తను వేరుచేసి మునిసిపల్ చెత్త తరలించు వాహనాలకు ఇచ్చే దాని గురించి అవగాహన కార్యక్రమం సోమవారం నిర్వహించారు. కల్వంచ 10వ వార్డు నందు గురుకుల కళాశాల నందు విద్యార్థులచే స్వచ్ఛతా హీ సేవ పై అవగాహన కార్యక్రమం, ప్రతిజ్ఞ, మానవ హారం, గురుకుల కళాశాల నందు విద్యార్థులు, పురపాలక సిబ్బందిచే ఒక గంట శ్రమదానం నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ ఎస్.రవీందర్ రెడ్డి, 6వ వార్డ్ కౌన్సిలర్ పసుల రాజేందర్, 10వ వార్డ్ కౌన్సిలర్ సామ దీపికా రెడ్డి, జెడ్పీహెచ్ఎస్ పాఠశాల హెడ్ మాస్టర్, గురుకుల కళాశాల యాజమాన్యం, సానిటరి ఇన్స్పెక్టర్, ఎన్విరాన్మెంట్ ఇంజినీర్, సానిటరి జవాన్లు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో హిందీ దివస్ వేడుకలు

నవతెలంగాణ-హయత్ నగర్

హయత్ నగర్ లో ఉన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయకవి రాంధారి సింగ్ దినకర్ జయంతితో పాటు హిందీ దివస్‌ను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డా. కె. జ్యోత్స్న ప్రభ కబీర్ దోహాలలో ఒకదాన్ని చదివి, ఈ దోహాల నుండి జీవిత పాఠాలు ఎలా నేర్చుకోవచ్చో వివరించారు. డా. అపర్ణాచతుర్వేది విద్యార్థులకు హిందీ దివస్ ఎలా, ఎప్పుడు వచ్చిందనే విషయంపై అవగాహన కల్పించారు. బీఏ మొదటి సంవత్సరం విద్యార్థిని సౌజన్య ఆధునిక్ యుగ్ కీ మీరా మహాదేవివర్మగా, బీకాం మొదటి సంవత్సరం విద్యార్థిని సంజన మీరాబాయిగా వేషం ధరించి నటించారు. విద్యార్థులు నినాదాలు రాయడం, పోస్టర్ తయారీలో పాల్గొన్నారు. బీకాం మొదటి సంవత్సరం విద్యార్థులు నిషాశర్మ పోస్టర్ మేకింగ్‌లో మొదటి బహుమతిని గెలుచుకోగా మొహమ్మద్ హిందీ దివస్ ప్రాముఖ్యత గురించి, రాంధారి సింగ్ దినకర్ గురించి క్లుప్తంగా పరిచయం చేశాడు. ఆయేషా ముస్కాన్ యాంకరింగ్ చేశారు. ఇతర విద్యార్థులు, అధ్యాపకులు వారి కోసం ఏర్పాటు చేసిన వినోద కార్యక్రమాలలో పాల్గొని బహుమతులు గెలుచుకున్నారు.

రంగనాయకుల కాలనీలో స్వచ్ఛత హి సేవా



నవతెలంగాణ-బడంగ్ పేట్

శంషాబాద్ మండలంలో గల జిమ్స్ మెడికల్ కాలేజ్, హాస్పిటల్ ఎన్ఎస్ఎస్ విభాగం వారి ఆధ్వర్యంలో బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న మామిడి పల్లిలోని రంగనాయకుల కాలనీ 12వ డివిజన్‌లో కార్పొరేటర్ పవన్ కుమార్ యాదవ్ సహకారంతో స్వచ్ఛత హి సేవా కార్యక్రమం నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ సమన్వయ కర్త డా.. విరాజ్ కుమార్ పర్యవేక్షణలో.. స్వచ్ఛత హి సేవ అవగాహన ర్యాలీ, పరిసరాల పరిశుభ్రత, మొక్కలు నాటడం, పారిశుధ్య కార్మికులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి వారికి ఉచితంగా మందులను పంపిణీ చేశారు.ో జిమ్స్ కళాశాల వైద్యులు డా.. కల్పవల్లి, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, పారిశుధ్య కార్మికులు, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతకే స్వచ్ఛత హి సేవా



- డిప్యూటీ సీఈఓ హరిసింగ్

నవతెలంగాణ-బడంగ్‌పేట్

పరిసరాల పరిశుభ్రత కోసమే రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛత హి సేవా కార్యక్రమాలను నిర్వహించటం జరుగుతుందని తెలంగాణ డిప్యూటీ సీఈఓ హరిసింగ్ అన్నారు. సోమవారం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా సోమవారం బాలాపూర్ మండల తహశీల్దార్ కార్యాలయంలో మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్లు,తహశీల్దార్లకు ప్రత్యేక సమావేశం నిర్వహించి వారితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా సీజనల్ వ్యాధులతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారనే ఉద్దేశంతో ప్రభుత్వం స్వచ్ఛత హి సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నదని తెలిపారు. ప్రజలందరికీ పరిసరాల పరిశుభ్రత పరిరక్షణ అవగాహన కల్పించి ఈ కార్యక్రమంలో ప్రజలను భాగస్వాములను చేయాలని తెలిపారు.శానిటేషన్ సిబ్బంది రోడ్లకు ఇరువైపుల చెత్త చెదారంను తీయటంతో పాటు కాలనీల్లో డ్రైనేజీలను శుభ్రం చేసి తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ జి రఘు, బాలాపూర్ మండల తహశీల్దార్ ఇంద్రదేవి, జల్ పల్లి కమిషనర్ ఏ.వాణిరెడ్డి,మీర్ పేట్ కమిషనర్ రవీందర్, సరూర్ నగర్ మండల తహశీల్దార్ పి వేణుగోపాల్, మహేశ్వరం మండలం తహశీల్దార్ సైదులు, సానిటరీ ఇన్‌స్పెక్టర్ వి. యాదగిరి, బాలాపూర్ డిప్యూటీ తహసీల్దార్ మణిపాల్ రెడ్డి మున్సిపల్ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పీడీఎస్‌యూ 50 వసంతాల స్వర్ణోత్సవ సభ పోస్టర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-బడంగ్‌పేట్

బాలాపూర్ పీవైఎల్ నాయకులు బలమైన విప్లవ విద్యార్థి ఉద్యమాలను నిర్మించాలని నవ సమాజ నిర్మాణం కోసం పోరాడాలని పీడీఎస్‌యు పూర్వ విద్యార్థి కొల్లూర్ భీమేష్ పిలుపునిచ్చారు.ఆదివారం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న బాలాపూర్ పీవైఎల్ నాయకులు పీడీఎస్ యు 50 వసంతాల స్వర్ణోత్సవ సభల పోస్టర్స్ ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోట్ల మందిలో చలనాన్ని అందించి పోరు బాటలో నడిచిన సంస్థ పీడీఎస్‌యూ అన్నారు. ఉద్యమాల గడ్డ ఉస్మానియా యూనివర్సిటీ జార్జిరెడ్డి రక్తంతో తడిసిన బిగి పిడికిలి త్యాగాల చరిత్రతో ఉద్యమాన్ని ఉధృతం చేసిన కోట్లాది విద్యార్థులకు మార్గదర్శి అయ్యిందన్నారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రెసివ్ యూత్ లీగ్ బాలాపూర్ కమిటీ సభ్యులు, అధ్యక్ష కార్యదర్శులు, కారేమొల రాకేష్, కొల్లూర్ భీమేష్, సభ్యులు శంకర్, మహేష్, చాగంటి ప్రవీణ్, నరేందర్, ప్రవీణ్ జగదీష్, వసంత్, అరుణ్, తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ - హస్తినాపురం

హస్తినాపురం డివిజన్ పరిధిలోని విశ్వేశ్వరయ్య కాలనీ కమ్యూనిటీ హాల్ లో రంగారెడ్డి జిల్లా ఇబ్రహీం పట్నం ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఎస్.ఎస్.సి (1982- 83) బ్యాచ్‌కు చెందిన విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ బ్యాచ్‌లో కొంత మంది మిత్రులు భౌతికంగా మన మధ్య లేకపోవడం బాధాకరమని అన్నారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులు నారాయణరెడ్డి, గున్నయ్య, మల్లారెడ్డి, అనంతయ్య, నారాయణ,మల్లయ్యలను ఘనంగా సత్కరించినట్టు కార్యక్రమ నిర్వాహకులు మంకాల శేఖర్ రెడ్డి తెలిపారు.కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో సహకరించిన తమ మిత్రులు పి నగేష్, సి యాదగిరి, మస్కు సామ్యూల్, అశోక్, డి లక్ష్మయ్య,ఏ చంద్రయ్య, శివకుమార్,టి వెంకటేష్ గౌడ్,కే నాగేందర్, ఎం.కరుణాకర్ రెడ్డి, పి.శ్రీనివాస్ లకు శేఖర్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో తమ బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు పాల్గొన్నట్టు నిర్వాహకులు తెలిపారు.

జలమయమైన మారుతి నగర్



నవతెలంగాణ-కొత్తపేట

మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు మారుతి నగర్ జలమయమైంది. రోడ్లు, లోతట్టు ప్రాంతాలు మొత్తం నిండిపోయాయి. ఈ వర్షాలకు చిరు వ్యాపారులు బాగా నష్టపోతున్నారు. వర్షం కురియడంతో రోడ్లు మొత్తం కమ్మేసి ట్రాఫిక్ జామై వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు. డ్రయినేజీలు ఉప్పొంగుతున్నాయి. మరిన్ని వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించడంతో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు అవసరమైతే తప్ప ప్రజలు బయటకి రాకూడదని వాతావరణ శాఖ సూచించింది.

పలువురు ప్రముఖులను కలిసిన మార్కెట్ కమిటీ బృందం

నవతెలంగాణ-అబ్దుల్లాపూర్ మెట్



రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, శాసనమండలి సభ్యులు, మాజీ మంత్రి పట్నం మహేందర్ రెడ్డి, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డిలను గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ చైర్మెన్ చిలుక మధుసూదన్ రెడ్డి, వైస్ చైర్మెన్ సిహెచ్ భాస్కరాచారి నేతృత్వంలో మార్కెట్ కమిటీ బృందం సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. అలాగే పట్నం మహేందర్ రెడ్డికి హార్థిక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రముఖులను కలిసిన వారిలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు అంజయ్య, మేకం లక్ష్మీ మచ్చేందర్ రెడ్డి, రఘుపతి రెడ్డి, గణేష్ నాయక్, బండి మధుసూదన్ రావు, నర్సింహ, నవరాజ్, గోవర్ధన్ రెడ్డి,వెంకట్ గుప్తా, ఇబ్రహీం తదితరులున్నారు.

అంతర్జాతీయ మానవ హక్కులు, సామాజిక న్యాయ సంస్థ ఉపాధ్యక్షులుగా మహమ్మద్ భాషారాత్ అల్లాహ్



నవతెలంగాణ-చంపాపేట్

అంతర్జాతీయ మానవ హక్కులు,సామాజిక న్యాయంసంస్థ ఉపాధ్యక్షులుగా, లీగల్ అడ్వైజర్ గా మహమ్మద్ భాషారాత్ అల్లాహ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు గా మహమ్మద్ మజీద్, రాష్ట్ర జనరల్ సెక్రెటరీ నర్సింగ్ రావు ఎన్నికయ్యారు. మొగల్ పురా డివిజన్ పరిధిలోని అంతర్జా తీయ ఫౌండర్ అధ్యక్షులు నిరాజ్ సింగ్ ఆదేశం మేరకు ఐడీ కార్డ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ సమాజ సేవలో ముందుంటానన్నారు. ఈ మేరకు వారు ఫౌండర్ చైర్మన్ నిరాజ్ సింగ్ కు ప్రత్యేక మిలాద్ - ఉన్-నబీ, వినాయక చవితి, నవరాత్రి దసరా శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి నిరుపేదకు అండగా ఉండి సమాజసేవలో యువ త ముందుకు రావాలని కోరారు. రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డికు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. స్థానిక సమస్యలు ఏమైనా ఉంటే తమ దృష్టికి తీసుకు రావాలని ప్రజలకు కోరారు. అనంతరం అంతర్జాతీయ, జాతీయ, రాష్ట్ర సంఘం ప్రతినిధులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. పెద్దలు, అభిమానులు, యువత తదితరులు పాల్గొన్నారు

72 కుటుంబాలకు 'డబుల్' ఇండ్లు కేటాయించాలి

- సీపీఐ(ఎం) డివిజన్ కార్యదర్శి ఏ కృష్ణ నాయక్



నవతెలంగాణ-చంపాపేట్

బండ్లగూడ మండలం జంగంమేట్ డివిజన్ ఎంసీహెచ్ క్వార్టర్స్‌లో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు 72 కుటుంబాలకు వెంటనే అలాట్మెంట్ చేయాలని హైదరాబాద్ అదనపు కలెక్టర్ కధిరవన్‌ను సీపీఐ(ఎం) డివిజన్ కార్యదర్శి ఏ కృష్ణ నాయక్ కోరారు. సోమవారం ప్రజావాణిలో అదనపు కలెక్టర్‌ను ఆయన కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలు నివాసం ఉన్న స్థలాన్ని తీసుకొని డబుల్ బెడ్ రూమ్ ఇల్లు 16 నెలలో కట్టిస్తాం అని ఆశ కలిగించి 10 సంవత్సరాలు కావస్తున్నా ఇప్పటికి కేటాయించలేదని ఆరోపించారు. అధికారులు చుట్టూ తిప్పుతున్న పరిస్థితి ఉందన్నారు. కనీసం ఇప్పటికైనా 72 కుటుంబాలకు అలాట్మెంట్ చేసి పేదలకు న్యాయం చేయాలని కోరారు. అదపు కలెక్టర్ సానుకూలంగా స్పందించారని, ఇండ్లను అలాట్‌మెంట్ చేస్తామని తెలిపారన్నారు. ఇప్పటికే అధికారులు నిర్లక్ష్యం వల్ల పేద ప్రజలకు అన్యాయం జరిగిందని ఇప్పటికైనా న్యాయం చేసే విధంగా హైదరాబాద్ జిల్లా రెవిన్యూ, జీహెచ్ఎంసీ అధికారులు చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు కిషన్, రామ్ కుమార్, బాధితుల జగయ్య సంగీత, పార్వతమ్మ, రేణుక తదితరులు పాల్గొన్నారు.

ఆపన్న హస్తం ఫౌండేషన్ సేవలు అభినందనీయం

- టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ ఉప్పల శ్రీనివాస్ గుప్త



నవతెలంగాణ- నాగోల్

ఆపన్నహస్తం ఫౌండేషన్ చేస్తున్న సేవలు అభినందనీయమని టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ అంత ర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త అన్నారు. సోమవారం కర్మన్‌ఘాట్‌లోని శ్రీ లక్ష్మి కన్వెన్షన్‌లో సంపత్ నికిత ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హజారయ్యారు. అనంతరం పేదల కోసం నిర్వాహకులు ఏర్పాటుచేసిన కుట్టు మిషన్లు, చీరలు , నోట్ బుక్స్, స్కాలర్ షిప్స్ మొదలగునవి అందజేశారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ఐవీఎఫ్ అధ్యక్షుడు చింతల రజినీకాంత్ గుప్త, మొగుళ్ళపల్లి ఉపేందర్ ఉప్పల రాజ్య లక్ష్మి, కటకం శ్రీనివాస్, నరేష్ గుప్త, శ్రీధర్, వీరేందర్ తదితరులు పాల్గొన్నారు.



ఇటీవల జరిగిన వంశీ కథల పోటీలో గెలుపొందిన తన కథకు గాన సభ మెయిన్ హాల్ లో జరిగిన కార్యక్రమంలో హై కోర్టు న్యాయమూర్తి జస్టిస్ రాధా రాణి నటుడు తనికెళ్ల భరణి నుంచి అవార్డ్ అంటుకొంటున్న పెద్దూరి వెంకట దాసు
నవతెలంగాణ-కల్చరల్

నటుడు జెన్నీకి రాగ రాగిణి సత్కారం

నవతెలంగాణ-కల్చరల్

ప్రముఖ మహిళా సాంస్కృతిక సేవా సంస్థ రాగ రాగిణి నిర్వహణలో ఈ నెల 25 వ తేదీన(రేపు) లలిత కళా వేదిక పై ప్రఖ్యాత సినీ, టీవి నటుడు జెన్నీకి ఆత్మీయ సత్కారం చేయనున్నట్టు సంస్థ అధ్యక్షులు రమణ కుమారి, కార్యదర్శి సుబ్బు లక్ష్మి తెలిపారు. సోమవారం వారు విలేకరులతో మాట్లాడుతూ విఖ్యాత నటుడు అక్కినేని నాగేశ్వరరావు శత జయంతి వేడుకలు సందర్భంగా జరుగుతున్న కార్యక్రమంలో జెన్నీ గా పేరు పొందిన పోలాప్రగడ జనార్ధన రావు సత్కార కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ రాజకీయ విశ్లేషకుడు జర్నలిస్ట్ విజయ బాబు పాల్గొంటారని, దక్షిణమధ్య రైల్వే విశ్రాంత జనరల్ మేనేజర్ సి రామ కృష్ణ అధ్యక్షత వహిస్తారన్నారు. సామాజిక కార్యకర్త శైలజ గాన సభ అధ్యక్షుడు కళా జనార్ధన మూర్తి పాల్గొంటారని చెప్పారు. జెన్నీ నటుడుగా 400 సినిమాలతో పాటు రేడియో టీవీ లలో 500 ఎపిసోడ్స్ లో నటించారన్నారు. ఆయన నటుడే కాక హాస్య రచయిత కూడా అని, నాటి సన్మాన కార్యక్రమంలో ప్రముఖ గాయని రమణ కుమారి బృందం అక్కినేని సినీ గీతాలు ఆలపిస్తారని తెలిపారు.

నల్ల చెరువును పరిశీలించిన ఎంపీ ఈటల

నవతెలంగాణ-కూకట్‌పల్లి

కూకట్ పల్లి నల్ల చెరువు వద్ద హైడ్రా కూల్చివేతలు సందర్భంగా, కూల్చివేతలను స్థానిక ఎంపీ ఈటల రాజేందర్ తో కలిసి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు సందర్శించారు. అనంతరం ఈటల మాట్లాడుతూ, ప్రజా పాలన అంటే ప్రజలను కాపాడే విధంగా ఉండాలని, ప్రజా వ్యతిరేక విధానాలతో వారిని ఇబ్బంది పెట్టొద్దని సూచించారు. తెలంగాణలోని ఇతర ప్రాంతాల నుండి ఇక్కడికు వలసవచ్చి వడ్డీలకు రుణాలు తెచ్చుకొని చిన్న చిన్న వ్యాపారాలను చేసుకుంటూ జీవనం గడుపుతున్నారన్నారు. కనీస సమయం కూడ ఇవ్వకుండా ఎలాంటి నోటీస్ ఇవ్వకుండ వారికి సంబంధించినటువంటి విలువైన సామాగ్రిని ధ్వంసం చేశారని మండిపడ్డారు. వారికి భవిష్యత్తు లేకుండా చేసినటువంటి చర్య చాలా దుర్మార్గమన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కచ్చితంగా నీకు వారి గోస తలుగుతుందని అన్నారు . బాధితులకు అండగా ఉంటామని, బాధితులకు కంపెన్సేషన్ చెల్లించాలని డిమాండ్ చేశారు.

'భగత్ సింగ్ జయంతిని అధికారికంగా నిర్వహించాలి'



- ఏఐవైఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి తిరుమలై రామన్
- భగత్ సింగ్ 117వ జయంతి గోడ పత్రిక ఆవిష్కరణ

నవతెలంగాణ-హిమాయత్ నగర్

సెప్టెంబర్ 28న భగత్ సింగ్ జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) జాతీయ ప్రధాన కార్యదర్శి తిరుమలై రామన్ డిమాండ్ చేశారు. సమితి ఆధ్వర్యంలో సోమవారం హిమాయత్ నగర్ లోని ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యాలయంలో భగత్ సింగ్ 117వ జయంతి కి సంబంధించిన గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భగత్ సింగ్ జీవితం భారత దేశ యువతకు స్ఫూర్తిదాయకమని, ఇలాంటి మహనీయుని త్యాగాలను నేటి సమాజానికి తెలుపవలసిన బాధ్యత పాలకులపై ఉందన్నారు. భగత్ సింగ్ పేరుతో జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని రూపొందించి, అమలు చేయాలని డిమాండ్ చేశారు. దేశ స్వాతంత్ర్య సముపార్జనే ధ్యేయంగా ప్రాణాలను సైతం లెక్క చేయకుండా పోరాడిన భగత్ సింగ్ స్వాతంత్ర్యం అనంతరం కుల, మతాలకు అతీతంగా ధనిక, పేద తారతమ్యాలు లేని, అవినీతి రహిత సమ సమాజ స్థాపన కలలు కన్నాడన్నారు. ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో భగత్ సింగ్ 117వ జయంతిని పురస్కరించుకుని రాష్ట్ర వ్యాప్తంగా క్రీడోత్సవాలు, వ్యాస రచన, చిత్రలేఖన పోటీలు, సదస్సులు, ర్యాలీలు వంటి కార్యక్రమాలను నిర్వహిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వలీ ఉల్లా ఖాద్రీ, ప్రధాన కార్యదర్శి కె.ధర్మేంద్ర, వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్లకంటి శ్రీకాంత్, ఆఫీస్ బేరర్స్ లింగం రవి, నానబాల రామకృష్ణ, యుగంధర్, సత్యప్రసాద్, శ్రీమాన్, బిజ్జ శ్రీనివాసులు, సమితి సభ్యులు శ్రీను, మాజీద్, మొగిలి లక్ష్మణ్, సూర్య, మానస్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజావాణి



- కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

నవతెలంగాణ-సిటీబ్యూరో

ప్రజా సమస్యల సత్వరమే పరిష్కారం కోసమే ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లోని మీటింగ్ హాల్‌లో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించగా.. వివిధ ప్రాంతాలకు చెందిన 147 మంది అర్జీలు పెట్టుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో 147 అర్జీలు రాగా.. గృహ నిర్మాణ శాఖవి 91, పింఛన్లు 23, భూ సమస్యలు 08, గ్యాస్ సబ్సిడీ 03, ఇతరములు 22 వచ్చాయని కలెక్టర్ తెలిపారు. సంబంధిత శాఖల అధికారులు అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి త్వరగా పరిష్కారం చేయాలని సూచించారు.

ప్రత్యేక అధికారులతో కలెక్టర్ భేటీ

అనంతరం పాఠశాల ప్రత్యేక అధికారులతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక అధికారులకు నిర్దేశించిన లక్ష్యం మేరకు పాఠశాలలను సందర్శించి విద్యార్థుల హాజరు శాతం(ఎఫ్ఆర్ఎస్) పరిశీలించాలన్నారు. నెల కంటే ఎక్కువ రోజులు రాని విద్యార్థుల పేర్లు ఎఫ్ఆర్ఎస్ నుంచి తొలగించాలన్నారు. అన్యువల్ గైడెన్స్ రిజిస్టర్(ఏజీఆర్) రిజిస్టర్‌ను అప్‌డేట్ చేయాలని ఆదేశించారు. పాఠశాలల్లో పిల్లల హాజరు శాతం పెరిగేలా చూడాలని సూచించారు. పాఠశాలను సందర్శించినప్పుడు అమ్మ ఆదర్శ పాఠశాలలో భాగంగా నిర్మించిన పనుల నిర్వహణ సరిగా ఉందా లేదా పరిశీలించాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) పి.కదిరివన్, ఆర్డీవోలు మహిపాల్, దశరథ్ సింగ్, జిల్లా అధికారులు ఆశన్న, పెరికె యాదయ్య, వడ్డెన్న, కోటాజి, రాజేందర్, పవన్ కుమార్, ఇలియాజ్ అహ్మద్, డాక్టర్ వెంకట్, నరసింహారెడ్డి, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు : కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



విధులకు సకాలంలో హాజరై రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. సోమవారం బంజారాహిల్స్ విమలానగర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆస్పత్రిలోని హాజరు పట్టిక పరిశీలించి పర్మినెంట్, తాత్కాలిక సిబ్బంది ఎంతమంది ఉన్నారని అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది ఆలస్యంగా రావడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆస్పత్రికి వచ్చిన రోగులతో మాట్లాడుతూ వైద్య సేవలు సక్రమంగా అందుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన వైద్య సిబ్బంది సూపర్‌వైజర్ స్టాఫ్(పబ్లిక్ హెల్త్ నర్స్) విజయలక్ష్మి, ఏఎన్ఎంలు నాగలక్ష్మి, పార్వతిలకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని కలెక్టర్ ఆదేశించారు. వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలని, విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఆస్పత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, రోగుల పట్ల స్నేహపూర్వకంగా వ్యవహరించాలన్నారు. ఆస్పత్రిలో ఏ ఏ టెస్టులు చేస్తున్నారని, ప్రతిరోజు ఎన్ని బ్లడ్ శాంపుల్స్ సేకరిస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆస్పత్రిలోని ఫార్మసీ కేంద్రం సందర్శించి మందులను పరిశీలించారు. ఆస్పత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నాగ కార్తీక్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

'బీజేపీ, ఎంఐఎం పార్టీలు నాణానికి బొమ్మ, బొరుసు లాంటివి'

- పరస్పర ఆరోపణలు గుప్పిచ్చుకుని రాజకీయ లబ్ధి పొందటమే వీరి ఎజెండా
- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఈ.టి.నరసింహ



నవతెలంగాణ-హిమాయత్ నగర్

నిరంతరం ప్రజా సమస్యలను పక్కదారి పట్టించి మత రాజకీయాలు చేస్తూ లబ్ధి పొందాలని బీజేపీ, ఎంఐఎంలు పరస్పర ఆరోపణలు చేసుకుంటున్నాయని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఈ.టి.నరసింహ సోమవారం ఒక ప్రకటనలో విమర్శించారు. ఇందులో భాగంగానే కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఎంఐఎం కాలేజీలు ఉగ్రవాదులకు అడ్డాగా మారాయని మాట్లాడుతున్నారన్నారు. నిజంగా ఉగ్రవాదులు ఎక్కడున్నారో వారికి సహాయ సహకారాలు ఎవరు అందిస్తారో ప్రజలకు చెప్పాల్సిన బాధ్యత కేంద్ర హెూం శాఖపై ఉందని, వెంటనే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు. కానీ గత పది సంవత్సరాలుగా అధికారంలో కొనసాగుతున్న బీజేపీ ప్రభుత్వం ప్రతిపక్ష రాజకీయ పార్టీల నాయకులపై సిబిఐ, ఈడి, ఐటి వంటి స్వయం ప్రతిపత్తి అని చెప్పబడుతున్న సంస్థలచే దాడులు చేయించి తమ పార్టీకి అనుకూలంగా లేదంటే బీజేపీలోకి ప్రత్యక్షంగా వారిని చేర్చుకుంటున్నారని ఆరోపించారు.ప్రజల హక్కుల కోసం కేంద్ర ప్రభుత్వం కార్పోరేట్ అనుకూల విధానాలపై ప్రత్యామ్నాయ ఆర్థిక నమూనాతో ముందుకు వస్తున్న వామపక్ష, ప్రజాస్వామ్య మేధావులపై తప్పుడు కేసులు పెట్టి సంవత్సరాల తరబడి జైలులో మగ్గేలా బీజేపీ చేస్తుందన్నారు. కాలం చెల్లిన చట్టాలను విపరీతంగా వాడుతూ రాజకీయ ప్రయోజనాల కోసం ప్రతిపక్ష పార్టీల గొంతులను నొక్కుతున్నారని, ఈ మధ్య కాలంలోనే ముఖ్యమంత్రులను మద్యం కేసులో, మనీలాండరింగ్ కేసులో జైలుకు పంపించిందని, కేసులు విచారణ జరగకుండా అడ్డుపడుతూ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారనే అభిప్రాయంతో సుప్రీంకోర్టు వారికి ఈ మధ్యనే బెయిల్ మంజూరు చేసి విడుదల చేయడం జరిగిందని, ఈ విషయం మరువకూడదని, ప్రతిరోజు ఒకరికొకరు రాజకీయ శత్రువులుగా బీజేపీ, ఎంఐఎంలు ప్రకటించుకుంటాయని, ఇదే నిజం ఐతే బీజేపీ కేంద్ర ప్రభుత్వం ఎంఐఎం పార్టీకి సంబంధించిన వారు అనేక తప్పుడు మార్గాల ద్వారా వేలాది కోట్ల రూపాయలు వ్యాపారం చేస్తున్న వారిపై ఫిర్యాదులు అందిన ఎందుకు పట్టించుకోవడం లేదని ఆయన ప్రశ్నించారు. సీబీఐ, ఐటి, ఈడి దర్యాప్తు సంస్థలు ఎందుకు కేసు నమోదు చేయడం లేదో బీజేపీ సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. అంటే బీజేపీ పార్టీ ఎంఐఎం వాళ్ళ నిజాయితీపరులు సర్టిఫికెట్ ఇవ్వదలుచుకున్నదా? అని ఎద్దేవా చేశారు. హైడ్రా వచ్చిన తర్వాత ఫిర్యాదులు స్వీకరించారని, ఎంఐఎం ఎమ్మెల్యేల అక్రమ నిర్మాణాలు నేలమట్టం చేయడం లేదని, కేంద్ర బీజేపీ ప్రభుత్వం ఎందుకు అక్రమాలకు పాల్పడిన ఎంఐఎం నాయకులను కాపాడుతుందని, ఈ రెండు రాజకీయ పార్టీలు ప్రజలను నిట్ట నిలువునా మతం ఆధారంగా చీల్చి తమ రాజకీయ పబ్బం గడుపుకుంటున్నాయని విమర్శించారు. ఈ రెండు రాజకీయ పార్టీలు ఏనాడూ తమ మతంలో ఉన్న పేద ప్రజల గురించి, నిరుద్యోగుల గురించి, పెరుగుతున్న ధరలు, రైతుల గిట్టుబాటు ధర, శ్రమను నమ్ముకుని బతుకుతున్న కార్మికుల గురించి మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలపై మాట్లాడడం లేదన్నారు.కార్పొరేట్ ఎజెండాను అమలు చేయడంలో భాగంగానే ఉద్దేశపూర్వకంగా ఇలాంటి మత రాజకీయాలు చేస్తున్నారనేది తేటతెల్లమవుతుందన్నారు. అందమైన అబద్దాల పునాదుల మీద విద్వేష రాజకీయాలు చేస్తున్నారని, సోషల్ మీడియాలో తప్పుడు కథనాలు ప్రాచుర్యంలోకి తీసుకురావడం, ప్రజా ఉద్యమాలను బలహీనపరచడం, ప్రజలను తమ దైనందిన సమస్యలపై ఆలోచించకుండా చేస్తున్నారని, నేడు చదువుకున్న యువత వీళ్ల చేస్తున్న కుట్రలు కుతంత్రాలను అర్థం చేసుకుని ప్రజలను అప్రమత్తం చేసి వాస్తవ సమస్యలపై పోరాడేలా అవగాహన కల్పించాల్సిన బాధ్యత ఉందని ఆయన తెలిపారు.

'తెలంగాణ రాష్ట్ర వర్కర్స్ యూనియన్ నూతన రాష్ట్ర కార్యవర్గం ఎన్నిక'

- అధ్యక్షుడిగా కె.జమలయ్య, ప్రధాన కార్యదర్శిగా బి.వెంకటేశం ఏకగ్రీవంగా ఎన్నిక



నవతెలంగాణ-హిమాయత్ నగర్

ఈ నెల 22న కొత్తగూడెం పట్టణంలో జరిగిన తెలంగాణ రాష్ట్ర ఆటో, క్యాబ్, ప్రైవేట్ మోటార్ డ్రైవర్స్, వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) మహా సభలో యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడిగా కె.జమలయ్య, ప్రధాన కార్యదర్శి బి.వెంకటేశం, గౌరవ సలహాదారుడిగా సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, గౌరవ అధ్యక్షుడిగా ఏఐటీయూసీ జాతీయ నాయకులు వి.ఎస్.బోస్, కార్యనిర్వాహక అధ్యక్షుడిగా ఎండి.ఇమ్రాన్, ఉపాధ్యక్షులుగా ఎండి.ఒమర్ ఖాన్, ఎ.బిక్షపతి యాదవ్, ఉప ప్రధాన కార్యదర్శిగా మోహన్ రావు, సహాయ కార్యదర్శులుగా బత్తుల సత్యనారాయణ, బి.తిరుమలేష్ గౌడ్, జి.వెంకటేష్, సి.హెచ్.జంగయ్య, టి.రాములు, కె.చందు యాదవ్, బి.రాజు గౌడ్, పి.నర్సిరెడ్డి, కోశాధికారిగా ఎస్.అశోక్‌తో పాటు 30 మంది రాష్ట్ర సమితి సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు యూనియన్ ప్రధాన కార్యదర్శి బి.వెంకటేశం తెలిపారు. సోమవారం హిమాయత్ నగర్‌లోని ఎస్.సత్యనారాయణరెడ్డి భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రవాణా రంగా కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఈ మహా సభలో చర్చించామని, ముఖ్యంగా రవాణా రంగా కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు, ఆటో, క్యాబ్ డ్రైవర్లకు సంవత్సరానికి రూ.12 వేల ఆర్థిక సహాయం వంటి ఎన్నికల మ్యానిఫెస్టోలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు వెంటనే నెరవేర్చాలని ఈ మహా సభ డిమాండ్ చేసినట్లు తెలిపారు. గ్రేటర్ హైదరాబాద్ నగరంలో కొత్త ఆటో పర్మిట్ల జారీ, ఆటో, క్యాబ్ మీటర్ చార్జీల పెంపు, మహా లక్ష్మి పథకం ద్వారా నష్టపోయిన ఆటో, క్యాబ్ డ్రైవర్లను ఆదుకోవడం వంటి డిమాండ్లపై చర్చించి, పలు తీర్మానాలను ప్రవేశపెట్టిందని, సమస్యల పరిష్కరానికి భవిష్యత్ ఉద్యమ కార్యాచరణను ఈ మహా సభ ద్వారా రూపొందించినట్లు ఆయన తెలిపారు. అనంతరం ఏఐటీయూసీ హైదరాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి కమతం యాదగిరి, ఇతర నేతలు యూనియన్ నూతన రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన బి.వెంకటేశంకు శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు.

భారీ వర్షాల సమయంలో వేగంగా స్పందించేందుకు చర్యలు



- నగర సీపీ సీవీ ఆనంద్ అధ్యక్షతన ప్రత్యేక సమీక్షా సమావేశం
- మున్సిపల్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి దానకిషోర్
- ట్రై పోలీస్ కమిషనర్లు, హైడ్రాతోపాటు జీహెచ్ఎంసీ తదితర కమిషనర్లు

నవతెలంగాణ-సిటీబ్యూరో

హైదరాబాద్ నగరంలో భారీ వర్షాల సమయంలో వేగంగా స్పందించేందుకు అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. దీనిపై అన్ని శాఖల అధికారులతో నగర సీపీ సీవీ ఆనంద్ సమీక్షించారు. ఈ సమావేశంలో జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి, మున్సిపల్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి దానకిషోర్, హెచ్ఎండీఏ, హైడ్రా అధికారులు, రాచకొండ సీపీ సుధీర్‌బాబు, సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతీతోపాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. భారీ వర్షాల సమయంలో పలు ప్రధాన కూడళ్లలో వరదనీరు, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, వాతావరణ శాఖ హెచ్చరికలను అనుసరించి ట్రాఫిక్ మళ్లింపులు చేయడం, నీరు నిలిచే ప్రాంతాల్లో వెంటనే చర్యలు చేపట్టడం వంటి అంశాలపై చర్చించారు. ప్రజలకు వాతావరణ శాఖ హెచ్చరికలు, ట్రాఫిక్ జామ్ అప్‌డేట్ వివరాలను అందించాలని సీపీ అధికారులకు సూచించారు. ట్రాఫిక్ మేనేజ్‌మెంట్‌పై దీర్ఘకాలిక ఫలితాలిచ్చే చర్యలు చేపట్టాలన్నారు. ట్రై-పోలీస్ కమిషనరేట్లు, జీహెచ్ఎంసీ ఇతర విభాగాల ట్రాఫిక్ కమిషనర్లతో కూడిన ఓ ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేయాలని అధికారులు నిర్ణయించారు. ఐటీ కంపెనీలతో అనుసంధానం, ప్రధాన నీటి వనరుల్లో నీటి మట్టాలను పర్యవేక్షించడం, సాంకేతికతను పెంచడం వంటి అంశాలపై అధికారులు చర్చించారు.

సీఆర్పీల సేవలు చాలా కీలకం



- డీఈవో రోహిణీ
- ఎఫ్ఎల్ఎన్, ఎల్ఐపీపై ఒక రోజు శిక్షణ కార్యక్రమం

నవతెలంగాణ-సిటీబ్యూరో

విద్యాశాఖలో కాంప్లెక్స్ రిసోర్స్ పర్సన్స్(సీఆర్పీలు) సేవలు చాలా కీలకమైనవని, క్షేత్రస్థాయిలో వారు సైన్యం లాగా పనిచేస్తున్నారని డీఈవో ఆర్.రోహిణీ కొనియాడారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సోమవారం డీఈవో ఆర్.రోహిణీ జిల్లాలోని సీఆర్పీలకు ఒకరోజు ఓరియేంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎఫ్ఎల్ ఎన్‌కు సంబంధించి ప్రాథమిక దశలో తరగతి వారిగా పిల్లలు సాధించాల్సిన కనీస సామర్థ్యాల (సబెక్టుల వారిగా)పై ఎస్ఆర్పీలు జీవి గుప్తా, శ్రీనాథ్ ఎస్సీఈఆర్టీ ఫ్యాకల్టీలు కె.శ్రీధరాచార్యులు, పీడీఎల్ గణపతి శర్మ, సి.వి హరికృష్ణలు వారికి వివరించారు. ఎఫ్ఎల్ఎన్, ఎల్ఐపీలను ఐదు భాగాలుగా విభజించి సీఆర్పీలకు అవగాహన కల్పించారు. అనంతరం డీఈవో మాట్లాడుతూ విద్యాప్రమాణాలు మెరుగుపర్చుతూ జిల్లాను ఉన్నతస్థాయిలో నిలుపాలనే దృక్పథంతో.. సీఆర్పీలం దరూ సైన్యంలా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా క్వాలిటీ కో-ఆర్డినేటర్ ఉమాదేవీ పర్యవేక్షించారు.

'ఆరోగ్యాన్ని కాపాడుకోవాలంటే శాఖాహారానికి ప్రాధాన్యత ఇవ్వాలి'



- మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్

నవతెలంగాణ-హిమాయత్ నగర్

ఆరోగ్యాన్ని కాపాడుకోవాలంటే శాఖాహారానికి ప్రాధాన్యత ఇవ్వాలని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. సోమవారం హిమాయత్ నగర్‌లో మసలేదార్ ప్యూర్ వెజ్ రెస్టారెంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాఖాహారం వల్ల ఎలాంటి ఆరోగ్య సమస్యలు రావని, ఆరోగ్యవంతంగా ఉంటారన్నారు. అనంతరం రెస్టారెంట్ నిర్వాహకులు జైనిక్, హరీష్, రాకేష్, సుమంత్, ఉదయ్, అన్వేష్ మాట్లాడుతూ హైదరాబాద్‌లో మొట్ట మొదటి బ్రాంచీ హిమాయత్ నగర్ లో ప్రారంభించినట్లు వారు చెప్పారు. బెంగళూరు, వైజాగ్, చెన్నై, చత్తీస్ ఘడ్, రాయపూర్ తదితర ప్రాంతాల్లో బ్రాంచీలు ఉన్నాయని, వినియోగదారులను దృష్టిలో పెట్టుకుని రుచికరమైన శాఖాహారం అందిస్తున్నామని పేర్కొన్నారు. తందూరి, నార్త్ ఇండియన్, పాన్ ఏషియన్, ఇండోనేషియన్, మలేషియన్, సింగపూర్, థాయిలాండ్ వంటి వెజిటేరియన్ ఫుడ్ తమ బ్రాంచీలలో దొరుకుతుందని వారు పేర్కొన్నారు.

నగరంలో దంచికొట్టిన వాన

- ప్రధాన రహదారులన్నీ జలమయం



నవతెలంగాణ-సిటీబ్యూరో

నగరవ్యాప్తంగా సోమవారం సాయంత్రం 6 గంటల ప్రాంతంలో వాన దంచికొట్టింది. నగరంలోని పలు ప్రాంతాల్లో కుండపోత వర్షం కురిసింది. అమీర్‌పేట్, ఎస్సార్ నగర్, పంజాగుట్ట, మాదాపూర్, జూబ్లీహిల్స్, తార్నాక, ఓయూ క్యాంపస్, లాలాపేట్, హబ్సిగూడ, నాచారం, మల్లాపూర్ ఉప్పల్, సైనిక్‌పురి, గాజుల రామారం, అల్వాల్, దిల్‌సుఖ్‌నగర్ సహా తదితర ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. రోడ్లపై వరద నీరు చేరడంతో ప్రధాన రహదారులు చిన్నపాటి చెరువులు, కాలువలను తలపించాయి. రోడ్లపై మోకాళ్లలోతు నీరు నిలిచి పోవడంతో సామాన్య ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఉద్యోగులంతా ఇండ్లకు వెళ్లే సమయం కావడంతో ట్రాఫిక్ జామ్‌లతో ఇబ్బందిపడ్డారు. మెట్రో లైన్లు, స్టేషన్ల కింద వాహనదారులు ఉండిపోయారు. జీహెచ్ఎంసీ, డీఆర్ఎఫ్ బృందాలు రంగంలోకి దిగి వరద నీటిని నాలాల్లోకి మళ్లించారు.



సోమవారం గాజులరామారం డివిజన్ యందమూరి ఎన్క్లేవ్,ద్వారక నగర్ ఫేజ్ -1 కాలనీలో రూ 35 లక్షల నిధులతో చేపడుతున్న సీసీ రోడ్డు పనులను సంబంధిత అధికారులు,ఆయా కాలనీ వాసులతో కలిసి ఎమ్మెల్యే పరిశీలించారు.
నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

బీఆర్ఎస్ త్రీ మెన్ కమిటీతో రాష్ట్ర ప్రభుత్వ అసలు రంగు బయటపడుతుంది

- బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నగేష్ ముదిరాజ్



నవతెలంగాణ - ముషీరాబాద్

బీఆర్ఎస్ త్రీ మెన్ కమిటీతో రాష్ట్ర ప్రభుత్వ అసలు రంగు బయటపడుతుంది అని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నగేష్ ముదిరాజ్ అన్నారు. గాంధీ ఆస్పత్రిలో పరిస్థితిని పరిశీలించేందుకు వెళ్తున్న నాయకులు నగేష్ ముదిరాజును పోలీసులు ముషీరాబాద్‌లో అదుపులోకి తీసుకొని బండ్లగూడ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా నగేష్ ముదిరాజ్ మాట్లాడుతూ... ప్రభుత్వాస్పత్రుల్లో ఉన్న పరిస్థితులను తెలుసుకునేందుకు వెళ్లిన త్రిసభ్య కమిటీ సభ్యులను బీఆర్ఎస్ నియమించింది అన్నారు. నిజంగా ప్రభుత్వం ఏమీ దాచటం లేదంటే బీఆర్ఎస్ నిజ నిర్ధారణ కమిటీని దర్యాప్తు చేయనివ్వండి. కమిటీ నివేదిక ద్వారా ప్రజలు పడుతున్న ఇబ్బందులు ప్రభుత్వానికి తెలుస్తాయి. ప్రజారోగ్యాన్ని మరింత మెరుగుపర్చేందుకు తీసుకోవాల్సిన చర్యల గురించి ప్రభుత్వానికి సూచనలు అందుతాయి అని తెలిపారు. అక్రమ అరెస్టులతో రాష్ట్ర ప్రభుత్వం తమ నియంత పోకడలను ప్రదర్శిస్తుందని తెలిపారు.

మాజీ ఎమ్మెల్యేను కలిసిన ప్రజలు



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

ప్రజా సమస్యలు పరిష్కారంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు చొరవతీసుకోవాలని, అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా చూడాలని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. సోమవారం షాపూర్ నగర్‌లోని తన నివాసం వద్ద పలు బస్తీలు, కాలనీల నుంచి వచ్చిన ప్రజలు నుంచి మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్ వినతులు స్వీకరించారు. అందరి సమస్యలు పరిష్కరిస్తానని మాజీ ఎమ్మెల్యే వారికి భరోసా కల్పించారు. పలువురు పలు ఆహ్వాన పత్రికలు అందజేశారు.



ఉస్మానియా యూనివర్సిటీ ఉద్యమ నాయకుడు, తెలంగాణ రాష్ట్ర తొలి ఎస్సీ కార్పొరేషన్ చైర్మెన్ డాక్టర్ పిడమర్తి రవిని కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి కలిసి శాలువ కప్పి సన్మానించారు. ఆయనను కలిసిన వారిలో ముత్యం వెంకట్ రెడ్డి ఉన్నారు.

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

ఆశా వర్కర్లను కార్మికులుగా గుర్తించాలి

- రూ.26వేల వేతనం ఇవ్వాలి
- రిటైర్మెంట్ బెనిఫిట్స్, పెన్షన్ కల్పించాలి
- తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి ఎం.రేవతి కల్యాణి



నవతెలంగాణ-సిటీబ్యూరో

తమను కార్మికులుగా గుర్తించాలనీ, రూ.26వేల వేతనం ఇవ్వాలనీ, రిటైర్‌మెంట్ బెనిఫిట్స్, పెన్షన్ సౌకర్యం కల్పించాలనీ ఆశాలు డిమాండ్ చేశారు. కేంద్ర ట్రేడ్ యూనియన్ పిలుపు మేరకు సోమవారం కుషాయిగూడలో బ్లాక్ డే సందర్భంగా బ్లాక్ బ్యాడ్జీ ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రేవతి కల్యాణి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఆశా వర్కర్లను కార్మికులుగా గుర్తించడం లేదనీ, వెంటనే గుర్తించాలని డిమాండ్ చేశారు. తమకు ఈఎస్ఐ, పీఎఫ్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. భేటీ పడావో- బేటీ బచావో అనే నినాదాన్ని ప్రతిరోజూ ప్రధానమంత్రి చెబుతున్నారు కానీ ఆశా వర్కర్లను మాత్రం గుర్తించడం లేదన్నారు. మహిళలకు రక్షణ, వేతనాలు ఇవ్వడం లేదన్నారు. వెంటనే ఆశా వర్కర్లపై కేంద్ర ప్రభుత్వం వివక్ష వీడిఓ ఫిక్స్‌డ్ వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో దేశవ్యాప్తంగా ఆశా వర్కర్లు పోరాటానికి సిద్ధమవుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కుషాయిగూడ నాయకులు కవిత, ప్రవీణ, శ్వేత, రేణుక, నీలిమ, తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ సమస్యలు పరిష్కరిస్తాం



- పలు సమస్యలపై అధికారులతో కలిసి ఎమ్మెల్యే గాంధీ పర్యటన

నవతెలంగాణ-కూకట్‌పల్లి

ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని మాధవినగర్ కాలనీలో ఉన్న, పలు సమస్యలు, చేపట్టవలసిన పలు అభివృద్ధి పనులపై జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ విభాగం అధికారులతో కలిసి, పీఏసీ చైర్మెన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, కాలనీలో పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా మాధవి నగర్ కాలనీ వాసులు, కాలనీలో మౌలిక వసతులు కల్పించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా కాలనీలో అంపూర్తిగా మిగిలిపోయిన సీసీ రోడ్డును వేయాలని, డ్రయినేజి సమస్యను పరిష్కరించాలని, మంచి నీటి వ్యవస్థను మెరుగుపర్చాలని ఎమ్మెల్యేను కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మాధవి నగర్ కాలనీ వాసుల విజ్ఞప్తి మేరకు.. ఈ రోజు కాలనీలో పాదయాత్ర చేయడం జరిగిందని, మాధవి నగర్ కాలనీలో నెలకొన్న అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్ల సమస్యను త్వరితగతిన పరిష్కరిస్తామని పేర్కొన్నారు. త్వరలనే సీసీ రోడ్డు ఏర్పాటు చేస్తామని, కాలనీలో అన్ని రకాల మౌలిక వసతులు కల్పించామని, అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్లను అతి త్వరలో చేపట్టి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా సుఖవంతమైన ప్రయాణానికి బాటలు వేస్తామని, అన్ని రోడ్లను దశల వారిగా చెప్పటి పూర్తి స్థాయిలో రోడ్ల నిర్మాణం పనులు చేపట్టి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు. డ్రయినేజీ వ్యవస్థను మెరుగుపరిచి, ప్రధాన రహదారిలో గుంత పడినప్పుడు డ్రయినేజీ పొంగి పొర్లి కాలనీలోకి చేరుతుందని ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నరన్నారు. సమస్యను త్వరలోనే పరిష్కరిస్తామని ఎమ్మెల్యే తెలియచేసారు. మంచి నీటి సరఫరాలో అంతరాయం లేకుండా మెరుగైన మంచినీటి సరఫరా చేయాలని, అవసరమున్న చోట మంచి నీటి సరఫరా సమయం పెంచాలని తెలిపారు. తక్కువ ప్రెజర్‌తో వచ్చే చోట తగు చర్యలు తీసుకోవాలని జలమండలి అధికారులకు సూచించారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూస్తామని ఎమ్మెల్యే అధికారులకు తెలియచేసారు. అదేవిధంగా ఏ చిన్న సమస్య వచ్చిన తన దృష్టికి తీసుకువస్తే తప్పకుండా పరిష్కరిస్తానని, ఎల్లవేళలో మీకు అందుబాటులో ఉంటానని, మీకు అన్ని విధాలుగా అండగా ఉంటానని ఎమ్మెల్యే తెలియచేసారు.

ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఈ.ఈ .గోవర్ధన్ గౌడ్, డి.ఇ.రమేష్, ఏ.ఈ.శ్రావణి, వర్క్ ఇన్‌స్పెక్టర్లు మహాదేవ్, రవి ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, ప్రసాద్, జిల్లా గణేష్, కాశినాథ్ యాదవ్, మాధవి నగర్ కాలనీ వాసులు మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలు పరిష్కరించండి



- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

నవతెలంగాణ-కూకట్‌పల్లి

ప్రజా సమస్యలను తెలుసుకొని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడవలసిన బాధ్యత అధికారులపై ఉందని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. సోమవారం ఉదయం మూసాపేట డివిజన్‌లోని, అవంతి నగర్ తోటలో స్థానికుల సమస్యలపై, అధికారులు, కాలనీవాసులతో కలిసి ఆయన పర్యటించారు. కాలనీలలోని మంచినీటి సమస్య ఎదురవుతుందని, అదేవిధంగా డ్రయినేజీ రోడ్ల సమస్యలు ఎక్కువగా ఉన్నాయని ప్రజలు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాలనీవాసులకు మంచినీళ్లు సరిపోయే విధంగా వాటర్ వర్క్స్ అధికారులు చర్యలు తీసుకోవాలని, అదే విధంగా డ్రయినేజీ, మంచినీటి పైప్ లైన్ కోసం తవ్విన రోడ్లకు మరమ్మతు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలను జారీ చేశారు.

రుణ రాయితీ ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల దరఖాసుల స్వీకరణకు ఆహ్వానం

- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ డి.ప్రశాంత్ కుమార్



నవతెలంగాణ-సిటీబ్యూరో

రాష్ట్ర ఆహార శుద్ధి సంస్థ ఆదేశాల మేరకు జిల్లాలో ప్రధానమంత్రి ఫార్మలైజేషన్ ఆఫ్ మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్, సీని లో భాగంగా 35శాతం రుణ రాయితీతో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు రుణాల మంజూరు కోసం దరఖాస్తులను అర్హత గల అభ్యర్థుల నుంచి ఆహ్వానిస్తున్నట్టు మేడ్చెల్-మల్కాజిరి జిల్లా పరిశ్రమలశాఖ జనరల్ మేనేజర్, పీఎంఎఫ్ఎంఈ జిల్లా నోడల్ అధికారి తెలిపారు. ఈ మేరకు సోమవారం వారు ఒక ప్రకటన విడుదల చేశారు. జిల్లాలోని రైతులు, మహిళలు, నిరుద్యోగ యువత, స్వయం సహాయ సంఘాల సభ్యులు, రైతు ఉత్పత్తిదారుల సంఘాలు, సూక్ష్మ ఆహార పరిశ్రమలు, స్వచంద సంస్థలు, గ్రామీణ యువత ఎవరైనా ఫుడ్ ప్రాసెసింగ్‌లో ఆసక్తి గల వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలని విజ్ఞప్తి చేశారు. దరఖాస్తులను పూర్తి వివరాలతో ఆధార్ కార్డు, పాన్‌కార్డు, బ్యాంకు పాస్ పుస్తకం, కరెంట్ బిల్లు, యూనిట్‌కు సంబంధించిన వివరాలు, దరఖాస్తు కోసం తమ వెబ్‌సైట్ https://pmfme.mofpl.gov.inqT సంప్రదించవచ్చు అని తెలిపారు. జిల్లా ఆహార శుద్ధి పరిశ్రమల డీఆర్‌పీ, డీఎస్ అమర్‌సింగ్ నెంబర్ 9493438347ను సంప్రదించవచ్చు అని తెలిపారు.

అర్హత ప్రమాణాలు

దరఖాస్తుదారు వయస్సు 18 నుంచి 55 ఏండ్ల మధ్య ఉండాలి. దరఖాస్తుదారు గతంలో ఏదైనా ప్రభుత్వ పథకం నుంచి రాయితీ పొంది ఉండకూడదు. ప్రాజెక్ట్ వ్యయంలో 35శాతం వరకు రుణ అనుసంధాన రాయితీ (గరిష్ట రాయితీ పరిమితి రూ.10 లక్షలు), లబ్దిదారుల వాటా కనీసం 10శాతం ఉండాలి. మిగిలినది బ్యాక్ నుంచి రుణం ఇస్తారు.

ఇంజినీరింగ్, ఫార్మసీ కళాశాలలలో ప్లాంటేషన్ డే



నవతెలంగాణ-దుండిగల్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలో గల మర్రి లక్ష్మణ్ రెడ్డి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్ ఫార్మసీ కళాశాలల ఆధ్వర్యంలో.. సోమవారం దుండిగల్ మున్సిపల్ వారి సహకారంతో స్వచ్ఛత హీ సేవ 2024 కార్యక్రమంలో భాగంగా కళాశాల విద్యార్థినిలు ఉపాధ్యాయులు, ఎన్ఎస్-ఎస్, మున్సిపల్ అధికారులుతో కలిసి గండి మైసమ్మ సమీపంలోని డంపింగ్ యార్డ్ వద్ద మొక్కలను నాటే కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో దుండిగల్ మున్సిపల్ కమిషనర్ కే.సత్యనారాయణ రావు ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా దుండిగల్ మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ ఇలాంటి స్వచ్ఛత హై సేవా కార్యక్రమంలో యువకులు విద్యార్థులు పాలుపంచుకొని పరిసరాలను శుభ్రంగా ఉంచడంలో కృషి చేసినందుకు వారికి అభినందనలు తెలియజేశారు. ఇలాంటి కార్యక్రమాలు భవిష్యత్‌లో మరెన్నో విజయవంతంగా చేపట్టాలని మన యొక్క పరిసరాలు శుభ్రత అనేది మన అందరి బాధ్యత అని తెలియజేశారు. మన పరిశుభ్రత మన బాధ్యత అనే నినాదాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు అధ్యాపకులు డాక్టర్ వరలక్ష్మి, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ప్రవళిక ,విజయసింహగౌడ్ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. వారం రోజుల పాటు జరిగే ఇలాంటి కార్యక్రమాల్లో పాలుపంచుకొని పరిశుభ్రతపై ప్రజలకు సమాజానికి అవగాహనపెంపోందిచాలని తెలిపారు. అలాగే ఎన్ఎస్ఎస్ ఎప్పుడు కూడా ముందుండాలని వారు తెలియజేశారు. ఇలాంటి కార్యక్రమాలు విజయవంతంగా చేస్తున్నందుకు కళాశాల డైరెక్టర్ డాక్టర్ శ్రీధర్ ఎన్ఎస్ఎస్ విద్యార్థులను అభినందించారు.



సూరారం నార్త్ సిటీ స్కూల్ నూతన కిట్ జోన్ భవనాన్ని ప్రారంభించిన మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్‌కి పాఠశాల యజమాన్యం పూర్ణ కుంభంతో బ్రాహ్మణులచే వేదమంత్రాలతో ఆహ్వానించారు. అనంతరం విద్యార్థుల నృత్య ప్రదర్శన వీక్షకులకు కనువిందు చేసింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఫౌండర్ రవీందర్, రిటైర్డ్ హెడ్ మస్టర్ ఈశ్వరయ్య, ప్రిన్సిపల్ వెంకటేష్, జిల్లా మాజీ వైస్ ప్రెసిడెంట్ మల్లారెడ్డి, దివాకర్, గిరివర్ధన్ రెడ్డి, వాసు, మహేష్, పలువురు బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

విద్యార్థులు నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలి



- మేడ్చల్ జిల్లా ట్రస్మా అధ్యక్షులు లయన్ కె. రామేశ్వర్ రెడ్డి

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

విద్యార్థి దశ నుంచే విద్యార్థులు నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలని మేడ్చల్ జిల్లా ట్రస్మ అధ్యక్షులు, ఆర్.ఎస్.కె.ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ లయన్ కె.రామేశ్వర్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు సోమవారం కుత్బుల్లాపూర్ సర్కిల్ బాపునగర్‌లోని పాఠశాలలో ఏర్పాటుచేసిన "ఇన్వెస్టర్ సెర్మని"ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నికల ద్వారా మన నాయకులను మనమే ఎన్నుకుంటామని, ఎన్నికలగూర్చి, నాయకుడి గూర్చి, నాయకత్వ లక్షణాల గూర్చి విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం పాఠశాల హెడ్ బాయ్,హెడ్ గర్ల్‌లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ఎన్నికల ద్వారా లీడర్స్‌ని ఎన్నుకున్నారు. హెడ్ బాయ్ సంజయ్,హెడ్ గర్ల్ ప్రీతి,అగ్ని గ్రూప్ లీడర్ మనోజ్, నీరు గ్రూప్ లీడర్ జెస్సికా లతోపాటు మిగిలిన కొన్ని విభాగాలకు ఆయా లీడర్స్‌ను ప్రకటించారు. వారికి బ్యాచ్‌లను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవడం వల్ల భవిష్యత్తులో అన్ని రంగాలలో రాణిస్తారని విద్యార్థులకు సూచించారు. అనంతరం పాఠశాల డైరెక్టర్ కే.అరుణారెడ్డి,లయన్స్ క్లబ్ ప్రతినిధులు శ్రీనివాస్ రెడ్డి, లయన్ బీర్రు ఆంజనేయులు, లయన్ వినోద్ జాదవ్‌లు పాల్గొని నాయకత్వం యొక్క భాధ్యతలను విద్యార్థులకు తెలియచేశారు.

పాఠశాల తరగతి గదులు పునరుద్ధరిస్తాం



- మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్
- నూతన పాఠశాల భవనం కోసం మాజీ ఎమ్మెల్యే కూనకు విజ్ఞప్తి

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట/కుత్బుల్లాపూర్

శిథిలావస్థలో ఉన్న పాఠశాల తరగతి గదులను పునరుద్ధరిస్తామని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ హామీ ఇచ్చారు. సోమవారం రంగారెడ్డినగర్ డివిజన్‌లోని గిరినగర్ ప్రాథమిక పాఠశాల శిథిలావస్థకు చేరిందని ఉపాధ్యాయుల బృందం మాజీ ఎమ్మెల్యే కూనతో మొరపెట్టుకుని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పాఠశాల భవనం పూర్తిగా దెబ్బతిన్నదని గదులు శిథిలావస్థకు చేరాయని ఏ క్షణంలో అయిన కూలిపోయే ప్రమాదం ఉందని పాఠశాల ఉపాధ్యాయులు ఆయనకు వివరించారు. గత పదేండ్ల నుంచి ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. పాఠశాల పై కప్పు నుంచి నీరు కారుతుందని చిన్నపాటి వర్షాలకు కూడా వర్షపు నీరు తరగతి గదుల్లోకి వచ్చి చేరుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాల ప్రాంగణమంత నీటితో గదులంతా బురదతో నిండిపోతుందని వాపోయారు. దాంతో పిల్లలు కిందపడి గాయాల పాలవుతున్నారని వర్షపు మీరు స్తంభించి ఉండడం వల్ల విద్యార్థులు అనారోగ్యానికి గురి అవుతున్నారని కూన దృష్టికి తీసుకువచ్చారు. భవనం ఎప్పుడు కూలుతుందో తెలియక ప్రాణాలు అరి చేతుల్లో పెట్టుకొని విద్య బోధన చేయాల్సిన దుస్థితి ఏర్పడిందని ఉపాధ్యాయులు ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే స్పందించిన ఆయన ఈ సమస్యపై ఎంఈఓతో మాట్లాడి త్వరితగతిన నూతన భవనం నిర్మాణం అయ్యేలా చర్యలు చేపట్టాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పాఠశాలల అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయ ప్రకాష్, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు అఫ్జల్, పాఠశాల విద్య కమిటీ చైర్మెన్ శ్యామల, మోతే శ్రీనివాస్, సాయికుమారి, వసుంధర, రాకేష్ పాల్గొన్నారు.

బాపునగర్ లడ్డు రూ 6.32 లక్షలు



- రికార్డు స్థాయిలో లడ్డు వేలం
- సొంతం చేసుకున్న విష్ణు యాదవ్ కుటుంబం

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

కుత్బుల్లాపూర్ సర్కిల్ బాపునగర్ ఎకద్రిష్ట ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో.. ఏర్పాటుచేసిన గణనాథుడు విశేషపూజలు అందుకున్నారు. శనివారం రాత్రి సభ్యులు నిర్వహించిన లడ్డు వేలం పాటలో సంఘ సేవకులు విష్ణు యాదవ్ కుటుంబం రూ.6.32 లక్షలకు సొంతం చేసుకున్నారు. అనంతరం నిమజ్జనానికి తరలించారు.ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ నాయకులు బంటు నరేష్ ముదిరాజ్,కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మహేందర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు





నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి 61 వ జన్మదినం సందర్భంగా సోమ వారం మూసాపేట మాజీ డివిజన్ అధ్యక్షుడు చున్ను పాషా అధ్వర్యంలో ఆయనను కలిసి శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు నర్సింహ, టింకూ, చైతన్య నగేష్, బాబర్, తదితరులు పాల్గొన్నారు.

కేపీహెచ్‌బీ: ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి జన్మదినం సంద ర్భంగా సోమవారం నాయకులు, కార్యకర్తల మధ్య ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్, మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి, గొట్టిముక్కుల వెంకటేశ్వరరావు, మార్కెట్ కమిటీ చైర్మెన్ పుష్ప రెడ్డి సోమవారం ఆయనను బంజారాహిల్స్‌లోని తన నివాసంలో కలిసి బొకేను అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

దుండిగల్: తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రివర్యులు ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి జన్మదిన వేడుకలలో కాంగ్రెస్ నాయకులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్ రెడ్డిల నేతృత్వంలో.. సోమవారం తరలి వెళ్లి పట్నం మహేందర్ రెడ్డి కి ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ పాలకృష్ణ, సిద్దనోళ్ల సంజీవ్ రెడ్డి, ఎన్ఎంసి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, డివిజన్ నాయకులు గణేష్, బియ్యాన్ని శివ కుమార్, సోమన్న శ్రీధర్ రెడ్డి, బేకు శ్రీనివాస్, పాల్గొన్నారు.



కల్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీ



- ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

అర్హులైన ప్రతి ఒక్కరు కళ్యాణ లక్ష్మి,షాది ముబారక్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని స్థానిక ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ అన్నారు. ఈ మేరకు సోమవారం కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో భాగంగా కుత్బుల్లాపూర్ మండల తహసిల్దార్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై 372 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆడపిల్లల పెళ్లి పుట్టినింటి వారికి భారం కాకూడదని ప్రభుత్వం అందజేస్తున్న కల్యాణ లక్ష్మి,షాది ముబారక్ పథకం పేదింటివారికి వరమని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ అబ్దుల్ రెహమాన్ ఖాన్, డిప్యూటీ తహసీల్దార్ మల్లికార్జున్, ఆర్ఐ.విజయ్, ఖలీం, పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

స్కూలు బస్సు ఢీకొని విద్యార్థి మృతి



నవతెలంగాణ- జూబ్లీహిల్స్

ఓ విద్యార్థి స్కూలు బస్సు చక్రాల కింద పడి దుర్మరణం పాలైన ఘటన బోరబండ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం, ఓం నగర్‌లో నివసించే చిరంజీవి కుమారుడు శివ చరణ్(11) స్థానికంగా ఉండే సెయింట్ సలోమోన్స్ పాఠశాల లో ఐదో తరగతి చదువుతున్నాడు. పాఠశాల అయిపోయిన తర్వాత శివ చరణ్ తన సైకిల్ పై ఓం నగర్ నుంచి మహాత్మ నగర్ వైపు వస్తున్నాడు. ఆ సమయంలో బోరబండ నుంచి మహాత్మానగర్ వైపు వస్తున్న శ్రీ సాయి చైతన్య పాఠశాల బస్సు బాలుడిని పక్కనుంచి ఢీకొట్టింది. దాంతో అతను వెనక చక్రాలు కిందపడి మృతి చెందాడు. మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. బస్సు డ్రైవర్‌ను అదుపులోనికి తీసుకుని తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు బోరబండ ఇన్‌స్పెక్టర్ వీర శేఖర్ తెలిపారు.

గుర్తుతెలియని వృద్ధుడు మృతి



నవతెలంగాణ- జూబ్లీహిల్స్

గుర్తు తెలియని 60 ఏండ్ల వృద్ధుడు మృతి చెందిన ఘటన సనత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఓ వృద్ధుడు గత కొన్ని రోజులుగా భరత్ నగర్ మార్కెట్‌లో యాచిస్తూ ఉన్నాడు. అయితే ఈనెల 4న భరత్ నగర్ బ్రిడ్జిపై కదలలేని స్థితిలో ఉండగా అట్టి వ్యక్తిని, పోలీసు వారు 108 అంబులెన్స్‌లో తీసుకుని వెళ్లి గాంధీ ఆస్పత్రికి తీసుకెళ్లారు. చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి ఆదివారం 22న మతి చెందినట్టు వైద్యులు తెలిపారు. గుర్తు తెలియని వ్యక్తి గురించి తెలిసినవారు సనత్ నగర్ ఇన్‌స్పెక్టర్ నెంబర్ 94906171132కు లేదా పోలీస్ స్టేషన్ నెంబర్ 8331013246కు తెలియపరచాలని పోలీసులు కోరుతున్నారు.

భారీగా నకిలీ మద్యం పట్టివేత

- నలుగురు అరెస్టు..
- రూ. 4 లక్షల విలువైన మద్యం స్వాధీనం..



నవతెలంగాణ-బేగంపేట్

నకిలీ మద్యాన్ని విక్రయిస్తున్న నలుగురు వ్యక్తులను ఎక్సైజ్ పోలీసులు అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి రూ.4లక్షల విలువైన వివిధ బ్రాండ్లకు చెందిన మద్యం బాటిళ్లతో పాటు భారీగా ఖాళీ బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ జగన్ మోహన్‌రెడ్డి తెలిపిన వివరాలిలా ఉన్నాయి.... ఎక్సైజ్ అధికారులు సికింద్రాబాద్ మిస్టర్స్ రోడ్డులో రోటీన్ పద్ధతిలో వాహనాల తనిఖీలు నిర్వహిస్తుండగా అనుమానాస్పదంగా ఉన్న ఓ ఆటోలను చెక్ చేశారు. అందులో మద్యం బాటిళ్లతో పాటు భారీగా ఖాళీ బాటిళ్లు, వాటి మూతలు లభించాయి. ఆటోలో నకిలీ మద్యం తరలిస్తున్న ఒడిస్సాకు చెందిన ప్రమోద్ మల్లిక్,జగన్నాథ్ సాహులను అరెస్టు చేశారు. వారిద్దరిని విచారించగా కొండాపూర్లో ఆకుల అజయ్ కుమార్, ఉద్ధవ్ నాయక్ అనే ఇద్దరు వ్యక్తులు ఢిల్లీ, గోవా, హర్యానా నుంచి కాస్ట్లీ మద్యాన్ని తెప్పిస్తున్నామని చెప్పి కస్టమర్ల నుంచి ఆర్డర్లు తీసుకొని చీప్ లిక్కర్‌కు రంగులు కలిపి ఖాళీ బాటిళ్లలో నింపి వాటికి బ్రాండెడ్ కంపనీల లేబుల్స్ అతికించి తీసుకున్న ఆర్డర్లు ప్రకారం వాటిని ఆటోల ద్వారా తరలిస్తున్నారు. బంజారాహిల్స్‌లోని షబానా రెసిడెన్సీలోని ఓ అపార్ట్మెంట్‌లో నిలువ చేసిన మద్యం బాటిళ్లను తరలిస్తున్నట్టు ప్రమోద్ మల్లిక్ వెల్లడించాడు. ప్రమోద్ మల్లిక్ ఇచ్చిన సమాచారం మేరకు ఆకుల అజయ్ కుమార్ తో పాటు మద్యాన్ని రవాణా చేస్తున్న కలకండ అనిల్ కుమార్‌ను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. వారి వద్ద నుంచి 30 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకుని తరువాత బంజారాహిల్స్‌లోని షబానా రెసిడెన్సీపై దాడులు నిర్వహించి వివిధ బ్రాండ్లకు చెందిన 10 మద్యం బాటిళ్లు,189 ఖాళీ మద్యం బాటిళ్లు, 100 బాటిల్ మూతలు స్వాధీనం చేసుకున్నామని ఇన్‌స్పెక్టర్ తెలిపారు. కాగా నకిలీ మద్యం తయారుచేసి విక్రయిస్తున్న మరో వ్యక్తి ఉద్ధవ్ నాయక్ పరారీలో ఉన్నట్టు తెలిపారు.

ఇద్దరు ఉపాధ్యాయులకు షోకాజ్ నోటీసులు



నవతెలంగాణ-సిటీబ్యూరో

బండ్లగూడ-2 మండలంలోని ఇద్దరు ఉపాధ్యాయులకు డీఈవో ఆర్.రోహిణీ షోకాజు నోటీసులు జారీ చేశారు. పలు ఫిర్యాదుల నేపథ్యంలో తాజాగా చంద్రికాపూర్ పాఠశాలను డీఈవో ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆ సమయంలో పాఠశాలలోని ఇద్దరు ఉపాధ్యాయులు కె. వెంకట్ రెడ్డి, పి.పిక్ లాల్‌లలో ఒక్కరే పాఠశాలలో ఉన్నారని, వెంకట్ రెడ్డి గైర్హాజరులో ఉన్నట్టు గుర్తించారు. మండల డిప్యూటీ ఐవోఎస్ తనిఖీ చేసిన సమయంలో ఈ ఇద్దరిలో ఒక్కరే పాఠశాలకు హాజరవ్వడం గమనించి వివరణ ఇవ్వాల్సిందిగా రిజిస్టర్‌లో రాయడాన్ని డీఈవో గమనించారు. రిజిస్టర్ రికార్డులు, ఎఫ్ఆర్ఎస్‌లో హాజరు అస్తవస్త్యంగా ఉండడం గమనించి సదరు ఉపాధ్యాయులను వివరణ కోరగా.. సరియైన సమాధానం ఇవ్వకపోవడంతో క్రమశిక్షణరాహిత్యం కింద వారికి మెమో జారీ చేశారు. షోకాజు నోటీసులు అందుకున్న ఉపాధ్యాయులను రెండు రోజుల్లో వివరణ ఇవ్వాలని తెలిపారు.

సీపీఐ(ఎం) బోరబండ డివిజన్ 5వ మహాసభ



నవతెలంగాణ- జూబ్లీహిల్స్

సీపీఐ(ఎం) బోరబండ శాఖ ఐదో మహాసభ సైట్ 3లోని ట్రస్ట్ ఆఫీసులో ఘనంగా నిర్వహించారు. ముందుగా జెండా ఎగురవేసి తదుపరి దివంగత నేత సీతారాం ఏచూరి చిత్రపటానికి నివాళులు అర్పించిన అనంతరం మహాసభ ప్రారంభమైంది. నాలుగు సంవత్సరాలు పార్టీ నిర్వహించిన కార్యక్రమాల రిపోర్టు, కార్యదర్శి నివేదిక, దానిమీద సభ్యుల చర్చలు జరిగాయి. ఈ సభలో మళ్లీ ఐదో సారి శాఖ కార్యదర్శిగా టి సాయి శేషగిరిరావును సభ్యులు ఎన్నుకున్నారు. ముఖ్య అతిథిగా నగర నాయకులు కామ్రేడ్ కలవాల అజయ్ బాబు వచ్చి రాజకీయ రిపోర్టు చెప్పి, పర్యవేక్షించారు. జోన్ కన్వీనర్ అశోక్ ప్రొఫెషనల్ శాఖ కార్యదర్శి లక్ష్మణ్ పాల్గొని ప్రసంగించారు. సభ్యులుగా ఎస్ గంగులప్ప, ఎండీ యాష్, దాదిమల్ల కష్ణ, ఆర్.సికిందర్, ఎండీ నయీమ్ పటేల్, చింతల శ్రీను, ఎం విష్ణుమూర్తి, మీర్జా సాబీర్, ఎస్ దశరథ్, డాక్టర్ రాజుగాలను ఎన్నుకున్నారు.

ఈ సందర్భంగా సాయి శేషగిరిరావు మాట్లాడుతూ నివాస ప్రాంతాల మీద గతం కంటే ఎక్కువ దష్టి పెట్టి ఈ శాఖ పనిచేస్తుందని, పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా ప్రజలతోటి నిత్య సంబంధాలు కొనసాగిస్తూ, నిర్మాణం మీద దష్టి పెడతామని తెలిపారు. ప్రజా సమస్యల మీద రాజీలేని పోరాటం నిర్వహిస్తామని, దానిని నిరంతరం కొనసాగిస్తామన్నారు. నాలుగున్నర సంవత్సరాల నుంచి వేల మంది పింఛన్లకు అప్లై చేసుకున్నా ఇవ్వలేదని, రేషన్ కార్డులు కావలసిన వాళ్ల వేల సంఖ్యలో ఉన్నారని తెలిపారు. అదేవిధంగా వేల సంఖ్యలో ఇల్లు లేని ప్రజలు బోరబండ ప్రాంతంలో ఉన్నారని, ఇంకా చాలా ప్రజా సమస్యలు పరిష్కారం కానివి ఉన్నాయని, వాటన్నిటిమీద ప్రజలను కలుపుకుని పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. మళ్లీ కార్యదర్శిగా ఎన్నుకున్నందుకు పార్టీ సభ్యులందరికీ టి సాయి శేషగిరిరావు ధన్యవాదాలు తెలియజేశారు.

ఎమర్జింగ్ ప్రొఫెషనల్ కోర్సులపై ఎఫ్‌డీపీ



నవతెలంగాణ-ఓయూ

అభివృద్ధి చెందుతున్న ప్రొఫెషనల్ కోర్సుల్లో అధ్యాపకులకు శిక్షణ కోసం హాక్ ఇంటర్నేషల్‌తో ఓయూ కామర్స్ విభాగం భాగస్వామ్యమైంది. ఓయూ హాక్ ఇంటర్నేషనల్ సహకారంతో ఎమర్జింగ్ ప్రొఫెషనల్ కోర్సులపై ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ (ఎఫ్‌డీపీ)ని సోమవారం విభాగంలో నిర్వహించారు.

హెూక్ ఇంటర్నేషనల్ అధ్యక్షుడు బ్రియాన్ హాక్ ముఖ్య వక్తగా వ్యవహరించారు. "వత్తిపరమైన ధ్రువపత్రాలు కేవలం జ్ఞానాన్ని పొందడం కాదని విద్యార్థులకు వారి వత్తి పట్ల సాధికారత సాధించటానికని బ్రియాన్ అభిప్రా యాపడ్డారు. నేటి వేగవంతమైన ప్రపంచంలో ప్రత్యేక నైపుణ్యాలు, నిరంతర అభ్యాసం విజయానికి కీలకమన్నారు. ఇందుకు స్పెషలైజేషన్లు, వత్తిపరమైన ధవపత్రాలు, జీవితకాల అభ్యాసం ప్రాముఖ్యతను వివరించారు. CMA, CIA, FMAA, CSCA, CRMA వంటి ధవపత్రాల ప్రాముఖ్యత, వేగంగా అభివద్ధి చెందుతున్న సాంకేతిక ప్రకతి దశ్యంలో ఈఎస్‌జీ పెట్టుబడి పాత్ర గురించి హాక్ వివరించారు. కాలానికి అనుగుణంగా వస్తున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని , అవి విద్యార్థుల శక్తి సామర్థ్యాలను రెట్టింపు చేస్తాయన్నారు.

హెడ్, బోర్డ్ డైరెక్టర్ శీవిద్య రాజారాం మాట్లాడుతూ ఆర్థిక ధవపత్రాలకు పెరుగుతున్న ప్రాముఖ్యతను వివరించారు. స్వీయ పెట్టుబడి అవసరాన్ని నొక్కి చెప్పారు. హెడ్ ప్రొ. ఎం. గంగాధర్ విద్యార్థుల ఉపాధిని పెంచడం, భవిష్యత్తుకు వారిని సిద్ధం చేయడంలో సర్టిఫికేట్ కోర్సుల ప్రాముఖ్యతను చెప్పారు. ఓయూ, ముఖ్యంగా వాణిజ్య విభాగం సాధించిన విజయాలను ప్రొ.డి. చెన్నప్ప వివరించారు.విశ్వవిద్యాలయం హాక్ ఇంటర్నేషనల్‌తో పరస్పర అవగాహన ఒప్పందాన్ని అన్వేషిస్తోందన్నారు. డాక్టర్ రాజేంద్ర, హాక్ ఇంటర్నేషనల్ లెర్నింగ్ పార్టనర్, ప్రొ. కృష్ణ చైతన్యతో కలిసి, విద్యార్థులకు ప్రయోజనం చేకూర్చడానికి అంతర్జాతీయ సంస్థలతో సహకారం అవసరమని చెప్పారు. ఈ కార్యక్రమానికి సీఎంఏ రోనక్ బహేటి, బిజినెస్ రిలేషన్స్ డైరెక్టర్, ఇండియా, హాక్ ఇంటర్నేషనల్ నుండి రోచా బేడీ ఉన్నారు. ఓయూ సీనియర్ ప్రొఫెసర్ డి. చెన్నప్ప, ప్రొ. ఎం. గంగాధర్, ప్రొ. కె. కష్ణ చైతన్య అకాడమిక్ కోఆర్డినేటర్ ఐ శేఖర్, ప్రొ. జి నరేష్ రెడ్డి, ప్రొ. ఎ ప్యాట్రిక్, ప్రొ. జె రవికుమార్, ప్రొ. కవితా దేవి, ప్రొఫెసర్ సివి రంజని, డాక్టర్ కె. శ్రీనివాస్, డాక్టర్ జి. శ్రీనివాస్, డాక్టర్ బి. సంధ్య, డాక్టర్ ఆరతి జాదవ్, డాక్టర్ అనితా జ్యోతి, ప్రొపెసర్స్ ,ఉద్యోగులు పాల్గొన్నారు.

మంత్రులను కలిసిన టీజీ ఆప్ట బృందం



నవతెలంగాణ-ఓయూ

సచివాలయంలో పలువురు మంత్రులను టీజీ ఆప్ట తరపున కలిసి రాష్ట్రంలోని అన్ని యూనివర్సిటీలలో పార్ట్ టైం లెక్చరర్స్ సమస్యలు, పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క మాట్లాడుతూ. మ్యానిఫెస్టో అమలు చేస్తామని, పార్ట్ టైం లెక్చరర్ల కు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారని వారు పేర్కొన్నారు. సమస్యలు విన్న మంత్రులు, పలువురు ప్రిన్సిపల్ సెక్రటరీలు సమస్య త్వరలోనే పరిష్కారం కాబోతుందని మీరందరూ అనుకున్న ట్టుగానే అందరికీ అనుకూలమైన నిర్ణయం వస్తుందని చెప్పినట్టు వారు చెప్పారు.ఈ కార్యక్రమంలో టీజీ ఆప్ట గౌరవ అధ్యక్షులు డాక్టర్ రవీందర్ గౌడ్, డా ఎర్రం నాగేంద్రం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, వర్కింగ్ ప్రెసిడెంట్ డా.ఎం కుమార్, డా పి శ్రీలక్ష్మి రెడ్డి, డా.భిక్షపతి, డా ఏడు కొండల్, డా .మంచాల లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

హై రిజల్యుషన్ కెమెరాలతో నిఘా

- వాహనం నెంబర్, వాహనంలో తీసుకెళ్లే బాటిళ్లలో ఉండే ద్రవాన్ని గుర్తింపు
- ప్రతి కాలనీలో షెడ్యూల్ ప్రకారం ఆటోలు
- లక్నో స్మార్ట్ సిటీని సందర్శించిన హైదరాబాద్ మేయర్ బృందం



నవతెలంగాణ-సిటీబ్యూరో

లక్నో స్మార్ట్ సిటీలో బెస్ట్ ప్రాక్టీసెస్ అధ్యయన పర్యటనలో భాగంగా జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి 40 మంది కార్పొరేటర్లతో కలిసి సోమవారం లాల్ బాగ్‌లోని లక్నో స్మార్ట్ సిటీ కార్యాలయాన్ని సందర్శించారు. అక్కడ మూడు కమాండ్ సెంటర్లలో నిర్వహిస్తున్న కార్యకలాపాలను మేయర్ బృందం పరిశీలించింది. వాటి అనుభవాలను, పరిశీలను మీడియాతో పచ్చుకున్నారు.

సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ కమాండ్ సెంటర్

సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ కమాండ్ సెంటర్‌ను మొదట పరిశీలించారు. బ్యాటరీతో నడిచే ఆటోల ద్వారా ఇంటింటికి చెత్త సేకరణ జరుగుతున్నట్లు, ప్రతి కాలనీలో షెడ్యూల్ సమయం మేరకు నిర్దేశించిన రూట్‌లలో ఆటోలు వెళ్లేలా ఆటోల కదలికలను సిస్టం కంట్రోల్ రూం నుండి పర్యవేక్షిస్తున్న విషయాన్ని వారు వివరించారు. అనంతరం సేఫ్ సిటీ కమాండ్ సెంటర్‌పై వివరించారు. మహిళలు, పిల్లల రక్షణకు ప్రత్యేక చర్యలు చేపడతున్న భద్రతతోపాటు కమాండ్ సెంటర్ నుంచి ఈవ్ టీజింగ్, చైన్ స్నాచింగ్, స్త్రీలపై వేధింపులు, లైంగికదాడులు జరగకుండా నిశితంగా పర్యవేక్షిస్తున్నట్లు వారు వివరించారు.

ఆ డ్రైవర్ ఫోన్ లో మాట్లాడుతుండాటన్ని గమనించి... ఒక బస్‌లో ప్రయాణికులు ఎక్కుతుండగా ఆ డ్రైవర్ ఫోన్‌లో మాట్లాడుతుండటం జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి గమనించి కమాండ్ కంట్రోల్ సెంటర్ సిబ్బందిని డ్రైవర్‌తో మాట్లాడాలని కోరారు. అప్రమత్తమైన సిబ్బంది వెంటనే డ్రైవర్ కు ఫోన్ చేసి బస్సు నడుపుతూ ఫోన్ మాట్లాడటం చేయకూడదని హెచ్చరించడంతో డ్రైవర్ స్పందించి తక్షణం ఫోన్ ఆఫ్ చేసిన విషయాన్ని జీహెచ్ఎంసీ మేయర్ వివరించారు. ఈ కార్యక్రమం చాలా బాగా ఆకట్టుకుందని తెలిపారు. కెమెరా రిజల్యుషన్ (ఫోకస్) చాలా ఎక్కువగా ఉందని, వాహనం నెంబర్, వాహనంలో వ్యక్తులు తీసుకువెళ్లే బాటిళ్లలో ఉండే ద్రవం తదితర స్థాయిలో పర్యవేక్షణ ఉన్నట్లు గమనించారని, ఇది చాలా ఉపయోగకరంగా ఉన్నట్లు గుర్తించామని మేయర్ తెలిపారు.

ఇంటిగ్రేటెడ్ ట్రాఫిక్ మేనేజ్మెంట్ కమాండ్ సెంటర్

అన్ని ట్రాఫిక్ జంక్షన్లను సీసీ కెమెరాల ద్వారా పర్యవేక్షిస్తున్నట్లు గుర్తించామని అన్నారు. అనంతరం మేయర్, కార్పొరేటర్ల బృందం యూపీ దర్శన్ పార్క్ గా పిలువబడే వేస్ట్ టూ వండర్ పార్కును సందర్శించారు. ఈ పార్కులో ఇనుప తుప్పు, నాలుగు చక్రాల స్క్రాప్ లు, రోలింగ్ షెటర్లు వంటి వ్యర్థ పదార్థాలతో నిర్మించారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా లక్నో కార్పొరేషన్ అధికారులు బారా ఇమాంబారా, లక్నో విధాన సభ, ఝాన్సీ పోర్ట్, మధుర లోని బాంకే బిహారి,బృందావన్ దేవాలయాలు, బలరాంపూర్ లోని దేవి పటన్ మందిర్, తాజ్ మహాల్, వారణాసిలోని కాశీ విశ్వనాథ్ ఆలయం, దుద్వ నేషనల్ పార్కు వంటి స్మారక చిహ్నాల నమూనాలను ఈ పార్కులో నిర్మించనున్నట్లు మేయర్ బృందానికి తెలిపారు. ఆయా విధానాలు బాగున్నాయని, నగరాల్లో స్వచ్ఛత పురోగతి సాధించడంతో పాటు మరిన్ని బెస్ట్ ప్రాక్టీసెస్ అమలుతో స్వచ్ఛ నగరాలుగా తీర్చిదిద్దవచ్చని మేయర్ అభిప్రాయపడ్డారు.

ఈ కార్యక్రమంలో మేయర్‌తోపాటు కార్పొరేటర్లు కక్కిరేని చేతన, కొంతం దీపిక, బండారు శ్రీవాణి, డా.బి.సురేఖ, సి.రాజ్య లక్ష్మి, జె.శ్వేత, బి.భాగ్యలక్ష్మి, కొప్పుల నర్సింహారెడ్డి, తోకల శ్రీనివాస రెడ్డి, కె.రవికుమార్, ఏ.భాగ్యలక్ష్మి, చీర సుచిత్ర, వంగ మధుసూదన్ రెడ్డి, గున్నాల సునిత, కొత్తకాపు అరుణ, సి.హెచ్.అరుణ, రాకేష్ జైస్వాల్, ఎం.సంగీత, ఊరపల్లి శ్రావణ్, చెరుకుపల్లి తార చంద్రారెడ్డి, మచ్చనపల్లి సుప్రియ, కె.నవజీవన్ రెడ్డి, మొద్దు లచ్చిరెడ్డి, జె.ప్రభుదాసు, దేవేందర్ రెడ్డి పన్నాల, దరిపల్లి రాజశేఖర్ రెడ్డి, సి.ఎన్. రెడ్డి, రాగుల వెంకటేశ్వరరెడ్డి, బానోతు సుజత, వి.జగదీశ్వర్ గౌడ్, ఎస్.స్వర్ణరాజ్, బి.పూజిత, రాగం నాగేందర్ యాదవ్, వనం సంగీత యాదవ్, షేక్ హమీద్, మహాలక్ష్మి రామన్ గౌడ్, ఎం.రజిత, ఓ.ఎస్.డి విజయ్ కష్ణ, ఇండోర్ లక్నో ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ (ఎస్.డబ్ల్యూ.ఎం) ఆర్. శ్రీనివాస రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

యూపీ సీఎంను కలిసిన కార్పొరేటర్‌లు

ఓయూ/వనస్థలిపురం/ కాప్రా

హైదరాబాద్ మేయర్ గద్వాల విజయ లక్ష్మి, బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి, హయత్ నగర్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి, వనస్థలిపురం కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్ రెడ్డి, హబ్సిగూడ డివిజన్ కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్, మీర్‌పేట్ హెచ్‌బీ కాలనీ కార్పొరేటర్ ప్రభుదాస్ తదితర హైదరాబాద్ కార్పొరేటర్లు లక్నోకు అధ్యయన యాత్రకు బయలుదేరారు. స్టడీ టూర్ లో భాగంగా ఉత్తర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌ను వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా యోగి ఆదిత్యనాథ్ లక్నో పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనులను కార్పొరేటర్లకు వివరించారు. కార్పొరేటర్లకు సాదరంగా ఆహ్వానం పలికిన ముఖ్యమంత్రి అందరిని శాలువాతో ఘనంగా సత్కరించారు.

మరో ఆర్టీసీ డ్రైవర్‌పై దాడి

నవతెలంగాణ-ఓయూ

విధినిర్వహణలో ఉన్న ఆర్టీసీ ఉద్యోగులపై దాడి చేస్తే కఠిన చర్యలు ఉంటాయని పదే పదే పోలీస్ అధికారులు హెచ్చరించినా దుండగుల్లో మార్పు రావడం లేదు.ఇటీవల హైదరాబాద్ ఓయూ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇఫ్లూ వైజెంక్షన్ వద్ద తమకు దారి ఇవ్వలేదనే ఆగ్రహంతో ఆర్టీసీ డ్రైవర్‌ను విచక్షణారహితంగా ముగ్గురు దుండగులు దాడికి చేసిన ఘటన మరువక ముందే ఇదే పోలీస్ స్టేషన్ పరిధిలో తాజాగా అలాంటి ఘటనే మరొకటి జరిగింది. ఇన్‌స్పెక్టర్ రాజేందర్ తెలిపిన వివరాల ప్రకారం.. కుషాయిగూడ డిపోనకు చెందిన ఆర్టీసీ బస్సు అఫ్జల్‌గంజ్ నుంచి కుషాయిగూడకు వెళ్తున్నది. ఓయూ పీఎస్ పరిధిలో బస్సు రాగా తమకు దారి ఇవ్వలేదనే కోపంతో ఇద్దరు వ్యక్తులు బస్సును ఆపి డ్రైవర్ ఇ.యాదయ్యపై పిడిగుద్దులు గుద్దారు. అప్రమత్తమైన డ్రైవర్, కండక్టర్.. దాడికి పాల్పడిన బెంట్ హౌజ్‌లో పనిచేసే ఆటో ట్రాలీ డ్రైవర్ జాన్, అతనితో ఉన్న జగదీషన్‌ను పట్టుకుని పోలీసులకు అప్పగించారు. పోలీసులు పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి రిమాండ్ కు తరలించారు.

ఎర్రగడ్డలో ఇంటీరియర్ షాపు ప్రారంభించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ - జూబ్లీహిల్స్

ఎర్రగడ్డ డివిజన్‌లో నెక్స్ ప్రయివేటు లిమిటెడ్ వారి యూనిక్ మోడ్యులర్ ఇంటీరియర్ షాపును సోమవారం జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ షాపు నిర్వాహకులతో కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో యూనిక్ మోడ్యులర్ ఇంటీరియర్ ప్రొప్రైటర్లు ఎం.డీ. మెతీన్ ఉద్దీన్, మంజీత్ కుమార్, సంజీవ, షరీఫ్, జావీద్, మొయినుద్దీన్, గని, నాగరాజు, చోటు, అహ్మద్, సురేందర్, నాగరాజు, నాయకులు పాల్గొన్నారు.



పనుల పరిశీలన



నవతెలంగాణ-ఓయూ

ఎరుకల బస్తీలో షాబాద్ ఫ్లోరింగ్ పనులను జీహెచ్ఎంసీ ఏఈ కౌశిక్ , బీఆర్ఎస్ నాయకులు కరాటే రాజు, నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ పనులు రూ. 7 లక్షల 30 వేల వ్యయంతో నిర్మిస్తున్నట్టు తెలిపారు. త్వరలోనే ఈ పనులు పూర్తి చేస్తామని చెప్పారు. నాణ్యత ప్రమాణాలు పాటించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సాయి యాదవ్, శంకర్, మస్తాన్, రాఘవేంద్ర పాల్గొన్నారు.

బస్తీ అభివృద్ధికి సహాయ సహకారాలు అందిస్తా



- ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్

నవతెలంగాణ-బేగంపేట్

బస్తీ అభివృద్ధికి తనవంతు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తానని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ హామీ ఇచ్చారు. బేగంపేట డివిజన్ లోని ఎస్‌బీటీ నగర్ పాటిగడ్డ బస్తీకి నూతనంగా అధ్యక్షుడిగా ఎన్నికైన శేఖర్ ముదిరాజ్ సోమవారం ఎమ్మెల్యేను బస్తీ ప్రజలతో కలిసి వచ్చి వెస్ట్ మారేడ్ పల్లిలోని కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. శేఖర్ ను ఎమ్మెల్యే శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. బస్తీ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కషి చేయాలని సూచించారు. బస్తీలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తన దృష్టికి తీసుకొస్తే వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటా మని చెప్పారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ బేగంపేట డివిజన్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, నాయకులు అఖిల్, రఫిక్, ఆరీఫ్, ఇలియాజ్, సిద్దిక్, నసీమా ఫా, శారద, అమ్ములు, షెన్ను తదితరులు ఉన్నారు.

టాయిలెట్ల ట్యాక్స్ సర్వీస్ పేరుతో కోట్లు కొల్లగొడుతున్న సంస్థ



నవతెలంగాణ-బంజారాహిల్స్

గత ప్రభుత్వ హయాంలో అధికారుల నిర్లక్ష్యమో లేక వారితో కాంట్రాక్టు తీసుకున్న కంపెనీ కుమ్మక్కు కావడం వల్లనో ఒక ప్రయివేటు కంపెనీ పబ్లిక్ టాయిలెట్ల పేరుతో నెలకు కోటి రూపాయల అక్రమార్జన చేస్తున్నదని బాధితులు ఆరోపించారు. సోమవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో బాధితులు సామ్యూల్ కార్తీక్, అనిల్, సాయి, గణేష్, భరత్‌లు మాట్లాడారు. ఖైరతాబాద్ జోన్ పరిధిలోని శేర్ లింగంపల్లి జీహెచ్ఎంసీకి సంవత్సరానికి కేవలం ఒక్కో టాయిలెట్ బ్రాంచికీ వెయ్యి రూపాయలు వడ్డీ మాత్రమే ఓ కంపెనీ చెల్లిస్తున్నదని, పైపెచ్చు యాడ్ల పేరుతో అదనంగా సంపాదిస్తు ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నదని ఆరోపించారు. లూకేస్ సంస్థ యజమానిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆరోపించారు.తక్షణమే దీనిపై ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో దర్యాప్తు చేయించి నిందితులను కఠినంగా శిక్షించాలని కోరారు.

అక్టోబర్ 5న గద్దర్ విగ్రహావిష్కరణ



నవతెలంగాణ-బంజారాహిల్స్

అక్టోబర్ 5న నాగర్ కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం మన్ననూరు గ్రామంలో ప్రజా యుద్ధనౌక గద్దర్ విగ్రహావిష్కరణ కార్యక్రమం నిర్వహించనున్నట్టు గద్దర్ కుమార్తె వెన్నెల, పసునూరి దయాకర్, ఏపూరి సోమన్న, డాక్టర్ సుదర్శన్‌లు తెలిపారు. ఈ మేరకు కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో సోమవారం వారు ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. గద్దర్ అన్న స్ఫూర్తి భవిష్యత్ తరాలకు అందించే లక్ష్యంతో విగ్రహాలను ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. ఎక్కడైతే అణిచివేత ఉంటుందో అక్కడ తిరుగుబాటు ఉంటుందనీ అణిచివేతలను ఏ విధంగా ప్రశ్నించాలో నేర్పించిన వ్యక్తి గద్దరేనన్నారు. గద్దర్ గలం ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఆవిష్కరణ సభకు ముఖ్య అతిథిగా ప్రొఫెసర్ కంచె ఐలయ్య హాజరై విగ్రహాన్ని ఆవిష్కరిస్తారని చెప్పారు. సభాధ్యక్షునిగా పసునూరు రవీందర్ వ్యవహరిస్తారని తెలిపారు. గౌరవ అతిథులుగా ఎంపీ మల్లు రవి, సీనియర్ అంబేద్కరిస్టు జీబి రాజు, ఎమ్మెల్యే వంశీకష్ణ, విమలక్క, డాక్టర్ బాల బోయిన సుదర్శన్ హాజరవుతారని చెప్పారు. తెలంగాణ ఏర్పాటులో గద్దర్ పాత్ర కీలకమని.. అంతటి కీలకమైన వ్యక్తి తెలంగాణ ఏర్పాటు అనంతరం విస్మరణకు గురైందని అన్నారు. ఆవిర్భావ వేడుకలలో గద్దర్ పేరును కూడా పాలకులు పలకడం లేదని అన్నారు. కేవలం దళిత సామాజికవర్గంలో ఆయన పుట్టడమే కారణం అని భావిస్తున్నామని అన్నారు. ప్రజల్లో చైతన్యం నింపిన గద్దర్‌ను భావితరాలకు తెలియజేయడమే లక్ష్యంగా విగ్రహాలను ఏర్పాటు చేస్తున్నట్టు చెప్పారు. ఏపూరి సోమన్న బందంచే ఆటపాట కార్యక్రమం ఉంటుందని తెలిపారు.

కొల్లాపూర్ ఎన్నికల సభ హామీని నిలబెట్టుకోవాలి



నవతెలంగాణ - బంజారాహిల్స్

శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణ సమయంలో నిర్వాసితులుగా మారిన తెలంగాణ ప్రాంతానికి చెందిన వారికి న్యాయం చేయాలని, కొల్లాపూర్‌లో జరిగిన ఎన్నికల సభలో సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని ముంపు నిర్వాసిత బాధితులు కోరారు. సోమవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తమ గోడును వెల్లబోసుకునేందుకు జూబ్లీహిల్స్‌లోని సీఎం నివాసం వద్దకు వెళ్తే కలిసేందుకు అవకాశం ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. 1986లో అప్పటి సీఎం ఎన్టీఆర్ ఇచ్చిన జీవో 98ను అమలు చేయాలని ఏండ్ల తరబడి నిరీక్షిస్తున్నామన్నారు. శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణ సమయంలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన 40 గ్రామాలు, తెలంగాణకు చెందిన 67 గ్రామాలు ముంపు గ్రామాలుగా గుర్తించిన ప్రభుత్వం కేవలం 40 గ్రామాలు ఇచ్చిన ఏపీ వారికి నిర్వాసితులంటూ 2800 మందికి ఉద్యోగాలు ఇచ్చిన ప్రభుత్వం, 67 గ్రామాలు ఇచ్చిన తెలంగాణకు కేవలం 200 ఉద్యోగాలు ఇచ్చి చేతులు దులుపుకుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం న్యాయం జరుగుతుందని భావించినా ప్రయోజనం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి న్యాయం చేస్తానని హామీ ఇచ్చి మరిచారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంకా ఎన్నాండ్లు నిరీక్షించాలంటూ వాపోయారు. నిర్వాసిత బాధిత కుటుంబాల బాధ్యతను ప్రభుత్వమే తీసుకోవాలని కోరారు.

ప్రజావాణికి 120 ఫిర్యాదులు



నవతెలంగాణ-సిటీబ్యూరో

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 120 ఫిర్యాదులు అందాయి. డిప్యూటీ కలెక్టర్ సైదులు, జిల్లా సంక్షేమ అధికారి కృష్ణారెడ్డి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులు ఇచ్చిన అర్జీలను స్వీకరించారు. ఈ సమావేశంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

వినాయకుడి లడ్డును రూ.2.07లక్షలకు మండల ఈశ్వరయ్య కైవసం



నవతెలంగాణ-మేడ్చల్

మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని అత్వెల్లి 2వ వార్డులో చత్రపతి శివాజీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడి లడ్డును రూ.2 లక్షల 7వేలకు మండల ఈశ్వరయ్య, వారి కుమారులు దక్కించుకున్నారు. వారిని వినాయకుడి మండపం వారు సత్కరించారు.

టెలి మానస్ పోస్టర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-సిటీబ్యూరో

టెలి మానస్ (టెలి మెంటల్ హెల్త్ అసిస్టెన్స్ అండ్ నెట్‌వర్కింగ్ అక్రాస్ స్టేట్స్) కోసం అధికారిక పోస్టర్‌ను మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) రాధికాగుప్తా ఆమె ఛాంబర్‌లో ఆవిష్కరించారు. టోల్ ఫ్రీ నెంబర్ 14416 ద్వారా మానసిక ఆరోగ్య మద్దతు అవసరమైన వారికి ఉచిత, గోప్యమైన టెలిఫోనిక్ కౌన్సెలింగ్ సేవలను అందించడమే ఈ చొరవ లక్ష్యం. ఈ సందర్భంగా రాధికా గుప్తా మాట్లాడుతూ.. నేటి కాలంలో మానసిక ఉల్లాసానికి గల ప్రాముఖ్యతను ఎత్తి చూపారు. వేగవంతమైన ప్రపంచం, మానసిక ఆరోగ్య సేవలను సులభంగా యాక్సెస్ చేయాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు. సరైన సమయంలో వృత్తిపరమైన మద్దతు, మార్గదర్శకత్వం, జోక్యాన్ని పొందడానికి టెలి మానస్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ టి.రఘునాథస్వామి, జిల్లా ప్రోగ్రామ్ అధికారులు డాక్టర్ మల్లీశ్వరి (ఎన్‌సీడీ), డాక్టర్ చంద్రకళ (ఎంసీహెచ్), డాక్టర్ గీతా ప్రసాద్ (సీఈఏ), డాక్టర్ సరస్వతి (డీఐఒ), అసిస్టెంట్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు డాక్టర్ వెంకట్ నరేష్ (ఎన్‌టీఈపీ), డాక్టర్ కౌశిక్ (ఎన్‌వీబీడీసీపీ), జిల్లా ఎన్‌సీడీ కో-ఆర్డినేటర్ ఉమాపతిరెడ్డి పాల్గొన్నారు.

హోల్ సేల్ కాంటలకు శాశ్వత స్థలం

- కలెక్టర్‌తో మాట్లాడిన సీఎం రేవంత్ రెడ్డి
- జడ్సీ దృష్టికి తీసుకెళ్లిన పరమేశ్వర్ రెడ్డి, బొంతు శ్రీదేవి



నవతెలంగాణ-కాప్రా

కాప్రా సర్కిల్‌లోని కుషాయిగూడ హోల్ సేల్ కాంటలకు, ఇతర వ్యాపారులకు శాశ్వత పరిష్కారం లభించనుంది. మార్కెట్‌పై మూడు దశాబ్దాలుగా ఆధారపడి జీవిస్తున్న హోల్ సేల్ వ్యాపారులకు నష్టం లేకుండా ప్రత్యామ్నాయం చూపేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. దీనిపై ఏకంగా సీఎం రేవంత్ రెడ్డి జిల్లా కలెక్టర్‌తో చర్చించారు. ప్రత్యామ్నాయంగా స్థలాన్ని కేటాయించాలని కలెక్టర్‌ను ఆదేశించారు. కూరగాయల మార్కెట్ హోల్ సేల్ వ్యాపారులు ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్‌చార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి, చర్లపల్లి కార్పొరేటర్ బొంతు శ్రీదేవిను కలిసి వారి గోడు వెళ్లబోసుకున్నారు. దీంతో పరమేశ్వర్ రెడ్డి, బొంతు శ్రీదేవి యాదవ్‌ల సమక్షంలో వ్యాపారులు ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కుమార్ పాటిల్‌ను సోమవారం కలిశారు. కూరగాయల హోల్ సేల్ వ్యాపారులకు న్యాయం చేయాలని కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన జడ్సీ త్వరలోనే సమస్యను పరిష్కరించనున్నట్టుగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హోల్‌సేల్ కాంట సభ్యులు పుప్పాల వెంకన్న, శ్రీనివాస్, నరేష్ కుమార్, రమేష్, నందిమ్, హరిచరణ్, రాజు రాఘవేందర్ పాల్గొన్నారు.

ఘనంగా ఇంటర్ నేషనల్ సైన్ లాంగ్వేజ్ డే





నవతెలంగాణ-నేరేడ్‌మెట్

ప్రపంచ బధిర సైజ్ఞా భాషా దినోత్సవం సందర్భంగా హెలెన్ కెల్లర్స్ పాఠశాల, కళాశాల ఆవరణలో సోమవారం ఇంటర్ నేషనల్ సైన్ లాంగ్వేజ్ డేను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ జస్టిస్ భాషా నవాజ్ ఖాన్, దైవాజ్ఞ శర్మలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భాషా నవాజ్ ఖాన్ మాట్లాడుతూ.. ఇది ఒక ప్రత్యేక ప్రపంచమని, ఎటువంటి శబ్దాలు లేకుండా, కేవలం సైజ్ఞలతోబోధన జరిపించి, విద్యాబుద్ధులు నేర్పుతున్న ఉపాధ్యాయులకు ధన్యవాదాలు అన్నారు. ఈ పాఠశాల 40 సంవత్సరాలు నుండి విద్యా వికాసానికి కృషి చేస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నుండి సరియైన సహాయం లేకపోయినా, 850 మంది బధిర విద్యార్థులకు చాలీచాలని గదులలో దాదాపు రూ.5 లక్షలు అద్దెను ప్రతినెలా చెల్లించుకుంటూ, ఇంతమంది విద్యార్థులను తీర్చిదిద్దడం గొప్ప విషయమన్నారు. ప్రభుత్వం ఈ పాఠశాలకు ప్రభుత్వ భూమిని కేటాయించేలా కృషి చేస్తానన్నారు. దైవజ్ఞ శర్మ మాట్లాడుతూ.. ఉమర్ ఖాన్ బదిరుల సేవకే అంకితమై, మానవసేవే మాధవసేవ అని తాటి చెప్పారన్నారు. అనంతరం సంస్థ చైర్మెన్ పటాన్ ఉమర్ ఖాన్ మాట్లాడుతూ.. బధిరుల సైజ్ఞ భాష కూడా ఒక భాష లాంటిదే నని, తద్వారా బదిరులు తమ భావ ప్రకటనగావించుటకు, తమ ఆలోచన శక్తిని పెంపొందించుటకు, చదువుటకు, రాసేందుకు, తమ విద్యాభివృద్ధి, ఇండియన్ సైన్ లాంగ్వేజ్ ఎంతో ఉపయోగపడుతుందని, మాకు సైజ్ఞా, సైన్ లాంగ్వేజ్ హక్కును కలగజేయుడి అనే నినాదంతో 2024లో బదిరులందరూ ప్రధానికి, ప్రజలందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెలెన్ కెల్లర్ పాఠశాల, కళాశాల, సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

సీసీ కెమెరాల పని తీరు అద్భుతం

- కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

లక్నో నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్, కమిషనర్ అధికారులు మేయర్ గద్వాల విజయలక్ష్మిని, కార్పొరేటర్లను ఆప్యాయంగా ఆహ్వానించి ఘనంగా సన్మానించారు. ఆ తర్వాత జరిగిన సమావేశంలో లక్నో నగరపాలక సంస్థ లక్నో అభివృద్ధి కోసం చేస్తున్న పనులను వివరించారు. మేయర్, కార్పొరేటర్‌లతో పాటు, మౌలాలి కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్‌ను సన్మానించారు. ఈ సందర్భంగా మౌలాలి కార్పొరేటర్ మాట్లాడుతూ లక్నో నగర పరిధిలో మహిళల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన నిఘా వ్యవస్థను చూసి అభినందించ లేకుండా ఉండలేకపోయానని అన్నారు. మహిళల కోసం వారి భద్రత కోసం వారు ఇంటి నుంచి బయటికి వెళ్లినప్పటి నుంచి ఎక్కడెక్కడ తిరిగినా ఆకతాయిలు కానీ, దుండగులు కానీ మహిళలపై దాడి చేయకుండా మహిళల వెనకాల పర్యవేక్షణ కోసం సీసీ కెమెరాల పనితీరు అద్భుతంగా ఉందని, ఒక మహిళ బస్సుఎక్కితే బస్సులో కూడా ఆమె వెనకాల దుండగుల కదలికలను పర్యవేక్షించడానికి సీసీ కెమెరాలు పెట్టడం, ఆ డ్రైవర్‌తో మాట్లాడడం చూసి నిజంగా అద్భుతమని ప్రశంసించారు. ముఖ్యమంత్రి యోగి ఉత్తరప్రదేశ్‌ను అభివృద్ధి చేస్తున్న తీరును అందరూ ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు.

**SHOW CAUSE NOTICE
IN THE COURT OF THE 2 nd SR, CIVIL JUDGE, R.R.DIST
AT: L.B.NAGAR
I.A.No.511 of 2022
In
O.S.No.2222 of 2017**

Between:-
Smt.Jyoshna
...Petitioner/ Plaintiff
AND
Sri.Rachuri Shivalinga Murthy and oths
...Respondents/ Respondents
To,
1)Konda Sridhar, S/o.Late.Konda Srisailam years, Occ:Business
2).Konda Srinivas, S/o.Late.Konda Srisailam Aged years, Occ:Business
3)Konda Srinath, S/o.Late.Konda Srisailam Aged years, Occ:Business
4)Konda Srihari, S/o.Late.Kanda Srisailam. Aged years, Occ: Business
5)Konda Srikanth, S/o.Late.Konda Srisailam, Aged years, Occ:Business (All are R/o. H.No.18-4-367, outside Aliabad Hyd- 500 053)

Please take notice that the above named petitioner has filed a petition I.A.No.511 of 2022 You are hereby wanted to appear in this court in person or bypleader duly instructed on 1 st day of October 2024 at 10.30 O` Clock in the forenoon to show the cause of against the application, failing which the said application will be heard and determined exparte.

**// By order of the court//
B.N.R.Sheshu
Advocate**
3-3-42/201, Bhavani Residency, New Gokhaly Nagar, Ramanthapur, Hyderabad
73965 72288

**IN THE HON'BLE COURT OF III ADDITIONAL JUNIOR CIVIL JUDGE, MEDCHAL-MALKAJGIRI DISTRICT, AT: MALKAJGIRI.
O.S.No.753 OF 2021**

Between :
UNION BANK OF INDIA (Erstwhile Andhra Bank), Netaji NagarBranch
...PLAINTIFF
AND
M/S ANANTA SAI TRADERS and Another
...DEFENDANT NOS. 1 &2
To,
1.M/S ANANTA SAI TRADERS, REPRESENTED BY ITS PROPRIETOR, MRS. B.SANDHYA VARA LAKSHMI W/O.B.GANAPATI, AGED : 41YRS, OCC: BUSINESS, H.NO:1-4-220/1/1,NEAR BHAVANI NAGAR, NETAJI NAGAR X ROAD OPP:ANDHRA BANK, KAPRA, HYDERABAD-500 062
2.MRS. B.SANDHYA VARA LAKSHMI W/O.B.GANAPATI, AGED: 41YRS, OCC: BUSINESS, H.NO:1-4-220/1/1, NEAR BHAVANI NAGAR, NETAJI NAGAR X ROAD, OPP:ANDHRA BANK, KAPRA, HYDERABAD – 500 062.

NOTICE TO THE DEFENDANT NOS. 1 & 2

WHEREAS THE ABOVE NAMED PETITIONER/PLAINTIFF HAS FILED THE PLAINT UNDER ORDER VII RULE 1 TO 2 R/W SECTION 26 OF CPC VIDE O.S NO.753 OF 2021 BEFORE THE HON'BLE COURT OF III ADDITIONAL JUNIOR CIVIL JUDGE, MEDCHAL-MALKAJGIRI DIST, AT :MALKAJGIRI AGAINST YOU AND IT IS POSTED ON 15-10-2024 FOR YOUR APPEARANCE. YOU ARE HEREBY DIRECTED TO TAKE NOTICE AND APPEAR BEFORE THE HON'BLE COURT ON 15-10-2024 AT 10.30 A.M IN PERSON FAILING WHICH THE SUIT WILL BE HEARD AND DECIDED IN YOUR ABSENCE.

**//BY ORDER OF THE HONBLE COURT OF HON'BLE COURT OF III ADDITIONAL JUNIOR CIVIL JUDGE, MEDCHAL-MALKAJGIRI DISTRICT, AT: MALKAJGIRI.//
ADVOCATES FOR THE PETITIONER/PLAINTIFF:
G.DURGA PRASAD, ADVOCATE**
Plot No.308, Street No.8-N, Bhavani Nagar, Kapra, ECIL Post, Hyderabad – 500 062.
CELL : 9849708498 .

IN THE COURT OF THE III ADDL.JUNIOR CIVIL JUDGE-CUM-SPECIAL EXCISE COURT :: AT SANGAREDDY.
I.A.No. 204 OF 2021
in
O.S.NO. 569 OF 2021

Between:
G.Bhagyamma,
...Petitioner/Plaintiff.
And
Ergipally Mallamma and others.
...Respondents/Defendants.
To
S.Hima Bindu W/o S. Vishnuvardhan, aged: 44 years, Occ: Private Employee, R/o H.No.7-1-307/14/F/35/302, Jayaprakash Nagar BK Guda, Hyderabad-500038.

WHEREAS the plaintiff have filed the above case, seeking the relief of partition and separate possession in respect of the suit schedule land against you and others and also filed injunction petition. The petition is posted to 26-09-2024 for objection. If any person having any interest may approach before the Hon'ble court on that day at 10.30 a.m. either in person or through pleader, failing which the matter will be decided as per law.

**// BY ORDER OF THE COURT //
B.SUR REDDY,**
Advocate, Sangareddy.
Ph: 9849567421

**SHOW CAUSE NOTICE
IN THE COURT OF THE 2 nd SR, CIVIL JUDGE, R.R.DIST
AT: L.B.NAGAR
I.A.No. 512 of 2022
In
O.S.No.2222 of 2017**

Between:-
Smt.Jyoshna
...Petitioner/Plaintiff
AND
Sri.Rachuri Shivalinga Murthy and oths
...Respondents/ Respondents
To,
1)Konda Sridhar, S/o.Late.Konda Srisailam years, Occ:Business
2).Konda Srinivas, S/o.Late.Konda Srisailam Aged years, Occ:Business
3)Konda Srinath, S/o.Late.Konda Srisailam Aged years, Occ:Business
4)Konda Srihari, S/o.Late.Kanda Srisailam. Aged years, Occ: Business
5)Konda Srikanth, S/o.Late.Konda Srisailam, Aged years, Occ:Business (All are R/o. H.No.18-4-367, outside Aliabad Hyd- 500 053)

Please take notice that the above named petitioner has filed a petition I.A.No.512 of 2022 You are hereby wanted to appear in this court in person or bypleader duly instructed on 1 st day of October 2024 at 10.30 O` Clock in the forenoon to show the cause of against the application, failing which the said application will be heard and determined exparte.

**// By order of the court//
B.N.R.Sheshu
Advocate**
3-3-42/201, Bhavani Residency, New Gokhaly Nagar, Ramanthapur, Hyderabad
73965 72288

**IN THE COURT OF THE ADDL. JUNIOR CIVIL JUDGE RANGA REDDY DISTRICT COURTS AT: HAYATHNAGAR
O.S.No.343 OF 2021**

Between:
ALLI MAISAIAH and 11 other Rep by SPA ALLI BALRAJ
...PLAINTIFFS
AND
Panyam Siva Ram Reddy And 6others
...DEFENDANTS
To
D2.NANDYALA SHIVA PRASAD REDDY, S/o: Sri.N.Samba Shiva Reddy, Aged:45yrs, Occ:Business R/o: H.No.3-14 (Old: 3-147A), Deebaguntla, Nandyala, Kurnool district (AP)
D4.ANTHATI PRAMOD KUMAR, S/o:A.Vishwanandam Goud, Aged: 53 yrs, Occ:Private Employee, R/o: 16-11-511/8/19, Moosarambagh, Hyderabad TS
07.THE SUB REGISTRAR, Abdullahpurmet, R.R.Dist.

WHEREAS the Plaintiffs Alli Mysaiah and 11 others Rep by their SPA Sri. Alli Balraj (Through M/s. Rao & Associates, Advocates, Mobile 9394552685) instituted the suit against you and others for declaration of the Agreement of Sale in favour of D2 and consequent sale deeds as null and void. You are hereby summoned to appear in this court in person or by a pleader duly instructed and able to answer all material questions relating to suit on the 17th day of October, 2024 at 10.30 O clock to answer the claim and further you are directed to file on that day a written statement of your defense and to produce. Take notice that in default of your appearance on the day above mentioned the suit be heard and determined in your absence.

**//BY ORDER OF THE COURT//
M/s.Rao & Associates
Advocates
M. Venkateswer Rao,
CHSDV Prasada Rao
V.Padmaja, K.Santhosh Ravi Kumar & M. Jayanth VS Rao**
Office: 16-11-16/86, 1st floor, Sripuramcolony, Malakpet, Hyderabad-500036
Mobile-9394552685,

**IN THE COURT OF II ADDL. JUNIOR CIVIL JUDGE - CUM-VI ADDL. METROPOLITAN MAGISTRATE
O.S.NO.390/2023**

BETWEEN
CanaraBANK,Peerjadiguda Uppal Poineer House R O Branch Hyderabad, H.No.9-15 & 16, Beside Uppal Depot, Sreeram Nagar Colony, Peerzadi guda, Uppal, Hyderabad - 500 098
AND
1. M/s Amar Associates, Rep. by J. Amarendar, S/o Ramulu, H.No. 2-183, Road No.2, Vinayaka Nagar Colony, Medipally, Hyderabad-500 098
2. J. Amarendar, S/o Ramulu, Aged about 40 years, Occ: Business, H.No.2-183, Road No.2, Vinayaka Nagar Colony, Medipally, Hyderabad -500 098, Cell No.9000009337

Take Notice that the Plaintiff Bank have filed the said suit against you for recovery of Rs.6,19,392/- with Interest at 10.15% p.a. thereon from 01-04-2023. The suit is posted to 30-09-2024 for your appearance before the Hon'ble court and if you fail to appear in person or through an advocate on 30-09-2024 at 10.30 am before the above court, you will be set ex-parte and the suit will be decided by the Hon'ble Court in your absence as deem fit.

**//BY ORDER OF THE COURT//
Y.M.KANTAIAH**
Advocate
H.No.8-1-18/49/2, Kranthinagar, Karmanghat, Hyderabad - 500 0079
Cell No:9441697962

**BEFORE THE ARBITRATOR FOR CENTRAL CHENNAI CHIT FUND CASES COURT, INTEGRATED OFFICE COMPLEX FOR COMMERCIAL TAX AND REGISTRATION DEPARTMENT, GROUND FLOOR, VETERINARY HOSPITAL CAMPUS, ANNA SALAI, NANDANAM, CHENNAI-600 035.
ARC.No.166/2024**

Sree Gokulam Chit & Finance Company (P) Ltd., No.49, Arcot Road, Kodambakkam, Chennai-24.
....Disputant
VERSUS
KRISHNA CHAKALI & Others
1.KRISHNA CHAKALI S/o. Shankaraiah.CH, H-No.3-13, manthoor village, Pulkal mandal Sangareddy-502293, Telangana
2.CHAKALI KANUKA DURGA W/o.CHAKALI KRISHNA, H-No.3-13, manthoor village, Pulkal mandal Sangareddy-502293, Telangana
3.Chakali Venu Gopal, S/o. Shankeriaiah Chakali, No.225/A, BHEL Town Ship Mahal Back, Ramachandrapuram, Medak, Hyderabad-502 032.
.....Opponents

Take Notice that the above Arbitration case filed by Disputant Company for the recovery of Rs. 7,43,388/- together with further interest and case is posted on 03/10/2024.

Therefore you are requested to appear before the learned Arbitrator for Chit Fund Cases, Central Chennai, Chennai-35 on 03/10/2024 at 11 A.M in person, failing which the above case will be heard and decided Exparte.

**P. KARTHIKA,
ADVOCATE**

**IN THE HON'BLE COURT OF III ADDITIONAL JUNIOR CIVIL JUDGE, MEDCHAL-MALKAJGIRI DISTRICT, AT: MALKAJGIRI.
O.S.No.40 OF 2021**

Between :
Sri.KAMBHAMPATI UDAYA VEERA ANIL KUMAR
...PLAINTIFF.
A N D
SRI PALAKURA JANGAIAH and others
...DEFENDANT NOS.1 TO 4
To,
1.SRI.K.RAJESH S/O K.KAMESHWAR RAO, AGED: 33 YRS, OCC: BUSINESS, R/O H.NO.1-400, TEKKALI VILLAGE AND MANDAL SRIKAKULAM DISTRICT, ANDHRA PRADESH – 532201.
2.SRI.ANJAIAH S/O A.VEERAIAH, AGED: 62 YRS, OCC: EMPLOYEE, R/O NSF LTD., AMRUTHA NAGAR, NALGONDA DISTRICT - 508207

NOTICE TO THE DEFENDANT NOS. 2 & 3

WHEREAS THE ABOVE NAMED PETITIONER/PLAINTIFF HAS FILED THE PLAINT UNDER ORDER VII RULE 1 TO 2 R/W SECTION 26 OF CPC VIDE O.S NO.40 OF 2021 BEFORE THE HON'BLE COURT OF III ADDITIONAL JUNIOR CIVIL JUDGE, MEDCHAL-MALKAJGIRI DISTRICT, AT: MALKAJGIRI AGAINST YOU AND IT IS POSTED ON 07-10-2024 FOR YOUR APPEARANCE. YOU ARE HEREBY DIRECTED TO TAKE NOTICE AND APPEAR BEFORE THE HON'BLE COURT ON 07-10-2024 AT 10.30 A.M IN PERSON FAILING WHICH THE SUIT WILL BE HEARD AND DECIDED IN YOUR ABSENCE.

**//BY ORDER OF THE HONBLE COURT OF HON'BLE COURT OF III ADDITIONAL JUNIOR CIVIL JUDGE, MEDCHAL-MALKAJGIRI DISTRICT, AT: MALKAJGIRI.//
ADVOCATES FOR THE PETITIONER/PLAINTIFF:
G.DURGA PRASAD, ADVOCATE**
Plot No.308, Street No.8-N, Bhavani Nagar, Kapra, ECIL Post, Hyderabad – 500 062.
CELL : 9849708498 .

IN THE COURT OF THE III ADDL.JUNIOR CIVIL JUDGE-CUM-SPECIAL EXCISE COURT :: AT SANGAREDDY.
O.S.NO. 569 OF 2021

Between:
G.Bhagyamma,
...Plaintiff.
And
Ergipally Mallamma and others.
...Defendants.
To
S.Hima Bindu W/o S.Vishnuvardhan, aged: 44 years, Occ: Private Employee, R/o H.No.7-1-307/14/F/35/302, Jayaprakash Nagar BK Guda, Hyderabad-500038.

WHEREAS the plaintiff have filed the above case, seeking the relief of partition and separate possession in respect of the suit schedule land against you and others. The suit is posted to 26-09-2024 for objection. If any person having any interest may approach before the Hon'ble Court on that day at 10.30 a.m. either in person or through pleader, failing which the matter will be decided as per law.

**// BY ORDER OF THE COURT //
B.SUR REDDY,**
Advocate, Sangareddy.
Ph: 9849567421

**IN THE COURT OF THE ADDL. JUNIOR CIVIL JUDGE RANGA REDDY DISTRICT COURTS AT: HAYATHNAGAR
I.A.No.714 OF 2021
IN
O.S.No.343 OF 2021**

Between:
ALLI MAISAIAH AND 10 OTHERS
...PETITIONERS/ PLAINTIFFS
AND
PANYAM SIVA RAM REDDY AND 6 OTHERS
...RESPONDENTS/DEFENDANTS
To,
D2.NANDYALA SHIVA PRASAD REDDY, S/o: Sri.N.Samba Shiva Reddy, R/o:H.No.3-14 (Old: 3-147 A), Deebaguntla, Nandyala, Kurnool district (AP)
D3.ANTHATI PRAMOD KUMAR, S/o:A.Vishwanandam Goud, R/o: 16-11-511/8/19, Moosarambagh, Hyderabad TS Presently residing at 84, Keatsway, West Drayton, UB79DU
D7. THE SUB REGISTRAR, Abdullahpurmet, RR District..

WHEREAS the above-named petitioner's Sri. Alli Mysaiah and 11 others, Rep by their GPA Sri. Alli Balraj, (through M/s. Rao & Associates, Advocates) made an application to this court praying for an AD INTERIM INJUNCTION restraining you from entering upon the petition schedule plots pending disposal of the main suit. You are hereby directed to appear before the above court in person or through advocate duly instructed on the 17th October, 2024 at 10-30 AM to show cause against the application failing which the said application will be heard and determined exparte.

**//BY ORDER OF THE COURT//
M/s.Rao & Associates
Advocates
M. Venkateswer Rao,
CHSDV Prasada Rao
V.Padmaja, K.Santhosh Ravi Kumar & M. Jayanth VS Rao**
Office: 16-11-16/86, 1st floor, Sripuramcolony, Malakpet, Hyderabad-500036
Mobile-9394552685,

**IN THE COURT OF THE ADDL. JUNIOR CIVIL JUDGE RANGA REDDY DISTRICT COURTS AT: HAYATHNAGAR
I.A.No.715 OF 2021
IN
O.S.No. 343 OF 2021**

Between:
ALLI MAISAIAH AND 10 OTHERS
...PETITIONERS/PLAINTIFFS
AND
PANYAM SIVA RAM REDDY AND 6 OTHERS
...RESPONDENTS/DEFENDANTS
To,
D2.NANDYALA SHIVA PRASAD REDDY, S/o: Sri.N.Samba Shiva Reddy, R/o:H.No.3-14 (Old: 3-147 A), Deebaguntla, Nandyala, Kurnool district (AP)
D3.ANTHATI PRAMOD KUMAR, S/o:A.Vishwanandam Goud, R/o: 16-11-511/8/19, Moosarambagh, Hyderabad TS Presently residing at 84, Keatsway, West Drayton, UB79DU
D7.THE SUB REGISTRAR, Abdullahpurmet, RR District..

WHEREAS the above-named petitioner's Sri. Alli Mysaiah and 11 others, Rep by their GPA Sri. Alli Balraj, (through M/s. Rao & Associates, Advocates) made an application to this court praying for an AD INTERIM INJUNCTION restraining you from interfering with peaceful possession of the Petition schedule properties pending disposal of the main suit. You are hereby directed to appear before the above court in person or through advocate duly instructed on the 17th October, 2024 at 10-30 AM to show cause against the application failing which the said application will be heard and determined exparte.

**//BY ORDER OF THE COURT//
M/s.Rao & Associates
Advocates
M. Venkateswer Rao,
CHSDV Prasada Rao
V.Padmaja, K.Santhosh Ravi Kumar & M. Jayanth VS Rao**
Office: 16-11-16/86, 1st floor, Sripuramcolony, Malakpet, Hyderabad-500036
Mobile-9394552685,

**మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి సూర్యాపేట గారి కోర్టు సముఖమున
హెచ్.ఎం.ఓ.పి.నెం.133/2023**

నన్నపంగి కిరణ్ తండ్రి పేరు వెంకన్న
....పిటీషనర్
మరియు
మామిడి అఖిల భర్త కిరణ్ తండ్రి అంజయ్య R/o.ఇం.నెం.14-103/1 శ్రీనివాస నగర్, కుత్బుల్లాపూర్, ఐడిఏ జీడిమెట్ల హైదరాబాద్, 500055.
....రెస్పాండెంట్

నోటీసు

పైన పేర్కొనబడిన పిటీషనర్, రెస్పాండెంట్లు భార్యాభర్తలుగా ఉండగా ఇరువురి మధ్య సూర్యాపేట జిల్లా ప్రథమశ్రేణి న్యాయస్థానం లో హెచ్ఎంఓపి 133/2023 నడుస్తుంది. ఇట్టి కేసుకు సంబంధించి వాయిదా తేదీ 30/9/2024 ఉదయం 10:30 గంటలకు వాయిదా కలదు. దీనిపైన ఎవరికైనా అభ్యంతరములు, ఆక్షేపణలు ఉన్నచో స్వయంగా కానీ లేదా న్యాయవాదిచే గాని రాత పూర్వకమైన అభ్యంతరములు తెలియజేయగలరు. లేని యెడల కోర్టు వారు మీకు పరోక్షములో తీర్పు ఇవ్వగలరు.

కోర్టు వాయిదా తేది:30.09.2024
ఉదయం10:30 గంటలకు
(గౌరవ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
బి.అశోక్,ఎం.శ్రీనివాస్
అడ్వకేట్స్,సూర్యాపేట.
సెల్:9912101911, 9100343320.

సూర్యాపేట,
తేది:24.09.2024.

**SHOW CAUSE NOTICE
IN THE COURT OF THE 2 nd SR, CIVIL JUDGE, R.R.DIST
AT: L.B.NAGAR
I.A.No.513 of 2022
In
O.S.No.2222 of 2017**

Between:-
Smt.Jyoshna
...Petitioner/ Plaintiff
AND
Sri.Rachuri Shivalinga Murthy and oths
...Respondents/ Respondents
To,
1)Konda Sridhar, S/o.Late.Konda Srisailam years, Occ:Business
2).Konda Srinivas, S/o.Late. Konda Srisailam Aged years, Occ:Business
3)Konda Srinath, S/o.Late.Konda Srisailam Aged years, Occ:Business
4)Konda Srihari, S/o.Late.Kanda Srisailam. Aged years, Occ: Business
5)Konda Srikanth, S/o.Late.Konda Srisailam, Aged years, Occ:Business (All are R/o. H.No.18-4-367, outside Aliabad Hyd- 500 053)

Please take notice that the above named petitioner has filed a petition I.A.No.513 of 2022 You are hereby wanted to appear in this court in person or bypleader duly instructed on 1 st day of October 2024 at 10.30 O` Clock in the forenoon to show the cause of against the application, failing which the said application will be heard and determined exparte.

**// By order of the court//
B.N.R.Sheshu
Advocate**
3-3-42/201, Bhavani Residency, New Gokhaly Nagar, Ramanthapur, Hyderabad
73965 72288

**IN THE COURT OF THE HON'BLE II ADDL SENIOR CIVIL JUDGE CUM II ADDL ASSISTANT SESSION JUDGE MALKAJGIRI DISTRICT
AT: MALKAJGIRI
O.S.NO. 254 OF 2024**

Between:-
1.Kishanraj Rajani, W/o.Late Bhooma Bal Raj, Aged about 82yrs, Occ: Housewife, R/o.H.No. 16-4-461, Chanchalguda, Malakpet, Saidabad, Sahifa, Hyderabad-500 024.
2.Kishanraj Bhooma, S/o.Late Bhooma Bal Raj, Aged about 58yrs, Occ: Pvt.Employee, R/o. 16-4-461,chenchalguda, Malakpeta, Hyderabad
3.Bathula Vanaja, W/o.Bathula Yadav, D/o.Late Bhooma Bal Raj, Aged about 48yrs, Occ:Housewife, R/o.H.No.16-4-461,Chanchalguda, Hyderabad-500 024.
4.Bhooma Mohanraj, S/o.Late Bhooma Bal Raj, Aged about 35 yrs, Occ:Pvt.Employee, R/o. H.No.16-4-461, Chanchalguda, Malakpet, Saidabad, Sahifa, Hyderabad-500 024.
...Plaintiffs
And
1.All Concerned
2.The Mandal Revenue officer, Malkajgiri Mandal, Medchal-Malkajgiri District, Telangana State.
...Defendants

PUBLIC NOTICE

Take notice that the plaintiffs herein had filed the above suit for declaration of legal heirs declare them as they are legal heirs of late. Booma Balraj and Smt Booma Sujatha w/o Booma Balraj & All that the House bearing No. 5-11-270, admeasuring 266.6 Sq.Yds., in Plot No.207, in Sy.No.42/1 situated at Venkateswara Nagar, Mirpet Village, Moulali, Uppal Mandal, Medchal-Malkajgiri Hereafter, this property will be referred to as the SUIT SCHEDULE OF PROPERTY All that the House bearing No.5-11-270, admeasuring 266.6 Sq.Yds., in Plot No.207, in Sy.No.42/1 situated at Venkateswara Nagar, Mirpet Village, Moulali, Uppal Mandal, Medchal-Malkajgiri District and bounded by:

NORTH : Plot No.208;
SOUTH : Plot No.206;
EAST : Plot No.210;
WEST : 40' Wide Road.

The above suit is posted on 03-10-2024 for your appearance of defendant No.1, If any person interest in respect of the claims made by the plaintiff may appear before the said Hon'ble court at 10.30 A.M. by person or through an advocate failing which the matter will be decided on merits.

**// By the order of the court//
M/S S.P.LAW COSULTANCY
SRINIVAS PENDOTA &
T.Padmakar, Advocates.**
Shop No.31, Rajani Gandha Complex, Kamala Nagar, Gaddiannaram, Chaitanyapuri, Hyderabad-500 060.,
Counsel for the plaintiffs.

**IN THE COURT OF THE HON'BLE IX Addl. DISTRICT JUDGE, R. R. DISTRICT,
AT: L.B.NAGAR
E.P.NO.655 OF 2023
IN
O.S.NO.57 OF 2015**

BETWEEN:
Kolan Guruva Reddy
...Decree Holder/Plaintiff
AND
Smt.Mallela Laxmi
...Judgement-Debtor/Defendant
To,
Smt.Mallela Laxmi W/o.M.Satyanarayana, Aged about 49 years, Occ: Household, R/o.Gandhinagar Colony, Shadnagar, Farooqnagar Mandal, Ranga Reddy District.

Please take notice that the above case is filed against you as per the judgment and decree passed in O.S.No.57 of 2015 dated 19-03-2021, on the file of Honble Principal District Judge, Mahabub nagar and the same is transferred to Ranga Reddy District, Hon'ble IX Additional District Judge court, as per the adjustment of areas and formation of new districts, to execute sale deed in respect of the suit schedule property in favour of the decree holder and the same is posted to 21-10-2024 for your appearance in the above said E.P as such, you are here by directed to appear in person or through an advocate on 21-10-2024 at 10.30 a.m. before the Hon'ble IX Addl. DISTRICT JUDGE COURT, R.R. DISTRICT, AT: L.B.Nagar, otherwise the matter will be decided on merits.

**//By Order of the Court//
M.Indrasena Reddy
Advocate**
O/o:H.No. 11-14-311, Siri Nagar Colony, Besides Ranga Reddy District Court's Complex, Opposite Bhagyanagar Function Hall, L.B.Nagar, R.R.District.

**IN THE COURT OF THE HON'BLE ADDL. JUNIOR CIVIL JUDGE, R. R. DISTRICT.
AT: HAYATHNAGAR.
O.S.NO.917 OF 2021**

BETWEEN:
1.GURRAM CHANDRASEKHAR REDDY & OTHERS
....PLAINTIFFS
AND
1.SRI MUDDAM VENKAT REDDY & OTHERS ...DEFENDANTS
TO,
D1.SRI MUDDAM VENKAT REDDY, S/O LATE M.BAL REDDY AGED ABOUT 43 YRS, OCC: BUSINESS. R./O H.NO.4-29, NEDERGUL VILLAGE, SAROORNAGAR MANDAL(OLD) NEWLY BALAPUR MANDAL, R. R.DIST.
D2.SRI V.SHIVA PRASAD REDDY, S/O V.MADHUSUDHAN REDDY. AGED ABOUT 42 YRS, OCC: PRIVATE EMPLOYEE. R./O H.NO.2-3-512/106, BAPUNAGAR, AMBERPET, HYD-500 013.
D4.SRI KONDA BATHINI RAJA BOSE, S/O K.RAJA GUNDAIAH, AGED ABOUT 78YRS, OCC:SERVICE, R./O APSEB 33 KV SDUB STATION, MALAKPET SU STATION, HYDERABAD.
D5.SRI V.MADHUSUDHAN REDDY, S/O V. MALLA REDDY AGED ABOUT 75 YRS, OCC:PRIVATE EMPLOYEE,, R./O H.NO. 2-3-512/106, BAPUNAGAR, AMBERPET, HYD-500 013.
D6.SRI G.RAJU, S/O G.LAXMINARAYANA, AGED ABOUT 49YRS, OCC: BUSINESS. R/O 12-30/8, WL ROAD POST, HUZURABAD -505 468
D7.SRI PONUGOTI BHUP[ATHI RAO, S/O P.SIMDHA RAO, AGED ABOUT 63YRS, OCC: BUSINESS, R/O PLOT NO.5, PINDI NARA YANA REDDY COLONY, OMKAR NAGAR. SAROORNAGAR, RANGA REDDY DISTRICT
D8.SRI GANTASALA VENUGOPAL PRABHAKAR, S/O G.VENUGOPAL, AGED ABOUT 51 YRS, OCC: SERVICE. R/O H.NO.16-2-146/26/6, DAYANAND NAGAR, NEW MALAKPET. HYDERABAD-500 036.
D10.SRI VEMULA VENKATAIAH, S/O V.BAKKAIAH, AGED ABOUT 68 YEARS, OCC: SERVICE. R/O APSRTC KORUTLA DEPOT, KORUTLA, KARIMNAGAR DIST.
Sir,

Whereas the above named Plaintiffs filed the above suit seeking perpetual injunction against the defendants. The Hon'ble Court posted the matter on 19-09-2024 at 10.30 a.m. for your appearance. Therefore, you are requested to appear before this Hon'ble Addl. Junior Civil Judge, City Civil Court, at Hyderabad, on 30-10-2024 at 10-30 a.m. either in person or through Counsel duly instructed. Otherwise the matter will be heard and decided exparte in your absence.

SCHEDULE OF PROPERTY

All that piece and parcel of Land admeasuring Ac.2-00 gts (out of Ac.5-27 gts), in Survey No.502/AA. Mannemuthyalam makunta, Turka yamjal Village, Abdullapurmet Mandal (earlier Hayathnagr Mandal) and bounded by:

NORTH: Plot of 502/2 belongs to the Plaintiffs,
SOUTH: Plot of Survey No.502/2, belonging to the Plaintiffs and Survey No.501,
EAST: Survey No.501,
WEST: Part of Survey No.502/AA belonging to the Plaintiffs

**(BY ORDER OF THE COURT)
V.RANGA REDDY
ADVOCATE**
Plot No.33 & 34, Vikasnagar, Saroornagar, HYDERABAD-35.
Ph:24055849/9848079418
(COUNSEL FOR THE PLAINTIFF)

ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి కృషి

- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



నవతెలంగాణ-కాప్రా

ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. సోమవారం జనప్రియా ఆరెంజ్ ప్రతిష్ట కాప్రా డివిజన్‌లో స్థానిక కార్పొరేటర్ స్వర్ణ రాజు శివమణి తో కలిసి రూ.72 లక్షల నిధులతో అండర్ గ్రౌండ్ డ్రయినేజీ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్ డీజీఎం సతీష్, ఏఈ రోహిత్, బీఆర్ఎస్ నాయకులు బైరీ నవీన్ గౌడ్, ఇంద్రయ్య, శ్రీకాంత్, బదుద్దిన్, కొండల్ గౌడ్, కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జీడీ చరణ్‌జిత్ గౌడ్ జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

మల్కాజిగిరి కాంగ్రెస్ యూత్ కాంగ్రెస్ నాయకులు, మిత్రుల ఆధ్వర్యంలో మల్కాజిగిరి యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జీడి చరణ్‌జిత్ గౌడ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం కేక్ కట్‌చేయించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో, ఇలాంటి జన్మదిన వేడుకలను మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో మల్కాజిగిరి కాంగ్రెస్ నాయకులు, యూత్ నాయకులు, మిత్రులు, శ్రేయోభిలాషులు, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిలో మోడల్ డివిజన్‌గా చిల్కానగర్



- ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి
- రూ.2 కోట్ల 90 లక్షలతో సీఆర్ఎంపీ, సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన

నవతెలంగాణ-ఉప్పల్

గ్రేటర్‌లోనే చిల్కానగర్ డివిజన్ అభివృద్ధిలో దూసుకెళ్తూ మోడల్ డివిజన్‌గానిలుస్తుందని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. సోమవారం చిల్కానగర్ డివిజన్‌లోని కల్యాణపురి మెయిన్ రోడ్డు టర్నింగ్ పాయింట్ హెూటల్ నుండి టీచర్స్ కాలనీ వరకు రూ.2 కోట్ల 90 లక్షలతో సీఆర్ఎంపీ సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి మాట్లాడుతూ.. చిల్కానగర్ డివిజన్‌లో గత మూడేండ్లుగా ఎన్నో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. ప్రజల సౌకర్యార్థం దశలవారీగా అభివృద్ధి పనులను కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్‌తో కలిసి చేపడుతున్నామని తెలిపారు. ఇందిరానగర్ మర్రిచెట్టు ప్రాంతంలో బైండ్ కరవ్ రోడ్డు వెడల్పు చేస్తానని హామీ ఇచ్చారు. పలు వీధుల్లో సీవరేజ్ లైన్లు, సీసీ రోడ్ల పనులను దశలవారీగా పూర్తి చేస్తానన్నారు. అనంతరం బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ మాట్లాడుతూ.. ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సహకారంతో డివిజన్‌ను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నామని ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈ ఈనాగేందర్, ఏఈ రాజ్ కుమార్, వర్క్ ఇన్‌స్పెక్టర్ కేదార్, బీఆర్ఎస్ నాయకులు నరసింహ, ఎదుల కొండల్‌రెడ్డి, పల్లె నర్సింగ్ రావు, కోకుండా జగన్, పల్లె రాజ్ కుమార్, బాణాల నారాయణరెడ్డి, తదితరులున్నారు.

శ్మశాన వాటికలోని సమస్యలను పరిష్కరించాలి



- మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డికి భారతమాత భజన మందిరం వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యుల వినతి

నవతెలంగాణ-నేరేడ్‌మెట్

మౌలాలి డివిజన్ పరిధిలోని మారుతీనగర్‌లోని ఎస్సీ శ్మశాన వాటికలో భారీగా చెట్లు పెరిగాయని, శ్మశానవాటిక లోపలికి వెళ్లేదారి కూడా మూసుకు పోయిందని, వాటిని తొలగించాలని భారతమాత భజన మందిరం వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు సోమవారం మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కలిసి వినతి పత్రం అందజేశారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే ఏఈ మధురిమతో ఫోన్‌లో మాట్లాడి శ్మశాన వాటికలో అడ్డదిడ్డంగా పెరిగిన చెట్లను తొలగించాలని ఆదేశించారు. కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు మొగులయ్య, భిక్షపతి, లక్ష్మణ్, ఉన్నారు.

అగ్ని ప్రమాదాల నివారణపై మాక్ డ్రిల్



నవతెలంగాణ-కీసర

నాగారం సెరినిటి పాఠశాల ప్రాంగణంలో సుమారు 500 మంది విద్యార్థులకు చెర్లపల్లి ఫైర్ స్టేషన్ శాఖ అధికారి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో నాలుగు రకాల ఫైర్ ప్రమాదాల నివారణ గురించి మాక్ డ్రిల్, తీసుకోవాల్సిన జాగ్రత్తలుపై సోమవారం అవగాహన సదస్సు నిర్వహించారు. విద్యార్థులకు అగ్ని ప్రమాదాలపై అవగాహన సదస్సు ఏర్పాటు చేసిన ఫైర్ స్టేషన్ చర్లపల్లి వారిని పాఠశాల ముఖ్య కార్యదర్శి నోముల వసంత అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

హకీంపేట డిపో వద్ద కార్మికుల నిరసన



నవతెలంగాణ-శామీర్‌పేట

కార్మిక చట్టాలకు వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కోడ్‌లను ఉపసంహరించుకోవాలని అన్ని కార్మిక సంఘాలు బ్లాక్ డే ప్రకటించిన సందర్భంగా సోమవారం తూంకుంట మున్సిపాలిటీ పరిధిలోని హకీంపేట్ ఆర్టీసీ బస్సు డిపోలో ఆర్టీసీ ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్‌లుగా విభజించి యూనియన్ లేకుండా చేయడం, ప్రభుత్వ సంస్థలను ప్రయివేటుపరం చేయడం దారుణమన్నారు. డ్రైవర్లకు యాక్సిడెంట్ అయితే ఏడేండ్ల జైలు శిక్ష, రూ.10 లక్షల జరిమానా విధించేలా కోడ్‌లు ఉన్నాయన్నారు. సంస్థలలో పనిచేస్తున్న ఉద్యోగులపై కేసులు నమోదైతే కోర్టులకు వెళ్లి అప్పీలు చేయకుండా చేస్తున్న చట్టాలకు వ్యతిరేకంగా నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌డబ్ల్యూఎఫ్ హకీంపేట డిపో సెక్రటరీ ఎం. రవీందర్, ఎస్‌డబ్ల్యూయూ సెక్రెటరీ ఎండీ. అజాం, కార్మికులు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరం ప్రారంభం

నవతెలంగాణ-నేరేడ్ మెట్



బీజేపీ సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2వ తేదీ వరకు దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న సేవా మహాయజ్ఞం కార్యక్రమంలో భాగంగా సోమవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా బీజేవైఎం ఆధ్వర్యంలో ఓల్డ్ నేరేడ్‌మెట్‌లోని ఎస్ఎస్ గార్డెన్‌లో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని మల్కాజగిరి ఎంపీ ఈటల రాజేందర్, వినాయక్ నగర్ డివిజన్ కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మితో కలిసి ప్రారంభించారు. రక్తదానం చేసిన వారిని సత్కరించి, సర్టిఫికెట్‌ను అందజేశారు. కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా బీజేపీ అధ్యక్షులు మల్లారెడ్డి, బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు మహేందర్, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు ప్రభాకర్, మల్కాజిగిరి అసెంబ్లీ కన్వీనర్ డిఎస్ వెంకటేష్, బీజేవైఎం రాష్ట్ర మాజీ అధ్యక్షులు భాను ప్రకాష్, సీనియర్ నాయకులు వీకే మహేష్, మాణిక్ రెడ్డి, జగదీష్ గౌడ్, బాలచందర్ గౌడ్, నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

ఈసారైనా వచ్చేనా..?

- రేషన్ కార్డుల కోసం మరోసారి దరఖాస్తులు
- కొత్తగా స్మార్ట్ కార్డులు ఇవ్వనున్న ప్రభుత్వం
- ఆదాయ పరిమితి నిబంధనపై అర్హుల్లో ఆందోళన

నవతెలంగాణ-సిటీబ్యూరో

కొత్త రేషన్‌కార్డుల మంజూరుకు రాష్ట్ర ప్రభుత్వం మరోసారి దరఖాస్తులు ఆహ్వానించింది. మేడ్చల్-మల్కాజి గిరి జిల్లాలో ఇప్పటికే పలు దఫాలుగా పేదలు దరఖాస్తు చేసుకున్నారు. అవి పెండింగ్‌లో ఉండగానే.. అక్టోబర్ 2వ తేదీ నుంచి మరోసారి దరఖాస్తులు స్వీకరించనున్నట్టు ప్రభుత్వం ప్రకటించింది. అయితే దీనిపై పలు సందేహాలు వ్యక్తమవుతున్నాయి. కొత్తగా జారీ చేసే రేషన్ కార్డులు స్మార్ట్ కార్డుల రూపంలో ఉంటాయనీ, కొత్తగా దరఖాస్తు చేసుకునే వారిలో అర్హులకు ఇచ్చే వాటితో పాటు.. ఇప్పటికే కార్డులున్న లబ్దిదారులకు కూడా స్మార్ట్ కార్డులు ఇస్తారనే చర్చ జరుగుతోంది. ప్రభుత్వం నుంచి విధివిధానాలు విడుదలైతే తప్ప వీటన్నింటిపై స్పష్టత వచ్చే అవకాశం లేదు.



కొత్తగా జారీకి కసరత్తు

ప్రభుత్వం పేదలకు అందించే ఏ పథకం రావాలన్నా ఇప్పటి వరకు రేషన్‌కార్డును తప్పనిసరిగా పరిశీలించారు. రేషన్‌కార్డు లేని వారికి అర్హతలున్నా.. పథకాలు వర్తించడం లేదు. ఈ క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా రేషన్ కార్డులు జారీ చేయాలని నిర్ణయించింది. వీటిని ఇప్పుడున్న కార్డుల తరహాలో కాకుండా స్మార్ట్ కార్డుల రూపంలో జారీ చేయాలని ప్రాథమికంగా నిర్ణయించింది. రేషన్ కావాల్సిన వారికి స్మార్ట్ రేషన్ కార్డులు, రేషన్ తీసుకోని వారికి స్మార్ట్ హెల్త్ కార్డుల రూపంలో మంజూరు చేయనున్నట్టు సమాచారం. వీటి కోసం వచ్చేనెల 2వ తేదీ నుంచి దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ఇందుకు సంబంధించి పూర్తి స్థాయిలో విధి విధానాలు ఖరారు చేస్తే కానీ ఎవరెవరు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులనేది తేలనుంది.

ఇప్పటికే పలుమార్లు

రేషన్ కార్డుల కోసం పేదలు పలుమార్లు దరఖాస్తు చేసుకున్నారు. ఎప్పటికప్పుడు దరఖాస్తు చేసుకున్నా కార్డుల జారీ ప్రక్రియ మాత్రం ముందుకు సాగడం లేదు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రేషన్ కార్డుల కోసం కోసం దరఖాస్తు చేసుకున్నారు. అయితే ఏండ్లు గడిచినా కార్డులు మాత్రం జారీ కాలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజాపాలన దరఖాస్తుల్లో భాగంగా రేషన్ కార్డుల కోసం కూడా దరఖాస్తు చేశారు. కాగా మరోసారి ప్రభుత్వం రేషన్ కార్డులకు దరఖాస్తులను ఆహ్వానించింది. అయితే గతంలో చేసుకున్న దరఖాస్తులను పరిగణనలోకి తీసుకుంటారా..? అందరూ కొత్తగా దరఖాస్తు చేసుకోవాలని సూచిస్తారా..? అనేది తెలియాల్సి ఉంది. ఇక పేర్ల మార్పులు, చేర్పుల కోసం దరఖాస్తు చేసుకున్నా.. ఇవి కూడా పరిష్కారం కాలేదు.

రేషన్ కార్డుల్లేక అవస్థలు

జిల్లాలో అర్హులైన చాలా మందికి రేషన్ కార్డుల్లేవు. పలుమార్లు దరఖాస్తు చేసుకున్నా ప్రభుత్వం విడుదల చేయకపోవడంతో పేదలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. విద్యార్థులకు ఆదాయ ధ్రువీకరణ పత్రం కావాలన్నా.. ఇతర ప్రభుత్వ పథకాలు వర్తించాలన్నా రేషన్ కార్డు తప్పనిసరి. రేషన్‌కార్డు లేక అల్పాదాయ వర్గాల వారికి అనేక సమస్యలు ఎదురవుతున్నాయి. అయితే ప్రభుత్వం నూతనంగా కార్డులు జారీ చేస్తామని చెప్పినా.. వాటి విధి విధానాలు విడుదల కాకపోవడంతో ప్రజల్లో సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఈ కార్డు జారీకి ఆదాయ పరిమితిని కచ్చితమైన నిబంధనగా పెట్టనున్నట్టు సమాచారం.

నిబంధనలపై జోరుగా చర్చ

ప్రస్తుతం తెల్ల రేషన్‌కార్డు ఉన్న లబ్దిదారుల్లో ప్రభుత్వ ప్రకటనతో ఆందోళన వ్యక్తమవుతోంది. ఇప్పటి వరకు లబ్దిదారుల వద్ద అంత్యోదయ, ఆహార భద్రత, అన్నపూర్ణ కార్డులున్నాయి. ప్రభుత్వం మాత్రం స్మార్టు కార్డులను జారీ చేస్తామని తెలిపింది. రేషన్ కావాల్సిన వారికి స్మార్ట్ రేషన్ కార్డులు, అవసరం లేని వారికి స్మార్ట్ హెల్త్ కార్డులు మంజూరవుతాయి. మరోవైపు వార్షిక ఆదాయాన్ని కూడా సవరిస్తారని సమాచారం. వీటిని పరిశీలిస్తే కొత్తగా జారీ చేసేవి మాత్రమే స్మార్ట్ కార్డులుగా ఉంటాయా..? లేక అందరికీ అవే ఇస్తారా..? అనేది ఇంకా తేలలేదు. ఇక వార్షిక ఆదాయాన్ని ఎంతకు పరిమితం చేస్తారనేది కూడా విధి విధానాల్లో ప్రకటించే అవకాశం ఉంది. ఈ క్రమంలో గతంలో జారీ చేసిన కార్డులను అనర్హుల పేరుతో రద్దు చేస్తారా..? అనే సందేహాలు ప్రస్తుత లబ్దిదారుల్లో వ్యక్తమవుతున్నాయి. వార్షికాదాయం కొత్తగా కార్డులు జారీ చేసే వారికే వర్తిస్తుందా..? ఇప్పటికే కార్డులున్న వారికి కూడా వర్తిస్తుందా..? అనే దానిపై ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా చర్చ జరుగుతోంది. దీంతో కొత్త కార్డుల దరఖాస్తులు ఏమో కాని ఉన్న కార్డుదారుల్లో ఆందోళన మొదలైంది. ఇవన్నీ తేలాలంటే ప్రభుత్వం నుంచి కొత్త విధి విధానాలు విడుదల కావాల్సిందే.

కేంద్రం తక్షణమే కుల గణన చేపట్టాలి

- సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎన్.బాల మల్లేష్



నవతెలంగాణ-కాప్రా

కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా తక్షణమే కుల గణనను చేపట్టాలని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎన్.బాల మల్లేష్ అన్నారు. సోమవారం బీసీ హక్కుల సాధన సమితి మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రొయ్యల కృష్ణమూర్తి అధ్యక్షతన నీలం రాజశేఖర్ రెడ్డి భవన్, (ఈసీఐఎల్)లో జరిగిన బీసీ హక్కుల సాధన సమితి మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్యతిథిగా హాజరై మాట్లాడారు. దేశంలో కులగణనను తక్షణమే చేపట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వంలో బీసీ మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలన్నారు. రాష్ట్రంలో బీసీ కులగణనను చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించినప్పటికీ ఆచరణలో అమలు చేయడం లేదని విమర్శించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించి ఎన్నికలు నిర్వహించాలని పేర్కొన్నారు. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా సీపీఐ సహాయ కార్యదర్శి డి.దామోదర్ రెడ్డి మాట్లాడుతూ.. దేశంలో బీసీల హక్కుల కోసం పోరాటం చేయాలని కార్యకర్తకులు పిలుపునిచ్చారు. బీసీ హక్కుల సాధన కోసం జరిగే పోరాటాలకు సీపీఐ మద్దతు ఇస్తుందని తెలపారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రొయ్యల కృష్ణమూర్తి, కార్యవర్గ సభ్యురాలు జే.లక్ష్మి, బీసీ హక్కుల సాధన సమితి జిల్లా సహాయ కార్యదర్శి మంగళంపల్లి తిరుపతి, జిల్లా కోశాధికారి బాపిరాజు, జిల్లా నాయకులు డి.జంగయ్య, నాయకులు సూర వెంకటయ్య, జే.వెంకట రమణ, హుస్సేన్, కొంగ తదితరులున్నారు.

సీపీఐ(ఎం) అభివృద్ధి, విస్తరణకు కృషి చేస్తా

- జవహర్ నగర్ కార్యదర్శి శివన్నారాయణ



నవతెలంగాణ-జవహర్ నగర్

సీపీఐ(ఎం) పార్టీ అభివృద్ధికి, విస్తరణకు అహర్నిశలు కృషి చేస్తానని జవహర్ నగర్ నూతన కార్యదర్శి శివన్నారాయణ అన్నారు. సోమవారం జవహర్ నగర్ సీపీఐ(ఎం) మూడో మహాసభ బాలాజీ నగర్ లోని దళిత భవన్‌లో నిర్వహించారు. ఈ మహాసభకు కాప్రా సర్కిల్ కార్యదర్శి జి.శ్రీనివాసులు, కమిటీ సభ్యులు పి. గణేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సీతారాం ఏచూరి చిత్ర పటానికి పూల మాల వేసి సంతాపం తెలిపారు. అనంతరం మూడేండ్లలో జరిగిన పార్టీ కార్యకలాపాలను చర్చించుకొని రాబోయే మూడేండ్లలో చేసే భవిష్యత్ కార్యచరణను నిర్దేశించారు. అనంతరం జవహర్ నగర్ సీపీఐ(ఎం) నూతన కార్యదర్శిగా శివన్నారాయణను, కాప్రా మండల మహాసభకు డెలిగేట్స్‌ను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో మత్తయ్య, కే సత్యనారాయణ, లక్ష్మణ్, శీను, వెంకటేష్ పార్టీ సభ్యులు పాల్గొన్నారు.

అంగన్వాడీలను కార్మికులుగా గుర్తించాలి

- రూ. 26 వేల వేతనం, రిటైర్మెంట్ బెనిఫిట్, పెన్షన్‌ను కల్పించాలి
- అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ యూనియన్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి బి. శోభారాణి

నవతెలంగాణ-నేరేడ్‌మెట్

అంగన్వాడీ టీచర్స్, హెల్పర్లను కార్మికులుగా గుర్తించి, వారికి రూ. 26 వేల వేతనం, రిటైర్మెంట్ బెనిఫిట్, పెన్షన్‌ను సౌకర్యం కల్పించాలని అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ యూనియన్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి బి. శోభారాణి అన్నారు. కేంద్ర ట్రేడ్ యూనియన్ పిలుపు మేరకు మేడ్చల్ జిల్లాలో మల్కాజిగిరి, అల్వాల్, అలియాబాద్, కాప్రా, మౌలాలి సెక్టర్ యూనియన్ ఆధ్వర్యంలో బ్లాక్ డే సందర్భంగా బ్లాక్ బ్యాడ్జి ధరించి నిరసన చేశారు. ఈ సందర్భంగా బి. శోభారాణి మాట్లాడుతూ.. అంగన్వాడీ టీచర్స్‌ను, హెల్పర్‌లను కార్మికులుగా గుర్తించాలన్నారు. వారిని కేంద్ర ప్రభుత్వం కార్మికులుగా గుర్తించడం లేదన్నారు. వారిని కార్మికులుగా గుర్తించి ఈఎస్ఐ, పీఎఫ్ అమలు చేయాలన్నారు. మోడీ పడావో-బేటి బచావో అనే నినాదం చెప్పుతున్నారే కానీ అంగన్వాడీ వర్కర్‌లను, మహిళలుగా గుర్తించడం లేదన్నారు. అంగన్వాడీ టీచరు హెల్పర్‌పై వివక్షత వీడి రూ.26వేల వేతనంను చెల్లించాలన్నారు. లేని పక్షంలో దేశవ్యాప్తంగా అంగన్వాడీ వర్కర్స్ పోరాడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షురాలు శివరాణి, మంచు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



రూ.75 లక్షల అభివృద్ధి పనులకు కౌన్సిల్ తీర్మానం



- కొంపల్లి బ్రిడ్జి నుంచి గౌడవెల్లి ఓఆర్ఆర్ వరకు డబుల్ లైన్ రోడ్డు వేయాలని ఎంపీ ఈటల రాజేందర్‌కు వినతి

నవతెలంగాణ-మేడ్చల్

గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ కార్యాలయంలో సోమవారం మున్సిపల్ చైర్ పర్సన్ మద్దుల లక్ష్మీ శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎంపీ ఈటల రాజేందర్, ఎమ్మెల్యే మల్లారెడ్డిలు హాజరై మున్సిపాలిటీలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించారు. మున్సిపాలిటీ పరిధిలోని 15వార్డులలో రూ.75లక్షల నిధుల అంచనా వ్యయంతో గణేష్ నిమజ్జనం, బతుకమ్మ, దసరా పండుగలను నిర్వహించనున్నట్టుగా తెలిపారు. మున్సిపల్ సిబ్బందికి బట్టలు, తదితర అవసరమైన వస్తువులు ఇవ్వడానికి, డీఆర్‌సీ సెంటర్ వద్ద కంపోస్టు షెడ్డు నిర్మాణానికి, వర్షాల వల్ల రోడ్లపై ఏర్పడ్డ గుంతలు పూడ్చుటకు తదితర అభివృద్ధి పనులు చేయడానికి తీర్మానం చేశారు. కొంపల్లి బ్రిడ్జి నుండి గౌడవెల్లి ఓఆర్ఆర్ వయా అయోధ్య చౌరస్తా వరకు రోడ్డు వెడల్పు డివైడర్ వేసి డబుల్ లైన్ రోడ్డు నిర్మించి రోడ్డువెంట స్ట్రీట్ లైట్స్‌ను ఏర్పాటు చేయాలని ఎంపీ ఈటల రాజేందర్‌కు చైర్ పర్సన్ మద్దుల లక్ష్మి శ్రీనివాస్ రెడ్డి వినతిపత్రం అందజేశారు. ఈ సమావేశంలో కమిషనర్ ఎ.స్వామి, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, మేనేజర్ శ్రీనివాస్ గౌడ్, డీఈఈ దుర్గ ప్రసాద్, జేఏవో ప్రణతి రెడ్డి, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

నాగారంలో వరద సమస్యను పరిష్కరిస్తాం



- మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్

నవతెలంగాణ-కీసర

వరదల వల్ల నాగారం మున్సిపల్ పరిధిలోని వివిధ కాలనీలు నీట మునుగుతున్నాయని, వరద ప్రభావిత ప్రాంతాలకు శాశ్వత పరిష్కారం చూపుతానని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. సోమవారం నాగారం మున్సిపాలిటీలో చైర్మెన్ కౌకుంట్ల చంద్రారెడ్డితో పాటు అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. శాశ్వత పరిష్కారం కోసం మున్సిపల్ డీఈ రఘుకు ఎస్టిమేషన్ ఇవ్వాలని కోరారు. నాగారం మున్సిపల్ చైర్మెన్, కౌన్సిలర్ బిజ్జ శ్రీనివాస్ గౌడ్, ఎంపీ ఈటల రాజేందర్‌కు సమస్యలు వివరించారు. బాలాజీ నగర్, జవహర్ నగర్, దమ్మాయిగూడ పరివాహక ప్రాంతంలోని వరద నీరు నేరుగా నాగారంలోని కాలనీల మీదుగా రావటంతో నాగారం ప్రజలకు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఎంపీకి తెలిపారు. స్పెషల్ ఫండు కేటాయించి తక్షణం ఈ సమస్యకు పరిష్కారం చూపాలని ఈటల రాజేందర్‌ను కోరారు. కార్యక్రమంలో పలు కాలనీవాసులు పాల్గొన్నారు.

సల్ జల్ మిత్రపై వాటర్ మెన్లకు శిక్షణ





నవతెలంగాణ-శామీర్‌పేట

శామీర్‌పేట మండల పరిషత్ కార్యాలయం సమావేశ మందిరంలో మిషన్ భగీరథ శాఖ డీఈ విజయశ్రీ, డీఈ మహేందర్ ఆధ్వర్యంలో సల్ జల్ మిత్ర పై గ్రామ మంచినీటి సహాయకులకు నాలుగు రోజుల శిక్షణ కార్యక్రమం సోమవారం ప్రారంభించారు. ఈ సమావేశంలో మేడ్చల్, శామీర్ పేట, మూడుచింతలపల్లి మండలాల గ్రామ మంచినీటి సహాయకులకు నీటి సరఫరా పథకం కోసం చిన్నపాటి మరమ్మతులు, బోరు బావులు, చేతి పంపు బోర్ పంపులు, సింగిల్ త్రీఫేజ్ మోటార్ల, హెచ్ఎస్‌సీ ట్యాప్, పైప్‌లైన్ లీకేజీ అరెస్టులు మరమ్మతులు, నీటి నాణ్యతపై అవగాహన కల్పిస్తున్నామని అధికారులు తెలిపారు. కొల్తూరు గ్రామానికి చెందిన లక్ష్మారెడ్డి మెకానిక్ సమక్షంలో మోటార్‌ల పనితీరు, కరెంటు సమస్యలపై వివరించారు. కార్యక్రమంలో ఎంపీడీఓలు మమతా భాయి, వత్సల దేవి, వసంతలక్ష్మి, ఏఈఈలు స్వాతి, శ్యామ్యల్, అఖిల, శ్రీదేవి, విద్యాసాగర్. ఆయా మండలాల వాటర్ మెన్‌లు పాల్గొన్నారు.

ఆశా వర్కర్లను కార్మికులుగా గుర్తించాలి

- రాష్ట్ర ఆశా వర్కర్స్ యూనియన్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా సహాయ కార్యదర్శి జయప్రద



నవతెలంగాణ-కీసర

ఆశా వర్కర్లను కార్మికులుగా గుర్తించాలని తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా సహాయ కార్యదర్శి జయప్రద ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం కేంద్ర ట్రేడ్ యూనియన్ పిలుపు మేరకు కీసర ఆశా వర్కర్స్ యూనియన్ కీసర బ్లాక్ డే సందర్భంగా బ్లాక్ బ్యాడ్జీ ధరించి నిరసన చేశారు. ఈ సందర్భంగా జయప్రద మాట్లాడుతూ.. ఆశా వర్కర్లను కార్మికులుగా గుర్తించి రూ. 26 వేతనం ఇవ్వాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్, పెన్షన్ ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈఎస్ఐ, పీఎఫ్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. భేటీ పడావో- బేటి బచావో అనే నినాదం చెప్పుతున్న మోడీ ఆశా వర్కర్లను మహిళలుగా గుర్తించడం లేదన్నారు. ఆశాలపై వివక్షత వీడి ఫిక్స్‌డ్ వేతనం చెల్లించాలన్నారు. లేని పక్షంలో దేశవ్యాప్తంగా ఆందోళన చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో కీసర నాయకులు సునీత, సువర్ణ, రేణుక, యాదమ్మ, నవ్య, పాల్గొన్నారు.

దమ్మాయిగూడలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన



నవతెలంగాణ-కీసర

దమ్మాయిగూడ మున్సిపల్ పరిధిలోని 5వ వార్డులో రూ. 20 లక్షల ఎమ్మెల్సీ నిధులతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు చైర్ పర్సన్ వసుపతి ప్రణీత శ్రీకాంత్ గౌడ్ సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. దశల వారీగా ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు కౌన్సిలర్ కొత్త సురేఖ భాస్కర్ గౌడ్, ప్రజా ప్రతినిధులు కాలనీ ప్రెసిడెంట్‌లు, మహిళలు, కాలనీ వాసులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

డ్రయినేజీ నీటితో ప్రయాణికుల అవస్థలు



నవతెలంగాణ-మేడ్చల్

మేడ్చల్ పట్టణంలోని ఆర్టీసీ బస్ డిపోలో పొంగిపొర్లుతున్న డ్రయినేజీ నేటితో ఆర్టీసీ సిబ్బంది, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. డ్రయినేజీ నీరు డిపో ఆవరణలో ప్రవహించడం వల్ల విద్యార్థులు, ప్రయాణికులు, సిబ్బంది రోగాల బారిన పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తేలికపాటి వర్షానికి సైతం డ్రయినేజీ పొంగి నీరు డిపో ఆవరణలో ప్రవహిస్తోందని సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లినా చర్యలు తీసుకోలేదని పలువురు మండిపడుతున్నారు. తక్షణమే మున్సిపల్ అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

పొదుపు సంఘంలో జరిగిన అవకతవగలపై విచారణ చేపట్టాలి



నవతెలంగాణ-మేడ్చల్

మేడ్చల్ మండలం డబీల్‌పూర్ గ్రామంలోని ఓ మహిళా స్వయం సహాయక సంఘంలో జరిగిన అవకతవకలపై సోమవారం మండల స్థాయి అధికారులు విచారణ చేపట్టారు. ఏపీఎం శేఖర్, డీపీఎం ప్రభాకర్‌లు విచారణ చేపట్టారు. కాగా గ్రామంలోని సంతోషిమాత పొదుపు సంఘంలో రూ.3లక్షలు గ్రూప్ సభ్యులకు తెలియకుండా గ్రూప్ లీడర్, వీవోఏ విత్ డ్రా చేయడంపై గ్రూప్ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కాగా ఏపీఎం శేఖర్, డీపీఎం ప్రభాకర్‌లు గ్రామంలో పర్యటించి ఎస్బీఐ బ్యాంకు మేనేజర్‌తో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. క్లస్టర్ కోఆర్డినేటర్ భారతి నిర్లక్ష్యం వల్లనే సంబంధిత గ్రూప్ లీడర్, వీవోఏ రూ.3 లక్షలు ఎస్బీఐ బ్యాంక్ నుండి విత్ డ్రా చేసినట్లుగా వారు ఆరోపించారు. విషయం తెలుసుకున్న గ్రూప్ సభ్యులు ఇదేంటని రెండు రోజుల క్రితం మండల సమైక్య భవనంలో సీసీ భారతిని ప్రశ్నించగా తమపై దురుసుగా ప్రవర్తిస్తూ రూంలో నిర్బంధించే ప్రయత్నం చేసిందని వారు వాపోయారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు రుణాల మంజూరు, అధికారుల నిర్లక్ష్యంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

విభిన్న పాత్రల్లో అమృత ప్రతిభ

విభిన్న పాత్రల్లో, అబ్బురపరిచే నటనతో దశాబ్ద కాలంగా రంగస్థల కళాకారిణిగా రాణిస్తున్నారు సోమిశెట్టి అమృతవర్షిణి. ఇటు బుల్లితెర అటు వెండితెరపైనా తన అభినయంతో ప్రేక్షకులను తన్మయులను చేస్తున్నారు. రంగస్థలంలో కళాకారిణిగా పలు వైవిధ్యమైన పాత్రలు పోషిస్తూ సృజనాత్మకతను ప్రదర్శిస్తున్నారు. కథానాయికగా, తల్లిగా, విలన్‌గా, మహారాణిగా .. ఇలా అనేక పాత్రల్లో నటించారు. పాత్ర ఏదైనా విభిన్నంగా ఆవిష్కరించాలని తపిస్తున్న ఆమె పరిచయం నేటి మానవిలో...



గుంటూరు నగరానికి చెందిన అమృతవర్షిణి కళాకారిణిగా రాణించటానికి భర్త సోమిశెట్టి మధుసూదన చక్రపాణి కూడా ఎంతో సహకరిస్తున్నారు. ఎంబిఎ (హెచ్ఆర్), హిందీ లాంగ్వేజ్ పండిట్ (హెచ్‌పిటి) పూర్తిచేసిన ఆమె ప్రస్తుతం నాగార్జున యూనివర్సిటీలో ఎంఎ థియేటర్ ఆర్ట్స్ రెండో ఏడాది చదువుతున్నారు. తనకు నచ్చిన రంగస్థలంలో కళాకారిణిగా రాణించాలని నిర్ణయించుకున్నారు. 2014 జూన్‌లో నాటక రంగ ప్రవేశం చేయటానికి తొలి గురువు చెరుకూరి సాంబశివరావు సహకరించారు. పౌరాణికంలో నిభానుపూడి సుబ్బరాజు ఓనమాలు దిద్దించారు. కాకినాడకు చెందిన డైరెక్టర్ డాక్టర్ ప్రసాద్ స్టేజ్‌పై నటనలో మెళకువలను నేర్పించారు. పలు సాంఘిక, పౌరాణిక, జానపద నాటికలు, నాటకాల్లో ఆమె నటనా ప్రతిభకు ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఎంతో పేరుప్రఖ్యాతులు వచ్చాయి.



తాతయ్య స్ఫూర్తితో...

అమృత వర్షిణి తాత ములుగు వీరభద్రరావు ప్రముఖ రంగస్థల నటులు. ఆయన్ని స్ఫూర్తితోనే ఈమె నాటకరంగంలోకి ప్రవేశించారు. రామాంజనేయయుద్ధంలో రాముడు, కురుక్షేత్రంలో కృష్ణుడు, కార్యవర్థి బాలనాగమ్మ, చింతామణిలో బిళ్వమంగళుడు, భవానీశంకరుడు, భక్త కన్నప్పలో కైలాసనాథశాస్త్రిగా వీరభద్రరావు నటించారు. అమృత తల్లి విజయదుర్గ కూడా రంగస్థలంలో ప్రతిభాశాలి. గతంలో ఆమె చంద్రమతి, చింతామణి వంటి నాటకాల్లో నటించారు. రేడియో ఆర్టిస్ట్‌గానూ పనిచేశారు. అమృత వర్షిణి పౌరాణికం బంగారుబాట, ఇంటింటి కథ, అష్టపది, కిడ్నాప్, హరిశ్చంద్ర, చింతామణి, పాదుకాపట్టాభిషేకం, యయాతి, సౌందర్య భారతం, అక్షయ, మరో దేవాలయం, యాది, హర్షరుతువు, ఉయ్యాలా, అనుబంధం, నాగూడు, స్వర్ణకమలాలు, ప్రక్షాళన తదితర నాటకాల్లో నటించారు.

'పాదుక'లో కైక, 'యయాతి'లో దేవయాని, భక్తకన్నప్పలో 'నీలా', హరిశ్చంద్రలో 'చంద్రమతి', బాలనాగమ్మలో 'బాలనాగమ్మ', ఝాన్సీ లక్ష్మీభాయిలో 'ఝాన్సీ', మాధవరంలో 'గుండమ్మ'గా నటించారు.

నటిగా గుర్తింపు

ఈటీవీలో ప్రసారమైన మనసు–మమత సీరియల్‌లో తల్లిపాత్రలోనూ, వసంత కోకిలలో కన్నింగ్ క్యారెక్టర్‌లోనూ నటించారు. అలిపిరిలో అల్లంత దూరంలో సినిమాలోనూ తల్లి పాత్రలో కనిపించారు. బతక నివ్వండి, బృందావనం, ఇంకెన్నాళ్ళు, యాదిలో యాదమ్మ క్యారెక్టర్, గోమాలక్ష్మిలో వెంకటలక్ష్మి క్యారెక్టర్, బృందావనంలో సంధ్య, కొత్తలో అక్షయగా బాగా గుర్తింపు పొందారు. సౌందర్య భారతంలో రోసి క్యారెక్టర్ చేశారు. వైఎస్ కృష్ణేశ్వరరావు, విద్యాసాగర్, వంకాయ సత్యనారాయణ, నాయుడు గోపి, గోపరాజు విజయ్, తుళ్లూరు మధు, మునిపల్లె విద్యాధర, గుడివాడ సత్యనారాయణ, వెనిగళ్ల సాంబిరెడ్డి దర్శకత్వంలో వచ్చిన నాటికల్లోనూ అమృత నటించారు.

> **యువత ముందుకు రావాలి**
>
> టెక్నాలజీ ఎంత విస్తరిస్తున్నా, సినిమా కొత్తరూపం తీసుకున్నా నేటికీ నాటకరంగానికి ఆదరణ ఉంది. అలాంటి నాటక రంగంలో నిష్ణాతులైతే ఏ రంగంలోనైనా రాణించొచ్చు. అందుకే యువత ఇంకా ముందుకు రావాలి. నాటకం ఒక తల్లి బిడ్డకి సంస్కారం నేర్పినట్లు...మనం ఎలా బతకాలో నేర్పిస్తుంది.
>
> - సోమిశెట్టి అమృతవర్షిణి.

అమృతలహరి థియేటర్ ఆర్ట్స్‌తో...

2022లో అమృతలహరి థియేటర్ ఆర్ట్స్ అండ్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్‌ను స్థాపించి ప్రముఖ రచయిత తాళబత్తుల వెంకటేశ్వర రావు సహకారంతో 'నాన్న నేను వచ్చేస్తా' అనే నాటికను 70 సార్లు ప్రదర్శించారు. ఈ బృందంలో ఉన్న పూర్ణసత్యం, విసిహెచ్ ప్రసాద్, కత్తి శ్యామ్‌ప్రసాద్, ఎకెడి హాసన్, వై.సాయితేజ, ఇ.భాగ్యరాజ్, ఎల్.అనిల్, జి.లహరి సహకారంతో ముందుకు సాగుతున్నారు. హర్ష క్రియేషన్స్ అండ్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్‌లో ట్రెజరర్‌గా, పిఎంకెఎం ఫైన్ ఆర్ట్స్ సంస్థకు జనరల్ సెక్రెటరీగా ఆమె బాధ్యతలు నిర్వహిస్తున్నారు.

అవార్డులు

అమృత వర్షిణి తన నటనకు గాను పలు ప్రతిష్టాత్మక అవార్డులు అందుకున్నారు. పరిషత్‌లలో ఉత్తమ నటి, సహాయనటి, హాస్యనటి, భోగాపురం కళా పరిషత్ ద్వారా నట విదూషీమణి బిరుదు అందుకున్నారు. 2014లో గరుడ సౌందర్యభారతం నాటిక ఉత్తమ నటిగా, 2016లో యాది నాటికలో యాదమ్మ క్యారెక్టర్‌కు గరుడ ఉత్తమ నటితో పాటు నంది అవార్డు కూడా ఈ నాటికలో వచ్చింది. అదే ఏడాది యయాతి పద్యనాటకంలో దేవయాని పాత్రకు ఉత్తమ ద్వితీయ నటి గరుడ అవార్డు అందు కున్నారు. అలాగే 2022లో జమునా రాయులు స్మారక పురస్కారం, 2018లో కళారంజని పరిషత్ భీమవరం వారి మహానటి సావిత్రి అవార్డు, వీణ అవార్డ్స్ యయాతి పద్యనాటకంలో సహాయనటి, పాదుకా పట్టాభిషేకంలో సహాయనటి, 2024లో జైజవాన్–జై కిసాన్ పరుచూరి కళాపరిషత్ ఉత్తమ నటి, భోగాపురం కళాపరిషత్ ద్వారా నటవిదూషీమణి పురస్కారాలు అందుకున్నారు.

- యడవెల్లి శ్రీనివాస్



తిన్న తర్వాత...

నేటి బిజీ లైఫ్‌లో మనం చాలాసార్లు మన ఆరోగ్యంపై శ్రద్ధ చూపడం లేదు. పని ఒత్తిడి వ్యక్తిని చుట్టుముడుతుంది. కాబట్టి ఫిట్‌గా ఉంచుకోవడంలో వెనుకబడుతున్నాం. ఆరోగ్యంగా ఉండాలంటే



మంచి ఆహారం, వ్యాయామం చాలా ముఖ్యం. చాలామందికి జిమ్‌కి వెళ్లడానికి, యోగా చేయడానికి లేదా ఇతర వ్యాయామాలు చేయడానికి సమయం ఉండదు. అటువంటి పరిస్థితిలో, తిన్న తర్వాత కాసేపు వాకింగ్ చేస్తే మిమ్మల్ని మీరు ఫిట్‌గా ఉంచుకోవచ్చు. అయితే నడక వల్ల మీరు ఎప్పుడు ప్రయోజనం పొందుతారో తెలుసుకోవడం కూడా ముఖ్యం. తిన్న తర్వాత నడవడం వల్ల చాలా ప్రయోజనాలు ఉన్నాయి.

ఓ సర్వే ప్రకారం.. తిన్న తర్వాత నడవడం మన జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. ఆహారం త్వరగా జీర్ణమవుతుంది. భోజనం చేసిన తర్వాత పడుకోకూడదు. ముఖ్యంగా రాత్రి భోజనం చేసిన తర్వాత కొంత సేపు నడవాలి. ఇది పెప్టిక్ అల్సర్స్, మూడ్ స్వింగ్స్, డైవర్టిక్యులర్ డిసీజ్, మలబద్ధకం, కొలొరెక్టల్ క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది.

భోజనం చేసిన తర్వాత నడవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు అదుపులో ఉంటాయి. టైప్–1, టైప్–2 మధుమేహ వ్యాధిగ్రస్తులు భోజనం చేసిన తర్వాత 10 నిమిషాల నడకను వారి దినచర్యలో చేర్చుకోవాలి.

భోజనం చేసిన తర్వాత నడవడం వల్ల గుండె జబ్బులు కూడా రాకుండా ఉంటాయి. కాబట్టి తిన్న తర్వాత దాదాపు 5 నుంచి 15 నిమిషాలు నడవండి. ఇది మీకు బాగా నిద్రపోవడానికి, మీ శరీరంలో రక్త ప్రసరణను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. ▪

శాసన సంస్థల సహకారమే కీలకం

(మొదటిపేజీ తరువాయి)

ఆకాంక్షలను నెరవేర్చడంలో తాము ఎంతవరకు సఫలమయ్యామో ఆలోచించుకోవాలని, ఈ ఆత్మపరిశీలన లేకుండా సమ్మిళిత అభివృద్ధి కల సాకారం కాదన్నారు. దేశ పార్లమెంటు ఆమోదించిన చారిత్రాత్మక చట్టాలు, దేశంలో అభివృద్ధిని వేగవంతం చేశాయని తెలిపారు. దేశ పురోగతిని మరింత కలుపుకొని పోయేలా చేసిందని, దీని ప్రయోజనాలు సమాజంలోని చివరి వ్యక్తికి చేరుతున్నాయని అన్నారు. చట్టసభల సామర్థ్యాన్ని, పనితీరును మెరుగుపరచడానికి సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించాలని ఆయన నొక్కి చెప్పారు. ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా పాలనా వ్యవస్థను తీర్చిదిద్దడంతోనే దేశ భవిష్యత్తు ఉజ్వలంగా ఉంటుందన్నారు. సమ్మిళిత పాలన స్ఫూర్తికి భారత రాజ్యాంగం బలమైన ఉదాహరణ అని అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజల భాగస్వామ్యం పెరగాలని చెప్పారు. శాసనసభలు అట్టడుగు స్థాయి సంస్థలతో, ముఖ్యంగా పంచాయతీరాజ్ సంస్థలతో కలిసి పనిచేయాలని సూచించారు. అలా చేయడంతోనే ప్రజల అవసరాలు, ఆకాంక్షలను తీర్చే తమ బాధ్యతలను మరింత సమర్థవంతంగా నిర్వర్తించగలుగుతారని అన్నారు. సమావేశంలో రాజ్యసభ డిప్యూటీ చైర్మెన్ హరివంశ్ నారాయణ సింగ్, తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్, వివిధ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల నుంచి అసెంబ్లీ స్పీకర్లు, శాసన మండలి చైర్మెన్లు హాజరయ్యారు.

సంక్షేమ పథకాలన్నింటికీ ఒకే కార్డు

సమీక్షలో సీఎం రేవంత్‌రెడ్డి

నవతెలంగాణ బ్యూరో – హైదరాబాద్

రాష్ట్రంలోని ప్రతీ కుటుంబానికి ఫ్యామిలీ డిజిటల్ కార్డును ఇచ్చేందుకు ప్రభుత్వం యోచిస్తోంది. రేషన్, ఆరోగ్య, ఇతర సంక్షేమ పథకాలన్నింటినీ ఒకే కార్డు ద్వారా అందించాలని నిర్ణయించింది. ఇదే అంశంపై సోమవారం హైదరాబాద్‌లోని తన నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. వైద్యారోగ్య, పౌర సరఫరాల శాఖ ఉన్నతాధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ... కుటుంబాల సమగ్ర వివరాల నమోదుతో రాజస్థాన్, హర్యానా, కర్నాటకల్లో ఇప్పటికే కార్డులిచ్చారని గుర్తుచేశారు. ఈ నేపథ్యంలో ఆయా రాష్ట్రాల్లో వాటిపై అధ్యయనం చేయాలని ఆదేశించారు. వాటితో కలుగుతున్న ప్రయోజనాలు, ఇబ్బందులపై లోతైన పరిశీలన చేసి, ఒక సమగ్ర నివేదికను సమర్పించాలని సూచించారు.

రాష్ట్రవ్యాప్తంగా ప్రతీ శాసనసభ నియోజకవర్గంలోని ఒక పట్టణాన్ని, గ్రామాన్ని ఎంచుకుని, అక్కడ పైలెట్ ప్రాజెక్టు కింద ఫ్యామిలీ డిజిటల్ కార్డులకు సంబంధించిన కార్యాచరణను ప్రారంభించాలని ఆదేశించారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా ఆయా కార్డులను రూపొందించాలని మార్గదర్శనం చేశారు. వాటితో లబ్దిదారులు రాష్ట్రంలో ఎక్కడైనా రేషన్, ఆరోగ్య సేవలు పొందేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ఫ్యామిలీ డిజిటల్ కార్డుల్లో ప్రతీ కుటుంబ సభ్యుని హెల్త్ ప్రొఫైల్ ఉండాలనీ, అది దీర్ఘకాలంలో వైద్య సేవలకు ఉపయోగపడుతుందని సీఎం ఈ సందర్భంగా అభిప్రాయపడ్డారు. ఆయా కుటుంబ సభ్యులు తమ కుటుంబాల్లో సభ్యుల కలయిక, తొలగింపునకు సంబంధించి ఎప్పటికప్పుడు కార్డును అప్‌డేట్ చేసుకునేలా కార్డుల్లో వెసులుబాటు కల్పించాలని అన్నారు. వాటి మానిటరింగ్‌కు జిల్లాల వారీగా వ్యవస్థలను ఏర్పాటు చేయాలంటూ ఆయన ఆదేశించారు. ఈ సమావేశంలో మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, దామోదర రాజనర్సింహ, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి అజిత్‌రెడ్డి, కార్యదర్శులు చంద్రశేఖరరెడ్డి, సంగీత సత్యనారాయణ, పౌర సరఫరాల శాఖ కమిషనర్ డీఎస్ చౌహాన్, ఆరోగ్య శాఖ కార్యదర్శి క్రిస్టియానా జడ్ చోంగ్తూ తదితరులు పాల్గొన్నారు.

మార్పు కోసం కృషి చేస్తా

(మొదటిపేజీ తరువాయి)

సవాళ్ళను అర్థం చేసుకుని, ప్రజల ఆశయాలను, వారి ఆకాంక్షలను నెరవేర్చడానికి కృషి చేస్తానన్నారు.

"నేనేమీ మాంత్రికుడిని కాను. ఈ దేశంలో పుట్టిన సాధారణ పౌరుడిని. నాకు కొన్ని సమర్ధతలు వున్నాయి, లోపాలు వున్నాయి. నాకు తెలిసిన విషయాలు, తెలియని అంశాలు చాలా వున్నాయి. ప్రజల ప్రతిభను, వారి నైపుణ్యాలను అత్యంత సమర్ధవంతంగా ఉపయోగించుకోవడం, ఈ దేశాన్ని ముందుకు నడిపించేందుకు మెరుగైన నిర్ణయాలు తీసుకోవడం నా మొదటి కర్తవ్యం."అని పేర్కొన్నారు. ప్రమాణ స్వీకారం అనంతరం ఆయన ఎక్స్‌లో ఒక పోస్టు పెట్టారు. 'ఈ దేశ పునరుజ్జీవన శకాన్ని ఆరంభించడంలో మీ బాధ్యతలను నెరవేర్చండి, మీ సమిష్టి కృషి, సేవల కోసం ఎదురుచూస్తున్నా" అని ఆయన ప్రజలనుద్దేశించి వ్యాఖ్యానించారు. శాంతియుతంగా అధికార బదిలీకి వీలు కల్పించినందుకు మాజీ అధ్యక్షుడు రణిల్ విక్రమసింఘెకు కృతజ్ఞతలు తెలియజేశారు.

ప్రధాని గుణవర్ధనె రాజీనామా

శ్రీలంక ప్రధాని దినేష్ గుణవర్ధనె సోమవారం తన పదవికి రాజీనామా చేశారు. కొత్త అధ్యక్షుడి ప్రమాణ స్వీకారానికి ముందుగానే ఆయన రాజీనామా వెలువడింది. 2022 జులై నుండి ఆయన ఈ పదవిలో వున్నారు.

భారత్‌తో మరింత బలమైన బంధం

భారత్, శ్రీలంకల మధ్య సంబంధాలను మరింత బలోపేతం చేయడంపైనే దృష్టి పెట్టనున్నట్లు దిసనాయకె పేర్కొన్నారు. ఆదివారం తనను అభినందించిన భారత ప్రధాని మోడీకి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు ఆయన ఎక్స్‌లో ఒక పోస్టు పెట్టారు. ఇరు దేశాల మధ్య సహకారాన్ని పెంచుకునే దిశగా కృషి చేస్తామన్నారు. ఇరు దేశాల ప్రజల ప్రయోజనాల కోసం, మొత్తంగా ఈ ప్రాంత అభివృద్ధి కోసం మరింతగా సహకరించుకునే దిశగా మనం కలిసి కృషి చేయాలని పేర్కొన్నారు. మన దేశాల మధ్య బంధాన్ని మరింత దృఢపరుచుకునే దిశగా మీ నిబద్ధతకు ధన్యవాదాలు అని వ్యాఖ్యానించారు. అధ్యక్షుడిగా ఎన్నికైన వెంటనే దిసనాయకెకు మోడీ అభినందనలు తెలియచేశారు. పొరుగు దేశాలకు ప్రాధాన్యతనిచ్చే భారత విధానంలో శ్రీలంకకు ప్రత్యేక స్థానముందని ఆయన పేర్కొన్నారు. ఇరు దేశాల మధ్య బహుముఖ సహకారాన్ని మరింత పెంచుకోవాల్సి వుందని ఆకాంక్షించారు.

కలిసి పనిచేద్దాం : జిన్‌పింగ్

శ్రీలంక అధ్యక్షుడు దిసనాయకెతో కలిసి పనిచేసేందుకు ఎదురుచూస్తున్నట్లు చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ పేర్కొన్నారు. దేశాధ్యక్షునిగా ప్రమాణ స్వీకారం చేసిన ఆయనకు అభినందనలు తెలియజేస్తూ సందేశం పంపారు. చైనా–శ్రీలంక దేశాల మధ్య సంబంధాల అభివృద్ధికి తాను చాలా ప్రాధాన్యతనిస్తున్నట్లు చెప్పారు. మన సాంప్రదాయ స్నేహ బంధాన్ని కొనసాగించేందుకు, పరస్పరం రాజకీయ విశ్వాసాన్ని పెంపొందించుకునేందుకు మనం కలిసి పనిచేయాలని జిన్‌పింగ్ పేర్కొన్నారు.

రాహుల్ గాంధీ అభినందనలు

శ్రీలంక కొత్త అధ్యక్షుడు దిసనాయకెకు ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అభినందనలు తెలియజేశారు. పరస్పర వృద్ధి, పురోగతి దిశగా మన దేశాలు కలిసి ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

కాంగ్రెస్ అభినందనలు

శ్రీలంకతో సంబంధాలను పటిష్టపరుచుకునేందుకు భారత ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారని కాంగ్రెస్ సోమవారం పేర్కొంది. కొత్త అధ్యక్షుడు దిసనాయకెకు అభినందనలు తెలియజేసింది. బహుముఖ సహకారాన్ని కలిగిన సుసంపన్నమైన వారసత్వాన్ని ఇరు దేశాలు కలిగివున్నాయని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఎక్స్‌లో పేర్కొన్నారు.

విద్యార్థి దశలోనే వామపక్షాల వైపునకు..

'ఎకెడి'గా అందరికీ సపరిచితులైన దిసనాయకె విద్యార్థి దశలోనే వామపక్ష రాజకీయాల్లోకి ప్రవేశించారు. దేశం, పాలక వర్గం పట్ల ఆ యువకుడికి గల అభిప్రాయాలే మార్క్సిస్ట్–లెనినిస్ట్ మూలాలు కలిగిన జనతా విముక్తి పెరుమునా విద్యార్థి విభాగం వైపునకు నడిపించాయి. రాజకీయాలతో ఏ మాత్రమూ సంబంధం లేని చిన్నపాటి రైతు కుటుంబం నుండి ఆయన వచ్చారు. ప్రభుత్వ సర్వే శాఖలో ఆయన తండ్రి చిరుద్యోగి. తల్లి గృహిణి. 1980వ దశకం చివరి నుండి పార్టీ రాజకీయ ప్రొఫైల్ గణనీయంగా మారుతూ వచ్చింది. 2004–2005లో చంద్రికా కుమారతుంగ బండారునాయకె ప్రభుత్వంలో వ్యవసాయ మంత్రిగా పనిచేశారు.

ముందున్న సవాళ్లు

అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎంఎఫ్)తో కుదుర్చుకున్న ఒప్పందం మేరకు తన ముందు అధ్యక్షుడు రణిల్ విక్రమసింఘె చేపట్టిన పొదుపు చర్యలను సడలిస్తానని ఎన్నికల ప్రచారం సందర్భంగా దిసనాయకె హామీ ఇచ్చారు. వాటిపై చర్యలు తీసుకోవడం ప్రస్తుతం ఆయన ముందున్న ప్రధాన సవాళ్లలో ఒకటిగా వుంది. అయితే ఈ ఒప్పందానికి సంబంధించిన ప్రాథమిక నిబంధనల్లో వేటినైనా సవరించిన పక్షంలో ఐఎంఎఫ్ నుండి విడుదల కావాల్సిన 300కోట్ల డాలర్ల రుణ మొత్తాలు ఆగిపోయే ప్రమాదముందని ఇప్పటికే విక్రమసింఘె హెచ్చరించారు.

దేశ సవాళ్ళను ఎదుర్కొనడంలో ఇతరులతో కలిసి పనిచేయడానికి సిద్ధంగా వున్నానని చెప్పారు. ప్రభుత్వం లేదా ఒక పార్టీ లేదా ఒక వ్యక్తి ఈ ముదిరిన సంక్షోభాన్ని పరిష్కరించలేరని, అందరూ కలిసి సంక్షోభ పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి వుంటుందని చెప్పారు.

వెనిజులా విదేశాంగ మంత్రి అభినందనలు

శ్రీలంక అధ్యక్షుడిగా ఎన్నికైన వామపక్ష నేత దిసనాయకెకు వెనిజులా విదేశాంగ మంత్రి యివాన్‌గిల్ అభినందనలు తెలియచేశారు. శ్రీలంక ప్రజలకు సంఘీభావాన్ని ప్రకటిస్తూ ఇరు దేశాల మధ్య గల 37ఏండ్ల బంధాన్ని మరింత బలోపేతం చేసుకునేందుకు తమ ప్రభుత్వం నిబద్ధతతో వుందని చెప్పారు. పరస్పర అభివృద్ధి, సహకారంపై దృష్టి పెట్టేలా సంబంధాలను మెరుగు పరుచుకోవాలని ఆకాంక్షిస్తున్నట్లు చెప్పారు.

పార్లమెంట్ ఎన్నికల్లో పోటీకి ఉమ్మడి వేదిక

రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఉమ్మడి వేదికను ఏర్పాటు చేయాలని యునైటెడ్ నేషనల్ పార్టీ (యూఎన్‌పీ) నిర్ణయించింది. ఈ మేరకు సోమవారం ఉదయం మాజీ అధ్యక్షుడు రణిల్ విక్రమసింఘె, సీనియర్ నేతలతో సమావేశమయ్యారు.

ఉమ్మడి వేదిక ఏర్పాటులో పాలు పంచుకోవాల్సిందిగా సమాజి జన బలవేగయ (ఎస్‌జేబీ)ని ఆహ్వానించాలని కూడా నిర్ణయించారు. రాబోయే ఎన్నికల్లో పటిష్టమైన ఫ్రంట్ ఏర్పడేలా ఈ రెండు గ్రూపులు తిరిగి ఏకం కావాలని ప్రజలు చేస్తున్న విజ్ఞప్తులను దృష్టిలో వుంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. జేవీపీ నేతృత్వంలోని ఎన్‌పీపీని దీటుగా ఎదుర్కొనేందుకు ఇతర పార్టీలను కూడా కలుపుకుని పోవాలని నిర్ణయించారు.

> ## దిసనాయకె కంగ్రాట్స్
> ### సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో
>
> **న్యూఢిల్లీ :** శ్రీలంక అధ్యక్ష ఎన్నికల్లో విజయం సాధించిన మార్క్సిస్ట్ నేత అనూర దిసనాయకెను సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో అభినందించింది. పెద్ద ఎత్తున ప్రజా పోరాటాల అనంతరం జరిగిన అధ్యక్ష ఎన్నికల్లో నిర్ణయాత్మకమైన తీర్పునిచ్చిన ఓటర్లను అభినందించింది. ఈ మేరకు పొలిట్‌బ్యూరో ఒక ప్రకటన విడుదల చేసింది. జనతా విముక్తి పెరుమనా (జేవీపీ) నేతృత్వంలోని నేషనల్ పీపుల్స్ పవర్ (ఎన్‌పీపీ) నేత అనూర దిసనాయకె దేశ 9వ కార్యనిర్వాహక అధ్యక్షుడిగా విజయం సాధించారు. దేశ చరిత్రలోనే మొదటిసారిగా ఈ ఎన్నికల్లో వామపక్ష నేత విజయం సాధించడం చారిత్రకమైనదని పొలిట్‌బ్యూరో పేర్కొంది. మైనారిటీల హక్కులకు హామీ కల్పిస్తూ, సామాజిక ఆర్థికాభివృద్ధి, పురోగతి, సంక్షేమ పంథాలో దేశానికి దిసనాయకె నాయకత్వం వహించగలరని విశ్వసిస్తున్నట్లు పేర్కొంది. ఆయన చేపట్టే కార్యక్రమాల్లో, కృషిలో విజయం సాధించాలని ఆశిస్తున్నట్లు పొలిట్‌బ్యూరో పేర్కొంది.

బాలల అశ్లీల చిత్రాలు చూడటం నేరమే

న్యూఢిల్లీ: పోక్సో చట్టం ప్రకారం బాలల పోర్నోగ్రఫీ చిత్రాలు, వీడియోలు చూడడం, వాటిని డౌన్‌లోడ్ చేసి నిల్వ చేసుకోవడం నేరమని సుప్రీంకోర్టు సోమవారం కీలకమైన తీర్పు ఇచ్చింది. బాలల అశ్లీల (పోర్నోగ్రఫీ) చిత్రాలు చూసి, వాటిని డౌన్‌లోడ్ చేసుకున్నంత మాత్రాన ఆ చర్యలను నేరంగా పరిగణించలేమంటూ మద్రాస్ హైకోర్టు గతంలో ఇచ్చిన తీర్పును ప్రధాన న్యాయమూర్తి డీవై చంద్రచూడ్ నేతృత్వంలో జస్టిస్ జేబీ పార్దివాలా, జస్టిస్ మనోజ్ మిశ్రాతో కూడిన త్రిసభ్య బెంచ్ తోసిపుచ్చింది. బాలలపై లైంగిక వేధింపులను నిరోధించేందుకు తీసుకొచ్చిన పోక్సో చట్టంపై సుప్రీంకోర్టు ఈ కీలక తీర్పు వెలువరించింది.

కేసు పూర్వాపరాలు

తన మొబైల్‌లో చైల్డ్ పోర్నోగ్రఫీని డౌన్‌లోడ్ చేసుకున్న 28 సంవత్సరాల ఎస్.హరీష్ అనే యువకుడిపై నమోదు చేసిన కేసును గతంలో మద్రాస్ హైకోర్టు కొట్టివేస్తూ అతనిపై క్రిమినల్ చర్యలను కూడా రద్దు చేసింది. పిల్లలను శిక్షించడానికి బదులు వారికి సరైన విద్యా బుద్ధులు నేర్పించేలా సమాజం పరిణితి చెందాలని సూచించింది. మద్రాస్ హైకోర్టు తీర్పును 'జస్ట్ రైట్ ఫర్ చిల్డ్రన్స్ అలయన్స్' అనే స్వచ్ఛంద సంస్థ సుప్రీంకోర్టులో సవాలు చేసింది. హైకోర్టు తీర్పును అత్యున్నత న్యాయస్థానం తోసిపుచ్చుతూ నిందితుడిపై క్రిమినల్ చర్యలు కొనసాగించాలని ఆదేశించింది. తీర్పు విషయంలో మద్రాస్ హైకోర్టు పొరపాటు చేసిందని, అందుకే దానిని పక్కన పెట్టి ఈ వ్యవహారాన్ని తిరిగి సెషన్స్ కోర్టుకు పంపుతున్నామని తెలిపింది.

కోర్టు ఏం చెప్పిందంటే...

చిన్న పిల్లలు అశ్లీలతతో ముడిపడిన సమాచారాన్ని ఎలక్ట్రానిక్ పరికరంలో డౌన్‌లోడ్ చేసుకుంటే అది పోక్సో చట్టంలోని సెక్షన్ 15 (3) ప్రకారం శిక్షార్హమవుతుందని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. అలా అశ్లీల చిత్రాలు, వీడియోలను డౌన్‌లోడ్ చేసుకున్న వారు ఆ సమాచారాన్ని తెలియజేయకపోయినా లేదా తొలగించకపోయినా ఐదు వేల రూపాయల జరిమానాతో పాటు శిక్ష కూడా పడుతుంది. ఆ సమాచారాన్ని ఇతరులకు వ్యాపింపజేస్తే (షేర్ చేస్తే) జరిమానాతో పాటు మూడు సంవత్సరాల జైలు శిక్ష పడుతుంది. ఒకవేళ ఏదైనా వ్యాపార ఉద్దేశంతో పిల్లల అశ్లీల వీడియోలను డౌన్‌లోడ్ చేసుకొని నిల్వ చేసుకుంటే ఏడు సంవత్సరాల వరకూ జైలు శిక్ష పడుతుందని సుప్రీంకోర్టు హెచ్చరించింది. చేసిన నేరం కంటే దాని వెనుక ఉన్న ఉద్దేశం నేరపూరిత చర్య అవుతుందని జస్టిస్ పార్దివాలా వ్యాఖ్యానించారు.

ఆ పదాన్ని ఉపయోగించొద్దు

'చైల్డ్ పోర్నోగ్రఫీ' అనే పదం స్థానంలో 'చైల్డ్ సెక్స్యువల్ ఎక్స్‌ప్లాయిటేషన్ అండ్ అబ్యూజ్ మెటీరియల్' (సీఎస్‌ఈఏఎం) అనే పదాన్ని ఉపయోగించాలని, ఇందుకోసం ఆర్డినెన్స్ తీసుకురావాలని పార్లమెంటుకు సుప్రీంకోర్టు సూచించింది. ఇకపై ఇచ్చే తీర్పులు, ఆదేశాలలో 'చైల్డ్ పోర్నోగ్రఫీ' అనే పదాన్ని ఉపయోగించవద్దని దేశంలోని అన్ని న్యాయస్థానాలకూ ఆదేశాలు జారీ చేసింది. బెంచ్ తరపున జస్టిస్ పార్దివాలా తీర్పును చదివారు. అందులో కొన్ని ఆదేశాలు, కొన్ని సూచనలు ఉన్నాయి. కేసులో వాదనలు విన్న సుప్రీంకోర్టు ఏప్రిల్ 19వ తేదీన తీర్పును రిజర్వ్ చేసి, ఇప్పుడు వెలువరించింది.

పెండింగ్ బిల్లులు ఇవ్వాలి

(మొదటిపేజీ తరువాయి)

రికార్డు స్థాయిలో అత్యధిక అవార్డులు అందుకున్నాయని గుర్తుచేశారు. ప్రజా సేవ చేసిన సర్పంచుల పరిస్థితి నేడు ప్రజా పాలనలో దయనీయ స్థితిలో ఉందన్నారు. ప్రభుత్వానికి ఎన్నోమార్లు వినతి పత్రాలు అందజేశామని, అందులోనూ సీఎం రేవంత్ రెడ్డికి రెండుసార్లు, డిప్యూటీ సీఎంకు రెండుసార్లు, మంత్రి సీతక్కకు ఐదు సార్లు అందజేసినట్టు గుర్తుచేశారు. ఇప్పటికే చాలా మంది సర్పంచులు ఆత్మహత్యలకు పాల్పడినా ప్రభుత్వం నుంచి ఏ మాత్రం స్పందన లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధాన కార్యదర్శి పాలకొండ ప్రణీత్, ఉపాధ్యక్షులు మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ.. తమ పెండింగ్ బిల్లులు ఇచ్చేంత వరకు తమ పోరాటం ఆగదని, ఏ ఒక్క మాజీ సర్పంచ్ చనిపోయినా ప్రభుత్వమే బాధ్యత వహించాలని హెచ్చరించారు. గ్రామాల్లో అభివృద్ధి పనులు, క్రీడా మైదానాలు, సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రయినేజీలు, గ్రామ పంచాయతీ భవనాలు, మన ఊరు మన బడి వంటి కార్యక్రమాలకు సంబంధించిన ఎన్నో బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని, వీటిని ఈనెల 30వ తేదీ లోపు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేకపోతే రాష్ట్ర వ్యాప్తంగా నిరసన, ధర్నాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంఘం కార్యదర్శి నాగయ్య, నాయకులు మల్లయ్య, గణేష్, నవీన్, రమేష్, యశ్వంత్, బీరప్ప, రామకృష్ణ, మహిళా విభాగం నాయకులు లావణ్య, ఇంద్ర తదితరులు పాల్గొన్నారు.

పత్తి తీత షురూ



సీసీఐ కేంద్రాల జాడేది..?
- దళారులు, వ్యాపారులు కొన్నాక సీసీఐ రాక
- ఏటా ఇదే తంతు..
- అతివృష్టి, అనావృష్టితో తగ్గనున్న దిగుబడులు
- సీసీఐ కేంద్రాల్ని ప్రారంభించాలి: తెలంగాణ రైతు సంఘం

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

ముందస్తుగా సాగు చేసిన పత్తి చేలల్లో తొలి పత్తి తీత పనులు షురూ అయ్యాయి. అక్టోబర్ నుంచి పత్తి పెద్ద ఎత్తున మార్కెట్లోకి రానుంది. పత్తిని కొనుగోలు చేయాల్సిన కేంద్ర ప్రభుత్వ సంస్థ కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) మాత్రం ఇప్పటి వరకు ఎక్కడెక్కడ కేంద్రాలు పెట్టేది చెప్పలేదు. పైగా ఏటా వ్యాపారులు, దళారులు పత్తిని కొనుగోలు చేశాక సీసీఐ వచ్చి రైతుల నుంచి కాకుండా ప్రయివేట్ వాళ్ల నుంచి ఎక్కువ మొత్తం కొనుగోలు చేయడం ఆనవాయితీగా మారింది. ఈ ఏడాది తొలుత అనావృష్టి, ప్రస్తుతం అతివృష్టి కారణంగా పత్తి దిగుబడులు తగ్గి తీవ్రంగా నష్టపోయే పరిస్థితి ఉంది. ప్రభుత్వం నష్టపరిహారం ఇవ్వడంతో పాటు పత్తికి మద్దతు ధర పెంచి వర్షాలకు దెబ్బతిన్న పత్తిని సైతం కొనుగోలు చేయాలని రైతులు కోరుతున్నారు.



పత్తి పంటకు గత మూడు సీజన్లుగా ఆశించిన ధర లేకపోవడం, పైరు ఏపుగా పెరగకపోవడం వల్ల రైతులకు గిట్టుబాటు కాలేదు. ఈ ఏడాదైనా కలిసొస్తుందని ఆశించిన రైతులకు అనావృష్టి, అతివృష్టితో తీవ్ర దెబ్బ తగిలింది. కనీసం పండిన పంటకైనా గిట్టుబాటు ధర లభిస్తే కాస్త ఊరట లభిస్తుందని ఆశపడుతున్న రైతులకు సీసీఐ నిర్లక్ష్యం వల్ల ఇబ్బందులు తప్పట్లేదు. ఉమ్మడి మెదక్ జిల్లాలో 5.75 లక్షల ఎకరాల్లో పత్తి సాగైంది. మొదట్లో వర్షాభావ పరిస్థితులు ఏర్పడినా తర్వాత వర్షాలు పడటంతో మే చివరి వారం, జూన్ మొదటి, రెండో వారంలో పత్తి సాగు చేశారు. ఎకరాలకు ఐదారు క్వింటాళ్ల దిగుబడి వచ్చినా 28 లక్షల క్వింటాళ్ల వరకు దిగుబడులు వచ్చే అవకాశముంది. ఇందులో సీసీఐ కనీసం సగం వరకైనా పత్తిని కొనుగోలు చేసే పరిస్థితిలేదు. ముందస్తుగా సాగు చేసిన పత్తి చేలల్లో తొలి దశ పత్తి ఏరుతున్నారు. సహజంగా పత్తి సీజన్‌లో ప్రస్తుతం మొదటి సారి తర్వాత రెండో సారి చివర్లో మూడో సారి కూడా పత్తిని ఏరుతారు. మూడు దశల్లో రైతుల చేతికి వచ్చే పత్తిలో మొదటి, రెండో సారి మాత్రమే అధిక మొత్తంలో దిగుబడి వస్తుంది. తొలి సారి ఏరే పత్తిని నిల్వ చేయకుండా మొత్తాన్ని విక్రయిస్తారు. ఇదే అదునుగా భావించిన వ్యాపారులు, దళారులు పత్తిని కొనుగోలు చేస్తున్నారు.

సీసీఐ కొనుగోళ్లు ఆలస్యమే..

మే చివరి వారంలో సాగు చేసిన చేలల్లో పత్తి విచ్చుకుంది. మైలపల్లిని రైతులు ఏరుతున్నారు. ఈ సారి పత్తి గింజల ధరలు, ఎరువులు, దున్నకం ఇతర ఖర్చులు పెరగడంతో పెట్టుబడులు అధికమయ్యాయి. తొలి దశలో ఏరిన పత్తిని రైతులు అమ్ముకుంటే తప్ప కొంత ఊరట లభించదు. అక్టోబర్ రెండో వారం నుంచి జోరుగా పత్తి ఏరే పనులు ప్రారంభమవుతాయి. సీసీఐ మాత్రం ఇప్పటివరకు పత్తి కొనుగోలు కేంద్రాల ఏర్పాటు ప్రక్రియను మొదలు పెట్టలేదు. సంగారెడ్డి జిల్లాలో 22 జిన్నింగ్ మిల్లులు, సిద్దిపేట జిల్లాలో 23 మిల్లులున్నాయి. ఉమ్మడి మెదక్ జిల్లాలో గతేడాది 15.50 లక్షల క్వింటాళ్ల పత్తిని సేకరించారు. ఈ ఏడాది సరాసరి అంతే సేకరించే అవకాశముంది. రాష్ట్రంలో 44 లక్షల ఎకరాల్లో పత్తి సాగైంది. 25 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడులు వచ్చే అవకాశముంది. గతేడాది సీసీఐ రాష్ట్రంలో 285 కొనుగోలు కేంద్రాల్ని ఏర్పాటు చేసింది. 5.36 లక్షల మంది రైతుల నుంచి 12.31 లక్షలల మెట్రిక్ టన్నులు మాత్రమే కొనుగోలు చేసింది. ప్రయివేట్ ట్రేడర్స్ నుంచి మరో 4.97 లక్షల మెట్రిక్ టన్నులు కొనుగోలు చేసింది. ఈ ఏడాది అక్కడక్కడ సీసీఐ కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్టు మార్కెటింగ్ అధికారులు చెబుతున్నా ఇంకా అన్ని ప్రాంతాల్లో ఆ ప్రక్రియను వేగవంతం చేయలేదు.

గిట్టుబాటు కాని మద్దతు ధర

పత్తి సాగు పెట్టుబడులు పెరుగుతున్నాయి తప్ప పంటకు మద్దతు ధర పెరగట్లేదు. క్వింటాల్ పత్తికి మద్దతు ధర రూ.7521 ఉంది. 8 శాతం తేమ కంటే ఎక్కువ తేమ ఉండే మద్దతు ధర ఇవ్వరు. రాష్ట్రంలో ప్రస్తుతం రెండు మూడు రోజులుగా వర్షాలు కురుస్తున్నాయి. దాంతో తొలి దశలో తెంపే పత్తిలో తేమ శాతం 10 నుంచి 15 శాతం వరకు ఉంటుంది. సీసీఐ కొనుగోలు చేయడానికి నిరాకరిస్తుందన్న భయంతో రైతులు పత్తిని వ్యాపారులకు అమ్ముకుంటున్నారు. తేమ ఉందని, రంగు మారిందన్న నెపంతో వ్యాపారులు, దళారులు రైతుల నుంచి తక్కువ ధరకు పత్తిని కొనుగోలు చేస్తున్నారు. సీసీఐ కేంద్రాలు ప్రారంభించాక అదే పత్తిని రైతుల పేరిట సీసీఐకి అమ్ముకుని లాభాలు గడిస్తున్నారు. అయితే పత్తి సాగులో ఈ సారి పత్తి విత్తనాల ధరలు విపరీతంగా పెరగడంతో ఖర్చులు పెరిగాయి. ఎరువులు, డీజిల్ ధరలు కూడా పెరగడంతో పెట్టుబడి పెరిగింది. అయితే ఏపుగా పైర్లు పెరిగిన సమయంలో ఆగస్టు, సెప్టెంబర్ మాసాల్లో భారీ వర్షాలు కురవడంతో పత్తి కాయలు, పూత రాలిపోయింది. పైర్లు నీట మునిగి దెబ్బతిన్నాయి. దాంతో ఈ సారి ఎకరాలకు ఐదారు క్వింటాళ్లు కూడా దిగుబడి రాకపోవచ్చని రైతులు ఆవేదన చెందుతున్నారు. పత్తికి మద్ధతు ధర పెంచడంతో పాటు నష్టపరిహారం ఇవ్వాలని రైతులు కోరుతున్నారు.

వర్షాల వల్ల పత్తికి నష్టం

ఈ సారి పత్తి పంటలకు తీవ్రమైన నష్టం వాటిల్లింది. మొదట్లో విత్తనాలు వేసేందుకు అనువైన వర్షాలు పడలేదు. విత్తనాలు విత్తాక వర్షాలేక రెండు మూడు సార్లు విత్తనాలు విత్తాల్సి వచ్చింది. ప్రస్తుతం పైర్లు ఏపుగా పెరిగి పూతకు వచ్చిన దశలో భారీ వర్షాలు పడ్డాయి. దాంతో పత్తి పైర్లు నీట మునిగాయి. పూత, కాయ నేలరాలింది. చెట్టు కొమ్మలు నీటిలో వాలడంతో తెగుళ్ల సోకి దెబ్బతిన్నాయి. మూడు జిల్లాల్లో పది వేల ఎకరాల వరకు పత్తి పంట దెబ్బతిన్నట్టు అధికారులు గుర్తించారు. పైర్లు ఏపుగా పెరిగినా దిగుబడులు వచ్చే సమయంలో అతివృష్టిగా వర్షాలు కురవడంతో పంట దిగుబడులపై తీవ్ర ప్రభావం చూపిందని రైతులు ఆందోళన చెందుతున్నారు. పత్తి పంట నష్టాన్ని గుర్తించినప్పటికీ ఇంత వరకు రైతులకు ఎలాంటి నష్టపరిహారం ప్రకటించలేదు.

సీసీఐ కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలి

పత్తి చేతికొస్తున్నందున ప్రభుత్వం సీసీఐ కేంద్రాల్ని వెంటనే ప్రారంభించాలి. సదాశివపేట, రాయికోడ్, జోగిపేట, నారాయణఖేడ్, వట్‌పల్లి వంటి ప్రాంతాల్లోని జిన్నింగ్ మిల్లుల కేంద్రంగా ట్రేడర్స్ రైతుల నుంచి పత్తిని తక్కువ ధరకు కొనుగోలు చేస్తున్నారు. తర్వాత సీసీఐకి అమ్ముకుని లాభాలు గడిస్తున్నారు. సీసీఐ వ్యాపారులు పత్తిని కొనుగోలు చేసిన తర్వాత కేంద్రాల్ని పెట్టడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. మద్ధతు ధరను కూడా పెంచాలి.

- రాజయ్య, తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు

చెస్‌లో స్వర్ణ చరిత్ర

అమ్మాయిలు, అబ్బాయిలకు గోల్డ్ మెడల్స్
ఫిడె 2024 చెస్ ఒలింపియాడ్



బుడాపెస్ట్ : చదరంలో చెక్కు చెదరని రికార్డు భారత్ సొంతమైంది. ఫిడె 45వ చెస్ ఒలింపియాడ్‌లో భారత్ పసిడి పతకాలతో డబుల్ ధమాకా మోగించించిన సంగతి తెలిసిందే. 193 దేశాలు పోటీపడిన ఓపెన్ విభాగంలో అబ్బాయిలు, 181 దేశాలు పోటీపడిన మహిళల విభాగంలో అమ్మాయిలు స్వర్ణ చరిత్ర లిఖించారు. చెస్ చరిత్రలో తొలిసారి పసిడి పతకాలు భారత్ సొంతం అయ్యాయి. గతంలో ఓపెన్ విభాగంలో రెండు సార్లు, మహిళల విభాగంలో ఓసారి కాంస్య పతకం దక్కినా.. రెండు విభాగాల్లోనూ బంగారు పతకాలు సాధించటం ఇదే ప్రథమం. బుడాపెస్ట్‌లో జరిగిన ప్రతిష్టాత్మక ఈవెంట్‌లో 11 రౌండ్ల పోటీల అనంతరం (ప్రతి రౌండ్‌లో నాలుగు మ్యాచులు ఉంటాయి) భారత్ రెండు విభాగాల్లోనూ టాప్ లేపింది. ఓపెన్ విభాగంలో 11 రౌండ్లలో 21 పాయింట్లు సాధించిన భారత్ గోల్డ్ దక్కించుకోగా.. అమెరికా, ఉజ్బెకిస్థాన్‌లు రజత, కాంస్య పతకాలు దక్కించుకున్నాయి. అమెరికా, ఉజ్బెకిస్థాన్‌లతో సమానంగా చైనా, సెర్బియా, ఆర్మేనియాలు సైతం 17 పాయింట్లు సాధించినా.. పతకానికి దూరమయ్యాయి. అమ్మాయిల విభాగంలో భారత్ 11 రౌండ్లలో 19 పాయింట్లు సాధించింది. 18 పాయింట్లతో కజకిస్థాన్ జట్టు సిల్వర్ మెడల్ సొంతం చేసుకోగా, అమెరికా 17 పాయింట్లతో కాంస్యం సాధించింది. స్పెయిన్, ఆర్మేనియా, జార్జియాలు సైతం 17 పాయింట్లతో మెరిసినా పతకానికి అడుగు దూరంలోనే నిలిచిపోయాయి. సోమవారం బుడాపెస్ట్‌లో జరిగిన 45వ చెస్ ఒలింపియాడ్‌లో భారత మెన్స్, ఉమెన్స్ జట్లు పసిడి పతకాలు అందుకున్నాయి.

ఇండీ రేసింగ్ రయ్ రయ్

అరంగేట్ర సీజన్‌లోనే కాంస్యం
ఎఫ్ఐఎం ఈ ఎక్స్‌ప్లోరర్ వరల్డ్‌కప్



క్రాన్స్ మోంటానా (స్విట్జర్లాండ్) : భారత తొలి ఎలక్ట్రిక్ బైక్ రేసింగ్ జట్టు 'ఇండీ రేసింగ్' చరిత్ర సృష్టించింది. అరంగేట్ర సీజన్‌లోనే పతకం సాధించి ఈ-బైక్ రేసింగ్‌లో సరికొత్త సంచలనంగా నిలిచింది. స్విట్జర్లాండ్‌లోని క్రాన్స్ మోంటానా వేదికగా జరిగిన ఎఫ్ఐఎం ఈ ఎక్స్‌ప్లోరర్ ప్రపంచకప్ ఆఖరు రౌండ్లో ఇండీ రేసింగ్ మహిళా రైడర్ శాండ్రా గోమెజ్ అదరగొట్టింది. మహిళల విభాగంలో శాండ్రా గోమెజ్ చాంపియన్‌షిప్ టైటిల్‌ను ఎగరేసుకుపోగా.. ఓవరాల్‌గా ఇండీ రేసింగ్ మూడో స్థానంలో నిలిచి కాంస్య పతకం అందుకుంది. ప్రపంచకప్‌లో భాగంగా జరిగిన నాలుగు రేసుల్లో ఇండీ రేసింగ్ 479 పాయింట్లు సాధించింది. బొనెల్ రేసింగ్ జట్టు 498 పాయింట్లతో చాంపియన్‌గా అవతరించగా.. 490 పాయింట్లతో హెూండా రేసింగ్ టీమ్ రెండో స్థానంలో నిలిచింది. మహిళల విభాగంలో ఇండీ రేసింగ్ రైడర్ శాండ్రా గోమెజ్ 271 పాయింట్లతో సీజన్ విజేతగా నిలిచింది.

ఇండీ రేసింగ్ జట్టులోని ఇతర రైడర్లు స్పెన్సర్ విల్టన్, రూనర్ సుదమాన్‌లు వరుసగా 162, 146 పాయింట్లతో మూడో స్థానంలో నిలిపారు.

ఇదొక ప్రత్యేక అనుభూతి : 'ఈ రేసింగ్ జర్నీలో తొలి సీజన్లోనే మూడో స్థానంలో నిలిచి మెడల్ సాధించటం గొప్పగా ఉంది. రేసింగ్‌లోనూ భారత్‌కు పతకం తీసుకొచ్చే జట్టును మన అభిమానులకు అందించటం నాకు ఒక ప్రత్యేక అనుభూతి. భారత్‌లో 30 కోట్ల మంది రైడర్లు ఉన్నారు. ఇప్పుడు భారత్‌లో బైక్ ఉన్న ప్రతి కుర్రాడు రేసింగ్ గురించి స్వప్నిస్తాడు' అని ఇండీ రేసింగ్ జట్టు యజమాని కంకణాల అభిషేక్ రెడ్డి తెలిపారు.

నవచిత్రం

మనలోని ప్రశ్నలకు సమాధానమిచ్చే సినిమా


కార్తీ

'మా అన్నయ్య సూర్య నా మొదటి సినిమా చూసి నన్ను హగ్ చేసుకున్నారు. మళ్ళీ ఇప్పుడు 'సత్యం సుందరం' చూసి చాలా ప్రౌడ్‌గా హగ్ చేసుకున్నారు. అద్భుతంగా పెర్ఫార్మ్ చేశానని కాంప్లిమెంట్ ఇవ్వడం చాలా ఆనందంగా ఉంది' అని హీరో కార్తీ చెప్పారు.

కార్తీ, అరవింద్ స్వామి లీడ్‌రోల్స్‌లో రాబోతున్న చిత్రం 'సత్యం సుందరం'. '96' ఫేమ్ సి.ప్రేమ్ కుమార్ దర్శకత్వం వహించారు. 2డి ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై సూర్య, జ్యోతిక నిర్మించారు. ఏషియన్ సురేష్ ఎంటర్‌టైన్‌మెంట్స్ ఈ చిత్రాన్ని తెలుగులో రిలీజ్ చేస్తున్నారు. ఈనెల 28న ఈ సినిమా విడుదల కానుంది.

ఈ నేపథ్యంలో హీరో కార్తీ మీడియాతో పలు విశేషాలను షేర్ చేసుకున్నారు.

- '96' సినిమా తర్వాత డైరెక్టర్ ప్రేమ్ కుమార్ చేస్తున్న సినిమా ఇది. ఈ స్క్రిప్ట్‌ని ఆయన ఒక అద్భుతమైన నవలగా రాశారు. చదువుతున్నప్పుడు చాలా చోట్ల ఆనందంలో కన్నీళ్ళు వచ్చాయి. నాకు కె.విశ్వనాథ్ సినిమాలు ఇష్టం. 'సాగర సంగమం' సినిమా చూసినప్పుడు ఎలాంటి ఒక అద్భుతమైన అనుభూతి కలుగుతుందో ఈ సినిమా కూడా అలాంటి ఓ మంచి అనుభూతిని అందిస్తుంది. మనలోని చాలా ప్రశ్నలకు సమాధానం ఇచ్చే కథ ఇది.
- నేను, అరవింద్ స్వామి.. మా ఇద్దరిలో ఎవరు లేకపోయినా ఈ సినిమా లేదు. ఇలాంటి కథ అరవింద్ స్వామి నిజ జీవితంలో జరిగిందని తెలిసి చాలా సర్‌ప్రైజ్ అయ్యాను. బ్రదర్స్ లాంటి రెండు క్యారెక్టర్స్ మధ్య నడిచే కథ ఇది. '96'లానే ఇది ఒక్క నైట్‌లో జరిగే కథ. ఫ్యామిలీ ప్రేక్షకులకు కొత్త ఎక్స్‌పీరియన్స్ ఇస్తుంది.
- ఒక చిన్నపల్లెటూరిలో శారీ షాప్ నడిపే ఇన్నోసెంట్ క్యారెక్టర్ నాది. తనకి లైఫ్ మీద ఎలాంటి అంచనాలు ఉండవు. చాలా చలాకీగా మాట్లాడే క్యారెక్టర్ దీంతోపాటు ఇందులో ఉన్న అన్ కండీషనల్ లవ్, మన కల్చర్, రూట్స్‌కి సంబంధించిన స్టోరీ. ఇది నాకు చాలా బాగా నచ్చింది.

ఊహించిన దాని కంటే పెద్ద హిట్



శ్రీ సింహ కోడూరి, ఫరియా అబ్దుల్లా

శ్రీ సింహ కోడూరి, సత్య లీడ్ రోల్స్‌లో రితేష్ రానా దర్శకత్వంలో ప్రేక్షకుల ముందుకు వచ్చిన చిత్రం 'మత్తువదలరా2'.

మైత్రీ మూవీ మేకర్స్ సమర్పణలో క్లాప్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై చిరంజీవి (చెర్రీ), హేమలత పెదమల్లు నిర్మించారు. ఈనెల 13న విడుదలైన ఈ సినిమా అన్ని వర్గాల ప్రేక్షకులను అలరించి, సక్సెస్ ఫుల్‌గా రన్ అవుతోంది.

ఈ సందర్భంగా మేకర్స్ నిర్వహించిన బ్లాక్ బస్టర్ ప్రెస్‌మీట్‌లో హీరో శ్రీ సింహ మాట్లాడుతూ,'మేము ఎక్స్‌పెక్ట్ చేసిన దాని కంటే సినిమా పెద్ద హిట్ అయినందుకు చాలా హ్యాపీగా ఉంది. పార్ట్ 3 కోసం మీలానే నేనూ ఈగర్‌గా వెయిట్ చేస్తున్నాను' అని తెలిపారు. డైరెక్టర్ రితీష్ రానా మాట్లాడుతూ, సినిమా చూసి ఇంత గొప్పగా ఆదరించిన ప్రేక్షకులందరికీ ధన్యవాదాలు' అని తెలిపారు. 'ఈ సినిమాని ఇంత పెద్ద స్థాయిలో ఆదరించిన ప్రేక్షకులందరికీ కృతజ్ఞతలు. ప్రేక్షకులందరూ చాలా పెద్ద హిట్ చేశారు. మీడియా చాలా మంచి రివ్యూస్ ఇచ్చారు' అని నిర్మాత చెర్రీ చెప్పారు. మరో నిర్మాత వై రవిశంకర్ మాట్లాడుతూ,'సినిమాని ఊహించిన దాని కంటే పెద్ద హిట్ చేసిన ప్రేక్షకులకు థ్యాంక్స్'. దసరా సెలవుల్లో కూడా ఈ రన్ కంటిన్యూ అవుతుందని భావిస్తున్నాం. ఇప్పటివరకు మొత్తంగా రూ.30.1 కోట్ల గ్రాస్‌ని కలెక్ట్ చేసింది' అని అన్నారు.

సమ్మర్ స్పెషల్‌గా రిలీజ్


పవన్‌కళ్యాణ్

పవన్ కళ్యాణ్ నటిస్తున్న తాజా చిత్రం 'హరి హర వీర మల్లు పార్ట్-1 స్వార్డ్ వర్సెస్ స్పిరిట్' చిత్రం వచ్చే ఏడాది మార్చి 28వ తేదీన రిలీజ్‌కి రెడీ అవుతోంది.

ఈ చిత్రంలో పవన్ కళ్యాణ్ మొదటిసారి చారిత్రాత్మక యోధుడి పాత్రలో కనిపించ నున్నారు. సుదీర్ఘ విరామం తర్వాత పవన్‌కళ్యాణ్ రాకతో చిత్ర బృందం రెట్టింపు ఉత్సాహంతో భారీ యుద్ధ సన్నివేశ చిత్రీకరణను విజయవాడలో ప్రారంభించింది.

ఈ సినిమా కొత్త షెడ్యూల్ ఈనెల 23న విజయవాడలో ప్రారంభమైంది. హాలీవుడ్ దిగ్గజ యాక్షన్ దర్శకుడు నిక్ పావెల్ ఆధ్వర్యంలో భారీ యుద్ధ సన్నివేశాన్ని చిత్రీకరిస్తున్నారు. కళా దర్శకుడు తోట తరణి ఆధ్వర్యంలో చిత్ర బృందం భారీ సెట్‌ను నిర్మించింది. ఈ భారీ యుద్ధ సన్నివేశాలను 400 మంది ఫైటర్లతో పాటు, భారీ సంఖ్యలో జూనియర్ ఆర్టిస్టులతో చిత్రీకరిస్తున్నారు. నిర్మాత ఏ.ఎం. రత్నం సమర్పణలో మెగా సూర్య ప్రొడక్షన్స్ పతాకంపై ఎ. దయాకర్ రావు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.

నీ జతగా.. పాట అద్భుతం : గోపీచంద్




సుదర్శన్ పరుచూరి హీరోగా 'మిస్టర్ సెలెబ్రిటీ' సినిమా రాబోతున్న సంగతి తెలిసిందే. చందిన రవి కిషోర్ దర్శకత్వంలో ఆర్‌పి సినిమాస్ బ్యానర్ మీద చిన్న రెడ్డయ్య, ఎన్.పాండు రంగారావు నిర్మిస్తున్నారు.

ఈ చిత్రంలో వరలక్ష్మీ శరత్ కుమార్, శ్రీ దీక్ష, నాజర్, రఘుబాబు తదితరులు ముఖ్య పాత్రలను పోషిస్తున్నారు. తాజాగా ఈ సినిమా నుంచి 'నీ జతగా' అంటూ సాగే మెలోడీ పాటను హీరో గోపీచంద్ రిలీజ్ చేశారు. ఈ పాటను గణేష్ రచించగా.. జావెద్ అలీ ఆలపించారు. వినోద్ యాజమాన్య చక్కటి సోల్‌ఫుల్ బాణీని అందించారు.

ఈ సందర్భంగా గోపీచంద్ మాట్లాడుతూ,'పరుచూరి వెంకటేశ్వరరావు మనవడు హీరోగా చేస్తున్నాడు. ఈ మూవీ టీజర్ చాలా బాగుంది. ఇప్పుడు రిలీజ్ చేసిన పాట కూడా చాలా బాగుంది. చిత్రం పెద్ద విజయం సాధించాలని కోరుకుంటున్నాను' అని అన్నారు.

ఆస్కార్‌కు లాపతా లేడీస్



మహిళా దర్శకురాలు కిరణ్‌రావు దర్శకత్వంలో రూపొందిన 'లాపతా లేడీస్' చిత్రం అరుదైన ఘనత సాధించింది. 97వ ఆస్కార్ అవార్డుల కోసం మన దేశం నుంచి ఈ సినిమా ఉత్తమ విదేశీ చిత్ర విభాగం కోసం ఎంపికైంది. ఫిల్మ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఈ విషయాన్ని సోమవారం అధికారికంగా ప్రకటించింది.

2025 ఆస్కార్ అవార్డుల కోసం మన దేశం తరపున తెలుగు, తమిళం, మలయాళం, హిందీ భాషల నుంచి 12 చిత్రాలు పోటీ పడగా, ఇందులో 'లాపతా లేడీస్' హిందీ చిత్రం ఆస్కార్ నామినేషన్ల కోసం వెళ్ళింది. ఈ నేపథ్యంలో దర్శకురాలు కిరణ్‌రావు సోషల్ మీడియా ద్వారా తన ఆనందాన్ని వ్యక్తం చేశారు. 'ఆస్కార్‌కు మా సినిమా ఎంపికైనందుకు చాలా ఆనందంగా ఉంది. అద్భుతమైన కథకు ప్రాణం పోయడంలో ఎంతగానో శ్రమించిన టీమ్, వారి హార్డ్‌వర్క్‌కు దక్కిన గుర్తింపు ఇది. సరిహద్దులు దాటి మనుషులను చేరువ చేయటంలో సినిమా అనేది ఓ కీలక మాధ్యమంగా మారింది. మనదేశంలో ప్రేక్షకులు ఏ విధంగా ఈ చిత్రాన్ని ఆదరించారో, అలాగే ప్రపంచస్థాయిలోనూ అదే విధంగా అభిమానిస్తారని ఆశిస్తున్నా. ఆస్కార్‌కి వెళ్ళాలనే నా కల ఈ సినిమాతో సాకారమైనందుకు చాలా గర్వంగా ఉంది' అని కిరణ్‌రావు తెలిపారు.

ఈసారీ నిరాశే..

ఈసారి కూడా మన తెలుగు సినిమాలు ఆస్కార్ ఎంట్రీకి నోచుకోలేకపోయాయి. మన దేశం తరపున ఉత్తమ విదేశీ చిత్రం విభాగం కోసం పోటీ పడిన చిత్రాల్లో 'కల్కి', 'హను-మాన్', 'మంగళ వారం' చిత్రాలు ఉన్నాయి. ఇవి విశేష ప్రేక్షకాదరణ పొందినప్పటికీ ఆస్కార్ ఎంట్రీకి వెళ్ళలేక పోవడంతో నిరాశే మిగిలింది.

కుతంత్రమే మారెమ్మ మంత్రం..


ఐశ్వర్య

విష్ణు మంచు నటిస్తూ, నిర్మిస్తున్న పాన్ ఇండియా ప్రాజెక్ట్ 'కన్నప్ప'. ప్రతి సోమవారం ఓ అప్‌డేట్‌ని ప్రేక్షకులకు తెలియజేస్తాం అని మేకర్స్ చెప్పినట్టుగా ఈ సోమవారం చిత్ర బృందం ఓ అప్‌డేట్ ఇచ్చింది. ఈ సినిమా నుంచి మారెమ్మ పాత్రకు సంబంధించిన లుక్‌ను రిలీజ్ చేశారు.

నటి ఐశ్వర్య ఈ మారెమ్మ లుక్‌లో అందరినీ భయపెట్టేలా ఉన్నారు. అడివిని పీడించే అరాచకం మారెమ్మ.. కుతంత్రమే ఆమె మంత్రం అంటూ రిలీజ్ చేసిన పోస్టర్ అందరినీ ఆకట్టుకునేలా ఉంది. ఈ సినిమా నుంచి విడుదల చేసిన ప్రతి కంటెంట్ సినిమాపై భారీ అంచనాలను పెంచటం విశేషం. అవా ఎంటర్టైన్మెంట్స్, 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ బ్యానర్లపై మోహన్‌బాబు నిర్మిస్తున్న ఈ చిత్రానికి ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వం వహించారు. డిసెంబర్‌లో ఈ సినిమా పాన్ ఇండియా వైడ్‌గా విడుదల కానుంది.

ఏఐ మ్యూజిక్‌తో శారీ


ఆరాధ్య దేవి

దర్శకుడు రామ్‌గోపాల్ వర్మ డెన్ నుండి 'శారీ' అనే చిత్రం రాబోతోంది. పాన్ ఇండియా మూవీగా తెలుగు, హిందీ, తమిళ, మరియు మళయాళ భాషల్లో ఈ చిత్రాన్ని నవంబర్‌లో విడుదల చేయనున్నారు. గిరి కృష్ణకమల్ దర్శకత్వంలో ఆర్జీవీ ఆర్వీ ప్రొడక్షన్స్ బ్యానర్‌లో వ్యాపారవేత్త రవివర్మ నిర్మించారు.

సత్య యాదు, ఆరాధ్య దేవి హీరో,హీరోయిన్లుగా నిజ జీవిత సంఘటనల ఆధారాలతో సైకలాజికల్ థ్రిల్లర్‌గా ఈ మూవీ రూపొందుతోంది.

రామ్‌గోపాల్ వర్మ ఎప్పటికప్పుడు సరికొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుంటూ ప్రేక్షకుల్ని రంజింప చేస్తూ ఉంటారు.

తాజాగా ఆయన ఏఐ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) ప్రక్రియతో ఈ చిత్రంలోని 'ఐ వాంట్ లవ్' అనే గీతాన్ని రూపొందించారు. ఇలా లిరికల్ వీడియో సాంగ్ చేయటం దేశంలోని ప్రథమం కావడం విశేషం. ఈ సందర్భంగా రామ్‌గోపాల్ వర్మ మాట్లాడుతూ,'మా పార్టనర్ రవివర్మతో కలసి నేను 'ఆర్జీవీ డెన్ మ్యూజిక్'ను ఆరంభిస్తున్నాని చెప్పడానికి థ్రిల్ ఫీలవుతున్నాను. ఇందులో ఏఐ యాప్స్‌తో రూపొందిన సంగీతం మాత్రమే ఉంటుంది. ఈ సినిమా మొత్తం ఏఐ సంగీతంతోనే చేస్తున్నాం. నేపథ్య సంగీతానికి కూడా ఏఐ మ్యూజిక్‌నే ఉపయోగిస్తున్నాం. వందేళ్ల భారతీయ చలన చిత్ర చరిత్రలో ఏఐ మ్యూజిక్‌తో వస్తున్న పూర్తి స్థాయి తొలి చలన చిత్రం ఇదని చెప్పటానికి గర్వంగా ఉంది' అని తెలిపారు.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.